శ్రీరామచంద్రపరబ్రహ్మణేనమః.

శ్రీగౌరాంగచరిత్రము.

ప్రథమభాగము.

పీఠికాపురోన్నతపాఠశాలాప్రధానోపాధ్యాయుఁడగు

కూచి నరసింహముచేఁ

దెలుఁగున రచియింపఁబడినది.

మొదటికూర్పు 1000 ప్రతులు.

పిఠాపురమునందలి

శ్రీ విద్వజ్జన మనోరంజనీ ముద్రాక్షరశాలయందు

ముద్రితమై ప్రకటింపఁబడియె.

1912.

 వెల రు 1-4-0.

Gentle reader,

The hero of the book I have ventured to place before you is not a mythological, but historical personage that lived in India, the land of great saints and sages, more than four centuries ago. He was a great genius and an adept in Sanscrit Grammar and Logic. He was also a formidable debater, who could humble the greatest and most renowned scholars of his time in oral controversies. Gauranga's brilliant parts and depth of learning are, by themselves, enough to rouse your interest; but this was only the human side of Gauranga.

There was a higher, nobler, and I have no hesitation to say, a divine phase of the individual, which exercised a mysterious influence upon those that came in contact with him and forced them into the belief that he was an incarnation of Sri Krishna, who, they thought, reappeared in a gold-coloured body as Gauranga.

He came to the world to cleanse and vivify a decaying society and resuscitate the dying *bhakthi* in the heart of the worldling; and this he did in a manner which no mortal could imitate. It is why he was and is, to this day, considered an *avatar*. The blessed men who are born from time to time to restore the moral and spiritual equilibrium of a community, weighed down with sin and corruption, are rightly regarded as *avatars*; and none would deny Gauranga a place among them.

He was the fulfilment of the genuine supplications of a few sincere *bhakthas*, who had devoutly prayed for another advent of Sri Krishna. His was a work of repairing and reviving, not one of destroying and substituting. The manifestation of superhuman powers in converting the

worst specimens of humanity into staunch devotees of Krishna, and the performance of miracles, such as the healing of the sick by touch, look and word, and the winning over to his side the most chronic cases of depravity and scepticism, with his bewitching presence and a heart overflowing with the 'milk of human kindness' and selfless love, should justify the elevation of Gauranga above the level of man.

God in flesh, he was now Radha the worshipper, now Sri Krishna, the Worshipped. His pilgrimage to Gaya, where he beheld the lotus-feet of Vishnu in the sacred temple, was the turning point of his life. It changed a naughty lad and proud *savant* into the meekest of *bhakthas*. The tears of *bhakthi* washed away the human and left the divine in him to work the many wonders detailed in this book.

Books like this may not add a pie to your income, nor contribute in the least to worldly advancement, but will, by no means, be unwelcome companions in moments, when you long for relief from the surfeit of worldly pleasures or deliverance from the troubles and turmoils of life which come to man in spite of his best efforts to guard against them. They come to pour a soothing balm upon your mind oppressed with gnawing cares and give you a foretaste of a better and happier existence.

Lord Gauranga taught more by example than by precept, and conquered evil rather by love than fear and fight. Tears dissolved the sins of the most hardened wretch; the loving look melted the most pitiless and stubborn heart; and the divine touch transformed the blackest sinner into the purest saint and *bhaktha*. For the behoof of his disciples he became an ideal *bhaktha* himself, and it needs no

worst specimens of humanity into staunch devotees of Krishna, and the performance of miracles, such as the healing of the sick by touch, look and word, and the winning over to his side the most chronic cases of depravity and scepticism, with his bewitching presence and a heart overflowing with the 'milk of human kindness' and selfless love, should justify the elevation of Gauranga above the level of man.

God in flesh, he was now Radha the worshipper, now Sri Krishna, the Worshipped. His pilgrimage to Gaya, where he beheld the lotus-feet of Vishnu in the sacred temple, was the turning point of his life. It changed a naughty lad and proud *savant* into the meekest of *bhakthas*. The tears of *bhakthi* washed away the human and left the divine in him to work the many wonders detailed in this book.

Books like this may not add a pie to your income, nor contribute in the least to worldly advancement, but will, by no means, be unwelcome companions in moments, when you long for relief from the surfeit of worldly pleasures or deliverance from the troubles and turmoils of life which come to man in spite of his best efforts to guard against them. They come to pour a soothing balm upon your mind oppressed with gnawing cares and give you a foretaste of a better and happier existence.

Lord Gauranga taught more by example than by precept, and conquered evil rather by love than fear and fight. Tears dissolved the sins of the most hardened wretch; the loving look melted the most pitiless and stubborn heart; and the divine touch transformed the blackest sinner into the purest saint and *bhaktha*. For the behoof of his disciples he became an ideal *bhaktha* himself, and it needs no

saying, that he acted his part with consummate skill.

To those who believe neither in a *before* nor in a *beyond*, or covet nothing more than the gifts of this world, "Gauranga's life" may not be of much benefit; but to one whose aims and ideals of life transcend the pleasures of the sense and the intellect, I have no doubt that it will do some useful service.

Mr. Shishir Kumar Ghose, a distinguished author and a great *bhaktha* himself, has written the biography in choice English prose under the title of 'Lord Gauranga or Salvation for all' with materials gathered from the several Sanscrit and Bengali works extant on the great man. He got it printed and published at the 'Patrika' office Calcutta, in two parts, of the first of which and two chapters of the second my humble work is a free rendering into Telugu verse. I have put it into verse advisedly; for poetry is certainly a more fitting garb for *bhakthi* than prose.

If I am spared, and if this part meets with any appreciable degree of public recognition, in other words, if you, my friend, do not feel it out of date, and one too many in the growing modern Telugu literature, I shall, God willing, also attempt the translation of the rest of Part II and complete the work.

I trust the greatness of the hero, coupled with your kind indulgence will cover the many defects of my translation. May you feel the soul-uplifting and sanctifying touch of Lord Gauranga and have in abundance the blessings of *bhakthi* and eternal joy from Him! Good-bye!

PITHAPURAM.
10-5-1912.

Your well-wishing,

K. NARASIMHAM.

శ్రీరామా.

పీఠిక.

ఆంధ్రమహాజనులారా!

ఈగ్రంథ ముత్తరహిందుస్థానమున నవద్వీపపట్టణంబున నవతరించిన యొకమహాపురుషునిచరిత్రము. శుష్కతర్కములును ననుభవరహితము లైనవాఙ్మాత్రవేదాంతములును ప్రబలి దేశము పాడగుచుండఁగా శ్రీమద్భగవద్గీతావాక్యానుసారముగ నీయన యుద్భవించి భక్తిమార్గోత్కృష్టతనుస్థాపించి యెందఱినో తరింపఁజేసెనని గ్రంథములవలనఁ గానవచ్చుచున్నది. ఈకారణముచేతనే యుత్తరదేశమున బహుజను లీయన నపరకృష్ణావతారముగ భావించి పూజించుచున్నారు. ఈయనకు నిమాయియనియు విశ్వంభరుఁడనియు గౌరాంగుఁడనియుఁ జైతన్యస్వామియనియుఁ బెక్కునామములుగలవు. ఈయనజన్మించి యిప్పటికి నాలుగువందల యిరువదియేండ్ల కెక్కుడైనది. ఇతఁడు కల్పితపురుషుఁడుగాఁడు.

వంగ గీర్వాణ భాషాగ్రంథములననుసరించి యీయనపావనచరిత్రము నాంగ్లేయభాషలో వచనకావ్యముగ మృదుమధురశైలిని మహాభక్తుఁడైన 'శిశిరకుమారఘోషు' గారురచియించి కలకత్తాలోనున్న శ్రీ 'పత్రికా' ముద్రాక్షరశాలయందు రెండుసంపుటములుగ ముద్రింపించిరి. నేను నరసాపురమున నుపాధ్యాయుఁడనుగా నున్నప్పు డీగ్రంథముంజదువుట తటస్థించెను. అప్పుడు కొన్నికొన్నిపట్లు హృదయముఁగరఁగించి కన్నీళ్లుగాఱిపించు సంతరసవంతములుగఁ గాన్పించినవి. బ్రదికియుండిన భగవత్కృపచే నెప్పుడో యీగ్రంథమాంధ్రీకరించి జ

న్నము సఫలముగావించుకొనవలయు ననుతలంపొక్కటి కలిగెను. పిమ్మట నేను శ్రీ రామకృష్ణపరమహంస చరిత్రమును దద్బోధనములును బద్యములుగ వ్రాయునప్పుడం దచ్చటచ్చట శ్రీ గౌరాంగభక్తింగూర్చి యామహామహునిచే నుడువఁబడిన గౌరవ ప్రశంసాసూచకభాషణంబు లాతలంపును బలపఱిచెను.

ఎట్టకేలకు నాయుద్యమము నెఱవేర్చుకొనఁబూని కొంతభాగ, మనఁగా నిరువదియాశ్వాసములకథను, బద్యరూపముగాఁ దెనిఁగించి యందుఁ గొన్నియాశ్వాసములు తణుకులో నున్నసువర్ణలేఖాపత్రిక లోఁ బ్రచురింపించితిని.

దినదినాభివృద్ధిఁ గాంచుచున్న కుక్షింభరి వ్యాపారాదిక్లేశములచే వలయు తీఱుపాటు లేమిం జేసి యిప్పటి కింతటితోఁ జాలించి యయినంతవఱ కొకభాగముగఁ దీయింప నిశ్చయించినాఁడను.

అయినదాక సగమున కెక్కువ. కావలసినది పదునాలుగాశ్వాసములభాగము, సగమునకుందక్కువ. తీఱిక చూచుకొని, యీప్రకటింపఁబడిన ప్రథమభాగమునందుఁ జదువరులకుండు నాదరణముం జూచికొని గ్రంథము పూర్ణము చేయువలయు ననుకుతూహలముగలదు. ఈనా మనోరథము సఫలమగునో విఫలమగునో యది భగవదధీనము.

ఏతద్గ్రంథాంధ్రీకరణమునకు నన్నుఁ బ్రేరేచినది శ్రీగౌరాంగస్వామి దివ్యానందప్రదప్రశస్తభక్తిగాని నాయల్పకవితాకౌశలముగాదు. రసపుష్టికై కథాసత్యభంగముగాకుండ నచ్చటచ్చట నించుక పెంచి వర్ణించితిని. కొన్నిచోట్లఁ గుదించుటయుం గూడఁ జేసితిని. భాషాంతరీకరణ సౌకర్యాదులకోస మిట్లు గావింపవలసివచ్చెను.

ఇందెంతైన దోషములున్నచోఁ బెద్దలు నన్నుమన్నించి వాత్స

ల్యపూర్వకముగ వానిఁగనఁబఱిచి మత్కృతజ్ఞతాభివందనము లందు కొందుఁగాత !

నా మొదటిగ్రంథమునందువలెనే యిందుంగూడ నక్కడక్కడ 'నించు' గాగమయతులును 'నడుక' వంటిక్త్వార్థకరూపములును, విపులముగ రేఫ శకటరేఫములకు యతిప్రాసములును గానంబడును. ఇండ్లలో మాటలాడుకొనునట్లే గ్రంథముల వ్రాయుఁడనియు యతిప్రాసముల నావలకు సాగనంపుఁడనియు బోధించుకాలమున నీకొలఁదిస్వాతంత్ర్య మంతగణనీయము కాదనియు క్షంతవ్యమనియు నాయభిప్రాయము.

పిఠాపురము. 10-5-1912. ఇట్లు విన్నవించువిధేయుఁడు,
కూచి నరసింహము.

శ్రీరస్తు.

శ్రీరామచంద్రపరబ్రహ్మణేనమః

శ్రీగౌరాంగచరిత్రము.

ప్రథమాశ్వాసము.

శ్రీకమలోద్భవాండము వ ♦ శీకృతకాయముగా గ్రహించి జీ
వాకృతినందు నిండు పర ♦ మాత్మయె తానయి మానుషత్వమున్
గైకొని భక్తవర్యులకుఁ ♦ గన్నులపండువు సేయ రాముఁడై
యేకరుణాకరుం డవత ♦ రించె నతండలరించు మత్కృతిన్.

గీ. ఐహికార్థపరిశ్రమ ♦ మందుఁ జిక్కి
మనము నవు డప్డ లౌకిక ♦ మార్గమునకుఁ
ద్రిప్పి నేనెట్లొ శ్రీరామ ♦ కృష్ణ పరమ
హంస చరితంబు వ్రాసి ధ ♦ న్యతనుగంటి. 2

చ. ఒకఫలము న్భుజింప మఱి ♦ యొక్కఫలంబు మెసంగఁ బుట్టుఁ గో
రిక మనమందు నీగతిని ♦ వృత్తి మహాపథవర్తన ప్రబో
ధకుఁడగు నొక్క యోగిచరి♦తంబు లిఖించి ముగింప నట్టివా
నికథ మఱొండు వ్రాయఁగ జ ♦ నించెను గోరిక నాకు నెమ్మదిన్. 3

గీ. భరతఖండోత్తరమున ను ♦ ద్భవమునొంది
భక్తి మూర్తిభవించి చూ ♦ పట్టెననఁగ

శ్రీరస్తు.

శ్రీరామచంద్రపరబ్రహ్మణేనమః

శ్రీ గౌరాంగచరిత్రము.

ప్రథమాశ్వాసము.

శ్రీకమలోద్భవాండము వ ◆ శీకృతకాయముగా గ్రహించి జీ
వాకృతి నందు నిండు పర ◆ మాత్మయె తానయి మానుషత్వమున్
గైకొని భక్తవర్యులకుఁ ◆ గన్నులపండువు సేయు రాముఁడై
యేకరుణాకరుం డవత ◆ రించె నతండలరించు మత్కృతిన్.

గీ. ఐహికార్థపరిశ్రమ ◆ మందుఁ జిక్కి
మనము నపు డొప్ప లౌకిక ◆ మార్గమునకుఁ
ద్రిప్పి నేనెట్లొ శ్రీరామ ◆ కృష్ణ పరమ
హంస చరితంబు వ్రాసి ధ ◆ న్యతనుగంటి. 2

చ. ఒకఫలము న్భజింప మఱి ◆ యొక్కఫలంబు మెసంగఁ బుట్టుఁ గో
రిక మనమందు నీగతిని ◆ వృత్తి మహాపథవర్తన ప్రబో
ధకుఁడగు నొక్క యోగిచరి ◆ తంబు లిఖించి ముగింప నట్టివా
నికథ మఱొండు వ్రాయఁగ జ ◆ నించెను గోరిక నాకు నెమ్మదిన్. 3

గీ. భరతఖండోత్తరమున ను ◆ ద్భవమునొంది
భక్తి మూర్తిభవించి చూ ◆ పట్టెననఁగ

ల్యపూర్వకముగ వానిఁగనఁబఱిచి మత్కృతజ్ఞతాభివందనము లందు కొందుఁగాత !

నా మొదటిగ్రంథమునందువలెనే యిందుంగూడ నక్కడక్కడ 'నించు' గాగమయతులును 'వండుక' వంటి క్త్వార్థకరూపములును, విపులముగ రేఫ శకటరేఫములకు యతిప్రాసములును గానంబడును. ఇండ్లలో మాటలాడుకొనునట్లే గ్రంథముల వ్రాయుఁడనియు యతిప్రాసముల నావలకు సాగనంపుఁడనియు బోధించుకాలమున నీకొలఁదిస్వాతంత్ర్య మంతగణనీయము కాదనియు క్షంతవ్యమనియు నాయభిప్రాయము.

పిఠాపురము.
10-5-1912.

ఇట్లు విన్నవించువిధేయుఁడు,
కూ చి న ర సిం హ ము.

శ్రీరస్తు.

శ్రీరామచంద్రపరబ్రహ్మణేనమః

శ్రీ గౌరాంగచరిత్రము.

ప్రథమాశ్వాసము.

శ్రీకమలోద్భవాండము వ • శీకృతకాయముగా గ్రహించి జీ
వాకృతి నందు నిండు పర • మాత్మయె తానయి మానుషత్వముం
గైకొని భక్తవర్యులకుఁ • గన్నులపండువు సేయ రాముఁడై
యేకరుణాకరుం డవత • రించె నతండలరించు మత్కృతిన్.

గీ. ఐహికార్థపరిశ్రమ • మందుఁ జిక్కి
మనము నవు డొప్ప లౌకిక • మార్గమునకుఁ
త్రిప్పి నేనెట్లొ శ్రీరామ • కృష్ణ పరమ
హంస చరితంబుఁ వ్రాసి ధ • న్యతనుగంటి. 2

చ. ఒకఫలము న్భుజింప మఱి • యొక్క ఫలంబు మెసంగఁ బుట్టుఁ గో
రిక మనమందు నీగతిని • వృత్తి మహాపథవర్తన ప్రబో
ధకుఁడగు నొక్క యోగిచరి • తంబు లిఖించి ముగింప నట్టివా
నికథ మఱొందు వ్రాయఁగ జ • నించెను గోరిక నాకు నెమ్మదిన్. 3

గీ. భరతఖండోత్తరమున ను • ద్భవమునొంది
భక్తి మూర్తిభవించి చూ • పట్టెననఁగ

ల్యపూర్వకముగ వానిఁగనఁబఱిచి మత్కృతజ్ఞతాభివందనము లందు కొందుకుగాత !

నా మొదటిగ్రంథమునందువలెనే యిందుంగూడ నక్కడక్కడ 'నించు' గాగమయతులును 'వాడుక' వంటిక్త్వార్థకరూపములును, విపులముగ రేఫ శకటరేఫములకు యతిప్రాసములును గానంబడును. ఇండ్లలో మాటలాడుకొనునట్లే గ్రంథములవ్రాయుఁడనియు యతిప్రాసముల నావలకు సాగనంపుఁడనియు బోధించుకాలమున నీకొలఁదిస్వాతంత్ర్య మంతగణనీయముకాదనియు క్షంతవ్యమనియు నాయభిప్రాయము.

పిఠాపురము. | ఇట్లు విన్నవించువిధేయుఁడు,
10-5-1912. | కూ చి న ర సిం హ ము.

విద్యుదాభశరీరుఁడై ♦ వెలసె నొకఁడు
భూమి గౌరాంగచైతన్య ♦ నామములను. 4

గీ. ధారిణి నవరకృష్ణావ ♦ తారమైన
యతని పావనకథను బ ♦ ద్యాత్మకముగఁ
దనివితీరంగ వ్రాసి త ♦ ద్గ్రంథమేను
వెండి మారామునకె సమ ♦ ర్పించువాఁడ. 5

చ. తరళతమంబు మానసము ♦ దాఁటుచునుండును గోఁతిరీతి బి
త్తరులయురోజభూధ్రముల ♦ దండకు నర్థము పైకి దాని నే
యురులబిగించిన న్నిలువ ♦ దుండదు తిన్నగఁ గాని భక్తులౌ
పురుషుల చెయ్యులంజొనుపఁ ♦ బొందు నొకించుక శాంతి వెంటనే.

గీ. ఎప్పుడును గాకపోయిన ♦ నిట్టి భక్త
వర్యులను గూర్చి చింతించి ♦ వ్రాయుచుండు
నప్పుడైనను సచ్చింత ♦ నామృతంబుఁ
గుదురుపడుచును నామది ♦ గ్రోలఁగల్గు. 7

గీ. కాన నాకిట్టిలాభంబుఁ ♦ గలుగఁజేయు
నుత్తమోత్తమ చైతన్య ♦ వృత్తములను
నేను బద్యాత్మకముగ నాం ♦ ధ్రీకరించి
యొనయుదును రూఢిగా మద ♦ భీష్టసిద్ధి. 8

గీ. జానకీనాథ! శ్రీరామ ♦ చంద్ర! త్వత్ప
దాంబుజములను దెలిపి యై ♦ నప్పుడెల్ల
నామనమునందు నిల్పి నీ ♦ నామమును వ
చించుటయె తక్క వేఱొండు ♦ చేతఁగాదు. 9

సీ. హురుమంజి ముత్యాల ♦ సరము లిచ్చెదనన్న
నీకయ్యొ నెలవు ర ♦ త్నాకరంబు

సిరులఁ గైకొని నీదు ♦ చెంతఁ జేరుదుసన్నుఁ
గలిమిచేడియ నీకుఁ ♦ గాంతయయ్యె
శాంతిచే నిన్ను మె ♦ ప్పింతునాయన్న నీ
క్రేవనే నివసించు ♦ క్ష్మావధూటి
వాగ్విజృంభణము గ ♦ న్పట్టవేఁడుదునన్న
వేనోళ్లఁబిలువ నీ ♦ పానువయ్యె

గీ. నీవిగానట్టి కించిజ్జ్ఞ ♦ తావిశిష్ట
మనుజధర్మంబు లెనసిన ♦ మనసుతోడ
నట్టులిట్టులు పద్యంబు ♦ లల్లి భక్తి
నెదుటఁబెట్టితిఁ గృతి స్వీక ♦ రింపు రామ. 10

గీ. అగ్ర శాఖాధరామరు ♦ లందు వినుతిఁ
గాంచు కూచివంశమున జ ♦ న్మించినాఁడఁ
బీఠికాపుర వాసుండ ♦ వెంకనార్య
సకును బుల్లమాంబకు జ్యేష్ఠ ♦ నందనుండ. 11

క. నరసింహాఖ్యుఁడ నేనీ
వఱకొక కృతి నీ కొసఁగిన ♦ వాఁడను భక్తిన్
గరములు జోడించితినో
కరుణాకర! నన్ను దీనుఁ ♦ గావుము రామా! 12

మ. పనిలేకుండినచోఁ గవిత్వమును జె ♦ ప్పంబోవు లేమానవుం
డను కాలం బరుదెంచెఁ దత్కవిత భ ♦ క్త్యావిష్క్రియారంభమై
నను వీక్షించుట గల్గుటెట్లు? ధరలో ♦ నన్విత్తకాంతాద్యుపా
ర్జన లోలాత్ములకు న్సుభక్తికిని దూ ♦ రంబయ్యె రామప్రభూ! 13

మ. మొదటం జేసిన రామకృష్ణచరితం ♦ బున్వేఁడఁగా స్వీకరిం
చి దయన్బ్రోచితివింక రెండవకృతి ♦ న్జేపట్టి రక్షింపు త

ప్పదు దీని న్నినుఁబోలుపూజ్యసుగుణ ♦ ప్రాజ్యన్వరున్జూచి నే
మదినూహించితి నీయఁద్వాదృశుఁడు రా♦మా!యొక్క నీవేసుమా.

ఉ. అక్కయుఁ జెల్లెలు న్నవతు ♦ లాదురు నీకు గృహంబునందు నే
చిక్కులు గల్గ వాఁడిని ♦ జెందవు కయ్యముల ; న్విరాళిచేఁ
బొక్కుచుఁ గృష్ణ కృష్ణయని ♦ బొబ్బలువెట్టెడి కన్నెయిద్ది వెం
వెక్కనయోనిసంభవ మ ♦ హీసుతవంటిది సుమ్మి రాఘవా. 15

గీ. పెద్దకృతికన్యశాంతిని ♦ వృత్తిపథము
వదల కొకచాయనుండు నీ ♦ వంటిచాన
రెండవది ప్రౌఢ నిను వంచి ♦ హృదయకర్ష
ణంబుసేయక యూరకుం ♦ డదుర రామ! 16

గీ. ఐన దక్షిణనాయక ♦ ఖ్యాతిఁగాంచు
నీవు సమవర్తనంబున ♦ నిన్నుఁగట్టు
కొనిన కాంతల నొకరీతి ♦ మనుతు వనెదు
నాసతో దీని నీపాలు ♦ చేసినాఁడ. 17

చ. పలుకులఁ దేనెలూరఁగను ♦ భాగవతంబుఁ దెనుంగుచేసి నీ
పాలఁతిఁగ దానినిచ్చెఁగద ♦ పోతన ; దానను నాకు బందుగై
వెలయునతండు ; నీవు మము ♦ భేదముసేయక చూడఁగావలెన్
దెలివికిఁ బేదనైనఁ గుల ♦ దృష్టిని దక్కువఁగాను వానికిన్. 18

గీ. ఇంక నొకమాటచెప్పి చా ♦ లింతురామ!
యనృత జడదుఃఖమయతను ♦ జనిత కష్ట
ములకు దొలఁగించి నామనం ♦ బును ద్వదీయ
విమల చరణాబ్జములఁ గట్టి ♦ వేయుమయ్య. 19

కథాప్రారంభము.

సీ. ఈరేడువందల ♦ యెనుబదియాఱవ
యాంగ్లేయవర్షంబు ♦ నందు ఫాల్గు
నమునందు మంచి పు ♦ న్నమరేయి శుభముహూ
ర్తంబునఁ జంద్రోప ♦ రాగకాల
మరుదెంచెనని జను ♦ ల్హరిహరియనికేక
లిడుతఱి గంగకు ♦ నిరుకెలఁకుల
నలరారి కళలకు ♦ నెలవౌ నవద్వీప
పట్టణంబున మహా ♦ భాగవిప్ర
గీ. వరశచీజగన్నాథ గ ♦ ర్భమునఁ బుట్టె
దివ్యమంగళ విగ్రహో ♦ ద్దీపితుండు
కృష్ణ నవతారమని కీర్తి ♦ కెక్కినట్టి
నరశిఖామణి గౌరాంగ ♦ నామకుండు. 1
క. మును శ్రీకృష్ణుఁడుపుట్టిన
ఘన సద్గ్రహకూట యుక్త ♦ కాలమె గౌరాం
గుని భవ్యజననకాలం
బని చెప్పఁగఁ జొచ్చిరచటి ♦ జ్యౌతిషికవరుల్. 2
గీ. అఖిలవిద్యలకును గాణ ♦ యాచియైన
యా నవద్వీప మణ్డల ♦ రారుచుండె
సకల శాస్త్రజ్ఞపండిత ♦ సార్వభౌమ
బిరుదభృద్వాసుదేవుఁడ ♦ న్విప్రుచేత. 3
ఆ. చదువు చదువులకును ♦ సద్భక్తియే ముఖ్య
మైన యర్థమనుచు ♦ నఖిలపండి

తాళి నొప్పఁజేసి ♦ పాలించుకొఱకుఁ జై
తన్యుఁ డుదయమందె ♦ ధరనటంద్రు. 4

గీ. ఆజగన్నాథ మిశ్రునగృ ♦ హంబుపొంత
నొకవిపులనింబ వృక్షరా ♦ జముండ దాని
క్రిందఁ గట్టిన యొకశాల ♦ యందు నుదయ
మందె గౌరాంగుఁ డఖిల లో ♦ కావనుండు. 5

క. భూపతన మైనవెంటనె
యాపాపఁడు జీవచిహ్న ♦ మగపఱుపమి సం
తాపముఁజెందుచు సావిక
యూపిరిఁ దెప్పింపఁజేసె ♦ నుపచారములన్. 6

గీ. పెద్దవడికిని దేఱి యూ ♦ పిరినిఁగొనఁగ
సాగె శిశువంత మంతర ♦ సాని, తల్లి,
తండ్రి, యచటికి వచ్చిన ♦ తక్కుబంధు
వరులు నలరిరి పాపఁడు ♦ బ్రదికెనంచు. 7

గీ. మాతకడుపునఁ బండ్రెండు ♦ మాసములును
నిలిచి పదుమూఁడవనెల నీ ♦ వలకు వచ్చెఁ
గాన సామాన్యశిశువుల ♦ కంటె మిగులఁ
బెద్దమేనను బుట్టె నా ♦ ముద్దుబిడ్డ. 8

గీ. తండ్రి విశ్వంభరుండని ♦ తల్లి నిమియ
టంచు నతనిఁ బిలుతురు ; స ♦ న్న్యాసమందు
వెనుక శ్రీకృష్ణచైతన్యుఁ ♦ డనెడు పేరు
వచ్చె నతనికి హరిభక్తిఁ ♦ దెచ్చుకతన. 9

క. కరఁగించిన బంగారము
తెఱఁగున మిసమిసలుగ్రుక్కు ♦ దివ్యతనువుతో

మెఱయుటచేఁ దద్భక్తులు
గరమర్మిలిఁ బిలుతురతని ♦ గౌరాంగాఖ్యన్. 10

గీ. తొలుత నెనమండ్రుకూఁతులు ♦ గలిగి యితని
తల్లిదండ్రుల కవల నం ♦ దఱును బోయి
రంతటను బుట్టె విశ్వరూ ♦ పాహ్వయుండు;
పిదపఁ బదియేండ్ల కితఁ డా ♦ విర్భవించె. 11

చ. చిడిముడిఁ జెందుపాదములఁ ♦ జిన్నెలుసూపెడు మోముతోడఁ బు
త్తడి నిరసించు మైజిగిని ♦ దామరసంబులఁ గేరుకన్నులన్
దుడుకుల లేఁతనవ్వులను ♦ దొరపుమేననుఁ గన్నవారికిన్
గడపటి బిడ్డమైయితఁడు ♦ గన్నుల పండువుసేయు నిచ్చలున్. 12

ఉ. అందఱఁ బోలియుండక వ ♦ యస్సును దాఁటిన యున్నతత్వమున్
బొంది దృఢత్వమున్గలిగి ♦ పూర్ణశరీర సుఖాప్తి మించి త
న్నొందఱు సుందరుల్గరము ♦ లిచ్చుచు దగ్గఱఁ దీయఁగోరినన్
సందిటఁ జిక్కకుండ నిమి ♦ చానలఁ దా నలయించుఁ బ్రోడమై.

గీ. ఎప్పుడేనియు బాలకుం ♦ డేడ్పువెట్టఁ
దల్లిదండ్రుల చిత్తము ♦ ల్దల్లడిల్లు
నర్భకుఁడు మిన్నకుండు నే ♦ డ్పంతవదలి
తనచెవికి హరినామంబు ♦ దాఁకఁగానె. 14

ఉ. ప్రాఁకువయస్సునం దుడుకు ♦ పాటున బాటకు గంగచెంతకుం
బ్రాఁకునొ యేమొ బాలుఁడని ♦ మాతయుఁ దండ్రియు వానివైపు ప్రా
నీక యతండు నిల్చుకడ ♦ నే నిలుచుందురు; కష్టమేని స్వ
ర్లోకసుఖంబుగాదె! సుత ♦ లోలత గన్నులఁ గప్పువారికిన్. 15

ఆ. వెనుక నెవ్వరైనఁ ♦ దనుఁబట్టవచ్చిన
దొరకక నిమిశిశువు ♦ పరువులిడును

వానిఁజూచి శచి య ♦ పారమోదంబందుఁ
దోడివారి వచ్చి ♦ చూడుఁడనుచు. 16

క. ఇరుగుపొరుగువారలుఁ దన
కొఱకై శ్రమమెంత పుచ్చు♦కొనిన నసిగాఁ
దిరుగక పలుదుండగముల
నెఱకాఁడై చేయుచుండు ♦ నిమి యెల్లపుడున్. 17

వ. ఒక్కనాఁ డతండు. 18

క. వికవికనవ్వుచుఁ, బ్రాఁకెడు
నొక పాముంబట్టి చేత ♦ నూఁపి విడిచెఁ గా
ని కఱన కదివ్రోయెను బా
లకుఁ డమ్మా! బ్రదికెనం చ ♦ లర నచటిజనుల్. 19

ఆ. నగలుదాల్చి పట్ట ♦ పగ లితం డొకవీథి
నాడుకొనుచునుండ ♦ నచటి కొక్క
మేఘమాలియనెడు ♦ మేటితెక్కలికాఁడు
వచ్చి వానిఁగొంచు ♦ వడిగఁ జనుచు. 20

ఆ. తొడవు లొలిచి బాలు ♦ దోర్చెడుబుద్ధితో
సాగి కొంతదవ్వు ♦ చంకబిడ్డఁ
గ్రిందదించి యగ్ని ♦ కీలలఁ గ్రిందు వ
ఱిచెడు నతనిమేని ♦ రుచులఁగాంచి. 21

క. వాఁ డిట్లనిచింతించెను
వీఁ డెక్కడినరుఁడు? కాఁడు ♦ పృథ్వీస్థలి ను
న్నాఁడే యిట్టిఁడు? నిర్జరు
పోఁడిమి గంధర్వసారుఁ ♦ బొడచూపునిటన్. 22

ఆ. శిశువుఁజంప నాకుఁ ♦ జేతు లెట్లాడును
ఘోరకృత్యమెంత ♦ క్రూరవృత్తి
యింత పాపినంచు ♦ నెఱుఁగనైతిని నేను
వీని నింటియొద్ద ♦ విడిచివత్తు. 23

క. అని బాలకు ముద్దిడి యా
తనిఁగొని మెల్లఁగను డించెఁ ♦ దద్గృహముకడన్
వెనుకటి వృత్తిని వీడుచు
మునిపోల్కి మిగిలినకాల ♦ ముం దాఁ గడపెన్. 24

వ. ఇంక గౌరాంగు నింటిలోనివారు. 25

శా. బాలుం డెక్కడికేగెనంచు వెదకం ♦ బల్త్రోవలం బోయి యే
మూల న్వానిని గాంచ కింటికడ రొ ♦ మ్ము ల్గొట్టికొంచేడ్చు న
వ్వేళం దిన్నఁగవచ్చి తండ్రితొడపై ♦ బిడ్డండు గూర్చుండి ము
న్నేలాపోయెనో యెట్లు క్రమ్మఱిలి తా ♦ నేతెంచెనో చెప్పినన్. 26

క. మానాయన! యని కన్నుల
నానందాశ్రువులుగాఱ ♦ నతివత్సలతన్
సూనునిఁ గౌఁగిటఁ జేర్చుచు
మైనిమురఁగఁ జొచ్చిరతని ♦ మాతయుఁ బితయున్. 27

సీ. తప్తకాంచనతుల్య ♦ తనుదీప్తితోడఁ గెం
దళుకులమించు పా ♦ దములతోడ
రక్తమల్లికుట్మ క ♦ రంబులతోఁ బక్వ
బింబంబుఁ బోలెడు ♦ పెదవితోడ
మకరంద సిక్తతా ♦ మరస కించిత్కిన్న
రక్తరేఖోరు నే ♦ త్రములతోడఁ
దూఁచి పోసినరీతి ♦ స్థూలసూక్ష్మవిభాగ
లలితమా నవయవ ♦ లక్ష్మితోడ

గీ. సోయగపుఁజూడ్కులను మంచి ♦ సొబగుసడల
ముద్దులొలికెడు నగవుల ♦ మోదమొసఁగు
బాలకునిఁజూచి యెవఁడో దై ♦ వంబువచ్చి
పుట్టెనం చాడఁజొచ్చి రా ♦ ప్రోలిజనులు. 28

శా. చంకం బాలునిఁబెట్టుకొన్న చెలి వి ♦ స్ఫారప్రమోదాత్మయై
సంకోచించును డింప; డింభకుఁ డవి ♦ శ్రాంతి న్బురీసంవస
త్సంకేజాక్షులయొద్ద నుండు నిఁక నం ♦ బన్ధన్యఁగాఁజేయ సా
యంకాలంబునఁ గాని వీలుపడదా ♦ రా! యెట్టి బాలుండొకో. 29

మ. నిమి నిద్రించెడుకాలమందు నెదపై ♦ నిండారు శీతాంశు బిం
బము గాన్పించు; మిడుంగురు ల్గనఁబడున్ ♦ మైనంతటన్, సుప్త్యగా
రములో వింత మెఱుంగురూపము లవా ♦ ర్యప్రక్రియ న్ద్రిమ్మరున్
గొమరుండుండు తెఱంగుఁ జూచి శచి పా ♦ కున్కన్సోఁకుడస్పిలిచేన్.

శా. రక్షోభూతపిశాచబృందములు నా ♦ రాకేందు బింబాస్యనిం
గక్షుల్గట్టుక రేఁగివచ్చి నిసిలో ♦ గగ్గోలుగావింత్రు సం
రక్షింపుం డనురారులార; యని మం ♦ త్రప్రార్థనల్సేసి తా
రక్షుల్గట్టును మాత బాలకునికిం ♦ ద్రాసార్త చిత్తాబ్జయై. 31

చ. పితశయనించుస్థానమునఁ ♦ బిల్లఁడుగూడఁ బరున్న మేలటం
చతనిని లేపి వెళ్లుమని ♦ యాతని తండ్రినిఁగూడఁ బిల్చి నా
థ! తనయుఁ దీసికొండనఁగఁ ♦ దండ్రినిదాకొనుబిడ్డయొద్ద శ్రా
వ్యతరవుఁ గింకిణీరవము ♦ లచ్చెరువై విననయ్యెఁ దల్లికిన్. 32

ఆ. తండ్రిగూడవినుచుఁ ♦ దద్రిక్తపదకింకి
ణీక్వణం బతండు ♦ నెలఁతతోడఁ
బలికె నల్లకృష్ణ ♦ బాలకుండు మనకు
ముద్దుబిడ్డఁడౌచుఁ ♦ బుట్టెనంచు. 33

క. ఎది యెట్లున్నను బోనిం
దు ; దయాన్వితులౌచు మనబు ♦ డుత దేవతలో
ముదురే ! యనుశచి, పతితో
మది ముమ్మరమైనయట్టి ♦ మాతృప్రేమన్. 34

క. కొన్నాళ్లకుఁ దలిదండ్రులు
చిన్నికుమారునకుఁ జదువుఁ ♦ జెప్పించుటకై
తన్నగరపాఠశాలకు
నన్నిమి బాలకునిఁబంప ♦ నతఁడు దుడుకఁడై. 35

గీ. తల్లి తలదువ్వి మంచివ ♦ స్త్రములు దొడిగి
బడికిఁ బొమ్మని పంప నా ♦ వైపుసనక
యాటలమరగి వీథుల ♦ నాడి ప్రొర్లి
పాంసుధూసరితాంగుఁడై ♦ వచ్చుపఱల. 36

ఆ. తల్లియొడలుగడిగి ♦ తెల్లనివలువలు
తొడిగి తిరుగఁబంప ♦ బడికిఁజనక
తొంటిరీతి నతఁడు ♦ దుండగీఁడై సంచ
రించి చిక్కువెట్టు ♦ రెచ్చి మాత. 37

చ. అనుదినమాడియాడి కడ ♦ కర్భకుఁ డింటికిరాఁగ మాత, నా
యన ! గడు డస్సినావుగద ♦ రా ! ముఖపద్మము వాడిపోయె నెం
డను ; దనువంతఁ జెమ్మటల ♦ నానెను నీకెటు బుద్ధిసెప్పినన్
వినవుగదాయటంచుఁ దిని ♦ పించును సూనునకోర్కెమర్మిలిన్. 38

ఆ. ఇల్లుమఱచి యెప్పు ♦ డేనియు గొరాంగుఁ
డాటలాడుచుండ ♦ నతనిఁబట్టఁ
దల్లి వెంటఁబడినఁ ♦ దాఁ బర్వులిడు నామె
కందకుండ ముద్దు ♦ టుమగుదోయి. 39

క. వెనువెంటనె వడివడి నడ
చినఁ దాఁ జిక్కమిని రెండు ♦ చేతులు ఫాలం
బున నిడి రోఁజుచు నశ్రువు
లను రాలిచి మాత నిలువ ♦ లజ్జన్నిమియున్. 40

ఆ. వడిగనేగి మాత ♦ మెడచుట్టుఁ గరములు
రెండుఁ గదియఁజేసి ♦ వ్రేలియాడ
మున్నువడ్డకష్ట ♦ ముల నన్ని మఱచుచు
శచి సుఖించు బాలు ♦ స్పర్శమునను. 41

క. ఎన్నెన్ని దుడుకులొనరిచి
నన్నిమి సహియింపడఁట ఘ ♦ నంబగుప్రేమన్
దన్నుఁ గనిపెంచు నాశచి
కన్నులఁ దడిపెట్టనెట్టి ♦ కతమునసైనన్. 42

గీ. నాలుగైదేండ్ల ప్రాయంపు ♦ బాలుఁడోచుఁ
జూపఱందఱు వివశులై ♦ చూడనతఁడు
నర్తనముసేయు ; వారలా ♦ నందబాష్ప
ములను రాలుతు రైహికం ♦ బులనుమఱచి. 43

క. నర్తనము సేయుచోటన్
వర్తించెడువారు నాడ ♦ వాంఛించియు దు
ష్కీర్తి భయంబున నృత్యము
గర్తవ్యము గాదటంచుఁ ♦ గావింపరటుల్. 44

ఆ. బాబు! నృత్యమాడ ♦ వా! యొక్కసారి యం
చాఁడువారుఁ బురుషు ♦ లతనిఁ బిలిచి
చక్కెరయును బండ్లుఁ ♦ గ్రుక్కి చేదోయిని
ముద్దులిడుదు రతని ♦ మోవిసంతసి. 45

సీ. పున్నమజాబిల్లిఁ ♦ బోలు మోమలరార
నవయువపుంజ సౌ ♦ ష్ఠవము మీఱ
నారోగ్యలక్ష్మివి ♦ హారవాటికయాఁచు
రంగారు వెడఁదయు ♦ రమ్ముగ్రాలఁ
బిడికిటఁబట్టంగ ♦ వీలైన లేఁగౌను
చుట్టుఁగట్టిన పట్టు ♦ దట్టియొప్ప
ననువుగా నొసటఁ బె ♦ ట్టిన ముద్దుతిలకంబు
నెమ్మోమునకు వింత ♦ నీటొసంగఁ
గీ. దిమిర సన్నిభ కేశపా ♦ శమునవిడిన
క్రొంబసిఁడి రంగుపూలొక ♦ డంబుఁదేర
డింభకుండింట నర్తించు ♦ తీవిఁగాంచు
భాగ్యమేభాగ్య మితరంబు ♦ భాగ్యమౌనె? 46
క. హరిహరియని నిమియాడెడు
తఱి శచియును జూమనట్టి ♦ తరుణీమణులున్
గరతాళంబులవేయుచుఁ
బరవశలై పోదు రెపుడి ♦ బాలునిభంగిన్. 47
మ. నిమి నాట్యంబును జల్ప్రద్రష్టలకెవే ♦ నింద్రుష్టముల్గావుగా
తమ క్రమోలన్నిలుచుండు బాలుఁడొకఁడే ♦ తక్కం; బ్రపంచంబుదుః
ఖమయంబ న్వచనంబు గల్లయగు లో ♦ కంబెల్ల నానందపూ
ర్ణ మహాంభోనిధి వీచికానిచయమ ♦ గ్నంబట్టు కన్పట్టెడున్. 48
గీ. తోడిబాలురతోఁ జేరి ♦ యాడునపుడు
వారుఁగూడను జైతన్య ♦ బాలుతోడ
నాడలుదెలియక నాట్యంబు ♦ నొనరుపుదురు
పొరలుచును నేలపై హరి ♦ హరియటంచుః 49

క. విని యాకేకలు వీథిని
దనతనయుని చేష్టలనుచుఁ ♦ దక్షణమటకుం
జనుదెంచి ధూళిఁ దులుపుచుఁ
గొనిపోవును దల్లి బాల ♦ కు న్గృహమునకున్. 50

సీ. అడవిపూదండలు ♦ మెడచుట్టు ధరియించి
యన్యోన్యహస్తగ్ర ♦ హణ మొనర్చి
నిమిసఖు ల్గుమిఁగట్టి ♦ నిమిచుట్టు హరిహరీ
యనిపాడు చొకదిన ♦ మందు నర్త
నముసల్ప మున్న రా ♦ సముఁ జేయు చెలువొప్ప
నపు డొకముదుసలి ♦ యైన పండి
తుం డటువోవుచుఁ ♦ ద్రోవఁ జిత్రముఁ జూడ
నొక్కింతసేపు దా ♦ నుండి వివశుఁ

ఆ. డౌచు వారిఁజేరి ♦ యాతండుఁ గూడ శ్రీ
హరిహరీయటంచు ♦ నాడసాగ
సద్దు వినుచువచ్చి ♦ శచి నిమిఁగొనిపోవ
వృద్ధపండితుండు ♦ స్మృతినిబొరసి. 51

క. ఇదియేమిచోద్యమో! నా
కుఁ దగునె? యిటువంటి బాల ♦ కులతో నాటల్
ముదిమనము వికలమయ్యెం
గద! యని పరువెత్తెనెదను ♦ గదిరినలజ్జన్. 52

చ. సతి సుతవత్సపాతమున ♦ సాత్వికుఁ డల్లరివాఁడుగాఁడు మా
సుతుఁ డిదియేమిపావ మొక ♦ చోటను నిల్వఁగ నీయరర్భకుల్
రతనమువంటి పాపనికి ♦ రట్టులు అవ్వలు దెత్తురమ్మ! యం
చితరులపైన నేరమిడు; ♦ నెవ్వతెదూఱును గన్నబిడ్డనిన్? 53

సీ. ఒకఁ మాపునందు న ♦ ర్భకునిఁజోకొట్టఁ దా
మఱచి కన్నుమూసిన ♦ మాతయురము
పైనెక్కి తత్కర ♦ ద్వయము చేతులఁబట్టి
యట్టిట్టు నిమియూఁగి ♦ యాడుచుండఁ
దల్లి బాలకుఁజూచి ♦ దగ్గఱగాఁదీసి
వెఱ్ఱివాఁడవుగదా! ♦ కుఱ్ఱ! యనినఁ
దల్లి! నేఁగాను నేఁ ♦ దక్కఁ దక్కినవార
లందఱు పిచ్చివాం ♦ డ్రనియె బిడ్డ;
ఆ. నాలుగేండ్లకూన ♦ నాతోడ నెటువల్కె
నో! వినుండటంచు ♦ నువిద పతిని
బిలిచి చెప్ప దంప ♦ తు లతిమోదాశ్చర్య
ములను జెంది నిమికి ♦ ముద్దులిడిరి. 54
మ. పురిలోనుండెడు తక్కుబాలుర క్రియ ♦ న్పాత్రంబు చేనూని శా
నరుగంబోవక పాఠశాలకును గా ♦ దాంగుండు క్రీడాసినో
దరతి న్గంగకుఱంగట న్దిరుగఁ గ్రో ♦ ధస్వాంతుఁడై యొక్కనాఁ
డరిగె న్బెత్తముఁదాల్చి తండ్రి సుత శి ♦ క్షానూన సంరంభియై. 55
క. అరుగు జగన్నాథ ధరా
మరు వెంట న్బచియు నరిగె ♦ మాతృప్రేమన్
స్మరసుకుమారుఁ గుమారున్
గోఱకొఱ లాడుచును దండ్రి ♦ గొట్టునటంచున్. 56
క. చేరెడు కన్నులతో బం
గారవు బొమ్మవలె గంగ ♦ గట్టున సఖులా
రా! రండని యాడెడు నా
గారాంగునిబట్టి తండ్రి ♦ కసరుచునుండన్. 57

చ. వడివడివచ్చి మాత నిమి ♦ బాలకు వెక్కసుఁదీసి యొక్కచే,
నొడయుని చేతివేత్రమును ♦ నొయ్యన రెండవచేతలాగి యీ
బుడుతనిఁగొట్టె నింతచల ♦ మున్వహియింపఁగనేల యాగ్రహం
బుడిగి క్షమింపుఁడంచుఁ బతి ♦ నెట్టులకో బతిమాలె దీనయై. 58

క. జనకుని కనలుంగని త
త్తనయుఁడు తనపెదవులతను ♦ ధనువుపగిది వం
చి, నయనముల శోకాశ్రువు
లను నింపిన, నతనిమోము ♦ లత్తుకయయ్యెన్. 59

క. అటులేడ్చెడు బాలకునిం
దటుకునఁ గౌఁగిటను గ్రుచ్చి ♦ తండ్రీ! నాకెం
తటి పాపమురా! నినుఁ గొ
ట్టుటయని శచితోడ జనకుఁ ♦ డు న్విలపించెన్. 60

గీ. తండ్రిభయ మన్నభయమును ♦ దక్క నిమికి
మాతయెడ నెంతమాత్రము ♦ భీతిలేదు
పంచవర్ష వయస్కుఁడై ♦ పాఠముల న
తండు సదువక క్రీడలఁ ♦ దవులు నెపుడు. 61

గీ. పూర్వకాలంపుఁ బాలఁతుల ♦ పోల్కి శచియు
ఛాందసాచార విసర సం ♦ సక్తయౌచు
నుండుటీక్షించి నిమి బాల ♦ కుండు నాప
వవియువియు నంటి విసిగించు ♦ నాగడమున. 62

ఆ. ముట్టరాని శునక ♦ ముఖ్యమృగంబులు
వండి విడిచినట్టి ♦ కుండపెంకు
లంటి తల్లిమనసు ♦ నార్తి నొందించెడి
బాలుఁజూచి యామె ♦ వలికెనిట్లు. 63

శా. ఔరా! బాలక! యుత్తమోత్తమపుఁ బ్రా♦హ్మణ్యంబుఁ బ్రాపించి, యా
చారంబందున వీతిహోత్రుఁడను న♦చ్ఛఖ్యాతిఁ బెంపెక్కు నా
సూరిగ్రామణికి జ్జనించి, యకటా! ♦ శూద్రుల్ప్రవర్తించు నీ
దారిం బోవఁగఁ బాడియే? కులము నిం♦దం జెందదే యిట్టిచోన్?

క. చక్కఁగఁ బాఠము చదువుచు
నక్కడ కిక్కడకుఁ బోయి ♦ యవగడములలోఁ
జిక్క చెడ కితరబాలుర
కెక్కుడుగా నుండఁగూడ♦దే? నాతండ్రీ. 65

క. అనుమాటలు నిమివిని యో
జననీ! బాహ్యమగునట్టి ♦ శౌచంబిల నె
వ్వనికగునమ్మా ఫలకర?
మన నివ్వెఱఁగొంది స్థాణు♦వై శచి నిలిచెన్. 66

ఉ. కొంటెతనంబు మానవని ♦ కోపముతో నొకనాఁడు తల్లి వె
న్నంటి చనంగ నామెకతఁ ♦ డందక పర్వులువెట్టి వీథిలోఁ
బొంటలపోగులెక్క, నటు ♦ వెళ్లుట కంకిలియాట నామె నీ
వంటినుతుండు పుట్టఁడిల ♦ వత్స! యనెన్ప్రియసంకులాత్మయై. 67

చ. ఒకదినమందుఁ బంచమకు♦లోద్భవుఁడొక్కఁడు ప్రూవుచుండఁగొం
కక నిమి వానిఁదాఁకి శచి ♦ గట్టిగఁ గూఁకలువెట్టుచుండ నా
మెకడకునేగి ముట్టుకొన ♦ మేకొన, భీతిని ధూర్తయంచు నిం
టికిఁజని సేసెనామె నిమి ♦ నిం జొరనీక కవాటబంధమున్. 68

సీ. మోమిచ్చి నాతండ్రి ♦ ముద్దుగైకొమ్మన్న
వలదని యాస్య మ ♦ వ్వలకుఁద్రిప్పు
తేనెపలుకులు వల్కు ♦ దే? యన్న నోపల
వంచి తా మూతి బి ♦ గించుకొనును

నామాటలాలింప ♦ వేమన్నఁ జేదోయి
ముసిముసినగవుల ♦ మొగముఁగప్పఁ
బలుక విప్పుడెనీవు ♦ వార్ధకంబున నన్నుఁ
బోషింతువా! యన్న ♦ మోవివిఱుచు

గీ. నేను బోయినతరువాత ♦ నిన్ను నెవరు
చూచి నామాడ్కి లాలింపఁ ♦ జొత్తురన్న
మిన్నకుండును బలుకక; ♦ కన్నతల్లి
నిట్లు వేధించు నిమి ధూర్త ♦ వృత్తిఁ దాల్చి. 69

క. మాతృకుమారకు లెడనెడ
నీతీరున జగడమాడి ♦ యిర్వురు మరలన్
గాతుకమున నన్యోన్య
ప్రీతి న్మెలఁగుదురు మఱచి ♦ వేరంబెల్లన్. 70

ఉ. ఐదవయేఁట నొక్కదిన ♦ మందున బాలుఁ డకారణంబుగా
ఖేదపరీతచిత్తుఁడయి ♦ కేల్గవఁ గన్నులుమూసికొంచు మో
మూఁదఁగ నేడ్చుచోనతని ♦ నూఱటపుచ్చుఁగఁ జెంతకేగి నీ
కేదిర గావలెన్నలుకు ♦ మీ! యని రాతని తల్లిదండ్రియున్. 71

ఉ. ఎంతగ వేఁడినన్బదు లొ ♦ కింతయుఁబల్కమిఁ దల్లిడాసి నీ
వింతగ నేడ్చు టేలనిమి! ♦ యీవిటు లేడ్చిన మాదుగుండె ల
త్యంతవిచారసంకులము ♦ లై చెడిపోవును గన్నతండ్రి! నీ
చింతకు మూలమెయ్యదియొ ♦ చెప్పుము తీర్చెద శక్తిగల్గినన్. 72

వ. అన నాబాలుం డిట్లనియె. 73

గీ. అమ్మ! యేకాదశీతిథి ♦ యగుట నేడు
మనయిరుగువారు జగదీశుఁ ♦ డును హిరణ్యుఁ
డును జనార్దనుకొఱకుఁ జే ♦ సిన నివేద్య

వస్తువులనన్ని నేఁ దిన ♦ వలయుఁ దెమ్మ! 74

ఆ. ఇట్లు వెక్కి వెక్కి ♦ యేడ్చెడుబాలుని
మాటలాలకించి ♦ మాతపితయు
నెల్లెఱుంగు నేఁడె ♦ యేకాదశియని నై
వేద్యమిడుదురనియుఁ ♦ బిల్లవాఁడు. 75

క. అని నివ్వెఱపడి వారలు
వనరంగాఁ జొచ్చిరిట్టి ♦ పాపపుఁబని చె
ల్లునె? యెట్టులియ్యఁదగుఁ గృ
ష్ణునకొసఁగుపదార్థములను ♦ సుతునకటంచున్. 76

మ. కరపృష్ఠంబున నక్షులన్నలుపు నా ♦ గౌరాంగునింజూచి హా
నిర! యోబాలక! నీకుఁ గృష్ణుకొఱకై ♦ నిర్ధారితంబైన యో
గిరమున్గోరఁగఁ గోరు మింకొకటియే ♦ క్రీడాపదార్థంబు నేఁ
ద్వరగాఁదెత్తుమటంచుఁ బల్కిరి శచీ♦తన్వంగియున్మిశ్రుఁడున్. 77

క. వలదొం డేదియు నదె గా
వలయునటం చూఱడిలక ♦ బాలకుఁడను నా
పలుకులు హిరణ్యజగదీ
శులు విని యేతెంచిరి నిమిఁ ♦ జూడన్దోడ్తోన్. 78

ఉ. లాలిత దివ్యవిగ్రహ వి ♦ లాస కళాపరిపూర్ణుఁడైన యా
బాలకుఁజూచి మర్త్యుఁడగు ♦ వాఁడిటువల్కుటయెట్లు? బాలగో
పాలుఁడె వీనిఁజొచ్చె మన ♦ పాలిటిదైవమటంచు భక్ష్యముల్
బాలుని ముందుపెట్టి రతి ♦ భక్తినివారలు, గోరినట్టుగన్. 79

గీ. పెట్టి మాముద్దునిమిబాల! ♦ విందు లార
గింపు తినునది యలచిన్ని ♦ కృష్ణుఁడుగద
యంచుఁబలికిరి; వీరలే ♦ యైరి పిదప

నతనిశిష్యులలో ముఖ్యు ♦ లైనవారు. 80.

గీ. కొన్ని తాఁదిని సఖులకుఁ ♦ గొన్ని పెట్టి
పాఱవైచెను మిగిలిన ♦ వస్తువులను
మాత చూచుచునుండె న ♦ చేతనయయి
వట్టికన్నుల నిలఁబడి ♦ ప్రతిమరీతి. 81

ఉ. పుత్తడిబొమ్మకీ చెనఁటి ♦ బుద్ధులుపుట్టెను దయ్యమంటెనో ?
చిత్తముచంచలించి యిటు ♦ సేయుచునుండెనొ బాలకుండటం
చత్తరళాయతాక్షి శచి ♦ యాదనుడెందము గొందలింప నా
పత్తరళైకదృష్టి ముది ♦ పైదలులంబిలిపించి యిట్లనెఁ. 82

సీ. నాపైన నిమిషిఁ బ్రా ♦ ణంబెన్నఁడును నన్నుఁ
గూడనిమాటయొ ♦ క్కటియుననఁడు
తెలివితేటల నన ♦ దృశుఁడు వాఁడీపురి
లోనుండు బాలుర ♦ లోననెల్ల
దుండగీఁడై యింటి ♦ కుండలన్నింటిని
వ్రక్కలుసేసిన ♦ వగవఁగాని
దేవతలకుఁబెట్టు ♦ పావననైవేద్య
వస్తువుల్మ్రింగు ని ♦ ర్భయతతోడ

ఆ. వంటకంబులంటు ♦ వలదన బాలుండు
దానె దేవుఁడంచుఁ ♦ డాను దాఁకు
వస్తువులు పవిత్ర ♦ వస్తువులగునంచుఁ
దగనిమాటలాడుఁ ♦ దల్లులార ! 83

క. ఏమియొనర్పుటకైనను
నామది గుదురుపడదంగ ♦ నామణులారా !
స్వామికృపయెట్టులున్నదొ !

యీమతకరి కొమరువ్రాఁత ♦ యెట్లున్నదియో! 84

వ. అనుటయు 85

గీ. మంత్రవేత్తలభార్యలు ♦ మహితసాంగ
వేదవేదాంతపారగ ♦ వృద్ధవనిత
లామెదైన్యంబుఁగాంచి య ♦ త్యంతఖిన్న
చిత్తలై తమపతుల ద ♦ ర్శించివచ్చి. 86

క. మావారిసడిగివచ్చితి
మోవనితా! నీదుబిడ్డ ♦ నొకచెనఁటిగ్రహం
బావేశించెనఁటమ్మా!
గావింపుము శక్తిపూజ ♦ గ్రహమువదలెడున్. 87

చ. అని శచితోడ వృద్ధసతు ♦ లాడెడువేళ మెఱుంగుఁడీఁగెలా
గున నరుదెంచి కట్టెదుటఁ ♦ గుఱ్ఱఁడు నిల్వఁగఁజూచి వారిలో
ననుగడువృద్ధయావనిత ♦ నాయన! భూసురవంశమందుఁ గ
ల్గినకొమరుండవేల యిటు ♦ గేలియొనర్చెదవయ్య! వేల్పులన్. 88

ఆ. గారవింపుబాబు! ♦ పాఱులవేల్పుల
ననిన నోరులమెడల ♦ నాదరంబు
భీతియేలనాకుఁ? ♦ బెఱవారె ననుఁజూచి
భయము భక్తిగలిగి ♦ బ్రదుకవలయు. 89

క. అన నిమిశచియావాక్యము
లనువిని విన్నారె! తల్లు ♦ లారా! యీబి
డ్డనిమిడిమేలపుఁజేష్టల
ననవేగమ శక్తిఁగొల్వ ♦ మనిరావనితల్. 90

చ. ఒకనినిఁజూడనీక శచి ♦ యొక్కతెయున్ బచనంబుసేసి బా
లకుమఱపించి పంపి పది ♦ లంబుగ భక్ష్యములన్ని చీరలో

నొకయెడఁగూర్చి శక్తికిడ ♦ నొంటరిగాఁ జనుచుండవచ్చెఁ ద
ల్లికి నెదురౌచు బాలుఁడుని ♦ లింప కళావిభవోజ్జ్వలాంగుఁడై. 91

ఆ. తల్లి మొగముసూచి ♦ తాగ్రహించెనో లేక
తాను సర్వవేత్త ♦ యైనకతనఁ
దెలిసికొనెనొ కాని ♦ తిన్నఁగభక్ష్యముల్
మూసినట్టిచెఱఁగు ♦ ముట్టికొనుచు. 92

క. చిఱునవ్వు నవ్వుచమ్మా!
త్వరపడి యెటకేగుచుంటి ♦ భక్ష్యంబులనీ
చెఱఁగున దాఁచెద వెందుల
కెఱిఁగింపుమటంచుఁ దల్లి ♦ కెదురైపలికెన్. 93

క. ఏలా యడ్డంబయ్యెదు
బాలక! నీవెచటనుండి ♦ వచ్చితివిటకున్
మేలైన ఖాద్యమధురఫ
లాళుల్గొనివత్తు నీకు ♦ నరుగుముతండ్రీ! 94

క. అని శచిమఱపింపఁగఁ బూ
నిననిమి, యోయమ్మ! యిపుడె ♦ నేనాఁకొంటిన్
దినెదను దెమ్మనియాచీ
రనుడాఁచిన కొన్ని బలిమి ♦ గ్రహియించిచనెన్. 95

క. బుడుతఁడొనర్చినఘోరపు
దుడుకుఁబనింగాంచి తల్లి ♦ దుఃఖంబున వి
ప్రుఁడవా! కావా! దుష్టుఁడ!
పడి గంగానదిని దనువుఁ ♦ బాసెదనిపుడే. 96

వ. అన నావాక్యంబులాలకించి చిఱునవ్వుతోఁ గొమరుండిట్లనియె. 97

గీ. సంతపింపకుమాయమ్మ! ♦ శక్తి నేను

దిన్న వంటకములచేతఁ ♦ దృప్తిఁ జెంది
సంతసించును గాని యొ ♦ క్కింత యేనిఁ
గోపపడ దిది నిజమను ♦ కొనుము తల్లి ! 98

గీ. అనిన మాటలు విని శచి ♦ యార ! దుష్ట
బాలకా ! నీకుఁ జెప్పెడు ♦ వాఁ డెవండు
లేఁడనుచు బిడ్డకును గీడు ♦ మూఁడునేమొ
యనెడు చింతను దేవళం ♦ బునకు నరిగి. 99

క. అనరాని మాటలాడుచు
నొనరింపఁగరాని పనుల ♦ నొనరించుచు నా
తనయుం డజ్ఞానంబున
జననీ ! నీకెగ్గుఁ జేసె ♦ సైరింపఁగదే. 100

మ. అని శక్తిన్ బలుమాఱు వేఁడికొని సా ♦ ష్టాంగప్రణామంబులన్
గొనుమంచుం బొనరించి బాలకుని పైఁ ♦ గ్రోధంబుఁ జూపింపకుం
డనురక్షింపుము దీనురాల ననుచు ♦ న్నానాప్రకారంబులన్
గనుల న్బాష్పకణంబు లుప్పతిలఁగాఁ ♦ గంజాక్షి భీతాత్మయై. 101

గీ. ఇంతిప్రార్థనశక్తి గరి ♦ హింపకుండ
నామె సుతుపైని గినిసినా ♦ డేమొ కాని
తల్లి పూజోపవాసవ్ర ♦ తంబులు నిమి
కించుకేనియు మేలు గా ♦ వింపవయ్యె. 102

చ. సలలితధీబలాన్వితుఁడు ♦ శబ్దకళానిపుణుండు వైద్యమం
దలఘుయశంబుఁ గాంచిన మ ♦ హాప్రతిభాఢ్యుఁడు నమురారి నా
వెలయు నతం డొకండు దన ♦ విద్యల నైకము నెత్తికెక్క వి
చ్చలవిడిఁ దానె బ్రహ్మమని ♦ చాటుచునుండెఁ బురంబులోపలన్.

ఉ. పొంతనె దేవుఁ డుండ జన ♦ ముల్చనసేటికిఁ బుణ్యవాటికిన్

భ్రాంతి నెవండో వేల్పనుచు ♦ భక్తినిఁ బూజలొనర్పనేల చి
త్తాంతరసీమఁ దేజరిలు ♦ నాత్మనుఁ గాంచక యంచు మెట్ట వే
దాంతపుమాటలాడి యతఁ ♦ డాస్తికబుద్ధి నడంచుచుండినన్. 104

మ. తనతో నాడెడు బాలకాళిఁ గొని చై ♦ తన్యార్యుఁ డద్వైత మూ
ర్తి నిజాత్ముండని చప్పటల్చఱచి పృ ♦ థ్వీక్జ్ఞానబీజంబు లీ
యనరే! చల్లెడువాఁడు పౌరజనులా ♦ రా! యింక దైవంబు లేఁ
డనవచ్చుం జుఁడియంచుఁ బండితుని హా ♦ స్యంబాడఁ గ్రోధాత్ముఁడై

గీ. ఔర! డింభక! యంచు ము ♦ రారిగుప్తుఁ
డక్షులెఱ్ఱగఁ జేసి గౌ ♦ రాంగుఁ జూచి
నన్నధిక్షేపమును జేయు ♦ నరుఁడు పుడమి
నింకజన్మింపవలెనని ♦ యెఱుఁగవటర! 105

క. వాదింప శక్తి గల్గిన
వాదమునకు డీకొనంగ ♦ వచ్చునుమాత్రో
భేద మెఱుంగక తులువా!
యీదబ్బఱదబ్బులాడ ♦ నేమిఫలమురా! 107

మ. అను నామాటల నాలకించి నిమి య ♦ బ్బా! యేమిపాండిత్యమ
య్యా! నిను న్నీ వెఱుఁగంగవచ్చిన వెకా ♦ వా! యీప్రగల్భంబులా
త్మను గన్గొంటివె స్వానుభూతి? నీకె బో ♦ ధ్యంబెద్ది బోధంబుల
న్గొనువారెవ్వరు బోధకుండెవఁడు నా ♦ కుం గొంతబోధింపుమా! 108

క. వాదమునకు రమ్మంటివి
వాదించెడువాఁడెవండొ ♦ వాదంబెదియో
వాదపరాభూతుండెవఁ
డో దబ్బఱలనఁగనేవి ♦ యో నుడువఁగదే. 109

గీ. అర్థవిద్వాంసు నెఱుక య ♦ నర్థదాయి

వమ్ము, తనకును దాఁజెప్ప ♦ నరవితతికి
బాగుపడఁగోరుదేని ద ♦ బ్బఱలువదలు
నాది దబ్బఱగాదది ♦ నీదెసుమ్మి. 110

క. బోలెఁడహంభావంబును
నీలోఁబెట్టికొని యిట్లు ♦ నెదవు మురారీ!
చాలు నిఁ 'కేదైవము' నని
ప్రేలినచో నీకుశిక్ష ♦ విధియింతుఁజుమీ. 111

మ. అని స్వర్ణప్రతిమానహస్తమున దం ♦ భాచార్యునింగొట్టి యే
మనుజుండేనియు శక్తిఁదాఁటిన యసం ♦ బద్ధప్రలాపంబులా
డిన నేనిట్టులె బుద్ధిఁదెత్తునని రూ ♦ ఢిజ్జేసికొమ్మంచు నే
గెను గౌరాంగుఁడు లేఁతనవ్వులఁ బునః ♦ క్రీడావినోదార్థియై. 112

ఉ. బాలకరప్రఘాతమునఁ ♦ బండితుఁడల్గియుఁ దోల్తనజ్ఞతో
న్మూలనసుప్రశస్తమగు ♦ ముద్దులబిడ్డని తాఁకుదాఁక నా
భీల తమోఘనగ్రహము ♦ వీడఁగ భక్తినిబద్ధచిత్తుఁడై
బాలకుఁడే గురుండనుచు ♦ వత్సగృహంబునకేగెఁ జెచ్చెరన్. 113

గీ. ఏగి గౌరాంగునడుగుల ♦ కెఱఁగఁగాన
యతనిజనకుండు గాంచి యే ♦ మయ్య! యిట్లు
సేయన్యాయమె? నీకు మా ♦ శిశువు బ్రదుక
గిట్టదయ్యాయటంచుఁ దాఁ ♦ గినిసిపలికె. 114

క. ఓయీ! కన్నులు దెఱవని
మాయర్భకుపదములకు న ♦ మస్కారంబుల్
నీయట్టివాఁడు సేసిన
నాయువు క్షీణంబుగాద ♦ టయ్య! మురారీ! 115

చ. అని పలుమాఱుదుఃఖమున ♦ నాతఁడుపల్క మురారిసూరి, ''నీ

తనయుఁడు వందనార్హుఁడగు ♦ దైవసముండొ మనుష్యమాత్రుఁడో
కనెదవునుమ్ము నీవచిర ♦ కాలమున న్బలుమాటలేల నేఁ
జనెద ననుజ్ఞదీసికొని ♦ శౌరియె నీసుతుఁడయ్యె" నంచనెన్. 116

చ. ఇటులు మురారివల్కి తన ♦ యింటికి వేగమయేగి రాధికా
విటుఁ బురుడించుబాలకుని ♦ విగ్రహమున్మదిలోననిల్పి వె
న్కటి తెఱఁగంతమాని తన ♦ గ్రంథములొక్కెడఁ గట్టిపెట్టి యు
క్కటహరిపాద భక్త్యమృత ♦ ధారలఁ గ్రోలుచునుండెనిచ్చలున్.

క. రామా! మేఘశ్యామా!
సోమార్కాకారమహిత ♦ సుందరనయనా!
భూమిజన దుఃఖహరణా!
స్వామీ! యోగివరచిత్త ♦ సదననివాసీ. 118

శ్రీరస్తు.

శ్రీరామచంద్రపరబ్రహ్మణేనమః

శ్రీగౌరాంగచరిత్రము.

ద్వితీయాశ్వాసము.

శా. కౌసల్యాలలనాకరాంబురుహ యు ♦ గ్మంబందుఁ జాంపేయశో
లాసమ్యఙ్మృదుశయ్యలన్నిదుర స ♦ ల్పంజాలి యెవ్వాఁడు స
త్యాసక్తి న్బితృవాక్యపాలనపరుం ♦ డై వల్కలచ్ఛన్నుఁడై
త్రాసంబంధక యేగెఁగానలకు నా ♦ రాముండు నన్బ్రోవుతన్. 1

ఆ. విశ్వరూపనామ ♦ భృద్బాలుఁడు నిమికి
నగ్రజుండటంచు ♦ నంటిమిగద
వానికిపుడువచ్చెఁ ♦ బదియాఱువర్షముల్
నిమికి నాఱువత్స ♦ రములువచ్చె. 2

గీ. తమ్ముఁడు జనించుటకుమున్ను ♦ దనకు మేన
మామశిశువును సుందర ♦ మంగళాంగుఁ
డైనలోకనాథాఖ్యుని ♦ పైని మిగుల
విశ్వరూపునకును బ్రేమ ♦ వెలసియుండె. 3

క. తమ్ముఁడు పుట్టినపిమ్మట
నమ్ముద్దులమేనమఱఁది ♦ యందలివాత్స

ల్యమ్ము గ్రమమ్ముగ జాఱుచుఁ
దమ్మునిపై ముమ్మరముగఁ ♦ దవులుచుఁ గ్రమ్మెన్. 4

ఉ. అండజవాహనాంశ జని ♦ తాకృతి, సుందరుఁ, దమ్ము విశ్వరూ
పుం డనిశంబు నెత్తుకొని ♦ ముద్దులు వెట్టి కవుంగిలించి మా
ర్తాండనిభప్రభానిచయ ♦ రంజితహృత్సరసీజుఁడౌచుఁ దా
నుండె గృహంబునందున న ♦ నూనముదామృతవార్ధిమగ్నుఁడై. 5

క. తనమొదను విశ్వరూపుఁడు
గనఁబఱిచెడి వత్సలతకు ♦ గౌరాంగుఁడు గూ
డను ద్రికరణశుద్ధిగ నా
తనిపై నగపఱచుభక్తి ♦ తాత్పర్యములన్. 6

ఆ. ప్రొద్దువొడువఁగానె ♦ పురిపాఠశాలకు
విశ్వరూపుఁ డేగి ♦ విద్దెఁగఱచి
మరల వచ్చుచుండు ♦ మధ్యాహ్నమగు వెన్క
స్వగృహమునకు ; నిట్లు ♦ సమవుచుండి. 7

క. సవయస్కులవలె నాటలఁ
దవులక మిశ్రాగ్రిసుతుఁడు ♦ తత్త్వార్థవిచా
రవిశేషపరిశ్రమమునఁ
బవ లెల్లను గడపుఁదనదు ♦ ప్రాక్సుకృతమునన్. 8

శా. పూతప్రస్తుతవర్తన ప్రకటిత ♦ ప్రోద్యన్మహత్త్వాఢ్యుఁడ
ద్వైతాచార్యసమాఖ్యుఁ డాత్మవిమల ♦ ధ్యానైకనిష్ఠానము
ద్భూతాంతర్గతకల్మషుండుఁ బురమం ♦ దున్నాపురంబుండ సం
ప్రీతిన్బాలకుఁ డేగె వానికడ ను ♦ ద్వేలాపవర్గేచ్ఛతోన్. 9

శా. వారిన్వారిని జూడకర్భకుఁడు న ♦ ద్వైతార్యుఁడు న్శర్కరా
క్షీర న్యాయముగా మెలంగు చతిభ ♦ క్తిన్ముక్తిదుండౌ హరిన్

జేరం జేసెడు యోగముఖ్యపథము ♦ ల్చింతించి యేకాగ్రతో
దారప్రక్రియలాచరింపుదురు ని ♦ త్యంబు న్రహస్యంబునన్. 10

మ. సతతాన్యోన్య సమాదృతి న్వెలయుచు ♦ న్సత్యాదిసద్ధర్మసం
తతి నానాఁటికి క్షీణమాటకుఁ గడు ♦ న్సంతాపముం జెంది యుం
చిత భక్తిన్బలవింతు రెప్పుడుఁ గృపా ♦ సింధుండు శ్రీకృష్ణుఁ డీ
క్షితిపైఁ బుట్టెనొ పుట్టునో యిఁకను దా ♦ శీఘ్రంబ యంచిద్దఱున్. 11

గీ. ఎప్పుడైహికలోలురై ♦ యిలను దిరుగు
జనవితతిఁ జూచి చాలనా ♦ శ్చర్యమంది
యనిశమాముష్మికార్థచిం ♦ తనము నంద
ప్రొద్దువుత్తురు విశ్వరూ ♦ పుండు నతఁడు. 12

ఉ. వేళకు భోజనంబునకు ♦ వేన్కటి యట్టులు రామిఁ దల్లియా
బాలకుఁ బిల్వఁగా నిమిని ♦ బంపిన నాతఁడు వోయి యన్న ! రా
వేలర ! బువ్వకంచుఁ గడు ♦ నింపగుమాటలఁ బిల్చి చేతులన్
వ్రేళులఁ బట్టిలాగి త్వర ♦ పెట్టుచునుండును విశ్వరూపునిన్. 13

క. ఆతతి గౌరాంగుని న
ద్వైతుఁడు పరికించి కృష్ణ ♦ దైవాంశావి
ర్భూతుండు గాక నరసం
జాతుండే వీఁడటంచుఁ ♦ జర్చించు మదిన్. 14

క. చామీకరలాలసదభి
రామాంగుఁడు, పూర్ణవికచ ♦ రాజీవాక్షుం,
డీముద్దుమోము లక్ష్మీ
ధామాపతి మోమటంచుఁ ♦ బలుకువివశుఁడై. 15

ఆ. మనలఁ గన్న తండ్రి ♦ వనజాక్షుఁ డందఱ
నుద్ధరించుకొఱకు ♦ నుదయమందెఁ

జూడువిశ్వరూప! ♦ సుందరాకారు నీ
యనుజునంచుఁబలుకు ♦ నతిముదమున. 16

ఆ. విశ్వరూప! నిమిని ♦ వీక్షించువెంటనే
మనసదేమొకాని ♦ మాటలను వ
చింపరానిముదముఁ ♦ జెంది యాతనికడ
కీడ్వఁబడునతండు ♦ కృష్ణుఁడయ్య. 17

వ. అని యద్వైతాచార్యుండు చిరకాలోపాసితప్రియదైవతంబు నయ
నగతంబై పురోభాగంబున నిలువ విమలాంతఃకరణుం డగుభక్తశ్రే
ష్ఠునకుంగల్గు మహానందంబున నోలలాడుచు, విశ్వరూపుండును దా
ను నచిరకాలంబున భువిపై నవతరించుననుకొన్న శ్రీకృష్ణపరబ్ర
హ్మం బీదివ్యమంగళవిగ్రహుం డగుగౌరాంగుండేయని దృఢనిశ్చ
యుండయ్యె నిల్లుండ. 18

గీ. షోడశాబ్దంబులయ్యెను ♦ జూచుచుండ
విశ్వరూపునకొక యలి ♦ వేఁశిఁ బరిణ
యంబు సేయంగవలెనంచు ♦ నతనితల్లి
దండ్రు లామోదభరితులై ♦ తలఁచుచుండ. 19

మత్త. వారివల్లను వీరివల్ల వి ♦ వాహవార్త చెవింబడన్
మేరమీఱిన యార్తిఁజెందుచు ♦ మిశ్రసూనుఁడెటోకొ యీ
బారిఁదాఁటుట దైవమా! తల ♦ వ్రాఁతయాయిదియంచ నే
సారసాక్షులపొందు వట్టివి ♦ షంబెయాఁగద జ్ఞానికిన్. 20

ఉ. మొట్టలువెట్టుగ్రంథములు ♦ బుద్బుదతుల్యము జీవమంచు నేఁ
గుట్టతనంబునుండియును ♦ గోవిదసంగతినుండఁ గోరితిన్
వెట్టివికారలీల నడ ♦ పింపక చిత్తము; నిప్పుడయ్యొ! నా
యట్టువివాహభారవహ ♦ నార్తికినయ్యె నిఁకేమిసేయుదున్. 21

గీ. పెండ్లివలదన్న నీమాట ♦ వినుచు నాదు
తల్లిదండ్రులు మతిచెడి ♦ తల్లడింత్రు
వారిసంతుష్టికొఱకు వి ♦ వాహమైతి
నేని నాయాత్మకృషియంత ♦ నేటఁగలియు. 21

ఆ. ఆత్మవిద్యఁ జూడ ♦ నంతంబుగనరాదు
బ్రతుకుఁ జూడ మూఁడు ♦ వాసరములు
స్వతరణార్థమునకె ♦ చాలనికాల ము
ద్వాహసౌఖ్యములకు ♦ వలనుపడునె ? 22

ఆ. కంఠమునకుబండఁ ♦ గట్టుక జలరాశి
నీఁదఁ జూచుటల్లె ♦ యించుఁబోండ్ల
వలఁదగుబ్బకౌఁగి ♦ ళులఁజిక్కి సంసార
సింధుతరణమునకు ♦ సిద్ధపడుట. 24

గీ. ముందుపోయిన నుయ్యి పి ♦ ఱుందగొయ్యి
యయ్యె మత్ప్రస్తుతస్థితి ♦ యంచు విశ్వ
రూపుఁ డాలోచనము సేసి ♦ రూఢిఁ జేసి
కొనెను జివరకుఁ బెండ్లికాఁ ♦ గూడదనుచు. 25

శా. సంసారంబుననుంటినేనిఁ దరుణీ ♦ సంపర్కముల్దప్పవీ
సంసృత్యాధులఁ జిక్కకుండుటకునై ♦ సన్న్యాసమేదిక్కు. నా
త్సంసారత్యజనంబు నాజనకుల ♦ స్సంతప్తులన్ జేసినన్
హింసంగాసిల దస్మదాత్మ; యదె యు ♦ త్కృష్టంపు మార్గ[illegible]

గీ. పాటలంబగు నధరంబుఁ ♦ బసిఁడిమేనుఁ
దామరలఁ గేరు వదనంబుఁ ♦ దళుకుఁగనులు
మొలకనవ్వులుఁ గలయట్టి ♦ ముద్దుబాలఁ
జిట్టితమ్ముని నిమిని నే ♦ నెట్టువిడుతు. 27

మ. అని యొక్కించుక యోచి వంశమున సన్న్యాసంబునొక్కండు గై
కొనఁ దద్వంశజులెల్ల నందుదురు ముక్తుల్ పాపముల్వాసి యం
చనుగ్రంథంబు; లదెట్లుగల్లయగు? సన్న్యాసాశ్రమంబూనఁ ద
మ్మునిపై మోహముఁగూడఁజంపి చనెదన్మోక్షార్థినై చెచ్చెరన్.

క. అని విశ్వరూపుఁడెఱుకన్
దనమనసుం ద్రిప్పికొనుచుఁ దనగృహమునకున్
వెనుకటియట్టులు సని యిం
టనుగనెఁ దనమఱఁది లోకనాథాఖ్యకునిన్. 29

ఆ. ఆతనితోడఁ దనదు యత్నంబుసెప్పిన
"నిన్నుఁబాసి నేను నిల్వలేను
వెంటవత్తునయ్య విశ్వరూపుఁడ" యన
వల్లెయనియెఁ దాను బాలుతోడ. 30

ఆ. వారియుద్యమంబు పరులెఱుంగకయుండ
డాఁచి నాఁటిరాత్రి లేచి యిర్వు
రరుగఁదలఁచుకొనిరి యంతట నరుదెంచె
మాపుఁగూడ; విశ్వరూపుఁడపుడు. 31

ఉ. పావనపుస్తకంబొకటి పట్టుకచేతను, మాతపొంతకుం
దావడినేగి, యమ్మ! యిది తమ్మునికీవలెఁజుమ్మి వాఁడు వి
ద్యానిధి యోగ్యమౌ వయసు నందినవెన్కనటన్నఁ దల్లి శం
కావిలచిత్తయౌచుఁ దనయా! యిటువల్కెదవేల యంచనెన్.

గీ. తమ్మునకుఁ జేతులారఁ బుస్తకమునీవె
యీయవచ్చు నతఁడు నీవు నింటనొక్క
చోటనే యుండ్రుగావున; సుతుఁడ! నన్ను
నిమ్మనుటకును గతమేమొ యెఱుఁగఁజెప్పుం. 33

క. అను తల్లి ప్రశ్నమునకుం
దనయుఁడు చిఱునవ్వునవ్వి ♦ తల్లీ నీయొ
ద్దనయుండ నిమ్ము గ్రంథము
పనివచ్చినయప్పు డడిగి ♦ పట్టుకపోదున్. 34

గీ. భద్రముగనుంచు మాయమ్మ! ♦ ప్రాలుమాల
కద్ది తమ్మునకును జాల ♦ ననువుపడును
జీవము లశాశ్వతము లందు ♦ చేత నింత
చెప్పఁగావలసివచ్చెను ♦ జింతపడకు. 35

గీ. ఇట్టులతఁ డాడుమాట లా ♦ లించి యవ్వి
యెల్ల నిజములెయని శచి ♦ యెంచెఁగాని
తన్ను విడనాడి యాకేయిఁ ♦ దరలిపోవుఁ
బెద్దకొడుకని కలనైన ♦ బెగడదయ్యె. 36

గీ. ఆమె వట్టియమాయికు ♦ రాలుగాన
సుతమనోగతభావంబు ♦ సూడలేక
యాతఁడిచ్చినపుస్తక ♦ మందికొని గృ
హమ్ములోపలడాఁపఁ జ ♦ య్యనను జనియె. 37

చ. జనములు సుప్తిలోనడఁగి ♦ స్థాణువులైపడియుండునట్టి రా
త్రిని గనువిచ్చి మిశ్రిజుఁడు ♦ దిన్నగ మాతులపుత్రునొద్దకుం
జని యటచేత మెల్లఁగను ♦ జాగ్రదవస్థకు వానిఁదెచ్చి ప
చ్చె నతనితోడ నిల్వెడలి ♦ చేతను గవ్వయుఁదీసికొకయే. 38

ఆ. కూడ నొక్కటియును ♦ గొనిపోఁడు సంపూర్ణ
వీతరాగుఁడౌచు ♦ నాతఁడెప్డు
వదలఁజాలని భగ ♦ వద్గీతయను గ్రంథ
మొందుఁ గట్టుఁబుట్ట ♦ మొందుఁదక్క. 39

క. తనయిల్లు వదలివెళ్లుట
కును మున్నిహలోకబంధ ♦ కోటులఁ దననె
మ్మనమునఁ దలంచి యిట్లని
యెను దాఁగరుణారససిక్త ♦ హృదయుండగుచున్. 40

ఉ. మత్తనుహేతుభూతులగు ♦ మాత ! పితా ! మిమువీడి యౌవనా
యత్త సమస్తభోగవిభ ♦ వాదుల నవ్వలఁద్రోసి మోక్షసం
పత్తికినై విరాగమతిఁ ♦ బర్విడనుంటిని మీరు క్రోధసం
చిత్తులుగాక నానతులఁ ♦ జేకొనిపంపుఁడి మానిదుఃఖముల్. 41

క. మృదులాంగా ! గౌరాంగా !
యదయుతనిన్విడిచిపోవ ♦ నై యున్నాఁడన్
మదిఁగుందకుమా ! తమ్ముఁడ
బ్రదికెదు సుఖజీవివౌచుఁ ♦ బరమాత్మకృపన్. 42

ఆ. ఒండు రెండుఁగాక ♦ యొక పదియాఱువ
ర్షములు మాతపోల్కిఁ ♦ జల్లనైన
నీదుగర్భమందు ♦ నెలవిచ్చి నన్బెంచి
తో గృహమ్మ ! సెలవు ♦ నొసఁగవమ్మ ! 43

గీ. గంగయనుమేఖలనుదాల్చి ♦ కామ్యసుఖద
విద్యలకుఁ బుట్టినిల్లయి ♦ వెలయుచుండు
నో నవద్వీపపురి ! నీవు ♦ నానమస్కృ
తులనుగైకొమ్మ, మరల రా ♦ వలనుపడదు. 44

ఆ. నలినపత్రగత స ♦ లిలమట్టు లైహిక
పంకమంటకుండ ♦ భక్తిపరత
నవనిమెలఁగునట్టి ♦ యద్వైతదేశిక !
మ్రొక్కి నీకు నేను ♦ బురమువిడుతు. 45

వ. ఇట్లు పూర్వకృతపరిచయంబు లగుచేతనాచేతన వస్తునిచయంబు వీడ్కొని కేవల తురీయాశ్రమ స్వీకరణ పరాయణచిత్తుండై విశ్వరూపుండు లోకనాథుతోడం గంగచెంతకుం జని యన్నిలింపాపగ నానడిరేయిం దరింప నావ యెచ్చటం గానమి భగవద్గీతాగ్రంథంబుఁ బట్టుకొనిన వామకరంబు దితడియకుండఁ బైకెత్తి యీఁది దాఁటనిశ్చయించుకొనియె. అంత నీతయుం దనుపమానప్రజ్ఞావంతు లగునిర్వు రనతిశ్రమంబున నాతరంగిణిం దరియించి యెండకుం జిక్కక తిండిలేమికి స్రుక్కక భిక్షాన్నంబున క్షున్నివారణంబు సేసికొనుచు నేళ్ళనీళ్లం దప్పివాపికొనుచుఁ దరుమూలంబుల శయనించుచుఁ బశ్చిమాభిముఖులై చనిచని మార్గంబున నొక్కయెడ శ్రీజగన్నాథ శాఖాంతర్భ్యాతుండును, నష్టాంగ యోగవిదురుండును సతత బ్రహ్మావలోకన పటిష్ఠసమీచీనాంతఃకరణుండును నగు నొక్కసంయమీంద్రుం గాంచి తదనుగ్రహపాత్రులై యున్నయంత. 46

గీ. విశ్వరూపుని తెలివికి ♦ విమలభక్తి
కతనిశుశ్రూషలకును సం ♦ యమివరుండు
మెచ్చి దయతోడ నాతని ♦ కిచ్చె వాంఛి
తాపవర్గార్థదాయి స ♦ న్న్యాసపదవి. 47

గీ. శంకరారణ్యపురియను ♦ సంజ్ఞనాతఁ
డాశ్రమముఁ బుచ్చుకొనుతఱి ♦ నంది పిదప
లోకనాథుని సత్కృపా ♦ లోకనమునఁ
జేసి సన్న్యాసిఁగై కొనె ♦ శిష్యునిగను. 48

గీ. శంకరారణ్యునకుఁ బరి ♦ చర్యసల్పు
చుండి యాతనిదండక ♦ మండలువులు
మోసికొని యాతఁ డెచటికిఁ ♦ బోవుచుండు

నచటికే లోకనాథుండు ♦ నరుగుచుండు. 49

వ. ఇట్లుండ నవద్వీపపట్టణంబున. 50

చ. మఱునటినాఁడు లేచి జన ♦ మండలి పశ్చిమమార్గగాములై
యరిగిరి బాలురంచెఱిఁగి ♦ యచ్చెరువందుచు మిశ్రుఁడాసి యెం
దఱినువిచారపెట్టిచనెఁ ♦ దాను విరాగత విశ్వరూపుఁ డి
త్తెఱఁగునఁజేసెనౌర! యెటు ♦ తీఱును మీవ్యథయంచుఁబల్కఁగన్.

ఆ. విషయసౌఖ్యములను ♦ విడనాడి కొడుకుస
న్న్యాసియగుటకేగె ♦ నంచుఁ దెల్ల
వాఱఁగానె తెలిసి ♦ వనరెడుమిశ్రుండు
నతనిసతి మఱింత ♦ యడలిరపుడు. 52

క. మాతండ్రివిశ్వరూపా!
నీతలిదండ్రులు గృహస్థ ♦ నియతిన్సుఖులై
ప్రీతిన్మనుచుండఁగ నీ
వ్రాఁతయె జోగివయితిరుగ ♦ బాల్యమునందున్. 53

సీ. మృష్టాన్నములమేము ♦ మెసవికండలు పెంప
భిక్షాన్నమానీకు ♦ విందుఁగుడుపు
సరిగవల్వలమేము ♦ ధరియింపఁగానీకుఁ
గాషాయచేలమా ♦ కట్టుబట్ట
పఱపులపైమేము ♦ పవ్వళింపఁగ వట్టి
కటికనేలయె పట్టుఁ ♦ బఱపునీకు
చందనలేపన ♦ సౌఖ్యముల్మాకుండ
భూతిలేపనమయ్యె ♦ పూఁతనీకుఁ

గీ. సర్వసుఖములఁ దాంబూల ♦ చర్వణములఁ
గులుకుచుండఁగ మేమయో! ♦ కొడుక! నీవు

దండమునుగడుపాల, క ♦ మండలువును
దాల్చి యూరూరఁ దిరుగుదే? ♦ తండ్రి! యెపుడు. 54

క. తలనరసినముదుసలి బడు
గులమిటు సౌఖ్యములనడుమఁ ♦ గుందుచునుండన్
లలితంపు లేఁతవయసునఁ
బలుకష్టములందు సౌఖ్య ♦ పడెద వెకుఱ్ఱా! 55

సీ. పల్లెత్తుమాట యె ♦ వ్వరినేని యాడవం
చసదృశపాండిత్య ♦ మందితంచు
షోడశవత్సర ♦ స్ఫుటమనోజ్ఞాకార
నవమోహనాంగ సుం ♦ దరుఁడవంచుఁ
బరమార్థచింతన ♦ పటిమచేవర్తన
యోగ్యతచే శుక ♦ యోగివనుచు
మానోముపంటయి ♦ మ్మాడ్కిఁ దోఁచెనటంచు
నీవంటిబిడ్డ జ ♦ న్మింపఁడంచుఁ

గీ. బురజనులునిన్ను వేనోళ్లఁ ♦ బొగడుచుండఁ
బొంగి నీవునుఁ గోడలు ♦ చెంగటనుమె
లంగఁ జూడఁగఁగోరు మ ♦ మ్మంగలార్పఁ
జేయఁగానీవు సన్న్యసిం ♦ చితివె? పుత్ర! 56

ఉ. బాలక! నీవుమమ్ముఁ గనుఁ ♦ బ్రామినఁజూడుము నీదుతమ్ముఁడీ
వేళనెటుండెనో పరిత ♦ పించెడి మమ్ము విషణ్ణచిత్తుఁడై
లోలితపాటలోష్ఠమున ♦ లోఁగని యశ్రులనిండుకన్నులన్
ఫాలముచెమ్మగిల్లఁ బయి ♦ వంకకు నాస్యము నెత్తిచూచుచున్. 57

వ. ఇట్లు కన్నీరుమున్నీరై పాఱి వృద్ధదంపతులు పెద్దకొడుకుం దలఁచుకొని విలపించుచుండిరందు వివేకవంతుండును బహుసద్గ్రంథావలోకన

సమార్జిత తత్త్వజ్ఞానసంపన్నుండు నగుజగన్నాథమిశ్రుండెట్టకేల
కు నాదుఃఖంబునుండి వెలువడి యశాశ్వతకపటశరీర సంసారసుఖం
బులురోసి సన్న్యాసంబుఁగైకొనిన కొమరుం డేమితప్పుసేసెనని వి
తర్కించిచూచి తనయజ్ఞానంబునకు వెఱఁగంది శుద్ధాంతఃకరణుం
డై యిట్లని భగవంతుంబ్రార్థించె. 58

ఉ. అజ్ఞతవిశ్వరూపునకు ♦ నైదురపిల్లితిఁగాని ధాత్రిలోఁ
బ్రాజ్ఞులు వట్టుమార్గమునె ♦ వాఁడునుబట్టెను వట్టిలోకదు
ష్ప్రాజ్ఞులఁజిక్కి యైహికవి ♦ చారములన్జెడిపోఁడుగాన స
ర్వజ్ఞుఁడ! నామమొఱ్ఱవిని ♦ వానిని జిక్కులువెట్టఁబోకుమా! 59

గీ. ఆత్మసన్న్యాసధర్మంబు ♦ లతఁడువిడిచి
పెట్టి మరలగృహస్థుఁడౌ ♦ భీరువౌనొ
యేమొ! యటుగాకయుండర ♦ క్షింపుదేవ!
వాఁడుపసివాఁడు సన్న్యాస ♦ పదవిఁబూనె. 60

గీ. పైడిపైకినిబైదలి ♦ పైకినెప్పు
డేని సన్న్యాసిమనసుఁ బో ♦ నిచ్చెనేని
యిహపరంబులకునుగాక ♦ యీల్గుఁగాన
నతని నాబామునుండి కా ♦ పాడుమయ్య! 61

క. అనిశాంతించినపిమ్మటఁ
దనభార్యంజూచి యిట్లు ♦ తాఁబలికెను నీ
తనయునికై యెందులకిఁక
వనటంజెందెదవుమూఢ ♦ వనితలభంగిన్. 62

ఆ. వాఁడుసన్న్యసించి ♦ వానితోమనముఁ ద
రించునట్లుసేసె ♦ నింతి! చూడు
చాలవయసుదాఁటి ♦ సంసారముననున్న

మనకుగతినిజూపె ♦ మనసుతుండు. 63

వ. ఇట్లిస్వరుపశమితదుఃఖులై యుండ గౌరాంగుండును దుఃఖంబుమా
ని తల్లిదండ్రులంజూచి యిట్లనియెఁ 64

ఉ. అమ్మరో! తండ్రి! యన్నవిడ ♦ నాడుచు మిమ్ము మొఱంగిపోయెనం
చుమ్మలికంబునొందకుఁడి ♦ యుల్లములందున నేను యుక్తకా
లమ్మున మీరుమెచ్చపను ♦ లంబొనరించుచు విద్యనేర్చుచున్
మిమ్ములసౌఖ్యపెట్టెద తు ♦ మింపుఁడి వెన్కటిమండగమ్ములన్. 65

ఆ. అనుచుఁ జిలుకపల్కు ♦ లాడెదునిమిబాలుఁ
కౌఁగిలించుకొనుచుఁ ♦ గన్నుఁగవల
మోదబాష్పపూర ♦ ములు గాఱ వారలు
ముద్దుపెట్టిరతని ♦ మోమునిమిరి. 66

వ. విశ్వరూపుం డాశ్రమస్వీకారంబుసేసినపిదప రెండేండ్లకుఁ బూనాప
ట్టణప్రాంతస్థ పాండురంగపురంబున నాసన్నమరణుండై సమాధిం
బొరసి బ్రహ్మనిష్ఠాగరిష్ఠానుభావ్యంబగు ననాయాసమరణంబుఁ జెందె
నప్పుడు శివానందుం డచ్చటనుండిచూచెనని తత్సుతుండగు కర్ణ
పూరుఁడనువాఁడు వానిగ్రంథంబులం దొక్కదానిలో వ్రాసె మ
ఱియు. 67

గీ. శిష్యపరివేష్టితుండును ♦ శిష్టుఁడయిన
శంకరారణ్యునసువులు ♦ జాఱునప్పు
డతనిమైనుండి కోటిసూ ♦ ర్యప్రకాశ
నిచయనిభదివ్యతేజంబు ♦ నింగికెగసె. 68

గీ. ఇందులకుసాక్షిగా శివా ♦ నందుఁడుండి
పిదపఁబోయెనుదా నవ ♦ ద్వీపమునకుఁ
గాని యాపట్టణమున నొ ♦ క్కనికినైన

శంకరారణ్యు మృతిఁజెప్పఁ ♦ గొంకెనతఁడు. 69

క. అన్నగతించినస్థానం
బున్నిమి పందొమ్మిదేండ్లు ♦ వ్రాయిన వెనుకన్
దన్నగరమునకుఁజని కాం
చెన్నర్మిలి శోకబాష్ప ♦ సిక్తాత్ములతోన్. 70

క. వెలిదమ్ములఁబోలెడుక
న్నులతోఁ దోవచెల్మి కాని ♦ న్యూనముసేయన్
వలఁతియగుమోముతో భ
క్తులతాపంబాప్ప ముక్తి ♦ దుఁడ వౌరామా ! 71

శ్రీరస్తు.

శ్రీరామచంద్రపరబ్రహ్మణేనమః

శ్రీ గౌరాంగచరిత్రము.

తృతీయాశ్వాసము.

ఉ. భూతభవిష్యదర్థపరి ♦ బోధనిరంతరమోదసర్వని
జ్ఞాతృతలున్నఁగైకనుడి ♦ నెత్తినిదాల్చి వనంబె యిల్లుగా
సీతయునీవునుండి పిత ♦ చేటున కేడ్చితి వజ్ఞుపోల్కి నీ
చేఁతలు చూడఁజూడఁగను ♦ జిట్టలుమాయలమారి రాఘవా! 1

సీ. "అన్నపోయెనటంచును ♦ ఖిన్నులగుచు
స్రుక్కకుఁడి మిమ్మువదలుచు ♦ నొక్కగడియ
యైనఁబోకుండ నాతండు ♦ లేనికొదువ
గానరాకుండ మీముప్పు ♦ గడపువాఁడ" 2

క. అని నిమి తలిదండ్రులతో
మునువల్కినపల్కు పొల్లు ♦ పోకుండఁగఁ దా
వెనుకటియాటలనల్లరి
పనులన్నియుమాని చదువు ♦ పై మనసుంచెన్. 3

గీ. ఉంచి తనతండ్రి నెపుడుఁ బ్రో ♦ దించుఁ జదువుఁ
జెప్పు మంచాతఁడును శచి ♦ చిన్నికొమరుఁ
బెట్టుకొని పెద్దకొమరుండు ♦ వెట్టినట్టి
యమితదుఃఖానలంబు చ ♦ ల్లార్చుకొనిరి. 4

మ. తొడపై బిడ్డనిగూరుచుండఁ మని సం♦తోషంబుతో బాబు! నీ
దుడుకుల్వోయెనె? యంచుఁబెన్నెఱుల న♦స్తోకానురాగంబునన్
ముడిగా నైచుచుఁ దండ్రివిద్యఁగఱపం♦బ్రోద్భూతబాష్పంబులన్
దడియాకన్నులఁజూచిచూచి శచి యా♦నందించు డెందంబునన్. 5

వ. ఇట్లుండ నొక్కనాఁడు. 6

గీ. తల్లిదండ్రులు గృహదేవ ♦ తకునొసంగు
తములపాకులనిమిదిని ♦ తత్క్షణంబ
స్మృతినిబాయుచు మూర్ఛను ♦ జెంది వ్రాలి
కాళ్ళుసేతులుఁ గదలింప ♦ కయపరుండె. 7

ఆ. అంతఁదల్లిదండ్రి ♦ యతనికినుచితోప
చారములనొసర్చి ♦ తేఱుకొనఁగఁ
జేసియేలబాల ♦ స్మృతిఁదప్పి యిమ్మాడ్కి
సోలితనిననిట్లు ♦ సుతుఁడువల్కె. 8

ఆ. అన్నవిశ్వరూపుఁ ♦ డర్మిలి ననుఁదీసి
కొనుచుఁబోయి ముద్దుఁ ♦ గుఱ్ఱ! నేను
సన్న్యసించినట్లె ♦ సన్న్యసింపుమునీవు
ననినసతనితోడ ♦ నంటినిట్లు. 9

శా. అన్నా! బాలుఁడనయ్య! యేనెఱుఁగ స ♦ న్న్యాసంబునానేమొన
న్మన్నింపంగదవయ్య! నీనుడువులం ♦ బాటింపలేనందుకై
నిన్నున్నన్నునుగన్నవారి సుఖుల ♦ జ్జేయంగనిల్లంటియుం

డన్నీ వానతియిమ్మ! దైవమునుగా ♦ డన్గొల్చి సేవించెదన్. 10

ఆ. అనిన నీవుచెప్పి ♦ నట్లకావింపుము
వానమస్కృతులను ♦ నాయనకును
నమ్మకునునొసంగు ♦ మర్భక! యనినన్న
నింటియొద్దవిడిచి ♦ యేగెనతఁడు. 11

సీ. అనినిమి తానుగాం ♦ చినరీతినంతయుఁ
జెప్పఁగాఁ గన్నీళ్ళఁ ♦ దొప్పదోఁగి
జననీజనకులు వి ♦ చారించిరప్పుడు
విశ్వరూపుండు జ్ఞ ♦ ప్తికినిరాఁగ
నందుజగన్నాథుఁ ♦ డంతరంగంబున
"విద్యచేతనెకదా ♦ పెద్దకొడుకు
జ్ఞాననేత్రోన్మీల ♦ నముఁజెంది యైహికా
ర్థములన్ని క్షణభంగు ♦ రములటంచుఁ

ఆ. దలఁచి బాల్యమందె ♦ తాసన్న్యసించి మ
మ్ములనువదలిపోయె ♦ బుడుతఁడితఁడుఁ
గూడఁజదివి పెద్ద ♦ కొమరునివలె సన్న్య
సించిపోవునేమొ" ♦ యంచునెంచి. 12

గీ. బాబు! విశ్వంభరా! నాదు ♦ పదములాన
నేఁటినుండియు విద్యను ♦ నేర్చితేని
యంచు నిమిబాలునకుగట్టి ♦ యానవెట్టఁ
జదువునప్పటినుండియు ♦ వదలెనతఁడు. 13

చ. వదలుచుఁ బూర్వభంగి సరి ♦ బాలురతోడుత నాటలాడుచున్
మొదటను శైశవంబునను ♦ బోయినపోకలమించి ధూర్తుఁడై
కదిరి పురీనివాసులను ♦ గష్టము వెట్ట సహింపలేక యే

మిదుదుకఁదర్భకుండనుచు ♦ మిశ్రునితో మొఱవెట్టిరందఱున్. 14

చ. ననుఁగనినవ్వెనంచొకఁడు, ♦ నాదెసఁజూచుచు వెక్కిరించెనం
చునొకఁడు, నీతనూజుఁడొక ♦ చోటను నిల్వకసద్దుచేయుచున్
జనులనుదోఁచనీయఁడను ♦ వాఁడొకఁడున్, నిమివంటికొంటెవా
నిని గనమంచునొక్కరుఁడు ♦ నేరములెంచఁగ సాగిరచ్చటన్. 15

క. కొందఱుసని శచితో నీ
నందనుఁడేమమ్మ! పురము ♦ సగ్గలమమ్మున్
దొందరపెట్టెడునీకివె
వందనములు! నిమిని జక్కఁ ♦ బఱుపుము తల్లీ! 16

వ. అనియిట్లు శచియొద్దకు స్త్రీలును జగన్నాథునొద్దకుఁ బురుషులును జని బాలకుండు పెట్టునాఱడిం జెప్పుకొని యీపలుగ కితసంబులేల మానుమని తనయునికిం బుద్ధిసెప్పరాదాయన వారలిట్లనిరి. 17

చ. పురజనులార! మాకొకఁడె ♦ పుత్త్రికుఁడిప్పుడు, మీకుమారుఁ గా
నరయుచువానినుండగము ♦ లన్నిటిపైఁపుఁడి శిక్షసేసినన్
బురివిడనాడి యన్నవలెఁ ♦ బోవునటంచును భీతిఁజెంది యం
దఱనిటువేఁడికొంటిమి వృ ♦ థాపననీకుఁడి మాదుప్రార్థనల్. 18

క. అని వారిఁబంపివేసిన
వెనుకను శచి నిమినిబిల్చి ♦ బిడ్డా! నీకీ
జననిందయేలరా! తి
న్ననిత్రోవలఁద్రొక్కి తిరిగి ♦ సన్మేల్గాదే! 19

వ. అనిననందులకు గౌరాంగుఁడు స్మితాననుండై యిట్లనియె. 20

ఆ. నాదితప్పుగాదు ♦ మీదియేతప్పిద
మమ్మ! చదువవలద ♦ టంచునాకు
నొట్టువెట్టియిట్టి ♦ రట్టులు దెప్పించి

కోపపడెద రేమి ♦ కొమరుమీఁద. 21

ఆ. ఇట్లువల్కు నిమికి ♦ నేమియుఁ బ్రత్యుత్త
రంబునీయ లేక ♦ క్రమము గాను
బిడ్డమఱలున నెడు ♦ వెఱ్ఱియాశను దాల్చి
యరిగెఁ దల్లియప్పఁ ♦ డతనివిడిచి. 22

క. కాని నిమిధూర్త బాలుఁడు
నానాఁటికి దుష్టవర్త ♦ నంబతిశయమున్
బూనంబుర వాస్తవ్యులఁ
దా నెపుడలయించునాక ♦ తాయతనమునన్. 23

సీ. దేవపూజార్థంబు ♦ దెచ్చినపూలన్వ
శీర్షంబు పైఁబూజఁ ♦ జేసికొనును
వేల్పులకొసఁగునై ♦ వేద్యవస్తువులాత్మ
వక్త్రగహ్వరమున ♦ వైచుకొనును
గంగకునీఁతకొ ♦ ట్టంగ నేగుచుఁదాను
గంటలకొలఁదిన ♦ క్కడనెయుండు
నందులోమున్గి స్నా ♦ నాగతవృద్ధులఁ
బదములఁబట్టి య ♦ వ్వారిముంచు

గీ. నిట్లుజనములఁ గలఁతనొం ♦ దించునట్టి
బాలుగౌరాంగునెటనైనఁ ♦ బట్టికట్టి
గట్టిశిక్షను జేసినఁ ♦ గాకలొంగఁ
డంచు శచితోడఁ బురివార ♦ లనిరి యరిగి. 24

క. తా నెట్టికొంటెపనుల జ
నానీకమునకునొనర్ప ♦ నైనిమియున్నన్
బూనఁడు సేయఁగ నెన్నఁడుఁ

బ్రాణాపాయకరములగు ♦ పనులనుమాత్రన్. 25

గీ. అయిననీయవ్వపడలేక ♦ యతనితల్లి
యొక్కనాఁడాఁచికొనలేని ♦ యక్కసూని
సిగ్గువచ్చెడునట్టులు ♦ శిక్షఁజేయ
నతనివెంటనుజనె వేత్ర ♦ హస్తయగుచు. 26

ఉ. ఎంతఁగమాతపర్విడిన ♦ నించుకచిక్కక బాలుఁడామెఁ బె
న్వంతలఁబెట్టిపెట్టి చిఱు ♦ నవ్వుల బూటకమైన యేడ్పులన్
బ్రాంతమునందునన్నిఖిల ♦ భాండములుండఁగ వానినెక్కి యీ
చెంతకురావులేయని శ ♦ చిన్హాసియించిన నామెఖిన్నయై. 27

క. ఓనిమిదుష్టార్భక యివి
యేనా! మావిశ్వరూపుఁ ♦ డేగినపిదపన్
మీనాయననున్నన్న
న్వావివలె న్స్యాఖ్యపెట్టు ♦ పనులనియడిగెన్. 28

వ. అందులకు గౌరాంగుండిట్లనియె. 29

శా. అమ్మా! నాదియెతప్పిదంబు? భువివి ♦ ద్యంగాదటే మెల్లయు
ర్థమ్ముల్గాంచుట, యుక్తమెద్దియొయయు ♦ క్తంబేదియో మూఢచి
త్తమ్ముల్గానఁగఁగల్గునే? సుతులనం ♦ ధభ్రష్టులజ్జేయువా
రమ్మా! దోషులువిద్యమానుమనున ♦ య్యల్ మంచిదన్నాతలున్.

క. అనిపాటలఁబాడుచునిమి
తనకుండలకోటపైని ♦ దక్కుచునుండన్
గని శచియేమియుఁదోఁచక
కనులన్బాష్పంబులురలఁ ♦ గావిలపించెన్. 31

ఆ. తత్క్షణంబనిమియుఁ ♦ దపియించి, యమ్మరో,
చదువులేనియట్టి ♦ సంతుఁగనిన

వారిసౌఖ్యమీవు ♦ పరికింపఁగానిట్లు.
చేసినాఁడనీవు ♦ చింతపడకు. 32

క. అని యెంగిలికుండలపో
గునుదిగి శచియొద్దకేగి ♦ కుఱ్ఱఁడుసుఖవ
ర్థనకరకరయుగ్మంబునఁ
దనమాతంగౌఁగిలించి ♦ తాపము వాపెన్. 33

ఆ. చుట్టుపట్లనున్న ♦ సుదతులంతయుఁజూచి
చదువుచెప్పరాదె ♦ శచి! యటంచు
నామెనేరపెట్టి ♦ రంతటనామెయు
బాలుతోడనాథు ♦ పజ్జకరిగి. 34

గీ. పాడువడుచుండె బిడ్డఁడీ ♦ పాపమేమి?
విద్యవలదంచునాసను ♦ బెట్టినారు
వాఁడుసతతంబుఁ జదువంచుఁ ♦ బలవరించు
నిష్ఫలైనసువిద్యఁజె ♦ ప్పింపరాదె? 35

ఆ. అనుచుసాధ్విపభుని ♦ మనసునుగరఁగింప
నెట్టకేలకాతఁ ♦ డియ్యకొనియె
సర్భకుండుఁబోయి ♦ యనుదినంబును విద్యఁ
గఱచుచుండె దుండ ♦ గములమాని. 36

ఆ. మంచినీళ్లకెక్కు ♦ మత్స్యంబుమాడ్కి న
సదృశమైనబుద్ధిఁ ♦ గదిరియేఁడు
వట్టుసట్టివిద్యఁ ♦ బడయుఁదానొకపూఁట
సర్వవేత్తగూడఁ ♦ జదువవలెనె! 37

వ. ఇట్లు దినదినప్రవర్ధమానుండౌచు గౌరాంగుండు నవవర్షవయస్కుం
డయ్యెనంత నుపనయనయోగ్యం బగువయసువచ్చెనని తలిదండ్రు

లొక్కశుభముహూర్తంబున ముద్దుబిడ్డని వడుగుంజేయ నిశ్చయిం
చుకొనిరి. 38

గీ. వపనమును జేసి తలయంటి ♦ బాలకునకుఁ
బసుపునలఁదినకాయంబు ♦ పైనిజన్ని
దంబు వేయఁగఁజూచు జ ♦ నంబునకును
భక్తియాకారమట్టుచూ ♦ పట్టెనటువు. 39

చ. వెనుకబలిక్షమావిభుని ♦ వేఁడఁగవచ్చినపొట్టివేల్పొ? చూ
చినజనులన్విమోహవశ ♦ చిత్తులఁజేసినగోపబాలుఁడో
జననమునొందెనీగతిని ♦ క్ష్మాతలమందునటంచునింతయుం
తనినుఁజవంగరానిముద ♦ మందుచుఁ జూపఱువల్కిరత్తఱిన్. 40

గీ. నిమికి బ్రహ్మోపదేశంబు ♦ నియతిమైజ
నకుఁడుసేసెడుచో మైఁబు ♦ లకలుపుట్టి
స్మృతినిదప్పించిపడవైచెఁ ♦ జిన్నికొమరుఁ
జూపఱందఱువెఱఁగంది ♦ చూచుచుండ. 41

చ. ధరణితలంబుచెమ్మగిలె ♦ ధారలుగాస్రవియించునశ్రులన్
బరమపవిత్రభక్తిరస ♦ భారవికంపితదేహవల్లిసుం
దరతరభాసమానసము ♦ దంచిత మంగళదివ్యతేజమున్
బొరసెనుబారవశ్యమును ♦ బొందిరిబాలకుమాడ్కిద్రష్టలున్. 42

గీ. చివరకచ్చటివారలు ♦ స్మృతికివచ్చి
మించుఁదెగడెడు గౌరాంగు ♦ మేనుఁగాంచి
తనకుఁదగినట్టినెలవని ♦ తలఁచియందు
వేణుగోపాలబాలుఁడే ♦ విడిసెననిరి. 43

క. వటువున్స్మృతిఁబొరసినపి
మ్మటనటకేతెంచినట్టి ♦ మహనీయులునీ

వటులైతివేమి యని యడు
గుటకు న్శంకించి రెవరు ♦ కొని బాలకునిన్. 44

క. అంత న్భిక్షులఁ గొనుటకుఁ
జెంతకు రమ్మనుచు బాలు ♦ చేవ్రేళులకుం
గాంతులుగలబటువు లిడిరి
వింతగదా! సర్వదాత ♦ భిక్షు ల్గొనుటల్. 45

చ. వచ్చినవారియందు నొక ♦ పాఱుఁడు గర్భదరిద్రుఁ డొటచే
నిచ్చుటకేమియు న్ద్వారక ♦ కిచ్చెను బ్రేముడి నొక్కవక్కఁ; దా
నచ్చిఱుకానుక న్నమలు ♦ చమ్మ యటంచును బిడ్డ పిల్వఁగా
వచ్చె గృహంబునుండి శచి ♦ వత్సనుజూచెడికౌతుకంబునన్. 46

సీ. వచ్చి కట్టెదుట సు ♦ వర్ణపాంచాలిక
వడువున నున్న య ♦ ర్భకుని గాంచె
మేనిచుట్టును గను ♦ ల్మిఱుమిట్లు గొల్పెడు
విద్యుదుజ్జ్వలపరి ♦ వేష ముండెఁ
దనకు గాదిలిబిడ్డఁ ♦ డనుమాటయే కాని
ధైర్యంబు లేదయ్యె ♦ దరికిఁ జనఁగ
దూరంబుగా నుండి ♦ భీరువై పరికంపి
తాంగయై తేఱి చూ ♦ డంగ లేక

గీ. నిలువఁబడియున్న శచిఁ గాంచి ♦ నిమి వచించె
" మైనదలి పోవుచున్నాఁడ ♦ మఱల వత్తు
నేను విడిచెకితనువె నీ ♦ సూనుఁ డద్ది
భద్రముగఁ గాచుకొనవమ్మ ♦ పడఁతి " యంచు. 47

గీ. అటులు గౌరాంగుఁ డాడి తా ♦ నవనిఁ గూలె
మొదలువిఱిగినవృక్షంబు ♦ పోల్కి నప్పు

డింతవఱకును మేనాకౌ ♦ మించినట్టి
దివ్యతేజంబుదోఁడ్తోఁన ♦ దృశ్యమయ్యె. 48

వ. అంత. 49

క. వడివడి మాతయుమతిసెడి
కొడుకుకడకునేగి యెత్తి ♦ కొని తేఱచితా
నడిగెను దండ్రీ! యిట్టులు
పడిపోయితివెందుచేతఁ ♦ బల్కుమటంచున్. 50

క. ఈమాటలు నీచూపులు
నీమూర్ఛంజెందివ్రాలి ♦ యిలపైఁబడుటల్
నామదిఁ గళవళపెట్టెడు
నాముద్దులకుఱ్ఱ! కార ♦ ణమునుడువఁగదే! 51

గీ. అనుచువేఁడెడుశచితోడ ♦ నాతఁడేమి
యెఱుఁగననిచెప్పఁగానామె ♦ వెఱఁగుఁజెంది
యిద్దిదేవతావేశమ ♦ హింమమునిజము
కానిచో నిట్టితెఱఁగులు ♦ గలవెయిలను? 52

వ. అనునిశ్చయంబుతో మనంబుకుదురుపఱచుకొని కాలంబుఁగడపుకొ
నుచుండె. నిమియుఁ దనకొంటెతనంబులెల్లమాని విష్ణుదర్శనాఖ్య
లంబరఁగు నిర్వారుపండితులాపట్టణంబుననుండ వారియొద్ద సప్రతి
మానబుద్ధికౌశలంబున విద్యఁగఱచుచుండె. 53

ఉ. చెప్పినపాఠముల్మఱలఁ ♦ జెప్పఁగసక్కఱలేదు బాలకుం
డెప్పుడువల్లెవేయుట యొ ♦ కింతయెఱుంగము చెప్పువానిలోఁ
దప్పులుపట్టునీప్రతిభ ♦ ధారణశక్తియు నద్భుతంబులీ
యొప్పులకుప్పవంటి వటు ♦ వొక్కఁడుఁగానఁగరాఁడు మేదినిన్. 54

క. అనియొజ్జలు వొగడిసకొలఁ

దిని మేధావిపులబలము ♦ దీపింపఁగఁజె
ప్పినశాస్త్రార్థములన్నిటిఁ
గొనకొని బాలకుఁడుచూఱ ♦ కొనునిమిషమునఁ. 55

గీ. ఊర బాలునిధీశక్తి ♦ మాఱుమ్రోయ
నుప్పతింతురు పసివాని ♦ నూరివార
లంచు శచి నిమి యింటికే ♦ తెంచునపుడు
దిగఁదుడిచిపోసి యతనికి ♦ "దృష్టి" దీయు. 56

సీ. విశ్వరూపుఁడు దమ్ము ♦ విడిచిపోయినవంత
దంపతుల్మఱచి మో ♦ దముననుండ
గౌరాంగునసమాన ♦ కల్యవిద్యాప్రౌఢి
మంబునకునుబొంగి ♦ మలఁగుచుండఁ
బ్రాప్తార్థసంతుష్టి ♦ వడసియాతిథ్యంబు
నెఱపుచుగృహమేధి ♦ నియతినుండ
కలియుగస్వర్గంబు ♦ గా ముద్దునిమిబాలుఁ
గఱవాఱఁగనుగాంచి ♦ మురియుచుండఁ

గీ. గట్ట !! గృహమునకొక్కయి ♦ క్కట్టువచ్చెఁ
సంతతమ్మొక్కరీతిని ♦ జనదు కాల
మల్లపరమాత్మయేసుతుం ♦ డైననేమి?
కడవఁజాలఁడుప్రారబ్ధ ♦ కర్మమెవఁడు. 57

సీ. తనుగతవాతపి ♦ త్తశ్లేష్మములఁదాఱు
మాఱుసేసెడుకాఁక ♦ మంత్రిగాఁగ
జిహ్వానార్చెదుడప్పి ♦ సేనానిగాఁగ, గా
త్రపరికంపంబు ర ♦ థంబుగాఁగ
గొంతునవెక్కిళ్లు ♦ ఘోటకంబులుగాఁగ

జిత్తవిస్మృతి తేరి ♦ సిడముగాఁగఁ
గఫము స్వేదంబాది ♦ గాఁగలలక్షణం
బులుహాంతకారికా ♦ ల్బలముగాఁగ

గీ. వడివడిగవచ్చు శ్వాసంబు ♦ లడిదములుగ
మాఁటుకొనిమిశ్రు ప్రాణము ♦ లూచ్చుటకొనఁగఁ
బాఱుపైకెల్లజూర్త్రిభూ ♦ పాలమౌళి
దాడివెడలుచువచ్చెనో ♦ ద్ధత్యమునను. 58

గీ. వసుధనన్నోదకబుణాను ♦ బంధమింకఁ
దనకుఁదీఱెనటంచును ♦ దలఁచిమిశ్రుఁ
డతనిభార్యనుసుతుని ర ♦ మ్మనుచుఁబిలిచి
భార్యవంకకుఁదిరిగితాఁ ♦ బలికెనిట్లు. 59

చ. వనితరో! యెన్నియేండ్లు ధర ♦ పైబ్రదుకందలపోసియున్నఁ దాఁ
జనవలెమానవుండెపుడొ ♦ సర్వము వెన్కనుద్రోసిపుచ్చి వ
చ్చెనుసమయంబునాకిపుడు ♦ చింతనుజెందక పిల్లవానివం
తనుబడనీక యూఱడిలి ♦ ధైర్యమువానికిఁగూడఁ జెప్పుమా! 60

గీ. పెద్దవాఁడు సన్న్యాసియై ♦ విడిచిపోయె
నేను నిప్పుడో యిఁకనో ని ♦ న్విడిచిపోదు
మద్దిలో నొక్కనిమిషమే నీ ♦ కున్నయాత్రఁ
డెట్లుకాపాడుకొందువో ♦ యింకవాని. 61

వ. అనుభర్తృవాక్యంబులకు నపారమైకంఠావరోధనకరంబగుదుఃఖంబు
న మాఁటువల్కనేరక శిరఃకంపంబుననే ప్రత్యుత్తరంబొసంగుచుఁ
గన్నీరుకాలువలైపాఱ శచియేడ్చుచు మిన్నకుండె నప్పుడు జగన్నా
థమిశ్రుండు గౌరాంగా! యిటురమ్మని చేరఁబిలిచి యాతని శిరంబుపైఁ
దనకరంబునిడి యుంచుక మరణబాధ శాంతించినట్లు గనంబడ నత

నితో నిట్లనియె. 62

క. తనయా! నిన్నెట్టులకఁ జిం
తనమానుచు సౌఖ్యపడఁగఁ ◆ దలఁచినమాలో
నను నేఁబోవుచునుంటిని
జననియొకద యింక నీకు ◆ జనకుఁడుఁగూడన్. 63

చ. పనిమిటిప్రాయమెనంచు విల ◆ పించెడు తల్లినిగష్టపెట్టకుం
డను సకలోపచారములఁ ◆ నర్చుచుఁ దిన్నఁగఁజూడుమయ్య! యిం
టనెనివసించియుండుచు ధ ◆ నంబును విద్యయు సంగ్రహించి నే
ర్పునమనుమయ్య! నేఁగఱవు ◆ బోధమిఁకేదియు లేదు పుత్త్రికా! 64

గీ. అనుచు నాయాసమందెడు ◆ నయ్యతోడఁ
గడలివలెఁబొర్లివచ్చుదుః ◆ ఖంబుఁబట్టు
కొనఁగఁజాలకకన్నీళ్లు ◆ గ్రుక్కుకొనుచు
నెట్టకేలకు గౌరాంగుఁ ◆ డిట్టులనియె. 65

గీ. తండ్రి యన్నసుధామధురశ ◆ బ్దంబు నే వ
చించుభాగ్యంబునేటితోఁ ◆ జెల్లెనయ్య!
యెవరిపాలేసి నన్నుఁ బో ◆ యెదవు నీవు
విద్య నాకెవ్వరయ్య చె ◆ ప్పింతురిఁక. 66

ఆ. అనుపలుకులు మిత్రుఁ ◆ డాలించి నాకోర్కి
నిండుగాను దీఱ ◆ కుండ నేగు
చుంటి నేను నిన్ను ◆ నోబిడ్డ సర్వేశు
పాలుసేసి పోదు ◆ భయముపడకు. 67

ఆ. తండ్రిప్రాయమెనంచుఁ ◆ దల్లడిల్లకునిమి!
తండ్రులెంతకాల ◆ ముండ్రుబ్రదికి
యవనినంచుఁబలికి ◆ యలసి వెంట నెమిత్రుఁ

డసువులను దొఱంగి ♦ యఱిగె దివికి. 68

క. భవబాధలనెడువహ్నిని
దవులుచు దగ్ధులగునజ్ఞ ♦ తతి నిలను హిమాం
బువంటిత్వత్కృపాసిం
ధువున న్దేలించి తన్పు ♦ దువు శ్రీరామా. 69

శ్రీరస్తు.

శ్రీరామచంద్రపరబ్రహ్మణేనమః

శ్రీ గౌరాంగచరిత్రము.

చతుర్థాశ్వాసము.

చ. వెరవున గాధినందనుఁడు ♦ పిన్నతికంబున నస్త్రశాస్త్రముల్
గఱపిన నేర్చి రక్కసుల ♦ గండడఁగించి పురారివిల్లుచూ
పఱ వాఁగడంగఁ ద్రుంచి పిద ♦ ప ద్ధరణీసుతఁ బెండ్లియాడు న
త్తఱిఁగలనీదు నెమ్మొగము ♦ దాశరథీ! యొకసారిచూపవే! 1

ఉ. ద్వాదశవర్షమాత్రమగు ♦ ప్రాయమువచ్చినబాలు, నింటిలోఁ
బేదఱికంబుఁ,దాను విల ♦ పించిన ధైర్యముదూలిబిడ్డఁడున్
ఖేదమునొంది స్రుక్కనగు ♦ కీడును, నెమ్మది నెంచియెంచి యె
ట్లోదిగమ్రింగి దుఃఖము త ♦ లోదరిపెంచుచునుండె బాలకుఁ. 2

గీ. ఇంటఁగుడుచుట కిద్దతే ♦ యుంటఁజేసి
మెలఁకువను వెచ్చమును జేసి ♦ మెలఁత దనకు
శక్యమైనంతవఱకు సం ♦ సారవహన
కార్యమొనరించుచుండె దుః ♦ ఖంబుమఱచి. 3

వ. గౌరాంగుని చదువుమాట యెట్లోకోయని చింతించుచుండి యచ

టం దనకుఁగూర్చువారితో నాలోచించి శచి, తత్పట్టణనివాసియుఁ
బరిపూర్ణవ్యాకరణశాస్త్రవేత్తయు నగుగంగాదాసభట్టాచార్యునొ
ద్దఁ దనకొమరు నప్పగింపనిశ్చయించుకొని యొకనాఁడు వానింగొ
ని యటకరిగి. 4

ఉ. పండితసార్వభౌమ ! యిటు ♦ వచ్చితి నే విని మీయశంబు, బా
లుం డితఁ డజ్ఞుఁ డీపృథివి ♦ లోపలఁ దండ్రికి నోఁచఁడయ్యె, మీ
యండయె సర్వమాతనికి ♦ నమ్మయుఁ జచ్చినదానిసాటియే
యుండియుఁగూడ, మానిమికె ♦ దొయొకవిద్యను నేర్పిపోవరే? 5

క. అని శచి గౌరాంగుని నా
తనియడుగులపై నివేయఁ ♦ దల్లీ ! నీవు
త్రుగినివంటిశిష్యుఁ డిమ్మహిఁ
బనుపడుటేయొక్కపెద్ద ♦ భాగ్యమునుమ్మా ! 6

ఆ. బాలుకొఱకునీవు ♦ పరితాపమొందకు
పేవ, దిక్కులేని ♦ బిడ్డఁడనుచుఁ
గొఱంతలేకవిద్యఁ ♦ గఱపెదనీబిడ్డ
కంచుఁజెప్పివంపె ♦ నతివనతఁడు. 7

గీ. తల్లిపన్నువనతనిప ♦ దంబులకు నె
ఱంగిపడియుండునట్టి గౌ ♦ రాంగు లేవ
నెత్తి దీవించెనాతఁడు ♦ వృద్ధిఁగాంచు
పండితాగ్రేసరుండవై ♦ వసుధనంచు. 8

శా. గంగాదాసగురూపదేశకలన ♦ న్గౌరాంగుఁడంతంత కు
త్తుంగజ్ఞానవికాసచిత్తగరిమ ♦ న్దోఁబాఠశాలంబఠిం
పంగంబోయిన వారికెక్కుడయి స ♦ మ్మానంబులంబొందుచుం
డం గర్వంబులు డించి భీతిలుదు రేం ♦ డ్లం బెద్దలౌవారలుఁ. 9

వ. ఇట్లునిమి పదునాల్గువత్సరంబులవాఁడై యుదయంబునఁ బాఠశాల
కుంబోయి మధ్యాహ్నంబునఁ బూర్వాభ్యస్తవిషయంబులఁ బునః
పఠనంబుసేసికొనుచు బుద్ధివిశేషంబునఁ దనకొక్కండు నీడులేఁడ
ను ప్రతీతింగాంచి పెంపెక్కుచుండె. అలంకారశాస్త్రవిశారదుం
డగుకమలాకాంతుండును దంత్రసారగ్రంథకర్తయగు కృష్ణానందుం
డును మురారిగుప్తుండును మున్నగాఁగలయేండ్లుగడచిన పెక్కురు
మేధావంతు లతనిసహపాఠులుగా నుండిరి. తఱచుగ వారితో శా
స్త్రార్థచర్చలకుం జొరఁబడి యనాయాసంబున వారినోటుపఱిచి బా
లుం డెంతెంతపండితుల నివ్వెఱపాటునం బెట్టుచుండు. బాల్యంబు
నందీతండు వాదించి యోడించి చీకాకుపెట్టినవారలే పిదప నీతని
ముఖ్యభక్తులైరి. మఱియు నొక్కవిశేషంబుగలదు. వైష్ణవపండి
తులన్నఁ దనతండ్రియంత వయసుగలవారైనను డీకొని కురంగసం
ఘుంబుపైఁబడుసింగంబుచాడ్పున వారిపైఁగవిసి శాస్త్రవాదంబు
సేసి తలవంపులుగావించి వారి నలమటవెట్టుచుండు. 10

శా. స్నానంబాడఁగ గంగకేగి యటకు ♦ స్నానంబుసేయంగ నే
కేనింబండితులేగుదెంచినవిన ♦ మిత్రభూతకాయంబుతోఁ
దానొయ్యంజని వందనంబులిడి వా ♦ దంబాడి వారోటముం
గానంజేసి చనున్మఱొక్కదెసకు ♦ న్గౌరాంగుఁడుత్సేకియై. 11

గీ. రేవురేవుననిటు చెల ♦ రేఁగి పండి
తులపిలుకుదూల్చి యావ్రిక్క ♦ దురముసేయ
నరులులేమిని నిమిఱూఁది ♦ యరిగియెదుటి
తీరమునకోర్చు నచ్చటి ♦ వారిఁగూడ. 12

సీ. గ్రంథంబుసేయుచో ♦ కడిఁదికష్టపుఁబని
యందుమహార్ణవ ♦ మట్టులుండు

శాస్త్రింబుపైవ్యాఖ్య ♦ సరసంబుగాఁ జేయు
టతికష్టమైనకా ♦ ర్యంబుపూన
నిట్టిచో గౌరాంగుఁ ♦ డీలేఁతవయసున
వ్యాకరణంబుపై ♦ వ్యాఖ్యవ్రాసి
యిలపై సరస్వతీ ♦ నిలయమన్ప్రఖ్యాతి
వడయునవద్వీప ♦ పట్టణమున

ఆ. నుండునట్టిదండి ♦ పండితమండలి
పూర్వపక్షవాద ♦ ములకుఁజిక్క
కుండ వారినుతుల ♦ నొంది శాశ్వతకీర్తి
వఱలునట్లుదానిఁ ♦ బ్రకటపఱిచె. 13

గీ. ప్రాణదేహంబులట్ల యీ ♦ వసుధఁ గ్రాలు
సర్వశబ్దశాస్త్రములలో ♦ వ్యాకరణము
నందుఁ గూలంకషప్రజ్ఞ ♦ నందుపిదపఁ
దర్కశాస్త్రాభ్యసనకాంక్షఁ ♦ దవిలెనతఁడు. 14

ఆ. వాసుదేవసార్వ ♦ భౌముఁడన్నైయాయి
కుండు పాఠశాల ♦ యొండుగంగ
కవలఁబెట్టివిద్య ♦ ఖ్యాతిగాఁగఱపుచు
నుండనిమియుఁ జదువు ♦ చుండెనచట. 15

ఉ. వ్యాకరణాదిశాస్త్రముల ♦ నన్నియుసాంతముచేసి తర్కవి
ద్యాకుశలత్వముంబడయ ♦ నాతనియొద్దకుఁబోవు శిష్యులం
జేకొని వాసుదేవుఁడొగిఁ ♦ జెప్పఁగనోరిమివిద్య, యారయా
వాకిటనుండుబండకును ♦ వచ్చును దర్కమటందురందఱుఁ. 16

ఆ. అతనియొద్దఁజదువు ♦ నట్టిశిష్యాళిలో
విద్యయందుబుద్ధి ♦ వికసనమున

సాటిగాంచరాని ♦ మేటరిరఘునాథుఁ
డనునొకండుబలిసి ♦ యచటనుండె. 17

ఉ. ఏరినిజేరికింగొనఁడిఁ ♦ కెంతటివారలనైన, నూరిలో
నూరినటంచునేనిఁ దల ♦ నూపఁగనీయఁడు, వాదభిక్షులన్
గోరునుబండితాళి, సర ♦ కుంగొనఁ డొజ్జలువచ్చియున్న, ని
మ్మైరఘునాథుఁడుండెఁగడు ♦ మత్తిలి, కాంచక క్రిందుమీఁదులన్.

క. గురునెఱుక దాఁటుజ్ఞానముఁ
బొరసితినిఁక న్యాయశాస్త్ర ♦ పూర్ణప్రజ్ఞా
కరుఁడనగునాకుమాఱట
ధరలో లేఁడెవ్వఁడంచుఁ ♦ దలపోయు నెదన్. 19

మ. నిమిబాలుండటఁ జేరి ధీమహిమవా ♦ నిన్మించిపోవంగఁగాం
చిమనంబచ్చెరువీర్ష్యయుంబొరయఁగాఁ ♦ జింతించెనాతండు, వీ
నిమహాత్త్వంబుమహాద్భుతంబ, యెపుడే ♦ నిస్వానిఁదర్కంబునం
దుమహిన్నైల్చెదుపోటుమానిసి యొకం ♦ డుంబుట్టఁడంచున్మదిన్. 20

ఆ. తార్కికౌఘమందుఁ ♦ దలమానికంబనై
యెదురులేనికీర్తి ♦ నెసయఁదలఁచు
కొన్ననాకుఁబెద్ద ♦ కుత్తుకయురియయ్యె
బాలుతర్కశాస్త్ర ♦ పఠనమిపుడు. 21

వ. అనియిట్లు పరిపరివిధంబులఁ బరితపించుచుండి యొక్కనాఁడు వేళ
గానివేళ వంటఁజేసికొనుచుండ నిమిప్రొయి చెఱునవ్వుతో నన్నా!
యీదినం బింతయాలసించి భుజించుటకుఁ గతం బేమియనియడిగిన
రఘునాథుం డిట్లనియె. 22

క. పనివడిహేత్వాభాసం
బును గుఱుఁడొండిచ్చినన్ను ♦ స్ఫుటపటువుమటం

చన నదియోజించుచునుం
టిని మదికిందోఁచ దిప్ప ♦ టికినైనసఖా! 23

క. సరియైనయుత్తరంబును
గురువునకర్పించికాని ♦ కుడువనటంచున్
గొఱమాలినశపథముఁగొనఁ
గఱవయ్యెనునేఁడు యుక్త ♦ కాలాన్నంబున్. 24

మ. అనుమాటల్విని మందహాసమున నా ♦ యాభాసమున్నాకుఁగూం
డను దెల్పన్వలనైనఁజెప్పమని వేఁ ♦ డన్బాలుఁ, డాతండు ని
ట్లనిచెప్పెఁ; రఘునాథ! దానికిదిగా ♦ దా! యుత్తరంబంచుఁ బ
ల్కెనుగౌరాంగుఁడు, నివ్వెఱంబొరసి యా ♦ లించెన్రఘుండత్తఱిన్.

క. విని యీసమయస్ఫూర్తియు
ఘనధిషణాశక్తి యెట్లు ♦ గదిరెనటంచున్
దనకుంగలతొలిగర్వం
బును రఘునాథుండుదొఱఁగి ♦ పోఁడిమిదక్కెన్. 26

వ. మఱియు. 27

సీ. తర్కశాస్త్రమున నిం ♦ తటివాఁడు లేఁడని
యనిపించుకొనవలె ♦ ననెడునాస
రఘునాథుఁడొక్క త ♦ ర్కగ్రంథమీపఱి
కేవ్రాసి దానికి ♦ నిడెనుదీధి
తియనునామంబంత ♦ ధీశాలిగౌరాంగు
గ్రంథమొక్కటినీవు ♦ వ్రాయుమంచు
నతనిసహాధ్యాయు ♦ లందఱుఁబ్రోత్సాహ
పఱుపఁగా నిమిసూడ ♦ వ్రాసెనొకటి

గీ. యద్దిరఘునాథుఁడెఱిఁగి యీ ♦ వ్యాఖ్యవాట

నిమియుఁ దనవంటివాఁడేయ ♦ నిమది నెంచి
చదువుమన్నను జదువునో ♦ చదువఁడో యను
శంకతో వానియొద్దకుఁ ♦ జనియె నతఁడు. 28

క. చనిగారాంగా! యెదియో
యొనరిచితఁట గ్రంథమద్ది ♦ యొకసారి వినన్
మనమాశపడెడు నాకున్
వినిపింతే? యన్న నతఁడు ♦ విని యిట్లనియెన్. 29

ఆ. పడవపైని మనము ♦ పాఠశాలకు నెల్లి
సనెడుతఱిని నీదు ♦ మనసుఁ దీర్తు
గంగమీఁద వీచు ♦ గాలిలోఁ గూర్చుండి
నాదు గ్రంథమును వి ♦ నంగవచ్చు. 30

క. అనిమఱునాఁ డిద్దఱు గం
గను దాఁటుచుఁ బోవునట్టి ♦ కాలంబునఁ దా
నొనరించిన గ్రంథము నది
వెనునిమిరఘుఁ డద్ది వినుచు ♦ విస్మయమందెన్. 31

ఉ. మాటలపొందు వాదగరి ♦ మంబును దుష్ప్రతిపక్షవాక్శిలా
పాటనపాటవంబు గను ♦ పట్టెడు యుక్తి రఘుండు గాంచి యీ
పాటి దెనాదు దీధితి ప్ర ♦ భావమటంచు మనంబు నుబ్రిక్కి చే
డ్పాటును జెంద నాతనిక ♦ డన్వొడలించెను బాష్పపూరముల్. 32

ఉ. కోవిదుఁ డంతఁ గాంచి నిమి ♦ గూడను జింతిలి మిత్రమా! యిదే
మీ! వనరంగఁ జొచ్చితన ♦ మిత్రజ! త్వత్కృతమైన గ్రంథము
న్నే వినవాదు దీధితికి ♦ నేఁడె నివాపజలంబు వచ్చె న
న్నా భవనదోఁపనాకిటులు ♦ వచ్చెను గన్నుల నీళ్లు వెల్లుగన్. 33

గీ. పూర్ణయౌవనభాగ్యంబుఁ ♦ బొందళోఁకుల

మించుమైచాయదొడవుల ♦ మెఱపుఁగల్గు
నాతిఁజూచినయట్టులు ♦ నూతురయ్య
వీతదంతకృశాంగియా ♦ వృద్ధనిలను ! 34

మ. అనుదీనోక్తులనాలకించి యిదియ ♦ య్యా ! నీకుదుఃఖంబుఁదె
చ్చినగ్రంథంబు ! వృథాప్రయాసముగదా ! ♦ చింతింపఁదర్కంబదె
వ్వనికిన్మేలునుగీడుఁగూడ నొనరిం ♦ పన్లేదుదీనిన్సఖా !
కనరాకుండనడంతునంచునది గం ♦ గన్వైచెనిశ్చింతుఁడై. 35

గీ. వైచిరఘునాథ ! దీధితి ♦ వసుధనింక
ఖ్యాతికెక్కనుగొఱమాలి ♦ నట్టిచింత
స్వాంతమునుబట్టవలదని ♦ పలికె మంద
హాసవదనంబుతోడ గౌ♦రాంగుఁడపుడు. 36

క. నిమివ్రాసినన్యాయగ్రం
థము నాశమునొందనిట్లు ♦ ధరణిరఘునిగ్రం
థముదీధితియయ్యెఁ బ్రమా
ణము ; నిమిదర్కంబువిడిచె ♦ నాఁటంగోలెన్. 37

ఉ. అంతటషోడశాబ్దసువ ♦ యస్కతఁగాంచి స్వతంత్రశక్తిఁ ద
త్ప్రాంతమునందు విద్యగఱ ♦ పన్బడియొక్కటివెట్ట నిశ్చిత
స్వాంతుఁడుగాఁగనానిమి; ద్వి ♦ శాస్త్రివిదుండగువానియొద్ద శ
త్యంతముదాత్తులైపఠన ♦ తత్పరతన్జనుదెంచిరందఱున్. 38

సీ. పుణ్యాత్ముఁడునువిత్త ♦ పూర్ణుఁడునైపుర
మందునున్నట్టి ము ♦ కుందసంజ
యాఖ్యభూసురవర్యుఁ ♦ డాతనిపూజన
సదనమిచ్చెనుబాఠ ♦ శాలకొఱకు
నందుగౌరాంగుండు ♦ వ్యాకరణంబును

చెప్పుచుండెనువచ్చు ♦ శిష్యులకు స
తనికంటెఁగూడఁ బె ♦ ద్దలు శిష్యులైవచ్చి
నేర్చుచుండిరివిద్య ♦ నియతితోడ

గీ. నీతఁడినివల్లభాచార్య ♦ కూఁతురైన
లక్ష్మియనుకన్యఁదెచ్చి పి ♦ ల్లనికిఁ బెండ్లి
చేసిరప్పుడుశచి, పెండ్లి ♦ కోసమటకు
వచ్చినమహాత్ములనుగాంచి ♦ పలికెనిట్లు. 39

చ. పరిణయదర్శనోత్సుకత ♦ వచ్చినబంధుగులార! సత్కృపా
పరిణతచిత్తులార! నిమి, ♦ బాలుఁడు; తండ్రిగతించెనిద్ధనుం
డెఱుఁగఁడుమంచిచెడ్డలిఁక ♦ నెట్టులొ మీనిగ్రహస్థుఁజేసి మా
చిఱుతనిలోపముల్గణన ♦ సేయక దీవనలింపమొప్పెక్కదన్. 40

క. అనిశచిద్దైన్యంబునఁ బ
ల్కినవెంటనె పెండ్లికొడుకు ♦ లేచిముఖాబ్జం
బును బ్రక్కకుఁద్రిప్పుచునే
ష్చును దనమృదులాంగమంత ♦ స్వేచ్ఛముగాఁగన్. 41

వ. అంతట శచి పరికంపితచిత్తయై కొమారుదరికిఁజని కన్నీళ్లుఁదుడిచి యి
ట్లనియె. 42

ఉ. బాలక! యూరకేయిటులు ♦ వచ్చనిగుడ్లలోననుండి క
న్నీళులుగాఱనేడ్చెదవు ♦ నీతియె? నీవొకయింటివాఁడవై
యాలునునీవులేఁజిలుక ♦ లట్లువెలంగఁగఁజూడఁగోరు స
న్నేలర దుఃఖపెట్టెదవు ♦ యుంచెదు నేసుఖమొంటునిట్లకో? 43

వ. అనువచనంబులకు గౌరాంగుండిట్లనియె. 44

శా. తల్లీ! నాయనమాటనాస్మృతికిఁగా ♦ దా! తప్పితావిఁ జనా
కెల్లకాక్షప్తికివచ్చెనైకొసనుఖా ♦ నీకుప్రవృత్తుఁ లక్ష్యగా

కృల్లుప్రార్థము; లల్లభ్రాతృవిరహ ♦ క్లేశంబుఁబెల్లయ్యెఁ; నా
యుల్లంబందలిదుఃఖమంత నిటుపై ♦ కుబ్బెన్సబాష్పంబుగా. 45

గీ. అన్నయును దండ్రియు సజీవు ♦ లౌచునిచట
నుండిరేనెట్లుశోభిల్లుఁ ♦ బెండిలియని
వగచుచుండెడునిమిత్తోడ ♦ వగవఁదోడఁగెఁ
గూడదనినట్టిశచియును ♦ గూడనపుడు. 46

వ. అంతం గొంతవడి కీయసమయార్హంబగువిచారంబున కాదికారణం
బాత్మదోషంబేయని పశ్చాత్తప్తయై శచితానూఱడిల్లి కుమారునూ
ఱడించె. 47

సీ. గురునొచుశాస్త్రిము ♦ ల్గఱపుచుండియునిమి
శాలచేష్టలఁదాను ♦ వదలకుండ
వీథులలోఁబర్వ ♦ వెట్టిశిష్యులతోడ
బుడుతలవలెగంగ ♦ మున్గుచుండుఁ
బట్టుఁబుట్టముఁగట్టి ♦ మట్టాశినడివీథిఁ
గేరడములువల్కు ♦ వారివీరి
సందుగొందులనైన ♦ శాస్త్రిచర్చలుసేసి
పండితగజముల ♦ భంగపఱుచుఁ

గీ. గరఁగిపోసినస్వర్ణవి ♦ గ్రిహముపోల్కి
నూరనీరీతిఁదిరిగెడు ♦ నొజ్జలయెడ
శిష్యులకు భయభక్తులు ♦ సెడకయుండి
యంతకంతకు హెచ్చిల్లె ♦ నతనిపైని. 48

ఉ. పండితులీసుమైనెదుటఁ ♦ బల్కఁగలేక పరోక్షమందు నె
న్నండుచుగానమీయవగు ♦ ణంబులు; దర్కము శబ్దశాస్త్రిము
న్నిండుగనభ్యసించెనఁట; ♦ నేర్చిన నేసువనిండుగాని తా

నుండు తెఱంగులించుకయు ♦ నొప్పవు దేశికులైనవారికిన్. 49

క. అని దూఱఁగఁజొచ్చిరి శచి
తనయుని నతఁడించుకైనఁ ♦ దనమ్రోలను బ
ల్కనిపల్కు లెక్కసేయక
చనుచుండెను వెన్కనున్న ♦ సరణినెయపుడున్. 50

ఆ. విచ్చుకత్తి వ్రాలె ♦ విడివడినిమియోర్చు
నెట్టిసూరినైన ♦ నెదురుకొనుచు
సిగ్గుఁ బిఱికితనము ♦ శిరమువంచుటయంతఁ
బంకజాక్షులెదురు ♦ పడినయపుడె. 51

వ. వంగదేశంబప్పుడు మహమ్మదీయుల రాజ్యంబుననుండుటచే హుస్సే
న్షాయనునాతండు దానికిఁ బరిపాలకుండుగానుండె. దైవజ్ఞుండొ
క్కఁడువచ్చి హిందువొక్కండు దానికిఁ బ్రభువుగాఁగలండని చెప్పిన
గౌరాంగు రూపలావణ్యమనీషాబలంబులుగాంచి ప్రజలితఁడే యా
చెప్పఁబడిన భవిష్యత్ప్రభువని మనంబుల నువ్విళ్లూరుచుండిరి. కా
ని యోర్వలేని కొందఱు పాఠశాలాధ్యక్షులును విద్వాంసులు నా
తని యసమక్షంబున నాక్షేపింపసాగిరి. 52

సీ. ఇప్పుడిప్పుడె వచ్చె ♦ నీభోగభాగ్యంబు
లెఱుఁగమే తొంటిపే ♦ దఱికమంత
చదువుసెప్పెడువారి ♦ సరణియే యీక్రిందు
మీఁదునుగాంచక ♦ మిడిసిపడుట
తవరయోవిద్యలఁ ♦ దాటోటుకాఁడో యె
వ్వరుధ్రువంబుగఁ జెప్ప ♦ వలఁతులిచట
మితిలేనిగర్వంబు ♦ నతిరాజసంబును
విగ్రహపుష్టిరీ ♦ వియునుగలవు

గీ. వట్టిగొడ్డునకార్పులు ♦ వలసినన్ని
లోఁతులేనట్టిగుంటల ♦ లోననున్న
చేఁపలకుపద్దుమెండని ♦ చెప్పవినమె?
యంచుఁదొడఁగిరి గేలిసే ♦ యంగనిమిని. 53

ఆ. ఇట్టులనెడుశూరు ♦ లెదురుగా నిమియున్న
మొగిచికేలు, విల్లు ♦ లగతినుండు
రంతెకాని యొక్కఁ ♦ డతనిమాటకుమాఱు
వాకొనంగఁజాలు ♦ వాఁడు లేఁడు. 54

శా. చింతల్లేవు మనంబునందు నిమికిన్, ♦ జిన్మోదవంతుఁడగుం
బొంతన్నొక్కని ముచ్చటించునతఁడు, ♦ న్బ్రల్వారుబోధించు వృ
త్తాంతంబుల్సుమనోమనోహరములు ♦ స్నానప్రధానంబులై,
వంతంబెట్టదు నవ్వులాటయెవనిం ♦ బ్రజ్ఞానదంబాటచేన్. 55

మ. తనకుంగల్గిన ప్రజ్ఞయోగ్యతయుఁ జి♦త్తస్వచ్ఛతాయుక్తియె
వ్వనికిన్ లేదనికాంచి దూఱులకు నో♦వ్వంబోక నిత్యాత్మతు
ష్టినివర్తించుచు మైపసిండిమిసలం ♦ జెన్నారు గౌరాంగునిం
గనులంజూచినవారి పుణ్యమును భా ♦ గ్యంబెన్నఁగాశక్యమే? 56

సీ. అద్వైతుశిష్యుల ♦ యందొక్కరుండును
వైష్ణవుండునుమంచి ♦ పాటకాఁడు
నడిజవ్వనంపుఁ బా ♦ ఱుఁడుఁ "జట్టికాంగు" దే
శస్థుఁడు శ్రోత్రియ ♦ సత్తముండు
ను "ముకుందదత్త" నా ♦ మముగలవాఁడును
నగువానిపైకి గౌ ♦ రాంగుఁడేపుడుఁ
గవిసివాదంబులఁ ♦ గాఱియపెట్టుచుం
డఁగ నిమియుండు క ♦ డకునుబోక

ఆ. యొండుద్రోవఁజనుచు ♦ నుండుముకుందుఁ; డి
ట్లుండ నొక్కనాఁడ ♦ తండు, నిమియు
శిష్యులొక్కచోటఁ ♦ జేరియుండుటసూచి
యన్యమార్గమంటి ♦ యరుగుచుండ. 57

గీ. కాంచి యతఁడుముకుందుండు ♦ గాఁడె? యేల
తారసిల్లినఁ దానిట్లు ♦ పాఱిపోవు
ననుచునిమి యన, నెద్దియో ♦ పనిగలుగఁగ
నరిగెఁగాఁబోలునని శిష్యుఁ ♦ డనియెనంత. 58

గీ. కాము తనవంటిభక్తుఁడఁ ♦ గాను నేను
నట్టియపవిత్రజల్పము ♦ ల్వాఁగుదునని
తలఁచియాభక్తమౌళి నా ♦ దరికిరాఁడ
టంచు నిమివల్కనవ్వుచు ♦ నతనిఁబిల్చి. 59

ఉ. ఏలముకుంద నన్నుఁగని ♦ యీడకునాడకుఁబోయె దీవు, నే
మాలనె? నన్నొఱంగి యిఁక ♦ మాత్రము నీవరుగంగ లేవులే!
తాళు మొకింత వైష్ణవమ ♦ తంబును నేనును గొందుఁగాని నీ
పోలిక దొంగవైష్ణవముఁ ♦ బూనను నమ్ముము నాదుపల్కులన్.

చ. అపుడెటువంటివైష్ణవుఁడ ♦ నౌదుననన్వీను! వేల్పులెల్ల ని
ష్కపటపుభక్తి నాకుఁబడి ♦ గాపులుగాఁ బడియుండ్రువాకిటఁ;
న్నిపుణతబానిసీనిఁగను ♦ నిన్నుఁబొనర్చెద, నీడమాడ్కి న
న్నెపుడును నీవువెన్నవులు ♦ దింకెటుతప్పకపోదువంచనన్. 61

క. ఈమాటలువిని కొండఱి
దేమీ! నిమియిట్టిబుద్ధి ♦ హీనుఁడె? హరిసే
వామహితు గేలిసేయుట
సేమమె యీతనికటంచుఁ ♦ జెప్పిరొనిరటన్. 62

గీ. గిల్లిజగడంబుఁ దెచ్చునీ ♦ పిల్లవాఁడు
సాధుసంతాపమేల తాఁ ♦ జలుపవలయు
నంచుఁ గొందఱువల్కిరి ♦ యతనిభాష
ణంబునకుఁ గొందఱెంతయు ♦ నవ్విరపుడు. 63

శా. న్యాయాభ్యాసియు నందగాఁడు నిమిపౌ ♦ త్రుండంతప్రాయంబునుం
డాయన్వచ్చినవాఁడు భక్తవరస ♦ న్మాన్యుండు గౌరాంగుపై
చాయంబోలి గదాధరుండు మెలఁగ ♦ న్శాస్త్రార్థవాదంబుచే
నాయాసంబునుబెట్టునాని నిమి వి ♦ ద్యావాప్తగర్వంబునన్. 64

గీ. ఎన్నిబాములువెట్టిన ♦ నన్నియోర్చి
యతఁడుసేసెడుహాస్యంబు ♦ లన్నియోర్చి
తగవులకురాకయుండగ ♦ దాధరుండు
దప్పుకొనిపోవ సాధువై ♦ తలఁచుచుండ. 65

ఉ. జిత్తులమారిబాలుఁడు వి ♦ శేషము లేమి గదాధరాయటం
చత్తఱి మెల్లమెల్లఁగను ♦ హాళివివాదమునందు దించితాఁ
జిత్తమువచ్చినట్లతనిఁ ♦ జిక్కులువెట్టఁగ నుత్తరంబుకై
తత్తఱపాటుఁజెందుచు గ ♦ దాధరుఁ డశ్రులు దాల్చుచున్నఁడై. 66

క. సాధులలోసాధువగు గ
దాధరు నిమియేడిపించుఁ ♦ దాదుష్టత; నీ
బాధల కర్హుఁడెయాతఁడు?
శ్రీధరుమార్గములునూడఁ ♦ జిట్టులుజగతిన్. 67

సీ. నిమితండ్రికినిగూర్చు ♦ నెయ్యుఁడు, ఖ్యాతియం
దద్వైతుతరువాత ♦ నంతవాఁడుఁ,
దనభార్యమాలినీ ♦ తన్వంగితోఁదాను
నిమి బాల్యదశయందు ♦ నెమ్మిఁబెంచి

నట్టివాఁడును, వైష్ణ ♦ వాగ్రేసరుఁడు, నగు
శ్రీవాసుఁ డెదురువ ♦ చ్చినతఱి నిమి
సేతులుజోడించి ♦ శిరమువాంచి నమస్క
రించి వినమ్రుఁడై ♦ యెదుటనిలువ

గీ. సద్దియెల్లఁ బ్రపత్తియే ♦ యంచునెంచి
మోసపోవుచు వెఱ్ఱి శ్రీ ♦ వాసుఁడపుడు
నతులఁ గైకొని తనదు నౌ ♦ న్నత్యమంతఁ
బయలుపఱుచుట కతనితోఁ ♦ బలికెనిట్లు. 68

శా. ఓరీ! ధూర్తనిమీ! యయుక్తకరణో ♦ ద్యోగుండవై యిప్పుడీ
పేరీతిన్జనుచుంటి వెచ్చటికి? నె ♦ న్నే శాస్త్రముల్నేర్చితం
చూరంగల్గినసూరులందఱును నీ ♦ వ్రోడించితంచున్బరీ
వారున్వీరును జెప్పవింటి! సరినీ ♦ పాండిత్యసంక్షోభముల్. 69

క. వాదంబుల శాస్త్రంబులఁ
గాదుర నరులెందుముక్తిఁ ♦ గాంచుట గర్వో
న్మాదము డంబముఁబెంచుచు
నాదనుగల్గించునవి య ♦ టంచున్గనుమా! 70

ఆ. యుక్తవర్తనమున ♦ కుఱుముక్తిదాయక
కృష్ణపాదసేవ ♦ కితరమైన
శాస్త్రసంచయములు ♦ సరిరావు! సరిరావు!
వానిఁబడసిసౌఖ్య ♦ పడుము కుఱ్ఱ! 71

వ. ఆకాలంబున క్షీణదశలోనున్న వైష్ణవమతంబు నిరంకుశప్రజ్ఞావంతుఁ డగునిమి యందుంజేరినఁ బునరుద్ధారణంబు నొందుననునాస నిట్లు శ్రీవాసుండువల్కిన కపటవాక్యంబులకు గౌరాంగుండు లో లోనవ్వుకొనుచుఁ బైకిమాత్రము వానిఁ దదేకదృష్టిగా వినుచునివ

లె నటించి భయభక్తియుక్తుండుంబోలె గడగడలాడుచు వంగి చెవి యొగ్గి నిలుచుండి యతండు విరమితవాక్యుండైన పిమ్మట నిట్లనియె.

ఉ. పండితపాళినైతిఁ గద ◆ బాల్యమునందునఁ గొన్ని నాళ్లు ద
త్పాండితిమై లభించు విభ ◆ వంబులునుం జవిచూడనీరె? యె
వ్వండిఁక వానిపై విసువు ◆ నాకుజనించునొ తత్క్షణంబదా
పుండనెయాముఁ గృష్ణునకు ◆ క్షుద్రసుఖంబులనెల్ల వీడుచున్. 73

గీ. "అపుడుతమవంటియొక వైష్ణ ◆ వాగ్రగణ్యు
కొలువు నెచ్చటికైన నే ◆ నరిగి" యనుచు
నంతనిమిషట్టులేక కొం ◆ డంతనవ్వ
వవ్వెరక్తిమమోమున ◆ నివ్వటిలఁగ. 74

క. ఈవాలకముం గనుఁగొని
శ్రీవాసుఁడులోనఁ గుపిత ◆ చిత్తుండయ్యెన్
పైవారి కేమిసూపక
నీవిట్టులు నవ్వెదేమి ◆ నిమి? యనినవ్వెన్. 75

వ. వెనుకఁ గలకత్తాప్రాంతస్థ కుమారహట్టమునం దునికిగలవాఁడును ప్రస్తుతంబు నవద్వీపంబున సర్వజన సమ్మాన్యుండై యున్నవాఁడును భగవద్భక్తాగ్రేసరుండగు మాధవేంద్రపూరియను నాతనిశిష్యుండును శ్రీకృష్ణ పాదారవింద భక్తిక్షీరార్ణవంబున రేయింబవలునోలలాడుచుండువాఁడును నగునీశ్వరపూరియను సన్న్యాసి కొక్కనాఁడు గౌరాంగుం డెదురైవచ్చి. 76

క. చేమోడ్చి వందనంబిడి
స్వామీ! మాయింటఁగుడువ ◆ వలె నేఁడనఁగా
నేమనెనొ యెఱుఁగకుండఁగ
నే మంచిదటంచుఁబల్కె ◆ నీశ్వరుఁడు వెసన్. 77

చ. తెలిచినకన్నమూయక యో ♦ దివ్యమహాద్యుతిఁ దేజరిల్లు సుం
దరనిమికాయమంతయును ♦ దాఁ బరికించుచు నిట్టియందపు
వ్వరికడఁ జూడలే దితఁడు ♦ పద్మదళాక్షుఁడొ పుష్పబాణుఁడో
సురపతినందనుండొ యని ♦ చొక్కి యతీశ్వరుఁ డెంచుచుండఁగన్.

వ. గౌరాంగుఁడు వానిఁ బరధ్యానంబునుండి తొలఁగించి. 79

గీ. ఓతపసిరాయ! నన్నిట్లు ♦ చూతు వేమి?
నాయొడలనున్నదే దర్శ ♦ నీయమైన
దెద్ది యోనిమి? సటులైన ♦ నింటికేగు
దెంచినప్పుడు గనవచ్చు ♦ సంతసమున. 80

గీ. వానినింటికిఁ గొనిపోయి ♦ భోజనమిడిన
వెనుక నొక్కింత శాస్త్రార్థ ♦ విషయమైన
చర్చ జరిగిన యానిమే ♦ షంబులోన
నిమికి నీశ్వరునకు నెంతొ ♦ నెయ్యమయ్యె. 81

గీ. రాధికాకృష్ణులకును బ ♦ రస్పరంబుఁ
గల్గు ననురాగమును గూర్చి ♦ గ్రంథమొక్క
టొందు వ్రాయుచునది యాశ్వ ♦ రుఁడు నిమికిఁ
గనఁబఱిచె సవరణసేయు ♦ మనుచు నిమికి. 82

గీ. పదునెనిమిదేండ్ల ప్రాయంపుఁ ♦ బండితుఁడు
దప్పులన్నియు సవరించి ♦ యొప్పసేసె
ముందువచ్చెడునిమిలీల ♦ లందుఁ గూడ
నీయతియె యాలినవర్ణంబు ♦ లేగునన్న. 83

గీ. వెనుక జంపంబు చేసిన ♦ వేళయందు
వచ్చినటువంటి యావింత ♦ వ్యాప్తి మున్ను
మరల నిమిఁ బుట్టి మొనాళ్ళ ♦ పట్టిగొని

విడిచిపోకుండఁ దల్లికి ♦ నడలుగొల్పె. 84

గీ. వెఱ్ఱివాఁడయ్యెనంచును ♦ వేల్పువచ్చి
చొచ్చెనంచును దయ్యంబు ♦ సోఁకెనంచు
వచ్చిచూచినవారెల్ల ♦ నిచ్చవచ్చి
నట్టులాడంగఁజొచ్చి ర ♦ య్యవసరమున. 85

గీ. పిల్లవాఁడుగదా! యింత ♦ విద్యఁగఱవ
లేఁతమది రాపిడికిఁ దాళ ♦ లేక యిట్లు
చెదరిపోయెనటంచును ♦ జెప్పఁదొడఁగె
నీర్ష్య మదిఁ గప్పుపండిత ♦ బృందమపుడు. 86

క. శంకింపక యీబాలుని
సంకెలలన్వైచి యొక్క ♦ చక్కింబెట్టన్
జంకి యిటుసేయఁబోవఁడు
కొంకక బంధింపుమనిరి ♦ కూళలుశచితోన్. 87

క. అపుడమితశోకమున వాఁ
డిపుడెవ్వనికేమిసేసె ♦ నిటుసేయుటకున్
దపియించున న్నజేంతగఁ
దపియింపంజేయకుఁడని ♦ తల్లివచించెన్. 88

వ. వచించియు వారిమాటలు నిజమేమో యనితలంచి లేనిరోగంబున
కై తనయుని జికిత్సలచే శచి గష్టపెట్టె. 89

గీ. కొన్నినాళ్లకుఁ గ్రమముగాఁ ♦ గుదిరెవ్యాధి
వ్యాధిప్రోవఁగ దేహదా ♦ ర్ఢ్యంబుహెచ్చె
మున్నుచేసెడు దుండగ ♦ మ్ములునుగొంత
వఱకు శమియించె రుజయునో ♦ నరిచెమేలు. 90

సీ. పంచదొమ్మిదవయేఁడు ♦ వచ్చె నప్పుడునిమి
కంతఁదాస్థాపించి ♦ నట్టిపాఠ
శాలఁబోషింప వి ♦ శాలవిత్తార్జన
మునకుఁగాఁబోలును ♦ బూర్వదిశకుఁ
జని యటఁగొన్నాళ్లు ♦ స్థావరంబుగనుండు
టకునెంచి తల్లిక ♦ డకునుబోయి
యెట్టకేలకు నామె ♦ నీకొనఁగాఁజేసి
బహుశిష్యపాళితో ♦ గృహమువదలి
గీ. దాఁటి పద్మానదిని దాని ♦ దరిని నున్న
యొక్కగ్రామంబునను నిమి ♦ యున్న నతని
ఖ్యాతి ముందుగవచ్చెను ♦ గాన వేన
వేలువచ్చిరి శిష్యులై ♦ విద్యకొఱకు. 91

శా. బాలుండొక్కఁడు మోహనాంగుఁ డతుల ♦ ప్రజ్ఞాధురీణుండు ను
ద్వేలోపార్జిత సత్కళానిచయ సం ♦ దీప్తాత్ముఁడు స్వాటి కీ
వేళన్వచ్చెను జూచివత్త మటకు ♦ న్వారండటంచు న్పురీ
స్త్రీలు న్పూరుషులెందఱో చనిరి ద ♦ ర్శింపంగ గౌరాంగునిన్.92

వ. విశ్వంభరుం డిచటఁ జేసిన యద్భుతచర్యలన్నియుం దపన మిశ్రవిర
చితం బగుతపనవిజయంబను గ్రంథంబున నాస్వింపఁగలవు. ఈయు
న్నతపదమునందున్న బ్రాహ్మణుఁడు పరమాత్మతత్త్వంబుఁగూర్చియు
ముక్తినింగూర్చియుఁ బెక్కుసందేహంబులు గలవాఁడై కడపట
శ్రీగౌరాంగుబోధంబుచే విచ్ఛిన్నసంశయుండై యతనికి దాసుండ
య్యెనని తద్గ్రంథంబున వ్రాయఁబడియుండె. 93

మ. ఒకనాఁడందఱు శిష్యులుగ్గొలువఁ దా ♦ నుండంగ నీబ్రాహ్మణుం
డు, కటాక్షింపుమటంచు వచ్చి నిమికెం♦తో భక్తిమ్రొక్కంగ,నా

ల్లక గౌరాంగుఁడు లేవనెత్తి యిదిమే ♦ లా! యెప్పుడుం జేయఁబో
వకుఁడీయిట్టులు, మీరుపెద్దలును నే ♦ బాలుఁడనుర భూసురా!

గీ. తనయ! యని పిల్చుటకుఁగూడఁ ♦ దగిన వయసు
నందున్నట్టి నాకు సా ♦ ష్టాంగనతులు
మీరుసేయుట న్యాయమే? ♦ మీరెఱుంగ
నట్టి ధర్మంబు లెచ్చట ♦ నైనఁ గలవె? 95

వ. అనిన నందులకుం దపసమిశ్రుం డిట్లనియె. 96

సీ. తొలుత నామొఱ్ఱలఁ ♦ దుదముట్టఁగావిని
వెనుకఁ జీకొట్టు త ♦ ప్పిదములున్న
మృత్యుదేవతచెంత ♦ మ్రింగ నైయున్నది
ముందుమార్గము సూపఁ ♦ బోఁడెవండు
నానేరమొక్కింత ♦ యేనియు లేదిందుఁ
గనఁబడునందఱ ♦ కడకునేగి
యడిగితి నందుచే ♦ నంతకంతకు హెచ్చె
స్వాంతంబునందలి ♦ సంశయంబు

ఆ. లంతెకాని వాంఛి ♦ తార్థదాయి యొకండు
నవని దొరకఁడయ్యె ♦ నంత నిన్న
దీర్ఘచింతతోడ ♦ దేవునిఁ బ్రార్థించి
మంచినిద్ర నాద ♦ మఱచియుండ. 97

మ. కలలో మంగళవిగ్రహుండొకఁడు దాఁ ♦ గాన్పించి నీసంశయం
బులు గౌరాంగుఁడు దీర్చువానికడకుం ♦ బొమ్మీవు శీఘ్రంబుగా
నిలలో నందఱ నుద్ధరించుకొఱకా ♦ యీశుండె గౌరాంగుఁడై
లలితాకారమున జ్జనించెనని ప ♦ ల్కన్నేను మేల్కాంచితిన్. 98

గీ. మేలుకొని చెచ్చెరనువచ్చి ♦ మీపదాబ్జ

ములపయిఁ బడితి సందియం ♦ బులను దుల్చి
నాకు గతిసూపి ప్రోవుమా ♦ నీకుఁ దప్ప
దంటి నిదియంత నా నేర ♦ మా? మహాత్మ! 99

మ. అన గౌరాంగుఁడు సిబ్బితిన్వలె స్మితా ♦ స్యంబొరగాఁ జేసి యి
ట్లనె స్వప్నంబునఁగాంచి విస్మయది స ♦ త్యంబౌనె విప్రోత్తమా!
మనసే యిన్ని వినోదముల్గొలిపెఁ జు ♦ మ్మా! యైనను న్నాకుఁదోఁ
చినమార్గంబున నీకుఁ దోడుపడుదు ♦ న్జింతింపకయ్యా యిఁకన్. 100

క. మనవెనుకవార లింతకు
మును పే వేసిరొకత్రోవఁ ♦ బోవఁగవలయున్
మనుజు లదియంటి యని దా
నిని స్పష్టముగా నతనికి ♦ నిమి బోధించెన్. 101

గీ. సంశయముఁదీర్చి తపసమి ♦ త్రా! కళత్ర
యుతుఁడవై నీవు కాశిలో ♦ నుండుమయ్య
యచటికే నచ్చువఱకన్న ♦ నాతఁడట్లు
చలిపె నాబాల గురునాజ్ఞ ♦ తలను దాల్చి. 102

గీ. ప్రాగ్విషయమందు నిమి యొక్క ♦ వర్షముండి
యచటిప్రజలను దాఁ జాల ♦ నలరఁజేయు
నారలందఱు నతఁడు దై ♦ వంబయనెడు
బుద్ధి నాతని ననిశంబుఁ ♦ బొగడుచుండ్రు. 103

వ. అంతలకు జను లిప్పటికిఁగూడ నాదేశంబునఁ బాడుకొను నీక్రింది
పాటయే తార్కాణంబు, 104

ద్వి. పాపులు! దుష్టులు! ♦ పతితమానవులుఁ
దాపసకుంజరుల్! ♦ ధన్యసాధువులు
విమలచిత్తులు! మీరు ♦ వేవేగరండు!

నిమి పిల్చుచున్నాఁడు ♦ నిర్నిద్రులౌచు
స్వామిబోధించిన ♦ పలుకులాలించి
ధ్యానమార్గమునను మీ ♦ రందఱుననుఁడు
హరినామమనునావ ♦ నాతఁడు ముక్తి
కొలఁకుఁ గావించి భ ♦ క్తులనందునుంచి
దయతోడఁ దాఁ గర్ణ ♦ ధారుఁడై వారి
భయదసంసృతి దుఃఖ ♦ వార్ధిదాఁటించుఁ
గృపఁజేయు నుపకృతి ♦ కిని మాఱుగోరఁ
డెవుడుఁ దా నొకగవ్వ ♦ యేని దక్షిణగ
నీమంచిసమయంబు ♦ వృథసేయఁబోకుఁ
డీమహాత్మునికెన ♦ యెవ్వరులేరు. 105

క. గౌరాంగుఁ డొక్కయేఁడట
నీరీతిన్గడపి మరల ♦ నేతెంచెను వి
స్ఫారయశస్కుండయి తన
యూరికి శిష్యులకునెల్ల ♦ నుల్లము లలరన్. 106

గీ. వచ్చువెంటనె శచి తన ♦ పట్టితోడ
నతనిసతి లక్ష్మి మరణించె ♦ ననెడు ఘోర
వార్త చెప్పుట తప్పక ♦ వచ్చెనంచుఁ
జెప్పి వాపోయె నక్కునఁ ♦ జేర్చి సుతుని. 107

సీ. కట్టకట్టలుగఁ బ్రా ♦ గ్భాగంబునందుండి
వచ్చినశిష్యులుఁ ♦ బ్రాంతశిష్య
లందఱు నిమి బడి ♦ యందుఁ గిక్కిఱిసినఁ
బల్లవసుమఫల ♦ భరితమైన
విపులభూజంబట్లు ♦ వీక్షణానందదా

యశమాచు నది ద్రష్ట ♦ లకును దోఁచె
బహుళంబుగా ధన ♦ వస్త్రధాన్యంబులు
నిమియింట సతతంబు ♦ నెలకొనియెను
ఆ. గాని యొక్కఁడేని ♦ గౌరాంగుఁడంటఁడు
దల్లిచేతఁ బెట్టు ♦ ధనమునంత
నిట్టు లతనికీర్తి ♦ యెంతయు దెసలందు
నవిరళముగ వ్యాప్త ♦ మాచునుండ. 108
మ. కవియు న్గీర్తిత సర్వశాస్త్రవిదుఁడు ♦ న్గాశ్మీరవాసుండుఁ గే
శవనామాంచితుఁ డెల్లదేశముల సం♦చారంబుఁ గావించి శా
స్త్రవచఃపాటవ మొప్పఁ బండితుల వా♦దంబందుఁ దూఁటాడి యిం
కెవరున్లేరు జయింప నాకనుచు నూ♦హించె న్మదోద్రిక్తుఁడై. 109
క. తనలోఁ దానిట్లూహిం
ప నవద్వీపంబు చిత్త ♦ పథమునఁబడెఁ దో
డనె యతఁడే నటకుంజని
తునుమాడెద నచటి పండి ♦ తులనని తలఁచెన్. 110
క. తలఁచినవెంటనె మదగజ
ములు సేవకులశ్వతతులు ♦ ముందరనడువన్
జెలఁగి నవద్వీపమునకు
వెలువడి కేశవుఁడు వచ్చి ♦ విడిసెఁ బురమునన్. 111
గీ. విడిసి యేపండితుండైన ♦ విద్దెలందుఁ
బోరినన్నోర్చ నేఁ గోలు ♦ పోదు నాదు
వసువసనదూష్య వారణా ♦ శ్వంబులెల్లఁ
గానిచో నవద్వీపంబు ♦ గాదుమీఁది. 112
క. అని వార్తఁ బంపఁ బట్టణ

మునఁ గలపండితులు వాద ♦ మున కెపుడేనిన్
వెనుదీయనివారైనను
బొనుఁగుపడిరి యిపుడు కేశ ♦ వుని వార్తలకున్. 113

క. ఇమ్మహి నేపండితుఁడు
న్నమ్ముల నోడించునంచు ♦ మదినెంచము ద
ర్కమ్మును వ్యాకరణము మా
సామ్మను విశ్రుతినివినని ♦ చోటులుగలవే? 114

ప. అయినను. 115

గీ. శారదోపాసనా బల ♦ శాలియగుచుఁ
బండితుల వీఁడు వేధించు ♦ చుండునంచు
వినెద మింకనోర్చుటెట్టులు ♦ వీనిమనము.
వాణియేవచ్చి జయమిచ్చు ♦ వానికెపుడు. 116

ఉ. ఈపగిది న్మనోవ్యథ ద ♦ హింపఁగ గ్రుక్కుచునుండె నా నవ
ద్వీపవిపశ్చిదాళి, పరీతి ♦ వీరుఁడు మార్కొనలేమిఁ గేశవుం
డాపురినిల్చియుండెఁ బరి ♦ హాసముసేయుచు, నంత నానిలిం
పాపగ చెంత నొక్కనిసి ♦ యందు నిమి ప్రభృతుల్సెలంగుచున్.

క. చల్లని మలయానిలములు
మెల్లఁగ వీవంగఁ గుముద ♦ మిత్రుఁడు ధరపైఁ
దెల్లనివెన్నెలఁ జల్లఁగఁ
బెల్లుగఁ గావించుచుండ ♦ విద్యాచర్చల్. 118

శా. ఆదారిన్జనుచుండి కేశవుఁడు శి ♦ ష్యానీకముల్గూడ రాఁ
గాఁ, దా వారిప్రసంగముల్వినుటకు ♦ న్గౌతూహలంబంది య
చ్చో ఛద్మంబుననిల్చెఁ; బండితుని శి ♦ ష్యుం డొక్కరుండంత వీ
రే దిగ్విశ్రుతకీర్తి కేశవులటం ♦ చేతెంచి చెప్పె న్వెసన్. 119

మ. విని చైతన్యుఁడు గేశవార్యుఁ డిటకే ♦ విచ్చేసెనే యంచు లే
చి సయంబారఁగ నేగి మ్రొక్కులిడి వేం ♦ చేయుండి శాస్త్రజ్ఞమం
డన! మాభాగ్య మదింత యంతయని యె♦న్నన్జాల మీవేళ సం
చనఁగాఁ గేశవుఁ డుబ్బి మధ్యమునఁ దా♦నాసీనుఁడయ్యె న్వడిన్. 120

వ. కూర్చుండి కేశవుండు నిమివంకఁ జూచి. 121

క. నీ వలనిమిపండితుఁడవు
గావా! బాల్యంబునందె ♦ కాంచితి వఁట వి
ద్యావిశ్రుతి; వ్యాకరణము
నావెలసెడు చిఱుతవిద్య ♦ నా! కఱచి తనన్. 122

వ. అందులకు గౌరాంగుఁడు వినమిత గాత్రుండై యిట్లనియె. 123

శా. న్యాయ వ్యాకరణాది శాస్త్రములఁ బూ♦ర్ణఖ్యాతి నార్జించి దు
ర్జేయప్రజ్ఞ సమస్తసూరితతికి ♦ జ్జైమోడ్పుఁ జెప్పించితి త
య్యా! యెట్లీఁగు నీదుపాండితికి నా ♦ యల్పాతురజ్ఞానమే
దో యెక్కించుక స్వోదరార్తి హరణో♦ద్యోగుండనై నేర్చితిన్.

క. నీయట్టి కుఱ్ఱవానికి
నీయడఁకువ యొప్పుఁగాని ♦ యీపురజనముల్
నీయట్టి బుద్ధిమంతుం
జేయెఱుఁగ లేఁడనుచుఁ బలుక ♦ నేవింటి నిమీ! 125

క. అని కేశవపండితుఁ డపు
డన నిమి యిట్లనె మహాత్మ! ♦ యఘశోషణపా
వన సలిలాత్మికయగు గం
గను బ్రార్థనసల్పు పూదు ♦ కర్ణము లలరన్. 126

క. ఈగతిఁబల్కిన నిర్ఝర
వేగంబున వినెడువారు ♦ వెఱఁగందఁగ నా

భాగీరథిపై నొనరిచి
యాగడియనె శ్లోకశతము ♦ నాతఁడు సదివెన్. 127

చ. పలుకులతీరుఁ బండితుని ♦ వాగ్ఝరిఁగాంచుచుఁ జుట్టునున్న శి
ష్యులు బళిరా! కవీశ్వరుని ♦ చోద్యమటంచు నపారభక్తి వి
హ్వలమతులౌచు శ్రీహరిని ♦ వాకొనుచుండిరి మాటిమాటికిం
బలువురిలోన నొక్క నిమి ♦ మాత్రమ యుండెను నిశ్చలాత్ముఁడై.

క. మనగురు వీపండితునకు
నెన యెట్లగునంచు నెంచి ♦ హృదయగతంబౌ
వనటం జిక్కెను నిమియు
ద్దను జదివెడు శిష్యవితతి ♦ దత్తఱపడుచున్. 129

వ. అంత. 130

ఉ. పండితవర్యుతో నిమి ప్ర ♦ పత్తిని "గేశవసూరి! పృథ్వి నొ
క్కండెనగాఁడు మీకు; శత ♦ కంబున నొక్కటి దీసి దానియం
దుండెడు నర్థమున్ సమము ♦ నొప్పఁగఁ జెప్పుఁడు దేటతెల్లగా
దండమొనర్తుమీ" కనిన ♦ దానికి నాతఁడు వొంగి యిట్లనెన్. 131

క. శ్లోకములు నూఱు సెప్పితి
వాకొను దేనికిని మనసు ♦ పడితో యందున్
గైకొని యర్థముఁ దెల్పుచు
నీకోరికఁ దీర్తుననిన ♦ నిమి వెన్వెంటన్. 132

గీ. దీని కర్థము సెప్పుము ♦ ధీవిశాల!
యనుచు మధ్యంబునందుండు ♦ నట్టి శ్లోక
మొందు గళగళఁ జదువంగఁ ♦ బండితుండు
చేష్టలఱి చూచె నిధియేమి ♦ చిత్రమనుచు. 133

మ. శ్రమ మెంతో పడి శారదాంబ నెపుడు ♦ న్సద్భక్తిఁ బూజించి శా
స్త్రములందు న్గవిత న్విశారదుఁడనై ♦ రాజిల్లితిన్గాని యీ
క్రమము న్జూడఁగ లేదు పృథ్వి నెట నా ♦ కంటె న్విశేషంబుగా
విమలంబౌ మది వాణిఁ బూజసలిపె ♦ న్వీఁడంచు యోజించెదన్. 134

క. అని మదిలో శంకించుచుఁ
దనయా! శ్రుతిధారివాచుఁ ♦ దలఁచెద నిన్నే
లన మొదలుఁ దుదయుఁ గాకుం
డను నడిశ్లోకంబు వచ్చు ♦ ట గడు న్వెఱఁగా. 135

వ. అనిన గౌరాంగుం డిట్లనియె. 136

ఆ. నలువరాణి కృపను ♦ నరులందుఁ గొందఱు
గవితయందుఁ బటిమ ♦ గలిగియుండ
నొక్కసారి వినిన ♦ యుక్తుల మదినూఁది
కొంద ఱవనినుండఁ ♦ గూడదయ్య? 137

క. అను పల్కులవిని కేశవుఁ
డనుమానము నిజమెయయ్యె ♦ ననుకొని గౌరాం
గుని నించుక తా గౌరవ
మును జేయఁగఁ దొడఁగె భక్త ♦ పురుషుఁ డటంచున్. 138

క. నిమి వినుమని మధ్యశ్లో
కమునకు నర్థమును జెప్పి ♦ కావ్యాలంకా
రముల న్గేశవుఁ డగపఱి
చి మహామోదంబుఁ గొల్పెఁ ♦ జిత్తోక్తులతోన్. 139

ఉ. అంతయు నైనపిమ్మట "మ ♦ హాత్మ! కృతార్థులమైతి మేము నీ
వింత కవిత్వధోరణిఁ, గ ♦ విత్వములోని గుణంబు లెంచి మా
కెంతయు సంతసంబిడితి ♦ వింకను శ్లోకములోని దోషముల్

గొంత పరీక్ష సేయుటకుఁ • గోవిదమౌళి ! యనుజ్ఞ యిచ్చెదే ?" 140

క. అని చిఱునవ్వున నిమివ
ల్కినఁ దోఁకంద్రొక్కు త్రాఁచు • లీల సమర్షం
బున నొడుగఱచి యిపుడే
మని వదరితి వోరిబాల • కా ! నాయెదుటన్. 141

వ. అని కేశవుం డంతటితోఁ గసిదీఱక. 142

గీ. న్యాయ శబ్దశాస్త్రము లిట్టు • లట్లు సదివి
తీఁక నలంకారశాస్త్ర మిం • తేని యెఱుఁగ
విలను నిన్ననో మొన్ననో • కలిగి యిట్లు
విఱ్ఱవీఁగెదె మత్తిల్లి • కుఱ్ఱవాఁడ, 143

గీ. సకల వేదవేదాంగ శా • స్త్రప్రకాండ
పూర్ణవేత్తల తలపైని • మొట్టు నాక
విత్వమందలి గుణదోష • వితతి నెట్లు
నీవు సూడఁగఁగలవురా • నిమికుమార ! 144

వ. అని క్రోధస్ఫోరితుండై కేశవుండు పలుకు పలుకులకు మందస్మిత వ
దనారవిందుండై నిమి యిట్లనియె. 145

క. సూరివరా ! శాస్త్రాలం
కారంబులు నేల మీదు • కవితను నెటులోఁ
దూఱిన పొరపాటులనే
నారయ నాఁగేశవుండు • హా ! హా ! యనుచున్. 146

క. కనఁబఱుపుము దోషము నిమి
కనఁబఱుపవ యేని సూరి • గాఁ డితఁ డంచున్
జనులకు నేఁ బ్రకటపఱుతు
నన నిమి చిత్తంబటంచు • ననె నాతనితోన్. 147

మ. అని శ్లోకంబునఁ గల్గుదోషములఁ దా ♦ నైదింటినిం జూపి యే
మని చెప్పంగలవయ్య కేశవుఁడ! యీ ♦ యైదింటి సిద్ధాంతముం
బొనరింపం దగుయుక్తులన్న నవియే ♦ వ్రో పొందు లేశమ్ముఁ బొం
దనివాక్యంబులఁబల్కఁ బండితుఁడు స్వి ♦ న్నంబైనయాస్యంబుతోఁ

క. కళవళమునఁ దా నెదియో
పలికెను గేశవుఁడుగాని ♦ ప్రస్తుత విషయం
బులకు సరిపడమి గేలిని
జలుపంగాఁదొడఁగె నచటి ♦ జనతతి యతనిన్. 149

క. కోపముఁ దాపము లజ్జయు
దీపించి మనంబునందు ♦ ధీహృత్కలనా
టోపంబున దిగ్విజయిని
నాపండితుఁ దెచ్చె నప్పు ♦ డశ్రులవఱకున్. 150

గీ. అపుడు నిమిషాయి పండితేం ♦ ద్రా! యిచేల
విన్నఁబోయెద వింత క ♦ విత్వపటిమ
గలుగు టబ్రంబుగాదె త ♦ ప్పులకునేమి?
రెండుమూఁడున్న నవి లెక్క ♦ యుండునయ్య? 151

గీ. చాలరాతిరియయ్యెఁ గే ♦ శవుఁడ చూడు
మేగుదము మనమందఱ ♦ మింటి కిపుడు
వలసినను శాస్త్రవిషయ సం ♦ వాదమెల్లి
చేయవచ్చును నాకింక ♦ సెలవొసంగు. 152

వ. అని పల్కిన. 153

గీ. శత్రుకృతమైన దుఃఖోప ♦ శాంతి హృదయ
శల్యమై యేఁచెఁ గేశవు ♦ శవముపగిది
నాతఁడు బసకుఁజని భోజ ♦ నాదులను దొ

అంగి దురపిల్లెఁ గన్నీళ్లు ♦ రాలనిట్లు. 154

మ. చపలా! శారద! నిన్ను నమ్మికొని య♦శ్రాంతంబు సేవించి నీ
కృపనే కోరుచునున్న నాకిపుడు దు♦ష్కీర్తి న్బ్రసాదించితే
యపచారంబులు నీకొనర్చితినొ య♦న్యాయంబుగా నన్ను ఖే
దపడం జేసితి వొక్క బాలకునికై ♦ దాక్షిణ్య హీనాత్మికా. 155

గీ. ఇట్లు గనులెఱ్ఱవాఱగా ♦ నేడ్చి యేడ్చి
చివర కాయాసమున నిద్రఁ ♦ జెంద నొక్క
పండువెన్నెల మైచాయ ♦ పసలనెసఁగు
సకియ గలలోనఁ గేశవు ♦ నకునుదోఁచె. 156

వ. కనంబడి యాతనితో నిట్లనియె. 157

శా. ఓరీ! కేశవ! నేను శారదను ని♦న్నోడించి పెంపెక్కు నా
గౌరాంగుం డఖిలప్రపంచ పరిర♦క్షాదక్షుఁడౌ కృష్ణుఁ డె
వ్వారు న్విద్దెల మత్తిలంజనదు ని♦ర్వాణాప్తికింగాని వి
ద్యారంభంబులు శృంగభంగములకే ♦ యంచు న్విచారింపుమా!

క. చరములనచరంబుల నన
వరతము శాసించి యేలు ♦ వాఁడౌ లక్ష్మీ
వరు నెదురుకొనుటకును నా
తరమే గొంతమ్మకొర్కి ♦ తగునే నీకుఁ. 159

క. వనజాక్షుఁడు నిన్నేర్చుట
యును గూడం బరిభవిల్లు ♦ నొకలాభముగా
వెనువెంటనె నిమియింటికిఁ
జని పదములపైని బడుచు ♦ శరణను వత్సా! 160

వ. అను నాత్మోపాసిత యగు దేవివాక్యంబులవలనఁ బశ్చాత్తప్తుండై
కేశవుం డట్లుకావించెదనని నిశ్చయించుకొని మఱునాఁడు లేచి ప్రాతః

కాలకృత్యంబులు దీర్చికొని. 161

చ. వడి నిమియింటికేగి వఱు ♦ వాతను నాతఁడు సుప్తివీడి వ
చ్చెడుతఱిఁ దత్పదాబ్జములఁ ♦ జేతులఁదాఁకి నమస్కరించి దా
సుఁడఁ గరుణాకటాక్ష పరి ♦ చుంబితుఁజేయుము నన్ను స్వామి! నా
వుడు స్మితచంచలోష్ఠముల ♦ పొల్పెసఁగ న్నిమి నూచి యిట్లనెన్.

మ. కలవే యీవిపరీతకృత్యములు లో ♦ కంబందుఁ ద్వచ్ఛిష్య శి
ష్యులకు న్శిష్యుఁడనౌటయే యతుల భా ♦ గ్యోదారతన్గాంచు న
ట్టులు యోజించెదు నాపదంబులను రెం ♦ డుంబట్టి యిమ్మాడ్కి సే
వలుగావించెదు కేశవార్య తగునే ♦ బాలార్చనాప్రక్రియల్. 163

ఆ. లెమ్ము పండితేంద్ర! ♦ లేచి కావలసిన
యర్థమేదియున్న ♦ నడుగు మిపుడు
మీదు కోర్కెఁదీర్చి ♦ మిమ్ముఁదన్పుట కెక్కు
డైనకార్య ముండు ♦ నయ్య నాకు. 164

గీ. అనిన నా కేశవుఁడు దన ♦ యపజయంబు
మొదలుకొని యంతవఱకును ♦ గదిరినట్టి
వింతలన్నియుఁ జెప్పి పా ♦ పినగు నన్నుఁ
గృపను వీక్షించి వేగ ర ♦ క్షింపుమనియె. 165

చ. అన నిమి సత్కృపామతి ర ♦ హస్యపుబోధము లేమిచేసెనో
కనఁగను రాదుగాని వెను ♦ కంగల మత్సరమెల్ల వీడి వెం
టనె తనఘోటకద్విప ధ ♦ నంబులనన్నిటిఁ దోసిపుచ్చి యే
గెను బరిపక్వచిత్తతను ♦ గేశవుఁ డప్పుడు వీతరాగుఁడై. 166

సీ. దిగ్విజయకాంక్షవచ్చిన ♦ దృప్త పండి
తాగ్రిగణ్యుని వైభవం ♦ బంతఁదోఁచి
గోఁచిపెట్టించి వెడలంగఁ ♦ గొట్టెఁ బురము

నుండి సామాన్యుఁడే నిమి ♦ పండితుండు. 167

క. విత్త యశోవిభవంబుల
పొత్తుల నతఁ డెటకుఁ గదలి ♦ పోయెనొ జ్ఞానా
యత్తం బగుచిత్తంబున
నెత్తెఱఁగున మనెనొ పిదప ♦ నెఱుఁగఁ డెవండున్. 168

ఉ. ముద్దులు మూటఁగట్టురును ♦ మోమున బంగరుఁ గేరుమేనునున్
విద్దెలభోజుఁడై రిపుల ♦ పీఁచమడంచుచు నోసి! చెంతనే
ప్రొద్దుమెలంగు నీసుతుఁడు ♦ పుణ్యము నానదినీదె ధాత్రి నే
ముద్దియునీకు నుద్దియగుఁ ♦ బూర్వసమార్జిత భాగ్యమందునన్.169

క. అని యగ్గించిరి శచిఁ బుర
వనిత ల్శచియు న్బ్రమోద ♦ వతియయ్యెను గా
ని నిమికిజోడై స్నుషయో
ర్తును గృహమున లేదటంచుఁ ♦ దొయ్యలిపొక్కున్. 170

క. కులమును గుణము న్శీలము
లలితాకారంబు నతుల ♦ లావణ్యంబున్
గలముద్దుసుమ్మ నిమి పెం
డిలిగాఁగ న్జామ టొక్క ♦ టే కొఱఁతగదా! 171

ఆ. విభుఁడు బ్రదికియున్న ♦ విశ్వరూపుండైన
నింటనిలిచియున్న ♦ నిట్లు బాలుఁ
డొంటిపోఁగువాని ♦ యోజనుండునె నేను
బడుగు బ్రతికియున్న ♦ ఫలముగలదె? 172

క. కొడుకుం జూచినఁ జదువులఁ
బడియుండు టెకాని తన వి ♦ వాహంబునకై
తొందరం డింకనేపున్యా

త్ముఁడు వీనికిఁ బిల్లనిచ్చి ♦ ముచ్చటదీర్పఁగ. 173

వ. అని శచి యిట్లు నిమి పెండ్లికై రేయింబవళ్లు చింతించుచుండె. 174

గీ. ఆనవద్వీపమందు ధ ♦ నాధికుండుఁ
బండితుండును వైదిక ♦ బ్రాహ్మణుండు
నిమి తెగనుగల్గి నాతఁడు ♦ నిర్మలాత్ముఁ
డును వెలయు సనాతనమిశ్రుఁ ♦ డనునొకండు. 175

క. అతనికి విష్ణుప్రియ నా
నతనుని ముల్కి యనఁదగిన ♦ యంభోజదళా
యత నేత్రయొక్కరిత కొమ
రితగా జన్మించియొసఁగె ♦ శ్రీదేవివలెన్. 176

సీ. ఒకనాఁడు మందాకి ♦ నికి శచి సుతునితో
స్నానార్థమరుగ న ♦ చ్చటికె స్నాన
మాడంగ విష్ణుప్రి ♦ యయుఁగూడ నేతేర
గౌరాంగుఁ డామెకుఁ ♦ గనులఁబడియెఁ
జూచినంతనె నిమి ♦ సుందరరూప లా
వణ్యంబులకుఁ బర ♦ వశతఁజెంది
విష్ణుప్రియాకన్య ♦ విపుల మోహావేశ
చిత్తయై యిట్టులు ♦ చింతసేసె

ఆ. "వీనిచెట్టఁబట్టి ♦ వీని గాఢాలింగ
నములఁజిక్కి ప్రాణ ♦ నాథయనుచుఁ
జనవుతోడ నతని ♦ సయ్యాటలనుదేలు
చుంట కెవతెనోఁచె ♦ నొక్కొ యిలను?" 177

క. అని తలఁచుచు శచి గంగకు
ననుదినమును వచ్చుచుండ ♦ నామెకడకుఁ దాఁ

జని కరపద్మంబుల మో
డ్చి నమస్కృతు లాచరించి ♦ సేవకుఁ దొడఁగెన్. 178

వ. అప్పుడు. 179

చ. కలికి మెఱుంగుమైపసయుఁ ♦ గ్రమవచోగుణరాజిఁగాంచి యీ
చిలుకలకొల్కి కోడలయి ♦ చెంగటనుండఁగఁ జూచుభాగ్య మె
ట్లలవడు నాకటంచు శచి ♦ యామెను డగ్గఱి మోహనాంగి నీ
కలవల రాజుఁబోలు మగఁ ♦ డయ్యెడుమంచు నొనర్చెదీవనల్. 180

గీ. ఇట్లు శచివల్క సిగ్గుచే ♦ నెఱ్ఱవాఱెఁ
జిగురుఁబోఁడికిఁ జెక్కిళ్లు ♦ శిరమువాంచి
మాఱువల్కఁగ లేకున్న ♦ మగువ మొగము
ప్రేమతో నెత్తి శచి ముద్దు ♦ పెట్టెనపుడు. 181

వ. ఇట్లు విష్ణుప్రియశచికిం జనవై ప్రతిదినంబు నామెవచ్చుటకుమున్న గంగయొద్దకుం జని శచిరాకై యెదురుసూచుచుండి యామెరాకఁ గని వికసిత వదనారవిందయై మణిఖచిత కనకవలయంబులరవళులు సెవులకు విందుఁగొల్పఁ గరపల్లవంబులుమోడ్చి నమస్కరించి శీఘ్రంబ పెండ్లికొమరితవుగమ్మను నాశీర్వాదం బెప్పటియట్ల గ్రహించి యామెదెచ్చిన వస్త్రంబులెల్ల నుదికిపెట్టి జలపూర్ణకలశంబు గొంత దూరంబువఱకు మోసి తరువాత నామెభుజంబులపై కెత్తుచుండు నిట్లుండ నొక్కనాఁ డనురాగసిక్తహృదయయై శచి విష్ణుప్రియంజూచి యిట్లనియె. 182

ఉ. అమ్మ! శిరీషపుష్ప మృదు ♦ లాంగకము ల్వసివాళ్లు సెంద నా
కిమ్మెయి నేల తోడుపడు ♦ దే! గృహకృత్యములందు భోగభా
గ్యమ్ముల పుట్టినిల్లెగద ♦ యయ్యెను నీకును బుట్టినిల్లు మీ
యమ్మయుఁ దండ్రిసూచినను ♦ నాఱడిపెట్టరె యిట్టుసేసినన్. 183

క. కోమలి నీవాగర్భ
శ్రీమతివై యిట్టిపనులు ♦ సేయుచునున్నన్
భూమిజను ల్నినునవ్వరు
రేమో యని కొంకు నాదు ♦ హృదయము తరుణీ! 184

క. అన విష్ణుప్రియ శచిక
ల్లిన నిట్లనుఁ బూజ్యురాల ♦ లక్షల్లలవా
రును నీయట్టి మహాత్ముల
కెనయే నీసేవ పుణ్య ♦ కృత్యముగాదే? 185

క. నలుగురు నవ్వుదురని యెడు
నలు కేటికి నాకు మనము ♦ నందలి వాంఛల్
పొలుపొందువృద్ధులకు సే
వలుసలిపిన నంచు నిట్టి ♦ పనులనొనర్తున్. 186

గీ. నాదు నుపచారములఁ గరు ♦ ణను గ్రహించి
చేయుమా శీస్సు నాకోర్కె ♦ సిద్ధిఁబొందఁ
బడతి! నీయింటపనియించి ♦ కుడిచి కట్టఁ
గలుగుచే కన్నియలకు భా ♦ గ్యంబుగాదె? 187

వ అని మోహగర్భితంబు లగువాక్యంబులఁ దనకు గౌరాంగునిమీఁదం
గలమక్కువ చెప్పకయుచెప్పి విష్ణుప్రియ యహర్నిశం బాతనిపై వి
రాళిం దవిలియుండె. 188

క. చిఱుతతనవుఁజేసియ నిటు
మరులుకొనంజేసె నొక్క ♦ మాటే దృగ్గో
చరుఁడై గౌరాంగుం డ
బ్బురమాఁగద! యాతఁ డెట్టి ♦ పోఁడయొ జగతిన్. 189

క. ధనవంతుల మనుగర్వం

బున నాజనకుండు జనని ♦ పొందళ్కులమే
నను నొప్పనందగానిని
నను జతసేయంగ జంకి ♦ నన్నేఁచెదరే? 190

క. ధనమా! నీకివె నావం
దనములు గౌరాంగునకును ♦ నాకును మధ్యం
బునవచ్చి పెండ్లి చెడఁగొ
ట్టను జూచెదవేమొ యక్క ♦ టా! నిర్దయతన్. 191

క. పేదల యింటంబుట్టిన
నోదయితా! దీన నన్ను ♦ నోముమటంచున్
బాదంబులపైఁ బడుదును
గాదా నిమి నన్ను భార్య ♦ గాఁ గైకొనఁగన్. 192

క. ధనవంతుల గర్భంబున
జనియించితి నైననేమి? ♦ సకలకలాభి
జ్ఞనితోడ సాటియెట్లగు
దును విద్వాంసులకు సిలను ♦ దుఃలయే ధనికుల్. 193

క. హృదయం బర్పించితి నే
నివివఱకే నిమికి; నన్ను ♦ నితరులకీయన్
మది నూహింపకుఁడని నే
నెదురై యననెండొనర్తు ♦ రే! తలిదండ్రుల్. 194

క. డోలాందోళితమతి నిటు
బాలామణి కళవళమునఁ ♦ బల్కుచు నిమిపై
వ్రాలిన చిత్తముఁదిప్పన్
జాలక తలపోయునతని ♦ సౌందర్యంబున్. 195

క. గంగావగాహమును గా

రాంగుం డొనరించువేళ ♦ నారసితింగదా!
గంగాతోయము లాతని
బంగారపు మేనిమిసల ♦ భాసిలె నరుదై. 196

క. పుట్టించె నన్నుధనికఁగఁ
గట్టఁడివిధియట్టుగాక ♦ గంగాంబువుగాఁ
బుట్టించిన నిమిఁ గౌఁగిటఁ
బట్టెడు భాగ్యంబునాకుఁ ♦ బట్టునుగాదే! 197

క. తనవలె నందముగలదా
నిని గాననియేమొ మరల ♦ నిమి యీమందా
కినిచెంతఁ ద్రొక్కిచూడఁడు
కొనసాగునె భాగ్యహీన ♦ కోర్కులు జగతిన్. 198

మ. మరుఁడా! యెంతటిజోదవీవు ననుఁ గొమ్మన్నట్టి వేధించుచున్
బురుషుండౌ నిమినిల్చి యుండుకడకుం ♦ బోనోపవేమయ్యె నీ
విరితూఁపు ల్మలయానిలంబులళులు ♦ నీవ్రీడావిహీనుండ! మా
యరవిందాస్యల నేఁచుమన్నఁ దెగి శౌ ♦ ర్యంబంత చూపింతువే?

క. "పాపవయసు సుందరి యీ
పాపను బాధించుటమిత ♦ పాపము నారా
రాపిడికి నిలువలేద" ని
పాపీ! తలపోసి దీని ♦ వదలఁగరాదే. 200

గీ. లక్ష్మి నీపొందుఁగాంచక ♦ లయముఁజెందెఁ
గాని నిమి! నీదుభార్యయ ♦ న్ఖ్యాతిఁగాంచ
నట్టిభాగ్యంబె నాకు నీ ♦ యంగవలదె
మత్సుకృతమింకఁ గలయిక ♦ మాటపిదప. 201

ఉ. నీపయిచేలకిచ్చెదవు ♦ నిత్యముఁ గౌఁగిలి; దానిపాటిగా

నే! పరచింత లేకెపుడు ♦ నిన్నుఁదలంచుచు నున్ననేను, నా
పాపము? ప్రాణనాథ! నిసి ♦ స్వప్నమునందునఁ గన్నుమూసి నీ
రూపముఁగాంచి సందిటను ♦ గుప్పిచ్చుట కంకిలి సేయఁగల్గుదే? 202

గీ. నిమిత్తను స్వప్నసుఖమంత ♦ నీదెవసన
హా! మనకుఁ గల్గునెయ్యంబు ♦ మదినిదాల్చి
[illegible] మంచిసమయంబు ♦ నెంచి నాదు
వృత్తమాత్మేశుతో విన్న ♦ వింపరాదె! 203

క. నిను నుదికి పిడిచి పేదన
లను బెట్టితినంచుఁ దావ ♦ లంపు బలమునన్
నను విడనాడకు కోపం
బున, నటు నేఁజేయలేదు ♦ పుట్టమ! యీార్ష్యన్. 204

ఉ. మారవికారము ల్తనదు ♦ మానసము న్వికలంబుసేయ నా
హారవిహారముల్దొఱఁగి ♦ హా! నిమి! చిత్తజరూప! యంచు నా
సారసనేత్రి యిట్టు లని ♦ శంబు విరాళినిగుంది వాడిని
స్సారసరోజకుట్మలము ♦ చందమునొందెను జూచుచుండఁగన్. 205

గీ. తండ్రి పండ్లనుదెచ్చినఁ ♦ దాను వడిగ
మంచిమంచివి లేఁజేత ♦ నెంచివానిఁ
జాటుననుగొని గంగకు ♦ స్నానమాడ
వచ్చిన శచి చేతులఁబెట్టి ♦ వచ్చుఁ జెలువ. 206

సీ. పతికిఁ బచ్చనిపట్టు ♦ బట్టలు ప్రియమంచు
ధరియించునవ్వియే ♦ తానుఁగూడ
సిందూరతిలకంబు ♦ చెలువునికింపంచు
నొసట నద్దియె తాను ♦ నూలుకొల్పు
విభునకు మక్కున ♦ విరుల పైననితన

నెఱులలోఁ బూవులఁ ♦ దుఱుముకొనును
మంచిగందము పైని ♦ మనసు నాథునకంచుఁ
దానునలందుఁ జం ♦ దనము నొడల
ఆ. నిట్లు నవ్వునంచు ♦ నట్లె తానవ్వును
నడచునిట్టులంచు ♦ నడచునట్లు
బాలవడసెను నిమి ♦ పోలిక సారూప్య
ముక్తిఁ జెందునట్టి ♦ భక్తునివలె. 207
క. తొడవులు వల్లభునకు సరి
పడవేఁ జొరఁబోవు నింటి ♦ వారివడువున
న్నడువవలెనంచుఁ గోమలి
వడివడి తనభూషలొలిచి ♦ నైవఁదొడంగున్. 208
క. చక్కని కన్నియ చెలికే
చక్కని గనఁబడినదని ♦ చక్కఁదనముకై
మక్కువపడి ప్రాణేశుఁడు
చిక్కెనె నన్వదలియుంచుఁ ♦ జింతించుమదిన్. 209
క. చింతించి తనసొగసు నా
యింతిసొగసు వీనివెంట ♦ నెక్కువ యెదియో
సొంతపుటద్దమునఁ బరీ
క్షింతమటంచు చతివయటులె ♦ సేయు గృహమునన్. 210
ఉ. ఎవ్వనినైన విప్రశచి ♦ యేటికిఁబంపదు పెండ్లిమాటకీ
నెవ్వగ వ్రావ నాదు జన ♦ నీజనకు ల్సరియందురేమొ! వా
క్రువ్వక యట్లు వారు తమ ♦ కూఁతురు వాంఛకు వేఱొనర్తురే
నివ్వెడయాసలన్వదలి ♦ యీల్గుదుఁగా నిమినిం దలంచుచున్. 211
వ. అని యిట్లు విష్ణుప్రియయనన్యాయత్తచిత్తంబున గౌరాంగునిపై

మనోజ్ఞమృదులంబగు కోదమమేను భరింపలేని మోహంబుం జెంది వాపోవుచుండె నంత. 212

గీ. మగువచిన్నెలుసూచి యా ♦ మొగముసూచి
తోవలజేకులవంటి కం ♦ దోయిసూచి
చక్కఁదనమును సుగుణపుం ♦ జంబుసూచి
యాత్మసుతుపైని గూఢ మో ♦ హంబుసూచి 213

గీ. ఒక్కనాఁడు శచీకాంత ♦ యొక్కవృద్ధ
విప్రవరు రాయబారిగాఁ ♦ బెండ్లిమాట
లాడ నాసనాతనమిశ్రు ♦ నంతికమున
కంపె ఫలము దైవాధీన ♦ మంచునెంచి. 214

ఆ. వీటనుండి బాలు ♦ వృత్తాంతమంతయు
వీనులలరఁ దాను ♦ వెనుకవినిన
యాతఁడాట నాస ♦ నాతనమిశ్రుండు
మంచిదనియె పెండ్లి ♦ మాటకపుడు. 215

ఆ. వీరినాల్కనుండి ♦ వారినాలుకనుండి
నిమికిఁ బరిణయంబు ♦ నేఁడొ రేపొ
యనెడు వార్తవినిన ♦ యాతనిమిత్రుల
మోములింతయయ్యె ♦ మోదముసను. 216

సీ. పట్టణంబునను సం ♦ పన్న గృహస్థుండుఁ
గాయస్థకులజుండు ♦ ఖాన్బిరుదము
పూనిన యాతండు ♦ భూస్వాపతేయుండు
బుద్ధిమంతుండను ♦ పురుషుఁడొకఁడు
నిమిబాలు పెండ్లివే ♦ చ్చమునెల్ల నేభరి
యింతునటంచు వ ♦ చింపఁగానె

పరిశాలకుఁ దన ♦ ప్రార్థనాగార మి
చ్చినపురుహూత నామ ♦ ధనికభూసు

ఆ. రుండు నేను భాగ ♦ ముండెదనని పల్క
వలదు పేదవాఁడు ♦ పరిణయంబు
పగిదిఁగాక రాచ ♦ వారిపెండ్లివలెఁ గా
వింతునని యెబుద్ధి ♦ మంతుఁ డపుడు. 217

క. పారరహిత సంతోష
పూరితులై మాదుగురువు ♦ పెండ్లియటంచున్
గౌరాంగునిశిష్యులు సం
భారములన్దెచ్చి యింట ♦ వైచిరి తోడ్తోన్. 218

ఉ. మూఁరుత మేగుదేర శచి ♦ పుత్త్రుని మజ్జనమాడఁజేసి బం
గారపురంగుఁ జేలలను ♦ గట్టఁగఁజేసి యలంకరింపఁ ద
చ్చారుతరాస్యమండలము ♦ శారదపూర్ణ సుధాంశుబింబ శృం
గారముఁ దాల్చి చూపఱకుఁ ♦ గన్నులపండువుసేసె నెంతయున్.

మ. కలలన్జాగ్రదవస్థలందు నిమి సాం ♦ గత్యంబె కాంక్షించు నా
లలనారత్నము సంతసంబిపుడు తె ♦ ల్పంజాలు నెవ్వాఁడు ప
ల్కులఁ బద్యంబుల? ముక్తుఁడే తెలియఁగ ♦ ల్గుందానిఁగాదేని యా
చెలిగ్గా పుట్టినవాఁడెయుంగనగు స్వా ♦ క్షీణానుభూతిప్రభన్. 220

క. తలయంటి జలకమార్చి
తలఁ దుడిచినపిదపఁ గమ్మ ♦ తావులయగరుల్
చెలికత్తెలు విష్ణుప్రియ
కులలిన్బ్రాగ వేసి రొడలు ♦ గుమగుమలాడన్. 221

ఆ. అంపగా నినిమిని ♦ బొందఁబోవుచునుంటి
వింక మమ్ముఁజూతు ♦ వే! లతాంగి!

యంచు మేలమాడు ♦ నించుఁబోండ్లకు మాఱు
వల్కలేక మోము ♦ వాంచెముగుద. 222

సీ. కల్యాణతిలకంబుఁ ♦ గలికికినిడెనోర్తు
బుగ్గఁ జుక్కనుబెట్టెఁ ♦ బొలఁతియోర్తు
నగలుంచె నొడలిపై ♦ నారీమణికినోర్తు
విరులఁబెన్నెఱులలోఁ ♦ జెరివెనోర్తు
బంగారుసరిగవ ♦ ల్వనుగట్టె నొక్కర్తె
పసుపుఁబారాణియుఁ ♦ బ్రామెనొకతె
కనుదమ్ములకుఁగాటు ♦ కనుబెట్టెనొక్కర్తె
మంచిగంధమలందె ♦ మైనొకర్తె

గీ. మరునిపుష్పాంబకము నాఁగ ♦ మగువనిట్లు
తీర్చి యాసోయగమునూచి ♦ తెఱవలెల్ల
మరులుకొని కన్నెచెక్కిళ్ల ♦ వరుసనంటి
ముద్దులిడి రామెనును సిగ్గు ♦ మోము నెత్తి. 223

క. పంకేరుహాక్షి! తనప
ర్యంకమునకు నిన్ను రమ్మ ♦ టంచు న్నాచే
శంకింపక నిమిముద్దుల
నూఁకువగాఁ బంపవాని ♦ నొసఁగితిమి చటుక్. 224

క. అని పదినె వావివరుసలఁ
దనరెడు చిగురాకుఁబోండ్లు ♦ తనునవ్వ్వన నె
ఱ్ఱని మోవిఁ జిందులాడెడు
గొనబగు తే నవ్వులొలయఁ ♦ గోమలియొప్పెన్. 225

గీ. ఇట్టి విష్ణుప్రియాకన్య ♦ నెలమిఁ దనదు
నూపతలమున మిశ్రుండు ♦ గూరుచుండఁ

పెట్టికొని నిమిపదములఁ ♦ బట్టి కడిగి
పట్టె నాతనిచేతిలోఁ ♦ బెట్టెనపుడు. 226

క. నారీమణి గౌరాంగుఁడు
నారయు సభ్యతతికనుల ♦ కగపడిరి మహో
దారులిటు భువికి లక్ష్మీ
నారాయణు లేగుదెంచి ♦ నారాయనఁగన్. 227

మ. కనులార న్నిమినాథుఁ జూడఁగదె నీ ♦ కన్రెప్పల న్విప్పి యం
చను మోహాంబొకవంక, నీమగనియా ♦ స్యం బిప్పుడే చూతువే
కనకాంగీ జనులెందఱో యెదుటఁ బ్ర ♦ క్కన్నిల్చియుండంగ నం
చను వ్రీడాభర మొక్కవంక నలక ♦ న్యన్లాగి యూఁగింపఁగన్.

వ. పురోహితు లప్పుడు విధిప్రకారంబు నూత్నవధూవరు లన్యోన్యావ
లోకనంబు సేసికొనవలయునని నుడివి సిగ్గునకు సిగ్గుఁ దెప్పించి వల
పునకు విజయంబొసంగిరంత నిరభ్యంతరంబుగ దంపతులకుఁ బర
స్పర వీక్షణానందంబు నొసంగుటకై వారిచుట్టు నించుకసే పొక్క
తెరఁగట్టి వేదమంత్రంబులు సదువుచుండి రప్పుడు. 229

మ. నిమిచూపు ల్తరుణీవిలోకనము లెం ♦ తేఁ గూర్మిసంధిల్లి లో
కమునం దిర్వురుఁగూడి యేకమయి సౌ ♦ ఖ్యంబందుఁ డింకంచువా
రి మహామోహగుణానుబంధములఁ గ్రా ♦ ల్చెన్నట్టిగా నంతమం
త్రములాఁగెన్ దెరవ్రాలెఁ జూపుమెఱుపు ♦ ల్దాల్చెన్విన్రమత్వమున్.

ఆ. పెండ్లియయ్యె నిమికి ♦ విష్ణుప్రియయు నత్త
వారి యింటికరిగె ♦ సారెతోడ
శచికిఁ గోత్రమోర్పు ♦ శక్తియు వచ్చెను
ముద్దుఁగోడలు గృహ ♦ మునకు రాఁగ. 231

క. విత్తములోఁ దనుజనకుఁడు

పుత్తెంచిన నేగుదెంచి ♦ పూర్ణప్రేమ౯
బిత్తరి యత్తకుఁ బలికె౯
జిత్తములలరంగ నెపుడు ♦ సేవల్సేయు౯. 232

శా. బీదల్సాదులు యోగులింటికడకు ♦ న్వేంచేయఁ దానత్తకున్
జేదోడై యతిభక్తితోఁ బచనమై ♦ చిత్రంబు గాన్పింప భ
క్ష్యాదుల్చెచ్చెరఁ జేసి వడ్డనలచే ♦ నాతిథ్యసత్కారస
మ్మోదంబుల్ప్రచరింప వారిడుదురం ♦ భోజాక్షికి న్దీవనల్. 233

క. క్రొత్తదియని పెద్దదియని
యొత్తుడుపనిఁ దగులనీయ ♦ రొండొరులకు వా
రత్తకునుం గోడలికిని
బొత్తొనగూడుటది యెంత ♦ పుణ్యంబింట౯. 234

ఉ. అందము, సర్వశాస్త్రముల ♦ యందు నిరర్గళమైన ప్రజ్ఞయు౯,
డెందమునందు శాంతి, మహ ♦ నీయమనోహరలక్షణోత్కరం
దిందిరవేణిపత్ని, గణు ♦ తింపఁగరానియశంబుఁ, గల్గి చె
న్నొందెడు భాగ్యశాలి నిమి ♦ కోడ్లైనయే తలపోయ నిమ్మహి౯. 235

సీ. బంగారుఫలకంబు ♦ వలెనుండె ఫాలంబు
వెడఁదలై సోగలై ♦ వెలసెఁగనులు
బొమలు నీలపువిండ్ల ♦ పోలికనలరారె
నలుపుచు దీర్ఘమై ♦ చెలఁగెఁగురులు
జానులవఱకుండె ♦ జాళువాసేతులు
వీపుపొన్నరఁటాకు ♦ బెడఁగుఁజూపె
నురము శ్రీదేవికి ♦ నునికిపట్టైయొప్పె
నడుము శూన్యాంగమై ♦ బడలియుండె

గీ. నిట్టిసొబగులకుప్పయై ♦ పట్టువల్వ

పల్లెవాటుగ న్వెచి యా ♦ పట్టణమునఁ
దిరుగుచును నిమి నవపుష్ప ♦ శరునిపోల్కి
మోదమునొసంగెఁ దనుఁజూచు ♦ పురజనులకు. 236

ఉ. అప్రతిమానరూపు నిమి ♦ నారయుచేడెలు వానిమంగళాం
గప్రభ దివ్యసుందర వి ♦ కాసమున న్విమలానురాగ భ
క్తిప్రమదాత్మలౌదు; రొక ♦ తేనియుఁ బొందదు వంతలోన వి
ష్ణుప్రియయేల యీతనికి ♦ సుందరియయ్యె నటంచు నీసునన్. 237

శా. కంటంజూచుటకో కళావిదుఁడౌ ♦ గౌరాంగుతోఁగూడి తా
రుంటంగోరియొ మూఁకగట్టి జనము ♦ ల్లోల్లాసచిత్తంబుతో
నింటం జేరుదు; రాతఁ డిల్వదలి యొం ♦ దేనేగ వారందఱున్
వెంటంబోవుదు రందుచే నిమియొకం ♦ డేయుంటలే దెప్పుడున్.238

చ. జనులకు నేత్రపర్వమిటు ♦ సల్పుచు నానిమి వావనోర్వలే
మిని రిపులైనవారదిగొ ♦ మిత్రులతోఁ బరివారవారముల్
వెనుకొనిరాఁగ రాజువలెఁ ♦ బెల్లున వీధిని బోవుచున్న వాఁ
డని నిమివైపు వ్రేళ్లనిడి ♦ హాస్యమొనర్తురు తుచ్ఛబుద్ధులై. 239

చ. సరకులవిల్తమంచు నిమి ♦ సాగి బజాఱునకొక్కనాఁడు నె
య్యురఁగొనిపోవుచుండ నొకఁ ♦ డోనిమి! పట్టుకరావు డబ్బు నె
వ్వరు సరకిత్తురయ్య! యనఁ ♦ బ్రస్తుతమందున నాకు నింటిద
గ్గఱఁ గనరాదు విత్తమనఁ ♦ గా నతఁడప్పనఁదీయుదేయనన్. 240

క. అరువునకును మాకోసఖ?
సరిపడదది నీతిగాదు ♦ సరసోక్తులనో
పరిహాసములనొ విప్రుల
వెరవుఁగొనుచు నీవనలనొ ♦ విలిచెదసరకుల్." 241

క. అని కిలకిలనవ్వుచు నిమి

దనమిత్రునివీవుచేతఁ ♦ దట్టుచు వేర
మ్మనిచని బజారునకుఁ దెం
పున నొకబట్టలదుకాణ ♦ మును జొచ్చెవడిన్. 242

చ. పనివడివచ్చినట్లు నిమి ♦ వర్తకుఁడా! యొకమంచిచీరఁ దె
మ్మన వెలగల్గుకొన్నింబెడఁగు ♦ టంబర మొక్కటిదెచ్చి యాతఁడి
చ్చిన నది చూచిచూచిబళి! ♦ చేతను విత్తములేదుగాని చె
ప్పినవెల వీనికిచ్చికొన ♦ వేడుకపుట్టెడు దీనిఁజూచినన్. 243

క. అనినిమి మిత్రులతోఁ జె
ప్పినయట్టులు వర్తకుండు ♦ వినవలెనని ప
ల్కినవాతం డరువునకుం
గొనవచ్చునటన్న వర్త ♦ కున కిట్లనియెన్. 244

క. అరువున కెన్నండేనిన్
సరకులఁ గొనఁగూడదంచు ♦ సమయంబొం డీ
వఱకేను జేసికొంటిని
మఱచుట శపథంబు నీతి ♦ మంతులకగునే? 245

మ. అనుమాటల్విని వర్తకుండెటులు వ ♦ స్త్రార్థంబుఁ గొల్పోదు నీ
తనికీచేలము నూరకేయొసఁగి చి ♦ త్తంబొప్పదే యట్లు సే
యనటం చించుకకొంకి యాతని మనో ♦ జ్ఞాకారముం గాంచు వెం
టనె విత్తేచ్ఛ యడంగిపోవ నిమితో ♦ ఁబల్కె వాఁ డిమ్మెయిన్.

ఆ. కోమలాంగ! నీకుఁ ♦ గోర్కె యీచీరపై
నెంతగలదొ యెఱుఁగ ♦ నిపుడు నిన్ను
నూరకేగుమనుట ♦ కొల్లదు చిత్తంబు
దీవనల నొసంగి ♦ దీనిఁగొనుము. 247

క. అని కోకను నిమిహస్తం

బుననిడి జోహారుసేయ ♦ ముసిముసినగవుల్
మొనకొనఁ గుబేరుఁడవ్వ గ
మ్మని యతఁ డాశీర్వదించి ♦ యరిగె సఖులతోన్. 248

సీ. పార్వణచంద్ర ప్ర ♦ భాభాసితంబైన
చొక్కపునెమ్మోముఁ ♦ జూచి యొకఁడు
నధరరక్తప్రవా ♦ ళాంచితస్మితచంద్రి
కాప్రసారంబులఁ ♦ గాంచియొకఁడు
ముక్కుసంపెఁగక్రింద ♦ నెక్కొని తులకించు
నూనూఁగుమీసాల ♦ ను గనియొకఁడు
నవరసామోద జ ♦ నకపాండితీపుష్ట
విద్యాప్రసంగము ♦ ల్వినియొకండు

గీ. మోహపడి నిమిచూపులె ♦ ముదలగాఁగ
విలువగలవస్తువులను జే ♦ తులను బెట్టి
యొకనమస్కృతిఁ జేయుదు ♦ రొక్కఁడేని
యనఁడు వెలనిచ్చిపొమ్మని ♦ యతనితోడ. 249

ఉ. అంగడివీథిఁ దానుగని ♦ నట్టి యమూల్యపదార్థరాసు లి
బ్భంగి వెసంగ్రహించి పిద ♦ ప న్నిమి పెక్కుగుణంబులౌ వెలన్
సంగడికాండ్రచేతను బ ♦ జాఱునకంపె వణిగ్జనాళికిన్।
యంగ, విలాసమాత్రముగ ♦ దా! నిమికీ విపరీతకృత్యముల్. 250

క. గౌరాంగుఁడు విపణీస్థలి
నారీతి సపర్యలంది ♦ యరిగెడు వేళన్
జేరంజనె శ్రీధరుఁడను
పాఱుం డాపణమునిడిన ♦ వాకిటికడకున్. 251

మ. హరిభక్తుండును వైష్ణవుండునయి పై ♦ న్యాయాంభోధిలోమున్గి పే

దటికంబేచఁ గృశించి తానొకనిష ♦ ద్యన్బెట్టుక ద్దానిలో
నరఁటూకుల్మొనలైన వస్తువులు ని ♦ త్యంబమ్మి జీవించు శ్రీ
ధరునింగేలియొనర్పనేగ నిమి మి ♦ త్రశ్రేణి వెన్నాడిరన్. 252

గీ. శ్రీధరుం డదిగాంచి యో ♦ చిన్నవాఁడ
నేను నిఱుపేద నన్ను మ ♦ న్నించి మఱొక
దెసకుఁ జనుమయ్య నన్ను బా ♦ ధింపకయ్య
కడుపు కక్కుఱితిని నుంటిఁ ♦ గావుమయ్య. 253

మ. అన దీశోక్తులనాలకించి నిమిక ♦ ట్టా ! యిట్టులావస్తువు
ల్గొననే తెంచినవారిఁ జూచెదవు నీ ♦ కుంజెల్లునే యిట్టి వ
ర్తనము ల్చెడ్డవివస్తువుల్వెలయు దీ ♦ ర్ణంబంచు నండ్రిందఱై
నను నేబట్టుకపోవువానివెల యం ♦ తన్నీకు నేనిచ్చెదన్. 254

వ. అని పల్కిన నమాయికుం డగు శ్రీధరుండు వెఱంగుపడి యిట్లనియె

ఉ. చెడ్డవిగావు వస్తువులు ♦ సేయునియర్ఘముఁ జెప్పలేదు న
న్నొడ్డులు వెట్టెదేల నిమి ! ♦ చూడు మసత్యములాడ కెప్పుడున్
బిడ్డలు యోగ్యులౌ మరిలఁ ♦ బెర్గుకోలందిని నీమువట్టునన్
దొడ్డతనంబు రాదుగద ♦ ధూర్తుఁడ ! యెంతవయస్సు వచ్చినన్.

క. అన విని గౌరాంగుఁడు గం
గను బూజలఁదన్నువేవు ♦ గంగానదికిన్
జనకుఁడనగు నాయడుగుల
కును మ్రొక్కవు శ్రీధరా ! త ♦ గునె యీనడతల్. 257

వ. అని పల్కిన జగత్పావని యగుమందాకినిం దూలవుచ్చు నిమివా
క్యంబు లాలించి. 258

క. హరిహరి ! యని కర్ణంబులఁ
గరాంగుళులఁ జొన్పి నీవు ♦ గంగామాతన్

బరికించినైన నుడుగవు
కొఱగాని కుభాషణములఁ ♦ గుఱ్ఱాయనుచున్. 259

గీ. పట్టరానట్టి దుఃఖంబుఁ ♦ గట్టలుకయుఁ
జెంది రాపడినిలిచెను ♦ శ్రీధరుండు
గాని కొన్నాళ్లకితఁడె య ♦ క్కజముగాను
జేరె భక్తిని గౌరాంగు ♦ శిష్యులందు. 260

క. మలినం బగుకనకం బిం
గలముననిడి శుద్ధిసేయు ♦ కర్మకరునియ
ట్టులె కష్టములిడి మలినా
త్మల శుద్ధాత్మలఁగఁ జేసె ♦ దవుగా రామా ! 261

శ్రీరస్తు.

శ్రీరామచంద్రపరబ్రహ్మణేనమః

శ్రీగౌరాంగచరిత్రము.

పంచమాశ్వాసము.

చ. అమలుఁడ, వహ్నితత్త్వముల ♦ కాదివి, పూర్ణుఁడ వెల్లకర్మమం
త్రములనుదాఁటి తేజరిలు ♦ దైవమవయ్యు సమస్తకర్మముల్
క్రమముగఁజల్పి మంత్రములఁ ♦ గైకొనుటంతయు లోకసంగ్రహా
ర్థముగద దేవదేవ! రఘు ♦ రామ! దయామయ! దీనబాంధవా! 1

సీ. గర్వకాపట్య వి ♦ కారమొందని చిత్త
మార్యసన్నుతమహో ♦ దార్యగుణము
భూతదయాళుత్వ ♦ మును ధీవికాసంబు
నిర్దోష సరసపాం ♦ డిత్యగరిమ
జనవశీకరణ మో ♦ హనశరంబై యొప్పు
తళ్కుబంగారు టం ♦ దంపుమేను
నిత్యమోదంబుతో ♦ నిండియుండును మనం
బంచు సాటించు స్మే ♦ రాననంబుఁ
గీ. కొల్లి పలువురు నెయ్యురఁ ♦ దుష్టిపఱిచెఁ
గాని యిప్పుడు శత్రులౌ ♦ కాపురుషుల

శుద్ధచిత్తులఁగాఁ జేసి ♦ సుహృదులుగ నొ
నర్చి నిమికడ కాకర్ష ♦ ణంబు చేసె. 2

క. ఇరువదిమూఁడేండ్లవయ
స్సరుదెంచె నతనికి నిప్పు ♦ డంతట నొకనాఁ
డరిగి నిమి భక్తిముకుళిత
కరపద్మములలరఁ దల్లి ♦ కడ నిట్లనియెన్. 3

గీ. అమ్మ! గయకేగి శ్రాద్ధక ♦ ర్మమ్మొనర్చి
తనువునకుఁ గారణంబైన ♦ తండ్రిఋణముఁ
దీర్చికొందును గావున ♦ దీవనలను
జేసి నన్నచ్చటికిఁ బంపు ♦ శీఘ్రముగను. 4

చ. అన శచి, పుత్ర! నిన్విడిచి ♦ యర్ధనిమేషము నిల్వలేని దా
నను గయకేగుదన్న నెటు ♦ నామదినిల్పుదునా, బిత్రాణమో
చనమునకుం గడంగునను ♦ సంకెలలంటిన వానియట్లు లిం
టను బడియుండుమంట తగు ♦ నా! జననీ తలపోసిచూడుమా! 5

క. అను పల్కులవిని శచియా
తనికి న్మార్వల్కలేక ♦ తనయా! నీచె
ప్పినయట్ల సేయనిచ్చెదఁ
జని క్రిమ్మఱవత్తువేని ♦ చయ్యనఁ బురికిన్. 6

వ. అనిచెప్పిన గౌరాంగుండు వల్లెయనియె నాకాలంబున నవద్వీపంబు
నుండి గయాప్రయాణంబు రమారమి యొక్కమాసంబు పట్టెడున
ది. అది కడుదుర్ఘటంబు నతిప్రయాసకరంబునైనను బెక్కండ్రాత
నితో యాత్రకేగ నియ్యకొనిరి. వారిలో గౌరాంగ మాతృష్వస్తృ
పతియగు చంద్రశేఖరుండను నాతండుం గలఁడు. 7

గీ. భాద్రపదమాసమందున ♦ బయలుదేఱి

యందఱరుగుచు యాత్రకు ♦ నధ్వజనిత
మైన దేహశ్రమంబంత ♦ నపనయింప
నడువసాగిరి సత్కథ ♦ ల్నుడువుకొనుచు. 8

గీ. సాగి యేగినకొలఁది వి ♦ శ్వంభరుండు
తొంటి నవ్వులు మాటలు ♦ దొఱఁగి యొక్క
వింతమౌనంబు గంభీర ♦ శాంతవృత్తి
దాల్చి పథికులనివ్వెఱఁ ♦ దగులఁజేసె. 9

చ. నడు మనుమందరంబనెడు ♦ నామముగల్గు పురంబుడాసి పో
యెడుతఱిఁ బెల్లుగన్దవిలి ♦ యేఁచె నిమిన్ జ్వర, మంత మేమునే
సెడునది యేమటంచతని ♦ స్నేహితులందఱుఁ గుంది యీడ్గిలం
బడి; రయినన్గ్రమంబుగను ♦ బాగుపడె న్జ్వరరుగ్ణకాయమున్. 10

వ. కాని తజ్జ్వరస్పృష్టుండై నదిమొదలు. 11

క. పరవశత, పరధ్యానము
పొరయుచు నిమి మౌనముద్రిఁ ♦ బూనెను నడలున్
దెరువున నయ్యెనుమందము
లెఱుఁగరు కారణము వీని ♦ కెద్దియొ యెవరున్. 12

గీ. ఇట్లు సనిసనికాంచి ర ♦ హీంద్రదశాయి
కాటపట్టైనపూతగ ♦ యాపురంబుఁ
బురముఁగనువెంట దేహ ము ♦ ప్పొంగెనిమికి
నంతఁ గైమోడ్పులొనరించె ♦ నతఁడుభక్తి. 13

గీ. గయఁబ్రవేశించి నిమి పితృ ♦ కర్మములను
జేసె నన్నిటిఁగాని యా ♦ చేయునట్టి
కర్మములయందు మనము ల ♦ గ్నంబుగాదు
వేఱుచింతను బడియున్న ♦ కారణమున. 14

మ. గయలో నంచితశాస్త్రచోదిత మహా ♦ కర్మంబుల న్పైతృక
క్రియలన్జల్పి గదాధరాలయములోఁ ♦ గృష్ణాంఘ్రి శుభ్రాంబుజ
ద్వయమున్జూడఁగ నేగి యానిమియట ♦ న్భక్తిప్రపత్త్యర్చనా
ప్రియులై విష్ణుభజించు నుత్తమజన ♦ శ్రేణిన్గనె న్స్వేచ్ఛతోన్. 15

సీ. పద్మాసనస్థుఁడై ♦ పంచామృతస్నాన
మొక్కఁడనర్పించు ♦ చుండెనొకఁడు
పూలఁజేతులఁగొని ♦ పులకితాంగంబుతో
నుబ్బిపూజించుచు ♦ నుండెనొకఁడు
కమ్మనికర్పూర ♦ ఖండము ల్వెలిగించి
నిండుహారతులిచ్చు ♦ చుండెనొకఁడు
హరిహరీయనుచు సా ♦ ష్టాంగప్రణామంబు
లుర్విపైఁగావించు ♦ చుండెనొకఁడు

గీ. శ్వాసములఁగట్టి నయనము ♦ ల్వాల్చియొకఁడు
ధ్యానమొనరించుచుండెఁ జి ♦ త్తాబ్జమందె
యిట్లు కన్నులవైకుంఠ ♦ మట్లువెలయు
నాలయంబునుజొచ్చి గౌ ♦ రాంగుఁడపుడు. 16

గీ. భక్తిసమ్మోదజనక స ♦ ప్రణవనాద
వేదమంత్రప్రకాండము ♦ ల్విప్రవర్యు
లాలయంబంతమాఱు మ్రో ♦ యంగనెలుఁగు
లెత్తి చదువుచునుండిరి ♦ హృద్యముగను. 17

క. ఈరీతి నున్నయెడకున్
గౌరాంగుం డేగఁగానె ♦ కాంచనదీప్తిన్
గేరెడు సుందరవిగ్రహ
మారసి యాభక్తులెల్ల ♦ స్వాంతములందున్. 18

సీ. విష్ణుపాదంబులీ ♦ వేళ దర్శింపఁగా
దివినుండివచ్చిన ♦ దివిజపతియొ
భక్తులమమరాగ ♦ సక్తులఁగాఁజేయ
నరుదెంచినట్టి సాం ♦ గాంగజుండొ
సకలజనావనో ♦ త్సుకతనిట్లవతరిం
చిన దివ్యతేజస్వి ♦ సిద్ధవరుఁడొ
యటుగాక మాముద్దు ♦ లాలించి సాక్షాత్క
రించి మ్రోలనునిల్చు ♦ శ్రీవిభుండొ
గీ. కాని కల్గునె యొడ్లకీ ♦ గరగరికయ
టంచు నాశ్చర్యపడుచు గౌరాంగుఁడుండు
దెసకు ఱెప్పలుమూయక ♦ దృష్టిఁబఱపి
యరయుచుండిరి మోదవి ♦ హ్వలతఁజెంది. 19
మ. నిమియో యాలయసంప్రవిష్టుఁడయి వా ♦ నిన్వాని వీక్షింపక
ల్లమహాతేజముఁ గ్రిక్కు ముద్దుటడుగు ♦ ల్గాంచంగ వాంఛించిసం
భ్రమమేపారఁగనేగి పద్మనిభనే ♦ త్రద్వంద్వమావిష్ణు పా
దములన్గీల్కొనఁజేసి యట్టైనిలిచెన్ ♦ ధ్యానాత్తచిత్తంబుతోన్. 20
చ. నిగిడినచూపుఁ ద్రిప్పఁగను ♦ నేరక యిట్టులుగొంతసేపు చూ
డఁగనిమి, వానికన్నులను ♦ డాసె నొకించుక చెమ్మయంతఁ బె
ల్లుగగుమిగూడె బాష్పములు ♦ లోఁగక; పిమ్మటనవ్వి గన్నులన్
డిగి ప్రవహించెవాహినుల ♦ రేవనుసంతతధారగట్టుచున్. 21
మ. విమలాబ్జాయత నేత్రయుగ్మమున నా ♦ విర్భావముంజెంది, గం
డములన్ధారలువాఱి, యాపిదపఁ గం ♦ ఠంబంటి, వేడిగ్గి, తో
రమునై ఱొమ్మున రెండుప్రక్కలను బ ♦ ర్వంజొచ్చి, యానందబా
ష్పము లార్ద్రంబులఁజేసెఁ బుట్టమును దే ♦ వస్థానమొక్కుమ్మడిన్.

గీ. ఇట్టి సంతోషబాష్పంబు ♦ లుట్టిపడెడు
తఱి నిమి సొబగు లేశమ్ముఁ ♦ దఱఁగిపోదు
కాయమధరంబుమాత్రము ♦ కదలఁజొచ్చెఁ
దంబుఱను మీటనూఁగాడు ♦ తంతులవలె. 23

చ. జవజవలాడుకాళ్లఁగని ♦ ధాత్రిస్థలిపైఁబడిపోవు భక్తవుం
గవుఁడని యందఱు న్నిమిని ♦ గౌఁగిటఁ బట్టఁగనేగిరైనఁ గ
న్గవ మిఱుమిట్లుగొల్పు తను ♦ కాంతులనారసి సాహసించి చే
రువ కరుగంగఁజాలక పి ♦ ఱుందనునిల్చిరి భీతచిత్తులై. 24

వ. అప్పు డీశ్వరపురి దేవదర్శనార్థమై యాలయంబుసొచ్చి యీ తెఱం
గంతఁ బరికించి భక్తిపారవశ్యంబున నిలువలేక నేలపైవ్రాలనున్న
నిమిదేహంబును ధన్యంబు లగుతనహస్తంబులం బిగియఁబట్టినఁదో
డనె స్మృతింబొరసి ప్రమోదాశ్రుపూరితంబు లగునయనంబుల నత
ని నవలోకించి. 25

ఉ. ధన్యుఁడనైతి నేఁడిచటఁ ♦ దావుపవిత్రము నీవు భక్తస
న్మాన్యుఁడ వేగుదేరఁగ స ♦ మస్తముఁ బూతతరత్వమందె నే
నన్యముఁగోర మత్కృతము ♦ లైనయఘంబులఁ బాపుమంచుఁ జై
తన్యుఁడు దీనవాక్యములఁ ♦ దాపనువేఁడి సమస్కరించుచున్. 26

క. కనులిప్పుడె నేఁడెఱచితి
ననఘా! నీవేనియిచట ♦ ధ్యానంబుననుం
డిన సుకృతులలో నెవరే
ని నను రక్షించు పుణ్యా ♦ నియతిన్గొనరే? 27

గీ. ఐహికవిషయ పంకమం ♦ దడఁగినేను
జేయఁగూడని కార్యము ♦ ల్సేసినాఁడ
నార్తరక్షణమునకు నీ ♦ యట్టిభక్తు

లేకదా సాధనములు స ♦ ర్వేశ్వరునకు. 28

ఉ. ఈధరఁ బూరుషార్థమన ♦ నెద్దియొ నాకు నెఱుంగనయ్యె నో
సాధువరా! ననున్గనుమి ♦ జాగునకోర్వను జిన్నికృష్ణుపై
రాధికచూపినట్టి యను ♦ రాగ మొకించుక నాకుఁదెచ్చి నా
యాధినిమాన్పి బ్రోవుమ ద ♦ యామయ! నీకు జోహారుసేసెదన్.

వ. అను విపరీతవాక్యంబులకు విస్మయంపడి యీశ్వరపురిభక్తి వినమితగాత్రుండై యేకీకృతకరద్వయుండై స్వర్ణవిగ్రహంబుంబోలె నిలిచియున్న గౌరాంగు నెదుటంబడి యిట్లనియె. 30

గీ. నిను నవద్వీపమందుఁ గాం ♦ చినది మొదలు
నీవె నాహృదయంబున ♦ నెలవుకొంటి
రాధయును గృష్ణుఁడును మదా ♦ రాధితులయి
నను దలఁచినప్పు డీవె నా ♦ కనులఁబడెదు. 31

చ. పుడమి సమస్తమున్గృపను ♦ బ్రోవఁగఁ బుట్టినవాఁడవీవు నే
జడుఁడను పెద్దసేయుదువె ♦ సాధువునంచిటు నన్ను మోహనాం
గుఁడ! జనరక్షణార్థము స ♦ ఖుండనుగాన నిమిత్తకారణా
ర్హుఁడనని తోఁచెనేఁ బనుపు ♦ మొప్పినసేవకు నేను దాసుఁడన్. 32

గీ. వర్ణభే[illegible]బెకాని యో ♦ పరమపురుష!
నీవు [illegible]ష్ణుండవును గృష్ణుఁ ♦ డీవుఁజుమ్మి
యత[illegible]కృష్ణాంగుఁ డీవు గౌ ♦ రాంగుఁడవును
నేన[illegible]గుదు నీగుట్టు ♦ నిర్మలాత్మ! 33

ఆ. ఇ[illegible]యడివినట్టి ♦ యీశ్వరునకు మాఱు
వ[illegible]ండ నిమి షి ♦ పత్తివదలి
[illegible]నియె నచటి ♦ భక్తులుఁగూడను
[illegible]రివారి ♦ సదనములకు. 34

క. ఆయీశ్వరపురిమాత్రము
పాయఁగలేక నిమి నతని ♦ బసకున్వెంటన్
బోయియట వంటసల్పెడు
నాయతనయునాజ్ఞఁగనియె ♦ నాగౌరాంగున్. 35

మ. కని నాపుణ్య మదింతయంతయని వ ♦ క్కాణింపలే నాఁకటన్
జనుదేర న్భుజియింప సిద్ధమయి లె ♦ స్సన్వండఁగాఁ బడ్డయో
దనభాగ్యం బెదురయ్యెనంచుఁ జతుర ♦ త్వంబొప్ప నాసాధువా
డిన లేలెమ్మిది స్వీకరింపుమని వేఁ ♦ డెన్వాని గౌరాంగుఁడున్. 36

క. ఓవిమలుఁడ నేఁదినిన్
నీవెటులఁగదనుబాప ♦ నేర్తునిన సతం,
డేవండుకొనెద మరల
న్నీవిది భుజియింపుమనియె ♦ నిమి యీశ్వరుతోన్. 37

క. అనఁ బురియాఁకలి నీవు
న్గోనియుండఁగ వచ్చునేను ♦ గుడువననఁగ న
ట్లనఁగూడదు తిని మఱిపొ
మ్మని నిమి యాతనికి బల్మి ♦ నన్నము వెట్టెన్. 38

వ. వారి ట్లన్యోన్య ప్రేమానుబద్ధులైయుండ నొక్క సుముహూర్తం
బునఁ గపట మానుషవేషధారి యగుగౌరాంగుం డీశ్వరపురివలన
మంత్రోపదేశంబు వడసె. 39

చ. పనివడి నన్ను బోధపఱు ♦ పన్నియమించె జగద్విభుండు కా
దనఁ జనదంచు నీశ్వరుఁడ ♦ జాదిసురర్షభులం దరింపఁగా
నొనరుపఁజాలు వేలుపున ♦ కొయ్యనఁజెప్పెను గోపికాప్రియా
యనమయటన్న మంత్రవర ♦ మందలియర్థముఁ గర్ణమందునన్. 40

చ. పురియిటు మంత్రరాజమును ♦ బోధమొనర్చిన వెంట నిర్వురున్

గరములబిగ్గ నొండొరులఁ ♦ గౌఁగిటఁబట్టికొనంగ మోదసం
భరిత హృదంతరాళగత ♦ బాష్పతరంగిణులుబ్బి యక్షిగ
హ్వరములనుండి శీతలజ ♦ లాపగలై స్రవియించెఁ జెక్కులన్. 41

ఆ. పోయె ధైర్య మొరులు ♦ పొడగాంచఁగారాని
చింత యొందుచిత్త ♦ సీమనంటె
ధ్యాన మొక్కచోటఁ ♦ దను వొక్కచోటను
బెట్టు నిమియ దొక్క ♦ విధముగాను. 42

సీ. వాడినపద్మంబు ♦ వలె వ్రాల్చు నెమ్మోము
వెఱ్ఱిచూపులుసూచు ♦ వినఁడుమాట
వినినఁ జొప్పడనిరీ ♦ తిని బల్కుఁ బల్కని
మీలిత నయనుఁడై ♦ మిన్నకుండుఁ
గరములుసాఁచి యా ♦ కసమువంకకుఁ జూచు
నుర్వి కెవ్వఁడొ వచ్చు ♦ చున్నమాడ్కి
నెదురుసూచెడు నాతఁ ♦ డే తెంచినట్టులా
నంద చంద్రికముఖ ♦ మందుఁ దాల్చు

ఆ. నుడియుండి యేడ్చు ♦ నూరక ; తనలోన
గొణఁగుకొనును లోని ♦ గుట్టుదాఁచు
నెయ్యఁ డెవ్వఁడైన ♦ నిమి ! యిదియేమన్న
సిగ్గుపడు నతండు ♦ చేడెపగిది. 43

వ. ఇట్లుండ నొక్కనాఁడు. 44

గీ. ఎచటనున్నావురా ! తండ్రి ! ♦ కృష్ణ ! యనెడు
నార్తరవమును విని యొకం ♦ డచటికేగి
భూమిపై వ్రాలి మూర్ఛను ♦ బొందినట్టు
లున్న గౌరాంగుఁ బొడగాంచి ♦ యుమ్మలించి. 45

ఆ. ఓర్పుతోడఁ జేరి ♦ యుచితోపచారముల్
సేసి నిమికి మరల ♦ స్మృతినిదెచ్చెఁ
గాని కూరుచుండఁ ♦ గాలేక యాతఁడు
స్పంచు దుఃఖపడి వ ♦ చించెనిట్లు. 46

ఆ. ఓయి కన్నతండ్రి! ♦ యోకృష్ణ! నినుఁబాసి
యింతదనుక నెట్లొ ♦ యేబ్రదికితి
నింక నిలువఁజాల ♦ నెచ్చట డాఁగక
నీదు బిడ్డయుసుబు ♦ నిలువుమయ్య. 47

క. అని మరల న్మూర్ఛిల్లినఁ
గను నెయ్యురు దేర్చిరతనిఁ ♦ గ్రమ్మఱనంతన్
గనువిచ్చి యశ్రులొలుకుచు
వనట న్నిమిదొంటిమాడ్కి ♦ వాచటచెనుదాన్. 48

ఆ. నాథ! దేవదేవ! ♦ నాతండ్రి! నీవుండ
నట్టిధరణిపట్టి ♦ యడవి, గొడ్డు
నేలయును, నెడారి, ♦ నీరంధ్రతమమును,
లేనిచోటు నీవు ♦ లేనిచోటు. 49

వ. అని బాష్పంబులం దొప్పదోఁగుకన్నులతో విన్నఁబోయిన వదనంబుతో వాపోవు గౌరాంగునకు దుఃఖోపశమనంబు సేయఁబోయిన వారలలో నెట్టి ధైర్యశాలియు ధైర్యంబు తూలిపోవ నిమి నోదార్పుటకు మాఱుగ వానితోఁ జేరి తానును విలపింపందొడంగెనంత నిమి కొంతవడికిం దేఱి స్వపరివారజనంబులతో నిట్లనియె. 50

క. నను బృందావనమునకున్
జననిం దోమిత్రులార! ♦ చనియట శ్రీకృ
ష్ణుని జూడకుండ మనపురి

కినిబోవఁగ నుల్ల మిచ్చ • గింపదు నాకున్. 51

క. బృందావనమునఁ దప్పక
కందును శ్రీకృష్ణు; హృదయ • కంజమదేమో
చెందెను శూన్యత; కృష్ణుం
డందు న్నివసించుదాఁక • నందదు తుష్టిన్. 52

క. నాతల్లితోడ వేగమ
యేతెంతునటంచుఁ జెప్పి • యేరామికి దుః
ఖాతురవై కినియకనా
చేఁతల క్షమియింపుమనుచుఁ • జెప్పఁడి మీరల్. 53

గీ. అస్వతంత్రుఁడనేను న • న్నమ్మనుండి
యీడ్చికొనిపోవుచున్నాఁడు • కృష్ణమూర్తి
వాఁడులేకుండ నేనింక • బ్రదుకలేను
గూర్చువారైన ననకుఁడి • కూడదనుచు. 54

వ. అనిపల్కి గమనోద్యుక్తుండై లేవంబోయిన మిత్రులందఱుంగూడి
చేతులం బట్టికొని నిమిని లేవకుండఁజేసి రందుముఖ్యబంధువగు
చంద్రశేఖరుం డేమిసేయుటకుం దోఁచక. 55

ఉ. కన్నులఱెప్పలట్లు నిమిఁ • గాచుచు శీఘ్రము వానిఁదెచ్చి నా
కన్నులఁబెట్టుమయ్య! యని • గద్గదకంఠముతోడ నొప్పగిం
చెన్నిమి నాకుఁదల్లి; యిటు • సేసెను వీఁడిపుడేమిసేయువాఁ
డన్నలినాక్ష! కృష్ణ! యని • డంకతనంబఱియేడ్చె డగ్గఱన్. 56

వ. మఱియు నతండు నేలపైఁ జదికిలఁబడి కరంబు ఫాలంబునం గీలించి.

గీ. తల్లిధనమును బ్రాణమిా • తనయుఁడెట్లు
సెప్పినప్పటికిని మాట • చెవినిబెట్టఁ
డే నవద్వీపమునకేగి • యేమిచెప్ప

వాఁడ శచితోడనని దుఃఖ ♦ పడుచునుండ. 58

గీ. ఏమితోఁచెనో నిమికేవం ♦ డెఱుఁగఁడప్ప
డింటికింబోవుటకు సతం ♦ డియ్యకొనియెఁ
గాని యెప్పటియట్ల మా ♦ ర్గంబునందుఁ
బూర్ణమా పరధ్యానంబుఁ ♦ బూనియుండె. 59

క. ఇరులినుఁడు దోఁచు వెంటనె
విరిసెడుగతి ఘోరతమము ♦ విరియునుగాని
న్స్మరియించిన నెన్వెంటనె
ధరలో నెవ్వానికైన ♦ దశరథరామా ! 60

శ్రీరస్తు.

శ్రీరామచంద్రపరబ్రహ్మణేనమః

శ్రీగౌరాంగచరిత్రము.

షష్ఠాశ్వాసము.

ఉ. జ్ఞానము బుద్ధిమాంద్యమున ♦ నాకు లభించునటన్న ధైర్యమున్
బూనను, గర్వమన్నహాన ♦ భూమిఁ జొరంబడి నెగ్గలేను, నే
దీనుఁడ రామ! వైషయిక ♦ దృక్పరిపీడిత మన్మనంబు త్వ
ద్ధ్యానము నిత్యము న్దలుపు ♦ నట్టులుసేసి భవార్తిఁ బాపుమా. 1

ఆ. గయకుఁ బోయి మరల ♦ గౌరాంగుఁడే తెంచు
చుంటఁ బూర్వమెఱిఁగి ♦ యూరివార
లెదురువోయి కాంచి ♦ రిందు సమాకృష్ట
జలధిగతిని బొంగు ♦ స్వాంతములను. 2

శా. మేండ్రించెన్హృదియాత్రమాట, యెటుఁదా ♦ ల్మింజెందదుల్లంబు, లోఁ
దీండ్రించెన్నినుఁజూచువాంఛ, గృహమం ♦ దీభూతమైతోఁచె, మీ
వాండ్రి న్శాశ్వతసౌఖ్యదక్రియల సం ♦ భావించి వేవచ్చితే
తండ్రీ! నాకడకంచు నిల్చె శచి మో ♦ దంబందుచు న్వాఁకిటన్. 3

గీ. లోకవిఖ్యాతుఁడైన య ♦ ల్లుండు మరల
వచ్చుచున్నాఁడు పురికను ♦ వార్త దెలిసి

యత్తమామలు వియ్యపు ♦ రాలి యింటి
కడకువచ్చిరి యత్యంత ♦ కౌతుకమున.

ఆ. ప్రియునిగాంచువేడ్క ♦ విష్ణుప్రియాకాంత
తలుపువెనుకనిలిచి ♦ కలికిసిగ్గు
లొలుకఁ దొంగిచూచు ♦ చుండెను గ్రొక్కారు
మెఱుఁగుఁదీఁగలాగు ♦ మెఱయుచుండి. 5

క. ఏతెంచి భక్తితోనిమి
మాతృపదద్వయమునకు న ♦ మస్కృతిసేయన్
బ్రీతిమెయి న్శచిగొమరున్
జేతులతో లేవనెత్తి ♦ చేర్చె నురమునన్. 6

ఆ. ఇట్లు యచటనున్న ♦ వృద్ధవిప్రుల కెల్ల
నెఱఁగి నిమియెవండు ♦ నెన్నఁడేని
వెనుకఁజూడనట్టి ♦ వినయంబు భక్తియుఁ
జూపి నిల్వఁదల్లి ♦ సూచిమదిని. 7

సీ. మాతె మానిమిలొంటి ♦ మావాఁడుగాఁడమ్మ
వింతనమ్రితలు గా ♦ న్పించునమ్మ
సంసారియై తన ♦ సాటివారలలోనఁ
గీర్తిసంపాదించి ♦ గృహమునిల్పి
కాంతతో సకలభో ♦ గంబు లనుభవించి
బిడ్డపాపలఁగని ♦ పెద్దకాల
ముర్విపై వెలసి నా ♦ యుల్ల మలరఁజేసి
తన్నుఁగన్నట్టి న ♦ న్మన్ను సేయు

గీ. ననుచు నేనుంటి గంపంత ♦ యాసతోడఁ
దొంటిపల్కులు నవ్వులుఁ ♦ దుఱఁగలింప

వైహికవిషయములయందు ♦ నరయ వీని
చిత్తమదియేమొ కడును దా ♦ సీనమయ్యె. 8

క. అనియెంచి యింటిలోనికిఁ
దనసుతుఁ దీసికొనిపోవఁ ♦ దలఁచి యచటనుం
డిన జనులకడ సెలవుఁ గై
కొనుమనఁగా నట్లసేసెఁ ♦ గొమరుఁడు తోడ్తోన్. 9

వ. సుతవిశ్లేషదుఃఖంబు వాపుకొనఁ దానొక్కతెయుఁ గఱవాఱుబిడ్డని
తో భవనాంతరంబున మాటాడనెంచికొని యున్నశచితో నాతండ
మ్మా! మురారిసదాశివ శ్రీమానులతో నొకరహస్యంబు చెప్పవల
యుఁగాన వారల రావింపుమని పల్క నామె యట్లకావించె, నంత
నామువ్వురుమిత్రులు సాయంకాలమున నేతెంచి నిమా! యాత్రా
వృత్తాంతంబు లేమియని యడుగ నాతండు గాంధర్వగానమధురం
బులగు నిజస్వనంబుల సరసాలంకారభూయిష్ఠంబులై చమత్కార
గర్భితంబులగు నిర్దుష్టవచోధారల మహాకవింబోలె గయాప్రయా
ణంబు వర్ణించుచు. 10

చ. చివరకు మిత్రులార! గయఁ ♦ జేరి గదాధరునాలయంబుఁ గ
న్గవ యలరారఁగంటి గుడి ♦ కావలి పూజరులంత దీనబాం
ధవుఁ డగుకృష్ణుపావనప ♦ దంబులఁజూపిరి నాకు, నాదుచూ
డ్కి వఱపి వానినుండి మగి ♦ డింపఁగనేరక యట్టెనిల్చితిన్. 11

క. అని మఱి పలుకంజాలక
తనువుఱ స్మృతిఁదప్పి యతఁడు ♦ ధరపైవ్రాల్చెన్
గని యది చికిత్సలొనరిం
పనుబూనె మురారి దాను ♦ వైద్యుండగుటన్. 12

ఉ. తెప్పిఱి కొంతసేపటి క ♦ తిశ్రమమందుచు వెక్కివెక్కి తా

నెప్పటియట్లసోలి నిమి ♦ హృద్గతబాధలవిప్పి మాటలన్
జెప్పఁగలేక బాష్పపరి ♦ షిక్తదృగంచలుఁడౌచు నేదినా
కిప్పుడుదిక్కు రక్షకుఁడ! ♦ కృష్ణ! యనె న్వడిఁదేటి క్రిమ్మఱన్. 13

క. అలుఁగువలెఁ బెద్దదుఃఖము
నెలకొని యిటనున్నదంచు ♦ నిమి తనవేఁద ప్రే
ఘులనంటిచూపె వారికిఁ
బలుకులు కంఠమునఁజిక్కి ♦ పైకి వెడలమిన్. 14

వ. ఎట్టకేలకు బాష్పవృష్టిఁ దెరల్చుకొని దుఃఖంబుడిపికొని గౌరాంగుండు.

ఉ. అంబుజ సన్నిభంబులగు ♦ నక్షులఁజూచుచు మిత్రులార! యు
ల్లంబుననుండె దుఃఖమన ♦ లంబయి యెవ్వరితోడఁ జెప్పకొం
దుంబడుపాట్లు మీరు దయ ♦ తోడుత నెల్లియెవత్తురేని శు
క్లాంబరునింటి కచ్చట బ ♦ యల్పఱతున్ సకలంబు మీకనేన్. 16

క. మంచిదని నిమిని వీడ్కొని
యంచితమతిఁ జూచినట్టి ♦ యద్భుతములు దా
మెంచుకొని మఱల నవి వ
ర్ణించుకొనుచు గృహములకు న ♦ రిగిరాముగురున్. 17

క. ఒకఁడేని వెనుక నిమివా
లకమున్నని వానికిట్టి ♦ లాలితభక్తి
ప్రకృతియెద లోనఁబొడమున
నకొనియెనే? యెట్లుపుట్టె ♦ నో! యీబుద్ధుల్. 18

క. అద్దముల వంటికన్నుల
యొద్ద న్బాష్పంబులొదవి ♦ యొడ్లన్గడిమిన్
బ్రద్దలుగఁ గోసికొని పై
కుద్దవిడి న్బాబునదుల ♦ యోజన్బాఱెన్. 19

క. తడిసెను దేహంబంతయుఁ
దడిసెను వస్త్రంబు నేలఁ ♦ దడిసెను గన్నీ
ళ్లుడుగక యీచిత్రం బీ
పుడమి న్స్నానవులయందుఁ ♦ బొడచూపునెటున్? 20

క. కలఁడొక్కఁడు దైవము భ
క్తులచిత్తముఁబట్టి లాగి ♦ కొని వారల ని
ట్టులు సేయుఁ గానిచో నిమి
విలపించునె యుక్కుదక్కి ♦ విరహిణిపోల్కిన్. 21

వ. అని నుడువుకొనుచు మురారి సదాశివ శ్రీమానులు వారివారియిం
డ్లకుం జనిరిఁక గౌరాంగు గృహంబులోన. 22

క. మగఁ డేతెంచినదాదిగఁ
బగలందలలోనఁ దేలి ♦ పరికింపఁగ రా
దుగదా! యని విష్ణుప్రియ
వగనుండెను రాత్రి యెపుడు ♦ వచ్చునటంచున్. 23

క. జిలిబిలియను రాగంబెద
నలముకొనఁగ నుష్ణదేహ ♦ వైతి వలుక కే
కలికీయనుగతిఁ బులుఁగుల
పలుకులతోఁ గూర్మిమెయి వి ♦ భావరి వచ్చెన్. 24

సీ. విష్ణుప్రియాకాంత ♦ వేగమ గృహకృత్య
ములఁ దీర్చికొని భక్ష్య ♦ ములనమర్చి
యత్త ‘ సేవడ్డింతు ’ ♦ ననిచెప్పఁ దానేగి
తలదువ్వుకొని పుష్ప ♦ ములను ముడుచు
కొని కన్నులను గాటు ♦ కనుదీర్చి సొగసుగాఁ
దిలకంబు నొసటను ♦ దిద్ది వంగ

పాండురంగున మించు ♦ వసనంబు ధరియించి
వింతవన్నియల జ ♦ వికనుదొడిగి

ఆ. కుందనంపుబొమ్మ ♦ చందంబుగా నొక్క
చేతఁబూవు లొక్క ♦ చేతఁ బచ్చ
కప్పురంపుఁ దావి ♦ గంధంబుఁ దాలిచి
విభునికడకు నేగ ♦ వేచియుండె. 25

గీ. బుగులుకొను సౌరభముగల్గు ♦ పోఁకపొడుముఁ
బండుఁదములపుటాకు మ ♦ వ్వంపుమడుపు
లిందుముఖి ముద్దుమగని క ♦ ర్పించుసుఖముఁ
గోరి యూరక యువ్విళు ♦ లూరుచుండె. 26

వ. భోజనానంతరంబున శచి గౌరాంగుంజూచి తండ్రీ కడుసలసియున్నవాఁడవు వేగంబపోయి పరుండి ప్రయాణశ్రమం బపనయించుకొమ్మని చెప్పిన నాతండు శయనాగారంబునకేగి వికీర్ణమల్లికాసురభిళంబును జంద్రికాధవళంబును నగుదుప్పటంబు పఱచిన మృదుతల్పంబుపైఁ గూర్చుండియుండ మెల్లమెల్లన విష్ణుప్రియ సమస్తభోగపరికరంబులతో గదిసొచ్చి మోహినీదేవతకైవడిఁ బ్రాణనాథునెదుట ముకుళితకరకమలయై నయనద్వయంబునుండి ప్రసరించు చూపుమెఱుంగులఁ జిఱునవ్వువెన్నెలల నివ్వాళులొసంగుచు నిలువంబడియుండ. 27

చ. కలికిని గన్నుదోయి నిమి ♦ గాంచి మహాశ్రమహృష్టబాష్పము
ల్నిలుపఁగలేక వాని వెడ ♦ లించెను ధారలుగాఁగ; సద్గుణా
చెలువ భరింపలేకలుకఁ ♦ జెంది మఱేమియుఁ జేయలేక నో
కలనిడె నత్తయత్తయని ♦ గద్గదకంఠ కలస్వనంబులన్. 28

క. కోడలికేకలువిని యా

చేడియ యవియేమొయనుచుఁ ♦ జెచ్చెరఁబనులన్
వీడి పరువెత్తెఁ గొడుకుం
గోడలు నున్నట్టిగదికిఁ ♦ గొందలపడుచున్. 29

క. చని కొడుకు గాఢదుఃఖముఁ
గని శచి విలపింతువిట్లు ♦ కతమెయ్యదిరా
తనయ! యన వెక్కియేడ్చుచు
జననికి నిమి మాఱువల్కఁ ♦ జాలకయుండెన్. 30

మ. సుత! నిన్నోడలిఁబెట్టుకొంచు బ్రదుకం ♦ జూడంగ నీవిట్లు న
న్నేతలంబెట్టెదు వెక్కియేడ్చి కతమే ♦ నిందెల్పవయ్యయ్యో! సి
బ్బితి మోహంబు వెఱంగుదుఃఖమును హృ♦ద్వ్యథం బిసాళింప నే
గతినిల్చున్నదొ యాలతాంగి కనుమా ♦ గౌరాంగ! నీముంగటన్.

క. నీయేడుపు నాయుల్లముఁ
బాయలు పాయలుగఁజీల్చి ♦ వైచెడు గౌరాం
గా! యనిశచియననూఱడి
యాయమనుంజూచి యిట్లు ♦ లాతఁడువల్కెన్. 32

క. అమ్మానీస్నుషనాసము
ఖమ్మునకున్వచ్చినిలువఁ ♦ గనులకు మద్వా
క్యమ్ముల కందనియాకా
రమ్మొక్కటిదోఁచె నశ్రు ♦ రాజిజనింపన్. 33

శా. తాపింఛప్రతిమానదేహమున నం ♦ దంబైనయాస్యంబునం
దాపఘ్నాంచితలోచనంబులను సా ♦ నందస్మితజ్యోత్స్నలం
గోపీమానధనాపహార చణుఁడౌ ♦ గోవర్ధనోద్ధారకుం
డాపీతాంబరధారి కృష్ణుఁడెదురై ♦ యంతర్జనె న్మాయమై. 34

సీ. వెన్నెలల్వెదచల్లు ♦ వెడఁదనేత్రంబులు

నొసటికస్తురితావి ♦ వసలబొట్టు
మోముపైముద్దుగా ♦ ముసరెడుముంగురు
ల్వంచినమరువిండ్ల ♦ వంటిబొమలు
శిరముపైమొగ్గవే ♦ సెడు శిఖిపింఛంబు
నధరసుధారసం ♦ బానుమురళి
శ్రీవత్సకౌస్తుభ ♦ శ్రీలాంఛితంబైన
కమనీయవిపుల వ ♦ క్షస్థలంబు
గీ. నన్నియునుగాంచినాఁడఁ బ్రి ♦ త్యక్షముగను
మెఱుపువలె నిట్టెవాఁడుగ ♦ న్మొఱఁగిపోయె
నమ్మ! తలఁచినబాష్పము ♦ ల్గ్రమ్మువాని
మఱవవలెనన్న నోతల్లి! ♦ మఱవలేను. 35

వ. ఇట్లు భక్తిపారవశ్యంబునం బలుకు గౌరాంగుని సంభాషణంబులకు విస్మయానందభరితలై యత్తయుం గోడలు నారేయి గడపిరంత.36

చ. అరుణిమఁదాల్చెఁ బూర్వదిశ; ♦ యంబరవీథిని జుక్కపాళి తే
జఱె; గృహదీపముల్గునికె; ♦ నబ్జములుల్లసిలె; న్విహంగమో
త్కరములు రావముల్సలిపెఁ; ♦ గంజహితుండుదయించి యిండ్లలోఁ
జొరఁబడినిద్రమేల్కొలిపె ♦ సోమరులన్గరతాడనంబులన్. 37

శా. దేవార్చామతిలేచి పెందలకడ ♦ న్దీప్తప్రమోదాస్యుఁడై
శ్రీవాసాంచిత కుందనిష్కుటమున ♦ న్శ్రీమానుఁ డాసక్తిమైఁ
బూవుల్గోయఁగవచ్చి కుందకుసుమం ♦ బు ల్దుంచుచుండంగ నా
శ్రీవాసుండరుదెంచి నూత్నముఖరో ♦ చిష్మంతుఁడౌ నాతనిన్. 38

క. శ్రీమానుఁడ! నీమోమది
యేమో యొకవింతకాంతి ♦ నెసఁగెడు నేఁడా
రామము నీవుండుట నభి

రామంబై తోఁచునద్ది ♦ రా! కతమేమో? 39

క. అని పృచ్ఛసేయ గౌరాం
గుని దర్శించినదిమొదలు ♦ కొని కౌసవబుద్ధిన్
గనినది చెప్పి యనంతర
మనియె శ్రీమానుఁడిట్టు ♦ లాతనితోడన్. 40

క. ఆతనివీడ్కొని యింటికి
నేతెంచిన దాదిగాఁగ ♦ నేఁబొందిన యా
చేతోమోదము వాక్కుల
నీతోఁ బూర్ణముగఁజెప్ప ♦ నేరమహాత్మా! 41

శా. లోకంబంతయు దుఃఖసంకులము నా ♦ లోకోక్తి సత్యంబుగా
నాకుందోఁచదు విష్ణుభక్తి పరిపూ ♦ ర్ణత్వంబు నేమానవుం
డేకాలంబునఁదాల్చు నాతఁడవుడీ ♦ పృథ్వీతలంబందు నే
నాకానందము మించుమోదమును బొం ♦ దంజాలుఁ జిత్తంబునన్

క. నాయెద చింతలువంతలు
నేయెడకున్జనెనొ యిప్డు ♦ డెఱుఁగన్బ్రహ్మేం
ద్రాయత విభవానందము
నాయిప్పటిభక్తి సుఖము ♦ నకు రాదెనయై. 43

గీ. క్లిన్ననయనుఁడై యాత్మహ్ర ♦ త్కేశభార
మంత వెలిపుత్తుమీకు ర ♦ మ్మనెను నిమి స
దాశివు మురారినను నేఁడు ♦ తప్పక యల
యోగి శుక్లాంబరునిగృహం ♦ బుండునెడకు. 44

గీ. వేళయయ్యెను నేను వే ♦ వేగనరుగ
వలయునంచు శ్రీమానుండు ♦ వలికి చనఁగ
సంతసంబున నుప్పొంగు ♦ స్వాంతమునను

కృష్ణభక్తుండు శ్రీవాసుఁ ♦ డిట్టులనియె. 45

గీ. కృష్ణ! యహరహమును నీకుఁ ♦ గేలుమోడ్చి
నేను జల్పుప్రార్థనల మ ♦ న్నించినావు
కొంటె గౌరాంగుమదిఁద్రిప్పి ♦ కూర్మి నీదు
పాదపద్మంబులను గట్టి ♦ వైచినావు. 46

గీ. మహితవిద్యాప్రమత్తుఁడై ♦ మదగజంబు
భంగిఁ దిరుగుచు నెటువంటి ♦ పండితులను
బట్టి రాట్పఱచెడి మిశ్రు ♦ పట్టినెట్టి
విమలభక్తాగ్రగణ్యుఁ గా ♦ వించినావు! 47

గీ. అనెడు నీపల్కులన్నియు ♦ నాలకించి
తాననాహూతుఁడౌట గ ♦ దాధరుండు
మున్న శుక్లాంబరుని గృహం ♦ బునకు వడిగ
నేగి యచ్చట నొకమూల ♦ డాఁగియుండె. 48

ఆ. అంతఁదక్కు ముప్వు ♦ రరుదెంచి గృహబాహ్య
భాగమందునిలిచి ♦ భక్తలోక
పుంగవుఁడగునిమి యె ♦ పుడువచ్చునో యంచు
నెదురుసూచుచుండి ♦ యెదుటవారు. 49

మ. కని రాజానువిలంబ బాహు, సుభగా ♦ కారాంచితారోగ్య, యా
వనసత్వాఢ్యు, నిమిన్వి శేషమదిరా ♦ పానప్రమత్తుంబలెన్
దనువట్టిట్టు చలింప నేత్రములు ఘూ ♦ ర్ణప్రక్రియన్దాల్ప నం
ధునియట్లధ్వము సేతులన్దడవుచు ♦ న్దోతెంచు నిర్విణ్ణునిన్. 50

ఉ. తూలుచువచ్చి యిట్లు నిమి ♦ తొల్తను నెయ్యురఁజూచి యూఁపఁగాఁ
జాలకలోనదుఃఖ, మనఁ ♦ జాలకపల్కులలోని యూహాము,
ల్వ్రాలుచుఁ గృష్ణ! కృష్ణ! యని ♦ పట్టుకొనె న్నడిరాడు; ఖండమై

చేష్టితములఁ దవిలి ♦ చెడితి నేను. 62

క. అని నిమివల్కినఁ దోడ్తో
ననఘా! నీపాదసేవ ♦ నాసించెడుదా
సుని నన్నిటులగ్గింతురె?
యనుచు గదాధరుఁడు వాని ♦ యడుగుల కెఱఁగెన్. 63

చ. ఇపుడరుదెంచునో కొమరుఁ ♦ డింకను వచ్చునో యింటికంచు నా
త్రిపదుచుఁ బాకమున్జలిపి ♦ తల్లిగృహంబున వేచియుండఁగా
నపరదిశ న్బయోజహితుఁ ♦ డస్తమితుండగు వేళఁ జొచ్చె భ
స్మపిహితకాయుఁడౌచు నిజ ♦ మందిరము న్నిమిగ్లానితంద్రతన్. 64

ఆ. పంకపాతచూత ♦ ఫలముపోలికనున్న
సుతుని యొడలుగడిగి ♦ సుదతి భోజ
నంబు వెట్టి పిదప ♦ నకనకఁబడియున్న
కోడలికిని బెట్టి ♦ కుడిచెఁ దాను. 65

ఆ. వింతవారియెదుట ♦ వెలిపుచ్చఁ డంతరం
గస్థమైనబాధఁ ♦ గాని కూర్చు
వారు దారసిలిన ♦ వలవంతఁ దవిలెడు
చానపోల్కి నిమి వి ♦ చారమొందు. 66

గీ. యాత్రికుంబోయి మరల గృ ♦ హంబునకును
వచ్చువెన్కను బెద్దలౌ ♦ వారికడకుఁ
జనియెఱుంగుట సజ్జనా ♦ చారమౌట
నరిగె నిమియు గంగాదాస ♦ గురునికడకు. 67

క. చని సాష్టాంగనమస్కృతు
లొనరించిన నతఁడు దాని ♦ కుప్పొంగి నిమిన్
గనుఁగవ బాష్పములురలం

గను గౌఁగిటఁజేర్చిపలికె ♦ గారవమెసఁగన్. 68

కం. గౌరాంగా! నీశిష్యులు
నీరాకనె కోరియుండి ♦ నీపైభక్తిన్
వేఱొండుకడకుఁ జదువం
బోరయ్యా! నీదుపూర్వ ♦ పుణ్యంబేమో. 69

మాని. ఓనిమి! శిష్యులుపూర్వము నేర్చిన ♦ యుత్తమశాస్త్రములీవఱకున్
మానుటచేతను విస్మృతిలోఁబడి ♦ మ్రగ్గుచుగావునఁ గ్రమ్మఱ వి
ద్యానియతిన్గొని పాఠము వారికిఁ ♦ దప్పక చెప్పుము నీకును మే
ల్దానను జేకుఱుమద్వచనంబున ♦ లక్ష్యము సేయకు నేగురుఁడన్. 70

గీ. ఈగురూక్తుల శిరసావ ♦ హించి పాఠ
శాల మఱునాఁడు పెట్టని ♦ శ్చయముసేసి
కొనుచు శిష్యుల నటకురం ♦ డని కడింది
శ్రద్ధతో నిమిగూడను ♦ జనఁగఁదలఁచె. 71

శా. ప్రాతఃకాలమునందులేచి కమలా ♦ ప్తద్యోత మానాంగుఁడై
చేతస్స్పందిత కృష్ణభక్తిభవస ♦ చ్చిన్మోద ధన్యాత్ముఁడై
వీతాహంకృతి లౌకికార్థవిముఖ ♦ ప్రేమాను సంధానుఁడై
యేతెంచె న్నిమిపాఠశాలకు మనో ♦ హృన్మందయానంబులన్. 72

శా. ఈరీతిన్జనుదెంచి పుస్తకములే ♦ పీ! యన్న వేశిష్యులా
వారాది న్హరినామసంస్మరణ మొ ♦ ప్పం జేయ నాలించి దు
ర్వారంబౌ వివశత్వ ముల్లమున నా ♦ పాదిల్లన ద్దెట్టులో
గౌరాంగుండరికట్టి యిట్టువలికె ♦ న్ప్రేమోక్తుల న్వారితోన్. 73

మ. హరినామం బదియెంతతీపి సఖులా ♦ రా! చిత్తదుఃఖచ్ఛటా
హరణంబౌఁగద పల్కునన్వినిన వి ♦ ద్యానామవిస్తీర్ణ దు
స్తర దుగ్ధాంబుధి నన్మనీషయను మం ♦ థానంబుచేఁ ద్రచ్చుము

క్తిరమానంగతిఁ బుట్టినట్టి సుధగా ♦ దే యద్ది భక్తాళికిన్. 74

క. అని భక్తిప్రమదాశ్రుల
మునిఁగెడు నేత్రములతోడ ♦ మురహరుకథలన్
వినిపించె నమృతతుల్య వ
చనముల నిజశిష్యులకును ♦ చైతన్యుఁడటన్. 75

చ. మఱచిరి శాస్త్రపాఠముల ♦ మాటప్రసంగ వశాంతరంగులై
మఱచిరి కాలమానము స ♦ మంచితభక్తిరస ప్రమత్తులై
మఱచిరి యిండ్లువాకిళులు ♦ మాధవసక్త మనస్కులౌచు నం
దఱు; నిమియాఁగునప్పటికి ♦ దాఁటెను భోజనవేళ వింతగన్. 76

క. పరవశతఁ దొలఁగి స్వస్థతఁ
బొరసినపిమ్మటను జాలఁ ♦ బ్రొద్దయ్యెను నేఁ
గఱపఁగలేనైతిని బా
లురకు న్విద్యయని చింత ♦ లోఁబడె నిమిదాన్, 77

క. పడి నాపైయలుగకుఁ డీ
యెడఁదన్నుడిఁ దప్పితినని ♦ కృష్ణకథనముం
బడిపెట్టు నాఁడుసేయుట
గడు శుభమౌఁగాదె యెల్లి ♦ గఱపుదువిద్యన్. 78

క. అనియు న్మఱునాఁడును బై
దినము న్దొలుతటివిధమున ♦ దివ్యవచోధా
రను నిమి కృష్ణచరిత్రం
బునుడివి కాలంబు వెళ్లఁ ♦ బుచ్చె ముదమునన్. 79

సీ. భక్తిసంభరిత హృ ♦ త్పంకజం బుప్పొంగ
నిమిచక్కఁ జెప్పెడు ♦ సమయమందు
శ్రీకృష్ణసంసక్త ♦ చిత్తులై శిష్యులు

మఱచిపోయిన విద్య ♦ మాట, పిదప
వారలలో వయ ♦ స్యంతులు శాస్త్రమ్ము
లేశమ్మువచ్చుట ♦ లేదటంచుఁ
బోయి గంగాదాసు ♦ మ్రోలను మొఱవెట్టు
కొని; రంత నిమినిర ♦ మ్మనుచు నతఁడు

ఆ. వార్తఁబంపె; నిమియు ♦ వచ్చి యాతనిపాద
ములకునెఱఁగి కేలు ♦ మోడ్చి యెదుట
నిలువఁబడఁగ వాని ♦ నిర్మలాకృతిఁగాంచి
పలికెనిట్లు ప్రేమ ♦ మొలుకనతఁడు. 80

శా. శేషాహి స్థలదన్ను విద్యలునిమీ! ♦ చేకూఱె; నీనాల్కవా
గ్యోషారత్నము శంకిమైవెలసె; న ♦ య్యో! పండితేంద్రాబ్ధి సం
శోషాపాదనబాడబప్రతిభ యీ ♦ చొప్పయ్యెనే యిప్డు నీ
వేషంబంతయు మాఱిపోయెనని నే ♦ వింటి న్విచారించితిన్. 81

ఉ. బెబ్బులిమాడ్కినుండునిమి! ♦ పిల్లిగమాఱితి కృష్ణభక్తిచే
నబ్బుర మింతకంటెఁ గల ♦ దా! భువి, నైనను భక్తిమానుమన్
సెబ్బరమాట లెన్నఁడును ♦ జెప్పను వెన్కటియట్ల శిష్యులన్
దబ్బఱసేయకుండఁ గరు ♦ ణామతి విద్యలనేర్పి ప్రోవుమా! 82

గీ. పూర్వ గురుశిష్యసంబంధ ♦ మునను నీకు
నొక్కచెప్పితినింత నా ♦ నుడువులు మన
సునకురుచియించె నేఁజేయఁ ♦ జూడుమట్లు
లేనిచో నిమి! వానిని ♦ లెక్కఁగొనకు. 83

క. అనుమాటలువిని నిమిహ్రీ
వినమితవదనుఁడయి శిష్య ♦ వితతికి శాస్త్రం
బును గఱపకపోయిన త

ప్పను క్షమియింపుఁడనివేఁడెఁ • బోరిఁబోరి గురునిన్. 84

గీ. భక్తివిస్మృతిపీడి వి • శ్వంభరుండు
మాటదప్పక వెనుకటి • మాడ్కి బోధ
మొనరుతును బాలురకునని • యొజ్జలకడ
సెలవుగైకొని వెడలె స • శిష్యుఁడగుచు. 85

శా. దారింబోవుచుఁ దొంటిరీతి నిజవి • ద్యాదర్ప నిష్క్రాంత వా
గ్ధారామాధురి శిష్యులన్దనుపుచున్ • గంజాప్తుఁ డస్తాగమున్
జేరంబోయెడు కాలమందు నిమివ • చ్ఛెన్నిగ్ధుఁడున్ భక్తియో
గారూఢుం డగురత్నగర్భుఁడను వి • ప్రాఖండలు న్జూడఁగన్. 86

ఆ. వచ్చి యతనియిల్లు • సొచ్చి శిష్యులఁ దన
చుట్టుఁగూరుచుండఁ • బెట్టికొని య
తండు పూర్వభంగి • ధారాళధిషణామ
నోజ్ఞవాక్యములను • నుడువుచుండ. 87

శా. రామంబాకడ సంజలోఁదనయగా • రంబందు దైవార్చనా
ధామంబందున రత్నగర్భుఁడు శుచి • త్వంబొప్ప ధ్యానించుచున్
శ్రీమద్భాగవతస్థ శస్తమధుర • శ్రీకృష్ణ వర్ణాంచితం
బై మైపొంగఁగఁజేయు శ్లోకమొకఁడొ • య్యంబాడె శ్రావ్యంబుగన్.

గీ. కృష్ణవర్ణన శ్లోకంబు • కెరలి నిమిచె
వులనుబడఁగానె “నాకృష్ణ! • పుండరీక
నయన!” యనియార్చి సమ్మోహ • నశరపతిత
యోద్ధమాడ్కిని భూమిపై • యొఱగెనతఁడు. 89

గీ. ఒఱగి నిమి పెద్దవడికిని • మఱల స్మృతికి
వచ్చి శ్లోకంబు మఱియొక • పరిచదువుచుఁ
గర్ణపర్వంబొనప్ప భ • క్తజనవర్య

రత్నగర్భా ! యటంచుఁ బ్రా ♦ ర్థనము సల్పె. 90

క. మఱలంజదువఁగ శ్లోకం
బెఱుక న్నిమి దొఱఁగి వ్రాలెఁ ♦ బృథ్వీస్థలినీ
తెఱఁగుననే జరగెను బ
ల్మఱు నాతని యొడలు గాసి ♦ మైవసివాడన్. 91

గీ. ఇదియె తొలిసారి యందఱ ♦ యెదుట భక్తిఁ
జొక్కి నిమి ధరఁగూలుట ♦ చూచినట్టి
వారలుం గూడభక్తివి ♦ వశతఁజెంది
వెలువరించిరి బాష్పము ♦ ల్వెల్లువలుగ. 92

వ. అచటి కేతెంచినవారిలో గదాధరుండుండి యట్లు గౌరాంగుండు శ్లోకశ్రవణం బెన్నిసారులుచేసిన నన్నిసారులు మైమఱచి చెట్టునుండి క్రిందంబడు బంగారుఁబిచ్చుకపగిది నేలంగూలి గాసింజెందుట చూడ నోపక రత్నగర్భా! యిఁక నాశ్లోకంబుమాత్రము చదువవలదని గట్టిగఁజెప్పి మానిపించె నంతట నిమి కొంతసేపటికి యథాస్థితికివచ్చె. 93

గీ. భక్తపుంగవ ! రత్నగ ♦ ర్భా ! మహాత్మ !
యెంతయానంద మిప్పుడీ ♦ విడితి నాక
టంచు మించును హసియించు ♦ హస్తములను
గడిఁది ప్రేమంబునను వానిఁ ♦ గౌఁగిలించె. 94

చ. సమమగునెట్లు స్వాదుఫల ♦ సంతతభోజన సౌఖ్యసంపదల్
సమమగునెట్లు స్వర్యువతు ♦ లం బడి వేవురఁ గూడు సౌఖ్యముల్
సమమగునెట్లు రాజ్యపద ♦ లభ్యసుఖంబులు రత్నగర్భుఁడా
నిమిషమునందుఁ బొందిన వి ♦ నిర్మలసౌఖ్యముతోడఁ బోల్చినన్.

గీ. ఆతఁ డాశ్లేష మొనరించి ♦ నది మొదలుగఁ
గ్రొత్తజన్మంబు రత్నగ ♦ ర్భుండు వొంది

నట్టులై నిమి శిష్యుల ♦ యందుఁ గలసి
యతనినీడనుబోలె వె ♦ న్నాడుచుండె. 96

ఆ. బంధుమిత్రశిష్య ♦ వర్గంబు గౌరాంగు
నొడలుగడుగ గంగ ♦ కడకుఁ గొంచు
స్నానమాడఁజేసి ♦ వానిని దల్లికి
నొప్పగించె నింటి ♦ యొద్దకరిగి. 97

చ. పరదినమందు దివ్యతను ♦ భాసితుఁడై నిమి పాఠశాలయం
దుఱవగు ప్రేమవెన్నెలల ♦ యోజను గన్నులు చిమ్ముచుండ శాం
తరసము ముద్దుమోముపయిఁ ♦ దద్దయుఁబర్వఁగఁ గూరుచుండు న
త్తఱిఁ దనశిష్యులంబిలిచె ♦ దగ్గఱకు న్దనుసైగ సేయుచున్. 98

వ. శతసహస్ర నూత్నరత్న కాంతులంగ్రక్కు నాగౌరాంగ గురుదివ్య మంగళవిగ్రహంబు ఱెప్పలువ్రాల్చక దర్శించుచున్న శిష్యు లొకను సన్నలంగని వచ్చి సమీపాసీనులై యున్నంత. 99

గీ. సాయమాచుంటినో లేదో ♦ చదువులందు
నేను మీకదిడాఁచక ♦ నిర్భయముగఁ
బల్కుఁడీయిప్డు నాతోడఁ ♦ బ్రాణమిత్రు
లార! యని నిమియడిగెను ♦ వారిఁజూచి. 100

వ. అందునకు విద్యార్థులందఱు వినమితోత్తమాంగంబులతోఁ బ్రత్యుత్తరంబేమియు నీయక మిన్నకుంటసూచి మఱియు నిట్లనియె. 101

ఆ. ముక్కయొకటి మీకు ♦ బోధంబుసేయుట
లేదటంచుఁ దెల్పు ♦ మీరు మాన
మెఱుఁగఁజేయుఁడయ్య ♦ యేఁబాఠశాలకు
వచ్చిచేయుచున్న ♦ పనులవేవో. 102

శా. ఆమాటల్విని శిష్యుఁడొక్కరుఁడు వైదై ♦ ర్యప్రేరితోత్థానుఁడై

స్వామీ! మీరిపుడన్నమాట నిజ మ ♦ శ్రాంతంబు శ్రీకృష్ణుపై
ప్రేమ న్వానిఁదలంతురద్ది శుభదం ♦ బేకాని మీరొద్దకున్
మేమే తెంచితి మెందుకోస మదియే ♦ మిథ్యార్థమయ్యెంగదా! 103

క. అని కడుభయభక్తులతో
నన, నిమి దలయూఁచియూఁచి ♦ యౌనౌనిజమే
వనజాక్షునుడివి మీవి
ద్యనుగూరిచి మాటలాడ ♦ నైతింగాదే. 104

వ. అనిపలికినంత మఱియొక శిష్యుండు లేచి యతివినయంబునఁ జేతులు జోడించి యిట్లనియె. 105

సీ. గయకు యాత్రకుఁబోయి ♦ క్రమ్మఱవచ్చిన
దాదిగా నొకమాట ♦ మైనవిద్యఁ
గూర్చిచెప్పరు నిన్న ♦ గోవిందసంకీర్త
నశ్లోక మొండు గా ♦ నంబుసేయ
నెడ తెలుంగక క్రిందఁ ♦ బడితిరియ్యది జ్ఞప్తి
లోనున్నదో లేదో ♦ యేనెఱుంగఁ
గాని మీచర్యలఁ ♦ గనిన మేమందఱ
మును గడు నాశ్చర్య ♦ మునఁ బడితిమి

ఆ. గ్రంథమందునుండు ♦ కథలలోనేనియు
నిప్పుడేని వెన్క ♦ నెన్నఁడేని
మీతిని మిమ్ముఁబోలు ♦ శ్రీకృష్ణభక్త న
తులనుగనము కర్ణ ♦ ములను వినము. 106

క. అనుమాటలువిని యాశి
ష్యునిదెస నిమి చూచిచూచి ♦ యుత్కటబాష్పా
ర్ద్రనయనముల నాతనితో

ననె నిట్టులు దీనభావ ♦ మడర మొగమునన్. 107

ఆ. అకట! మీకు నించు ♦ కంతయు నుపయోగ
పడనివాఁడనైతిఁ ♦ బాలనమున
కెంతయత్నపడిన ♦ నంతయు వృథయయ్యె
నంచునేమొ నన్నుఁ ♦ దొంటిపిచ్చి? 108

క. నావుడు నందఱు నేక
గ్రీవంబుగఁ బలికిరిట్లు ♦ కేల్మోడ్చి మహా
త్మా! వెఱ్ఱి మీకుఁబట్టుట
కేవలముంగల్ల! యూరక ♦ కే జడియకుఁడీ. 109

చ. పలికిన పల్కులన్నియును ♦ భాసిలె రత్నములట్టు లందులోఁ
గలవిపులార్థభావములు ♦ గాంచఁగ ముక్తిసుఖప్రదంబు లె
ట్లలవడు నీవచోమహిమ ♦ మన్యులకు; న్నిను వెఱ్ఱివానిగాఁ
దలఁచుటకంటెఁ బిచ్చిగల ♦ దా! మఱియొక్కటి దేశికోత్తమా?

క. పులకితశరీరముల న
శ్రులఁదొఁగెడు కన్నుఁగవల ♦ సుఖపరవశతన్
నిలఁబడితిమపుడు రాపడి
కలదే యీచేత వెఱ్ఱి ♦ గలవారలకున్. 111

వ. అనువచనంబు లాలకించి సానురాగచిత్తంబున గౌరాంగుం డిట్ల
నియె. 112

ఉ. ఇంకనుడాఁచనేల వినుఁ ♦ డీ! ప్రియశిష్యులు నారహస్యమున్
గొంకక చెప్పవాఁడఁ గల ♦ గుండును జెందకుఁడయ్య శేషప
ర్యంకుఁడు మద్హృదంతర వి ♦ హారమునల్పుచు నైహికేప్సలి
ట్లింకలుచేయు నమ్ముదురొ ♦ యూరలుచెప్పిన నమ్మకుందురో! 113

చ. ముదమున మీకు శాస్త్రములు ♦ బోధముసేయఁ దలంపఁగానెనా

యెదుటనుదోఁచి బాలుఁడొకఁ ♦ డిందునిభాస్యుఁడు రమ్యనీలతో
యదమును బోలుమేననుఁగ ♦ రాంచితవేణువునంటుమోవి నా
యెదనలరించి కన్నులకు ♦ నెంతయుఁ బండువుసేయు నెప్పుడున్.

తరల. మురళిమీఁదఁ గరాంగుళీమణి ♦ భూషణప్రభలాడఁగా
సరసిజాభము లైనకన్నులుఁ ♦ జారుపింఛమునట్టువల్
సరసఁద్రొక్కఁగ నాదుమ్రోలను ♦ శ్యామలాంగుఁడు నిల్చుచోఁ
బరవశత్వమునొంది కాయము ♦ వ్రాలవిస్మృతిఁ జెందుదున్. 115

క. అని పల్కినమాత్రంబున
వనజాక్షుండు నిమికనులఁ ♦ బడ నతఁడెట్లో
మనముఁ గుదురుపఱచుక యి
ట్లనె శిష్యులతోడ విన్న ♦ యా వదనమునన్. 116

శా. మీకున్నాకును నింతతో సరిసుఁడీ ♦ మిత్రోత్తము! ల్నిచ్చలున్
శ్రీకృష్ణుండెదనిండియుంటఁ జదువు ♦ లెప్పంగఁగాదైతి; వి
ద్యాకృత్యంబున కేనసర్హుఁడను శా ♦ స్త్రజ్ఞానము న్లెస్సగాఁ
జేకూర్పంగల యొక్కప్రాజ్ఞుకడకు ♦ న్శీఘ్రంబ పోవందగున్. 117

ఆ. బాలురార ! నాదు ♦ పంచేంద్రియంబులు
కృష్ణమయములయ్యెఁ ♦ గేవలంబు
నేను దొంటివాఁడఁ ♦ గా; నియ్యకొంటిమీ
రిచ్చవచ్చునెడకు ♦ నేగుటకును. 118

క. పాయఁగలేకయ మిమ్ములఁ
బాయుంగా వలసివచ్చె ♦ భద్రంబులు మీ
కేయెడఁ గూర్చెడు నాప
ద్మాయతలోచనుఁడు కృష్ణుఁ ♦ డరయుచుఁ గరుణన్. 119

క. అని కనుమూయక శిష్యులఁ

గని నిమి నన్నెపుడు మఱవఁ ♦ గాఁ జనదనుచుఁ
బూనుపడ నెదలో ధైర్యము
గను దమ్ములనుండి బాష్ప ♦ కణములు రాల్చెఁ. 120

ఆ. ఆఁగలేక శిష్యు ♦ లంతట నందఱు
నొక్కమొగిని దుఃఖ ♦ మొందఁజొచ్చి
రందు ధైర్యశాలి ♦ యగు నాతఁడొక్కరుం
డనెను దెలిపి సేసి ♦ కొనుచు నిట్లు. 121

మ. గురువర్యా! వినుమయ్య! విద్యకును మీ ♦ కుంగూడ దవ్వేతిమే
మొరులంజేరుట పట్టిమాట యిఁక న♦న్యుల్శాస్త్రముల్సెప్పనే
రరు మీరీతిగ; బ్రహ్మ మాదునుదుట ♦ వ్రాసెంగదా యిట్లు; మా
దురదృష్టంబునడంచి కాచుటకు శ ♦ క్తుం డేమహాత్ముండగుఁ? 122

వ. మాకుఁ బాఠంబులు సెప్పుట తమకనుకూలంబుగాదు. వేఱొండుగురునాశ్రయించి విద్యఁగఱచుటకు మామనంబు లొల్లకున్నయవి. మాకు విశ్లేషకష్టంబు లనుభవింపక తప్పకున్నట్లున్నయదికావున నమస్కరించి సెలవుదీసికొనెదమని చెప్పి స్వామీ! భవచ్చరణసేవాలబ్ధ పూర్వాభ్యస్త విద్యావిషయంబులుమాత్రము మేమెన్నండును మఱవకుండునట్లనుగ్రహించి మమ్ము దీవింపుఁడని కన్నీళ్లు పెట్టుకొన నిరువదిమూఁడేండ్లప్రోడ యగుగౌరాంగుండు బాలకు నట్లశ్రుపూరితనయనుండై మాటలాడనేరక శిష్యుల వేర్వేఱుగఁ జేసన్నలుచేసి పిలిచి తొడపైఁ గూరుచుండఁబెట్టుకొని మూర్ధంబు మూర్కొని ముద్దాడి దివ్యానందకరం బగునిజకరంబున శరీరంబునిమిరి యొట్టకేలకు వారలతో హీనస్వరంబున నిట్లనియె. 123

ఉ. పాయుటతప్పదయ్యె నెడఁ ♦ బాయుటకున్నను దుఃఖసూదనో
పాయ మొకండు సెప్పెదఁ గృ ♦ పామతిఁ జేయుఁడు నిత్యసౌఖ్య సం

ధాయిరమాపతిన్ హరిని ♦ నర్మిలిఁ బాడుచు మొక్కుసారి యీ
చేయుట నెంచెదన్ జదువు ♦ సెప్పిన దానికుపాయసంబుగన్. 124

గీ. కృష్ణసంకీర్తనమున నా ♦ హృదయతాప
మెల్లఁ జల్లార్పఁ దగుమీర ♦ లిదివఱకును
గురుఁడ నైతిని మీకు నీ ♦ కూర్మి మైన
నెంచి యించుక మోమోట ♦ ముంచుఁడయ్య! 125

వ. అందులకు వారిట్లనిరి. 126

గీ. కృష్ణసంకీర్తనంబన ♦ నేమొ మాకుఁ
దెలియదు మహాత్మ! మాకద్ది ♦ తెలియఁ బఱచి
పాడుఁ డిట్లని చెప్పినఁ ♦ బాడఁగలము
మీదునాజ్ఞకు మాకెక్కు ♦ డేది యిలను? 127

సీ. అంత నానిమి గడు ♦ సంతసంబున జగ
న్మోహనాకారుఁ డం ♦ భోజనయనుఁ
డతిదయాళుఁడు సచ్చి ♦ దానందపురుషుఁడౌ
శ్రీకృష్ణమూర్తిని ♦ జెలఁగి పాడ
దమనుచు నడుమను ♦ దా భక్తివిగ్రహం
బట్ల యాసీనుఁడై ♦ యాత్మశిష్యు
లుతనచుట్టును గోడ ♦ వితమున నిలుచుండ
నలిమోదమ్ముఁ గన్నుల ♦ హాస్యయుగము

గీ. తోడఁ దాళము వేయుచు ♦ త్తుంగమధుర
రమ్యగంభీర కంఠస్వ ♦ రంబుతోడ
జోత శ్రీకృష్ణవిభునకు ♦ జోతహారిక
టంచుఁ బాడెను మోదవి ♦ హ్వాలతఁ జెంది. 128

క. ఈపగిదిఁ బాడుచుండఁగ

నేపారుచు భక్తిరసము ♦ హృదయమునిండఁ
వ్యాపింపనూరె నశ్రులు
కూపాంబువులట్లు నిమికిఁ ♦ గొలుకులవెంటఁ. 129

సీ. గౌరాంగుచూపులుఁ ♦ గంఠస్వనంబును
నొడలికంపంబు శి ♦ ష్యులకునెల్ల
మైకంబుపుట్టించి ♦ లోకవస్తుజ్ఞాన
మెడలించి పరమాత్మ ♦ కడకులాగి
భక్తిరసావర్త ♦ సక్తులఁగాఁజేయ
గురుభంగివారును ♦ గెరలి కృష్ణుఁ
బాడుచుఁగొందఱు ♦ వడిరి భూతలమునఁ;
గొందఱు నర్తనం ♦బందుదిగిరి;

ఆ. వెఱ్ఱివారిపగిదిఁ ♦ బెద్దనవ్వులునవ్వి
రందుఁ గొంద; ఱిద్ది ♦ యంతవినుచు
వచ్చినట్టి పొరుగు ♦ వారలుఁగూడ నీ
రోజసేచరించి ♦ రొడలుమఱచి. 130

క. అందఱు శ్రీకృష్ణుఁడైతమ
ముందఱ నున్నాతఁడంచు ♦ ముదితాత్మకులై
పొందళుకుమేని నిమికి
స్పందనములుసల్పి రతని ♦ పదములచెంతఁ. 131

గీ. భక్తి సంకీర్ణహృదయక ♦ వాటములను
దెఱవ నిమి గాన, మంతటఁ ♦ దెలిసికొనిరి
శిష్యులమలాత్ముతాటను ♦ జేసి నంద
నందనునిసేవ యెంతయా ♦ నందకరమొ. 132

గీ. జంతువులపోల్కి మూఢత ♦ సంచరించి

యింతవఱకును జెడినార ♦ మేమటంచు
వారిలోఁ బెక్కు రత్యంత ♦ భక్తియుక్తిఁ
జేసి నాఁటఁగోలెను హరి ♦ దాసులైరి. 133

చ. పవననిరోధకృత్యములఁ ♦ బస్తులఁ బర్ణజలాశనంబులన్
సవనముల న్శరీరజవ ♦ సత్వహృదాగమచోదితోరుక
ర్మవులను మానవాళికిఁ బ్ర♦మోద మొకించుక గల్గుఁగాక భ
క్తివలనఁగల్గు మోదనిధి ♦ కిన్నరిరా దదియెట్లుసూచినన్. 134

క. ఈసత్యమె గౌరాంగుఁడు
సేసిన తొలికీర్తనంబు ♦ చెప్పెదు; సద్భ
క్త్యాసవతుచిఁ గనఁబఱుచుట
కీసరణిని లీలఁజూపెఁ ♦ గృష్ణుఁడు ప్రజకున్. 135

ఆ. స్పర్శవేధియినుము ♦ స్వర్ణంబుఁజేసెడు
పగిది నిమిఱొయిన ర్చె ♦ భక్తులుగను
దివ్యసుఖదమగుచుఁ ♦ దేజరిల్లెడు కర
స్పర్శమునను మూఢ ♦ జనము నెల్ల. 136

గీ. కారుకఱకుటినుమువంటి ♦ వారిఁ దప్త
కాంచనోజ్జ్వలులుగఁజేసె ♦ గానములను
భక్తినర్తనముల నిమి ♦ వహ్ని సదృశ
కాయశోషకములవారు ♦ గందకుండ. 137

క. శరవిసరతుల్యబాహ్యాం
తరకష్టము లేచినరులఁ ♦ దల్లడపెట్టన్
గరుణించి కావరామా!
ధరలోపల నీవుదక్క ♦ దైవము గలఁడే? 138

శ్రీరస్తు.

శ్రీరామచంద్రపరబ్రహ్మణేనమః

శ్రీగౌరాంగచరిత్రము.

సప్తమాశ్వాసము.

చ. జనకుఁడు లేచిపొమ్మనిన ♦ జానకి వెంటనుబెట్టికొంచుఁ గా
వనములకేగె రాఘవుఁడు ♦ నానొక వెంగలియంచుఁ గూళుల
న్నను నలరావణానుజుఁడు ♦ నారదుఁడు న్బవనాత్మజుండుఁ గాం
చిన మొనలేని సీమహిమ ♦ చెందునెరామ ! కొఱంత లేశముః ! 1

సీ. చెప్పినఁగాని తాఁ ♦ జేయఁడు స్నానంబుఁ
దినుమన్నఁగాని తాఁ ♦ దినఁడుతిండి
యెక్కడనోపెట్టు ♦ హృదయంబుఁగొనిపోయి
పూర్ణవిస్మృతిఁగూడఁ ♦ బొరయుఁదలఁచు
భక్తిభరోద్భూత ♦ బాష్పముల్చెక్కులఁ
గార్చును మాటయు ♦ క్కటియునఁడు
పలికెనే శ్రీకృష్ణ ♦ పదముదక్కను వేఱు
మాటరానీయఁడు ♦ నోటనెప్పు
గీ. డొరులఁజూచుటకును బెట్టు ♦ వెలచువార
లెప్పుడేనెదురైనను ♦ హృద్గతార్తి

బయలుపడకుండఁ జేయఁగాఁ ♦ బఱను బాట్లు
నెగ్గు జతనంబులొకసారి ♦ నెగ్గకుండు. 2

ఆ. అంతరంగభక్తి ♦ నన్నియు మఱచియు
న్నట్టినిమికి నెట్టి ♦ హాని గలుగ
కుండ నతనితోడ ♦ నుందురు చెల్మికాం
డ్రైన యాగదాధ ♦ రాదు లెపుడు. 3

చ. సమయమిదేయటంచు నిమి ♦ శాత్రవబృందములోని పండితు
ల్దమతమదుష్టచిత్త పరి ♦ తాపములన్నియుఁదీఱ వానిస
ద్మమునకునేగి యోశచి! ప్ర ♦ మాదమువుట్టెను బిచ్చివట్టె మీ
నిమికనిపల్కి యామెహృది ♦ నిం గలగుండును బెట్టిరెంతయున్. 4

వ. పెట్టి యందుంగొంద ఱామెతో నిట్టనిరి. 5

క. కట్టి యొకచోటఁ జప్పిడి
రొట్టెలు నీరంబునెల్ల ♦ ప్రొద్దులనిడుచున్
గట్టి చికిత్సలుసేసినఁ
బట్టినయీపిచ్చి వీని ♦ వదలునో యేమో. 6

క. వెఱవక తెఱవా! నిమి రా
తిరియందుం బగటియందు ♦ దీకుగ నీటం
జొరఁబెట్టి యుంచితేనిఁ గు
దురుపడవచ్చునని రీర్ష్య ♦ తోఁ గొందఱరుల్. 7

వ. ఇట్టిమాటలు వినివిని బెగ్గడిలి శచి యొక్కనాఁడు నిమియొద్దకేగి తండ్రీ! నీతెఱంగుసూచినను బ్రజలాడుమాటలువినినను నాబొంది లోఁ బ్రాణంబులు నిలువకున్నయవి సత్యంబుగా నీకిప్పుడెట్లున్నదో చెప్పఁగదరాయన నాతండిట్లనియె. 8

గీ. ఎఱుఁగుమను నామువిస్మృతి ♦ యెరియఁజేయు

నీమనంబనియెంత దా ♦ నిని నణంచు
కొనిననేపోలిపడిపోదుఁ ♦ గనులనుండి
యశ్రుధారలు గాఱుట ♦ యాఁగదమ్మ. 9

సీ. బల్మిచే నొంతపట్టిన ♦ వాసుదేవు
దరికె చిత్తంబుగ్రమ్మఱ ♦ నరుగుఁదల్లి !
క్రిందకుచు లాగివిడిచిన ♦ వృక్షశాఖ
చివ్వునను వినువీధికిఁ ♦ జేరుపగిది. 10

క. అన నేమియుఁదోఁచక శచి
తనవల్లభు ప్రాణమిత్ర ♦ తతిలో నొకఁడై
తనరెడు శ్రీవాసుకడకుఁ
జని యేడ్చుచు విన్నవించె ♦ సర్వమతనికిన్. 11

ఉ. అంత నతంఁడువచ్చి వ్రిమ ♦ దాశ్రులు గాల్వాలుగట్టి చెక్కులం
దంతము లేక కాఱ నయ ♦ నాంబుజము ల్తరుణారుణప్రభా
క్రాంతములై కనంబడఁగ ♦ రాజిలు నాతనిఁజూచి నివ్వెఱన్
జెంతనునిల్వఁగాంచి నిమి ♦ సేతులు మోడిచి లేచె దిగ్గునన్. 12

వ. లేచి యతివినయంబున. 13

ఉ. దూసినకత్తివోలె సమ ♦ దుంసయి పూర్వము బాల్యమందునన్
వాసి వయస్సునుంగనక ♦ పైఁబడి గేలియొనర్చినట్టి శ్రీ
వాసుని పాదపద్మములఁ ♦ బట్టి నమస్కృతిసేసి వైష్ణవా
గ్రేసర ! యంచుసోలి యొఱ ♦ గన్నిమి, భక్తిభరాకులాత్ముఁడై. 14

సీ. నిమియింటికరిగిన ♦ నిమిషంబునుండియు
శ్రీవాసుఁ డతనిపై ♦ దృష్టిఁబఱపి
లక్షణంబులు సక ♦ లంబును శ్రద్ధతోఁ
దిలకించి మతకోశ ♦ ములను భక్త

పరులదేహమునఁ గ ♦ న్పట్టునన్నట్టి చి
హ్నములన్ని గౌరాంగు ♦ నందుఁగాంచి
పులకితాంగంబుతోఁ ♦ బుత్తడిబొమ్మలా
గుననొద్ద విస్మృతిఁ ♦ గూలినట్టి
ఆ. దివ్యమంగళాకృ ♦ తిని తెప్ప వేయక
చూచిచూచి శిరము ♦ నూఁచియూఁచి
యిట్టిపూర్ణభక్తి ♦ యెటులబ్బెరాకుఱ్ఱ
వాఁడనీకటంచు ♦ వగచుచుండె. 15

వ. ఇంతలో గౌరాంగుండు మఱల స్మృతికివచ్చి దీనాననంబుతో శ్రీవా
సుంజూచి యిట్లనియె. 16

మ. మదిపాడౌటను నీకుమూరునకును ♦ న్నాదంబువాటిల్లెనం
చు దురుక్తుల్ప్రజలాడ నాజనని య ♦ స్తోకార్తిన్వైక్లబ్యయై
యెదియున్దోఁచకయున్నదీవిపుడు న ♦ న్వీక్షించి నారోగము
న్నదియున్నట్టులుసెప్పి పోవఁగదె పు ♦ ణ్యాత్మా! దయాంభోనిధీ

క. నాతండ్రికి నెయ్యుండవుఁ
బాతకహార కృష్ణపాద ♦ భక్తుండవునీ
వేతెంచితి నాపుణ్యము
చేతన్శ్రీవాస! మాకుఁ ♦ జెప్పుము నిజముల్. 18

క. కలతెఱఁగు విన్నవించెద
వలసిన నేనెన్నిపాట్లు ♦ వడిన నుడుగక
శ్రీలువడి నూరుచు నాక
న్నులనుండి స్రవించు వాహి ♦ నులచందమునన్. 19

క. ఇదిదక్కఁ జెప్పుటకు నోం
డెదియున్లేదనుచు నుడువ ♦ నెలనవ్వులతో

ముదిపాఱుఁడాశ చెదెన
కుఁదిరిగి యిట్లనియె ముదిత ♦ గుందఱిచెలఁగన్. 20

శా. తల్లీ! మూఢులువల్కుమాటలకుఁ జిం♦తంజెందుచున్నట్టు భీ
తిల్లం జేయకు నీమనంబు; జడులీ ♦ దివ్యార్థవిజ్ఞాన మె
ట్లుల్లాసంబుగ గ్రహింపఁజాలుదురు బ్ర♦హ్మోపాసనాదిత్య సం
ఫుల్లస్వాంత సరోరుహుండుసుమీ నీ ♦ పుత్రుండు నారీమణీ. 21

ఆ. అమ్మ! నీతనూజుఁ ♦ డద్భుతంబులుసూపు
నీవెముందుగాంతు ♦ వేవచింప
నేల? భక్తియింత ♦ యెదనుంటసూచించు
వచ్చెదేవుఁడనియొ ♦ వచ్చుననియొ. 22

వ. ఈమాటలకు నిమి యమందానందహృదయుండయి శ్రీవాసుతో ని
ట్లనియె. 23

చ. జనములు నేనువెఱ్ఱినన ♦ సాగిరి; నీవును నట్లెచెప్పియుం
డిన నిటువంటిదూఱువడ ♦ నేరక గంగనుజొచ్చి ప్రాణముం
దుననిడనున్న నన్ను దయ ♦ తోడుతఁబ్రోచితి దీనరక్షకా!
నిను నొకసారి గట్టిగను ♦ నెమ్మిని గౌఁగిటఁ బట్టనిచ్చెదే? 24

వ. అని సమస్త చరాచర ప్రపంచరక్షణ దక్షంబులగుభర్గోజ్జ్వల శస్త్ర
హస్తంబులచే గౌరాంగుండు శ్రీవాసుంగదియంబట్టిన ననిర్వాచ్యం
బప్రతిమానం బసామాన్య జనానుభూతంబగు నొకవిలక్షణానందర
సం బాపాదమస్తకంబును బ్రసరింప నతండు మత్తిలి నిశ్చేష్టితుం
డై కొంతవడికిం బ్రపంచజ్ఞానంబు క్రమ్మఱఁ బడసి నిమివంకకుఁజూ
డ్కులంబఱపి యల్లన నిట్లనియె. 25

శా. ఈరారాజితదివ్యభక్తియె జనుల్ ♦ హీనాత్ములున్నాదమం
చూరంజాటిన? దిందునాకొసఁగదే ♦ యొక్కింత? పద్మాను సం

సారార్తి చ్చట ; నాగృహంబునకు ని ♦ చ్చలుప్రేమ్ముజేపొద్దులన్
గౌరాంగా! హరిఁగూడి కొల్తుమెదఁగాఁ ♦ గంబోకుతుచ్ఛోక్తులన్

గీ. శాంతపురుషుఁడు నిష్పౌరు ♦ షప్రధానుఁ
డాత్మసంవేత్త యున్మత్తుఁ ♦ డంగనలకు
లొంగనిజితేంద్రియుఁడు షండ ♦ పుంగవుండు
కాక నామకదుర్మార్గ ♦ లోకమునకు. 27

వ. అనిపలికి యాశ్చర్యమగ్నుండై యున్న శ్రీవాసుంజూచి. 28

గీ. వల్లెయనె నిమిప్రముదిత ♦ స్వాంతుఁడగుచు
శచికి నలజడియొకకొంత ♦ సడలెఁగాని
గుండెలో వెన్క విశ్వరూ ♦ పుండొనర్చి
నట్టిపుండుచు రేఁపె గౌ ♦ రాంగు తెఱఁగు. 29

గీ. పెద్దకొడుకైహికవిషయ ♦ విముఖుఁడిల్లె
యగుచు సన్న్యాసియైపోయె ♦ నమ్మ! వీని
కృష్ణభక్తియుఁ గ్రిమముగాఁ ♦ గెరలి యొక్క
బిడ్డనింగూడ నెడఁబాపి ♦ వేయునేమొ? 30

వ. అని శచి లోలోపలం దలంకుచుండియుఁ గొమరునకు వెఱ్ఱిలేదని పరీక్షించి చెప్పినందులకు శ్రీవాసునకుఁ గృతజ్ఞతాభివందనం బొనర్చి నతండును వారివీడ్కొని నిజసదనంబునకుం జనియె. 31

క. ఆతిని నాతింజేసితి
క్రోఁతింజేసితివి భక్త ♦ కుంజరునిగ, నీ
చేతికి రఘురామా! మ
త్పాతకహరణంబు పెద్ద ♦ పనిగాదుసుమా! 32

శ్రీరస్తు.

శ్రీరామచంద్రపరబ్రహ్మణేనమః

శ్రీగౌరాంగచరిత్రము.

అష్టమాశ్వాసము.

చ. వడివడిరాలుభక్తిభవ ♦ బాష్పకణంబుల నేటినీళులన్
గడిగి గుహుండునీచరణ ♦ కంజములం, దరియించె, నట్టినీ
యడుగులనొక్కసారి యిటు ♦ లందఁగనిచ్చెదె నాకుఁగూడ? నీ
జడునకు సంశయాత్మునకుఁ ♦ జాఁతునె నేననకుండ రాఘవా! 1

సీ. దృఢసమున్నతకుడ్య ♦ వృతమందిరంబు శ్రీ
వాసునకుండన ♦ వ్వట్టునందుఁ
దనసోదరులు మువ్వు ♦ రును దాను నేకభాం
డాశనులయ్యు వే ♦ ఱైనయిండ్ల
వసియించుచుండి రీ ♦ వాసముల్గాక వే
ఱొండుగృహంబందు ♦ నుపలఖచిత
దైవవిగ్రహమును ♦ స్థాపించి నిత్యంబు
శ్రీవాసుఁడర్చన ♦ ల్సేయుచుండె
గీ. నిట్టిచోటికి గౌరాంగుఁ ♦ డేగుదెంచు
ఱేలభజనంబునకని యె ♦ ఱిఁగి గదాధ

రుండును మురారియును ముకుం ♦ దుండుఁ దక్క
భక్తులరుగంగసాగిరి ♦ ప్రతిదినంబు. 2

సీ. గౌరాంగుఁడన్ననో ♦ వారును వీరును
దెవ్వులనిపల్క వి ♦ స్మృతవిచిత్ర
నిజమనస్థితిని గా ♦ న్పించెడులక్షణం
బులు డాఁపఁజూడఁడు ♦ చెలులయెదుటఁ
గాని తానెఱుఁగని ♦ మానవులెదురైనఁ
గడఁగునెంతయువానిఁ ♦ గప్పివైవ
నుదయంబునసఖి స ♦ ముదయంబుతోఁగూడి
చని గంగకచ్చట ♦ స్నానమాడుఁ

గీ. దనకు నత్యతిభక్తులు ♦ దారసిలినఁ
జాఁగిలింతలుసేసి త ♦ చ్చరణములకు
వారిబట్టలుపిడిచి పు ♦ ష్పములుమోచి
పలుతెఱంగుల నుపచార ♦ ములను జేయు. 3

క. అదిచూచి వారలిది నీ
కుఁదగునె విద్యాసముద్ర! ♦ కోవిదమౌళీ!
యొదివెడు నశ్రులతో మా
పదములపై వ్రాలుటందురి ♦ పరితాపమునన్. 4

క. అంత శిలాసదృశములగు
స్వాంతంబులనైనఁ గరఁచఁ ♦ జాలినదైన్యా
క్రాంతమగు ముద్దుమోమున
నెంతయు విసయంబున నిమి ♦ యిటువారికనున్. 5

ఉ. భక్తులుగాఁగసంబడెడు ♦ వారిని సేవలచేతఁదన్పినన్
ముక్తసమస్తకల్బిష స ♦ ముజ్జ్వలమానసులౌచు గోపికా

సక్తుని జిన్నికృష్ణుఁ గనఁ ◆ జాలును మానవుఁడంద్రు పెద్దలీ
యుక్తులఁ బాటిగాఁగొనుట ◆ యొప్పునొ యొప్పదొమీరె చెప్పఁడీ!

గీ. ఈవిధంబునసైన శ్రీ ◆ కృష్ణవిభుని
జూడఁగల్గుదునో యేమొ ◆ చూడ్కులలర
నంచుఁ బేరాసతో నున్న ◆ యట్టినాకు
నడ్డుగావత్తురయ్య మ ◆ హాత్ములార? 7

క. అను దీనాలాపంబుల
విని మఱుమాటాడలేక ◆ వేగమ శ్రీకృ
ష్ణునిసందర్శనమును బొం
దునిమీ! యని దీవనలిడు ◆ దురు వారలొగిన్. 8

గీ. కృష్ణుకరుణనుబడసెద ◆ వీవునిమి! యను
టన్న దీవన కానంద ◆ మందియతఁడు
కృష్ణభక్తులకృప నాకు ◆ నెపుడుగల్గె
నప్పుడే కృష్ణుకృపగల్గె ◆ నంచునుడువు. 9

గీ. సత్యమును నిష్కపటతయుఁ ◆ జారిమంబుఁ
దనువుఁ గైకొనివచ్చెనో ◆ ధరణికనఁగ
వఱలు గౌరాంగుఁజూచిన ◆ వారిలోనఁ
గరఁగి చొక్కనియాతఁడొ ◆ క్కరుఁడు లేఁడు. 10

వ. వైష్ణవసంఘప్రధానుండై నవద్వీపంబున భక్తశ్రేష్ఠుం డగు నద్వైతుఁ డుండెనని మున్నె చెప్పంబడియె. ఆతనిగృహంబున భక్తివైరాగ్యసంపన్ను లప్పుడప్పుడుగూడి మతగ్రంథంబులు చదువుటయు వేదగానంబు సల్పుటయు వేదాంతసంభాషణంబు లొనర్చుటయుఁ గృష్ణసంకీర్తనంబు సేయుటయుంగలదు. అట్టి యొందుసమయంబున నొకవైష్ణవుండు లేచి “సమస్తశాస్త్రసంపూర్ణపరిజ్ఞానగర్వంబున

నెంతెంత వారినోడించి విద్వన్మత్తేభంబులకు సింహస్వప్నంబై కొం
టెతనంబున మతంబును బెద్దల వెక్కిరించుచుండు నిమి పండితుం
డిప్పు డతిసమత్వంబుననన్యసామాన్యభక్తిం దాల్చి మర్త్యులం దాఁ
టిన మహాపురుషుండై యున్నవాఁడ" ని విన్నవించిన నదివిని యః
ద్వైతాచార్యుం డాశ్చర్యచిహ్నంబు లాననంబుపైఁ గానంబడ నిట్లు
చింతించె. 11

సీ. మొదటినుండియు నిమి ♦ మూర్తియందొకవిల
క్షణమైనదెద్దియో ♦ కాంచుచుంటి
వాఁడు నాల్గేండ్ల ♦ ప్రాయంపుబాలుఁడై
తనయన్న విశ్వరూ ♦ పునిగృహంబు
నకుఁ దీసికొనిపోవ ♦ నాయింటికిని దల్లి
పన్పఁ దఱచుగా ♦ వచ్చువాఁడు
నాదృష్టికినిమహా ♦ నందకరుండౌచుఁ
దోఁచెను గృష్ణభ ♦ క్తుఁడనునేను
గీ. పట్టిపైవన్నెలకుఁ జిక్కు ♦ వాఁడఁగాను
దక్కుబాలురకడలేని ♦ యొక్కదివ్య
తేజమాతని కాంచన ♦ దీప్తకాయ
మందు లేఁజూపుఁ దామర ♦ లందుఁగంటి. 12

ఆ. ఆతఁడెవ్వఁడంచు ♦ నప్పటినుండియుఁ
నూరకెదఁ దలంచు ♦ చుంటిఁగాని
నిన్నరాత్రివఱకు ♦ నిమియిట్టివాఁడని
సత్యమెనెఱుంగఁ ♦ జాలనైతి. 13

శా. గీతాంతస్థము శ్లోకమొక్కటి నను ♦ గ్లిష్టార్థమై యేఁచఁగాఁ
జేతోవీధిని నాదుసంశయము వి ♦ చ్ఛిన్నంబుగాఁ జేయు మో

నేతా! యంచుపవాసముండి హరినిం ♦ దీవ్రంబుగా వేఁడి క
న్మాంతంజెందఁగ నేను నిన్నుఁగలనొం ♦ డుంగంటి జేప్రొద్దునన్. 14

శా. అందుం బేరనుబిల్చినన్నొకరుఁడో ♦ యాచార్య! లెమ్మంచు నా
సందేహంబులుదీర్చి యింక వనట ♦ న్జాలించి శాంతింపుసా
క్రిందవేప్రేషితమైన నీదుమనవు ♦ ల్గర్ణంబులంబెట్టుతాఁ
కందోతెంచితినేనె మోక్షగతి లో ♦ కంబందు బోధింపఁగన్. 15

కం. అనిపల్కినవేఁ గనువి
చ్చి నిమింగనినాఁడ నెదుటఁ ♦ జిత్తజరూపున్
గనుచుండఁగనే మఱలన్
జనె నెటకో యాతఁ డింద్ర ♦ జాలికుపగిదిన్, 16

గీ. చిత్తవిభ్రమమో? యేమొ ♦ చెప్పలేను
గాని నిమి నాకుఁగలలోనఁ ♦ గనఁబడినది
మొదలుకొని యెన్నఁడును నేను ♦ బూర్వమందు
ననుభవింపని యానంద ♦ మొందుచుంటి. 17

ఆ. తండ్రిపండితుండు ♦ దాతయుఁ బండితుం
డతఁడు పండితులకు ♦ నధికుఁడయ్యె
నట్టివాఁడు భక్తుఁ ♦ డయ్యెనేఁ బరమోప
కారియౌను బ్రజకు ♦ దారిసూపి. 18

మ. నరులంభోభుజగంబువాతఁబడి య ♦ జ్ఞానాంధకారంబునన్
దెరువున్గానక యున్నవారరయనెం ♦ తేఁ గష్టమౌ నాకయో!
కరుణాంభోనిధి! కృష్ణ! భూమిజనుల ♦ న్గాపాడరావయ్య చె
చ్చెరనంచెప్పుడు వేఁడికొందుఁగద! నా ♦ చిత్తంబున స్భక్తితోన్.

గీ. ఆతఁడే యీతఁడౌనేమొ ♦ యట్టులైన
నెప్పుడో తాను నాయొద్ద ♦ కేగుదెంచి

తానె నాముద్దుఁగృష్ణుఁడం ♦ జేనెఱుంగు

నట్లు సేయఁడే? విధిగాదె ♦ యతనికిద్ది? 20

వ. అని యిట్లు తలంచుచుండ. 21

శా. పూతాత్ముండును భక్తవర్యుఁడగు వి ♦ ప్రుండంచు మాతాపితల్

చేతుల్మోడ్చి నమస్కరించు పురుష ♦ శ్రేష్ఠుం జగన్మాన్యు న

ద్వైతున్ జూచి తపంచితాశ్రయబల ♦ ప్రాప్తిన్ఘనం గల్గు[illegible]

వేల్తల్గాంచిన కృష్ణునంచునిమి యు ♦ విశ్వాసముం డెన్నదిన్. 22

ఆ. అద్వైతాంఘ్రియుగ్మ ♦ మందంగాఁజేయ న

ద్వైతచరణయుగము ♦ పరమపావ

నముగునిచ్చెనయగు ♦ నాకుఁ గృష్ణునిజాంఘ్రు

మరచు నచటికేగి ♦ యడుగువాఁడ. 23

ఆ. నేనుబాపినతేఁడు ♦ నిన్నులోఁగొల్చిన

భక్తుఁడలేనిఁజూచి ♦ పలుకుటెట్లు?

చనెదనే గదాధ ♦ రునివీసికొని వెంట

సరిగి ప్రమొక్కులిడుదు ♦ నతనిముంగిల. 24

వ. అని యోచించి గౌరాంగుండు గదాధరుని వెంటఁబెట్టుకొని యద్వైతా చార్య గృహంబునకేగి భక్తినిమీలితనయనుండై భగవద్ధ్యానంబు సేయుచుఁ ప్రపంచజ్ఞానంబు లేశంబును లేక నిష్ఠాష్టమునింగి యున్న యా వృద్ధభక్తమాళింగాంచి డగ్గఱి నమస్కరింపనుద్యమించి యుంచుక సమీపించి పరవశుండయి యొక్క పెట్టుకేఁ నుడుగునెలతో లంగూలె. 25

సీ. పాతంబు బేపముల ♦ ద్వైతుసమాశ్రయుం

డితోలఁగింపఁగనె యు ♦ న్నిల్లి [illegible]

డొంచు మూర్ఛను బటె ♦ సమస్తు నంపియున్న

నిమిఁజూచి వెన్కటి ♦ నిసినిగాంచి
నట్టిస్వప్నంబెంచి ♦ యార ! యీబంగారు
బొమ్మ మతగ్రంథ ♦ ములనుజెప్పఁ
బడిన యాశ్రీకృష్ణు ♦ పావనవిగ్రహం
బట్లకాన్పించెడు ♦ నసితవర్ణుఁ

ఆ. డాతఁడితఁడు కరఁగి ♦ నట్టికడానిమై
చాయవాఁడు భేద ♦ సరణియింతె
యొడలిపైనిదోఁచు ♦ నొకదివ్యతేజమం
చతఁడుచింతసేసె ♦ నతిముదమున. 26

క. కనుఱెప్పలవ్రాల్చక చూ
డనుజూడను భక్తియుత్క ♦ టంబై మితిమీ
ఱనసంతోషం బ్బద్వె
తునకుం గలుగంగ, గగురు ♦ తోనిట్లనియెన్. 27

ఉ. వచ్చితె ముద్దుఁగృష్ణ? కృప ♦ వచ్చెనె నాపయినిన్ని నాళ్లకున్ ?
జొచ్చితె నాగృహంబుననుఁ ♦ జూడఁగ నేఁడెన లేనివిందవై ?
ముచ్చటదీఱెనీదునును ♦ మోముఁగనుంగొనఁ బాపసంచయం
బిచ్చటనే నశించెనిఁక ♦ నేమనిచెప్పుదు నాదుభాగ్యముల్. 28

గీ. దీనుఁడనగు నన్జూడనే ♦ తెంచి నాకు
నోజగన్మోహనాకార ! ♦ యొసఁగితీవు
నీదుదర్శన; మిదినీకు ♦ నిఖిలజీవ
రాశిపైఁగల్గు కరుణను ♦ బ్రకటపఱుచు. 29

గీ. ఎల్లయెడలను వ్యాపించు ♦ నల్ల నచ్చి
దాత్మ యీజాళువామేను ♦ నందుఁదూఱి
కడఁగాంతులుచిమ్ము చె ♦ క్కరణిఁగ్రాలుఁ

బ్రిథితకాచపాత్రిస్థదీ ♦ పంబు ప్రోలెఁ. 30

మ. అని యద్వైతుఁడు గృష్ణుఁ డేనరిగసి ♦ యాకారముం దాల్చి వ
చ్చెనటం చాత్రముతోడ నేగి కుసుమ ♦ శ్రీగంధగంగాబువుల్
గొని యేతెంచి పదంబులం గడిగి కై ♦ కొమ్మర్చనద్దేవ ! యం
చు నిమిన్దైవమునట్ల కొల్వఁ దొడఁగెన్ ♦ శ్లోకంబులం బాడుచున్. 31

గీ. ముసలివాఁడును భక్తుఁడుఁ ♦ బూర్ణవేత్త
యైన యద్వైతుఁడిట్లు గా ♦ రాంగుఁ బూజ
సేసి మ్రొక్కుటచూచి ని ♦ శ్చేష్టితుఁడయి
యనియెనిట్లు గదాధరుం ♦ డతనితోడ, 32

ఉ. భావజసుందరుండు చిఱు ♦ పాయపుఁ బాలుఁడు పెద్దవారికిన్
సేవలుసేసి దీవనలఁ ♦ జేకొనఁ బాత్రుఁడుగాని వారిచే
సేవలు గైకొనన్దగఁడు ♦ శిష్టుఁడవయ్యును బిల్లవానికిన్
సేవలుసేయ నీకెటులు ♦ చెల్లెనొ ధర్మవెఱుంగువానికిన్. 33

గీ. ఏమియద్వైత ! డెబ్బది ♦ యేనువర్ష
ములు వయస్సయ్యు నీకిట్టి ♦ బుద్ధిపుట్టెఁ?
గుసుమకోమలుఁ డీబాల ♦ కుండు గొలిచి
మ్రొక్కుటకుఁ జేతులెట్లాడె ♦ నొక్కొ నీకు ?

మత్త. ఈగతిన్గినుకన్వచింపఁగ ♦ వృద్ధవిప్రుఁడు వానితో
నోగదాధర ! యేమిసేసితి ♦ నూరకాఁకర మొందె దేఁ
జాఁగిలింతలొనర్చు సెగ్గును ♦ జల్పదీతని కెన్నఁడున్
వేగఁజూతువు నీవెయీనిమి ♦ వేఁడొయంచనినప్పుడున్. 35

ఆ. నీదుముద్దులొలుకు ♦ నెయ్యుఁడీతఁడు జగం
బునను నందఱకును ♦ ముద్దులాఁడు
సొగసుచూచి కాదు ♦ చొక్కి నే మ్రొక్కుట

యనగదాధరుండు ♦ మనమునందు. 36

గీ. ఈతఁడన్నట్టునిమిబాల ♦ కృష్ణుఁడేమొ?
కానిచో నిట్టిభక్త్యగ్ర ♦ గణ్యుఁడైన
వాఁడు వానినిబూజింప ♦ వచ్చుటెట్లు?
మాన్యుఁడద్వైతుఁ డరయసా ♦ మాన్యనరుఁడె? 37

ఆ. అయ్యొ! నిమియెదైవ ♦ మైననింకతనితోఁ
గలసిమెలసియుండఁ ♦ గలనెనేను?
నన్ను నతనివేఁటొ ♦ నర్చను దైవత్వ
మేఱుఁగట్లఁగోసి ♦ యెడపునట్లు. 38

వ. అని తలపోయుచుండ నింతలో నిమి మూర్ఛనుండి తెలికనువిచ్చి తనముందల మోఁకటిల్లంబడియున్న యద్వైతాచార్యుంగాంచి భయభక్తివిస్మయంబులు పెనఁగొన దిగ్గునలేచి యతనికి వినయంబున సాష్టాంగనమస్కృతిఁ గావించి యిట్లనియె. 39

శా. ఓయద్వైత! భవాబ్ధిలోఁబడితి శ్వా ♦ సోత్తంభనంబయ్యె న
త్యాయాసంబుననుంటిఁ జూడుమిటు కృ ♦ ష్ణాంఘ్రిప్లవోపాయసం
ధాయిన్నిన్బడయంగఁజాలితిని నే ♦ ధన్యుండనైతిన్మహా
త్మా! యాలస్యముసేయకాయఖిలలో ♦ కాధీశుఁ జూపింపుమా! 40

క. అను దీనభాషణంబులు
విని యద్వైతుండు మౌన ♦ వృత్తినిదాల్చెన్
జనియె గదాధరుఁ డింటికిఁ
గని యాతనితోడఁ జనియె ♦ గౌరాంగుండున్. 41

వ. నిమి యింటికిఁజనినతోడనె తద్దివ్యరూప సందర్శనావేశ తీవ్రత్వంబు చల్లంబడ నద్వైతుండు సంశయాత్ముండై తనలోఁ దానిట్లు వితర్కించుకొనియె. 42

క. భ్రమపడితిని నేమతిచెడి
నిమి గృష్ణుఁడనో కాఁడో ♦ నిజమెటు తెలియఁగ ?
నిమి యాతఁడెయైనను జూ
పుము కృష్ణునటంచు నన్నుఁ ♦ బొసఁగున వేఁడఁగ. 43

గీ దిన్నమొలతోడ వీథులఁ ♦ దిరుగుచుండె
మొన్న మొన్నటిదాఁక నీ ♦ పోఱిగాఁడు
పచ్చతోలును జూచి నే ♦ భ్రమసినాఁడ
మనజగన్నాథుసుతుఁడు బ్ర ♦ హ్మంబటంచు. 44

ఆ. ప్రజలనవ్వులాట ♦ భరియింపఁజాలనీ
పురినివిడిచి నేను ♦ బుట్టినట్టి
శాంతిపురమునకును ♦ జని యెద నిమివచ్చు
విష్ణుఁడేనినన్ను ♦ వెదకికొనుచు. 45

వ. అని సిగ్గుపడి యిఁకనటనున్నఁ దలవంపులగుననుభీతిచే నద్వైతుం
డొరులెఱుంగకుండ నొకతేయి నవద్వీపంబు వెలువడి శాంతిపురంబు
నకుం జని యచ్చట వసియించుచుండె. 46

క. కొంచియపుఁడెలివిఁ బుస్తక
సంచయముజ్జదువఁ బెక్కు ♦ సందియములు బా
ధించెదురామా ! నన్ని
శ్చించలాత్మునిగఁజేసి ♦ సౌఖ్యమొసఁగుమా ! 47

శ్రీరస్తు.

శ్రీరామచంద్రపరబ్రహ్మణేనమః

శ్రీగౌరాంగచరిత్రము.

నవమాశ్వాసము.

శా. ముద్ధీరత్వ బలాతిరేకమున నం ♦ భోరాశి లంఘించుటల్
యుద్ధంబందున లక్ష్మణున్ దిరుగఁ బ్రా ♦ ణోపేతుఁ గావించుటల్
సిద్ధించెన్మను మారుతాత్మజునకున్ ♦ జేకూఱెఁగా నేవి, యా
శ్రద్ధాభక్తులు నాకొసంగఁగదె శ్రీ ♦ రామా! రమావల్లభా! 1

క. శ్రీవాసునియింటికి నిమి
పోవుచునుండఁగఁ బ్రతినిశ ♦ మున నావృద్ధుం
డావేశమహిమచే నా
నావిషయంబు లతనివల ♦ న నెఱుఁగఁదలఁచెన్. 2

క. హరికీర్తనమునకు గదా
ధరుఁడాదిగ ముఖ్యమిత్ర ♦ తతి రాహృదయాం
తరగతరహస్యము బయలు
వఱుపఁగ నిమి గడఁగియంత ♦ వారలెస్మూర్ఛన్. 3

ఉ. వ్రాలి యొకింతసేపటికిఁ ♦ బద్మనిభాక్షులు విప్పిచూచి మి
త్రాళికి జాలిగొల్ప వద ♦ నార్తియు వర్ధిలుఁదోఁపనయ్యో! గో

పీలలనామనోవిభుఁడు ♦ పేక్షితుఁడయ్యెను మాయమయ్యెనే
మూలనుడాఁగినాఁడొ యని ♦ ముచ్చిరె నాతఁడు చేడ్కై వడిన్. 4

గీ. చేతి వ్రేలిచ్చికొనిపోవు ♦ శిశువువిడిచి
తటుకుననుజెప్ప కెచటికో ♦ తండ్రివ్రోవ
దిగులుపడియేడ్చు నాబిడ్డ ♦ మొగముచూచి
యింకఁబనిలేదు నిమి మోము ♦ వంకఁజూడ. 5

గీ. నిమినిగూడినవారెల్ల ♦ నిమినిజూచి
వానివలె విలపింతురు ♦ మేనుమఱచి
స్మృతికివచ్చినవిస్మృట ♦ మతులువ్రోయి
యిట్లొనర్చితిమేమని ♦ యెంచికొందుర్. 6

క. మనము నరులమో! సురలమొ!
మనమున్నదియుర్వియో! య ♦ మరలోకంబో!
మననిమి నిమియో! కృష్ణుఁడో!
యని వారుదలంచుకొందు ♦ రాశ్చర్యమునన్. 7

మ. ఉదయంబందున నింటికేగి నిమియె ♦ ట్లో రాత్రియాదాఁకమా
తదరి న్గాలముఁబుచ్చియంత నిజమి ♦ త్రివాత్రిత మేతేరరం
డిదె శ్రీవాసునియింటికంచుఁ జనిలో ♦ హెచ్చిల్లి బాధించుసం
గదచెప్పన్గమకించి కొంతయనిప ♦ ల్కన్లేక పోలున్వెసన్. 8

మ. చెలికాని న్మెడఁగౌఁగిలించుకొని నా ♦ శ్రీకృష్ణుఁజూపించి య
ర్మిలిఁ బ్రాణంబుల నిల్పఁబెట్టుమని ప్రా♦ర్థించు న్గడున్; బిమ్మటన్
గలఁడే కృష్ణునిబోలువాఁడెచట నే ♦ కాలంబునందేని నె
చ్చెలి! నిన్నర్పణచేసికొమ్మతనికి ♦ న్నీగ్రహంబన్నన్ బ్రేముడిన్. 9

వ. వెనుక నెన్నిసారులోఁ జెప్పంబోయి యట్లొనర్ప లేకపోయిన యాధి
రహస్యం బిప్పుడు విప్పిచెప్పంగలిగి నిమి తనమిత్రులతో నిట్లనియె.

సీ. వినుఁడిసోదరులు నా ♦ వనటకు హేతువు
మఱుపడెఁగనఁబడి ♦ మాధవుండు
చక్కనిబాలకుం ♦ డొక్కప్రొద్దునఁ దమా
లంబునునిరసించు ♦ డంబుతోడ
వేనూఱువరహాల ♦ వెలచేయుసౌరుతో
మరులుగొల్పెడుచూపు ♦ మెఱపుతోడఁ
జిఱునవ్వువెన్నెల ♦ ల్చిమ్ము కెమ్మోవితో
ముద్దులుగుల్కు నె ♦ మ్మోముతోడఁ
గీ. గాళ్లచిఱుగజ్జియలు గల్లు ♦ గల్లనంగ
శ్రావ్యమృదుగాన నాట్యము ♦ ల్సలిపిచలిపి
నాకు నెదురుగవచ్చి యా ♦ నందమూర్తి
మించుప్రేమను ననుఁ గౌఁగి ♦ లించుకొనియె. 11

గీ. కృష్ణునాశ్లేషమునది ♦ స్మృతికిరాఁగ
భక్తిపరవశతనుమాట ♦ పైకిరాక
మృతునిగతి నిమిగూలెను ♦ మేదినిపయి
గొడ్డటనుగొట్టఁబడ్డట్టి ♦ కుజముమాడ్కి. 12

ఆ. దేవుఁడవతరించి ♦ దివ్యభక్తిక్రియ
మవనిసజ్జనులకు ♦ నగపఱుపఁగ
నిట్లుసేసెఁగాని ♦ యిలనుపాస్యుండైన
వానికిట్టిప్రకృతి ♦ వచ్చునెట్లు? 13

క. ఈశ్వరపురి మునుచెప్పిన
శాశ్వతసుఖసంప్రదాన ♦ సన్మంత్రంబీ
విశ్వంబున నెవఁడేనియు
విశ్వాసముతోఁజపింప ♦ వెసముక్తుండౌ. 14

క. అని విస్పష్టంబుగ స
జ్జనపాళికిఁ బూర్వరాగ ♦ జనితాఖిల దుః
ఖనివారక లక్షణములఁ
గనఁబఱుపఁగ నిట్లుసల్పె ♦ గౌరాంగుఁడిలన్. 15

చ. పగటను రాత్రియందు వఱు ♦ వాతను సంజను నెల్ల పొద్దులన్
దిగులు మొగంబున న్గమన ♦ నీరధి పొంగినయట్టు లూరకే
పొగులుచు రాల్చు బాష్పములు; ♦ భోజనమున్బొనరింప కొక్కపె
ట్టుగనిమి యూర్చునూగుపులు ♦ డొక్కలు మిక్కిలి సంచలింపఁగన్.

క. తినునాతండ్రీ! యని శచి
తనతో మొఱపెట్టఁబెట్టఁ ♦ దాఁకుందుదకున్
మునివ్రేళ్లను నిమియన్నము;
వనమాలింగూర్చియంత ♦ వలవలపొక్కున్. 17

క. ఎంగిలిపడి వెనువెంటనె
చెంగటఁబండుకొని దిండ్లు ♦ చెవులున్దడియన్
బొంగిపఱతెంచు కన్నీ
ళ్లంగాఱుచు నిమ్రసపంతి ♦ లాగునఁబుషమిన్. 18

గీ. భక్తిబాహ్యచిహ్నంబులై ♦ పరగునవ్వు
స్వేదరోదన రోమాంచ ♦ చిత్తవిస్మ
తులును గంపంబు నిట్టివి ♦ తొల్లి రాధ
మేనఁబుట్టినవానికి ♦ మించిపోయె. 19

గీ. అశ్రుపూరితనయన శ్రీ ♦ నాననంబు
భక్తితీవ్రత్వమున వసి ♦ వాళ్లువాఱు
సంగమును దోఁప నిల్చి గౌ ♦ రాంగుఁ జూచి
కంటఁ దడి వెట్టకుండ నో ♦ క్కరుఁడుఁ జనఁడు. 20

క. ఉదయాద్యాసాయము నిమి
వదలును గన్నీళ్లు భక్తి ♦ భరితాత్ముండై;
కదిసిన హరినామము చెవిఁ
జదికిలఁబడి దొర్లియూర్పుఁ ♦ జలితాంగుండై. 21

ఉ. చీఁకటివడ్డచోసిదిని ♦ శీథినియో యుదయంబొ యంచుఁ జీ
కాకునఁ దర్కముల్జలుపుఁ ♦ గాదిది రాత్రి, దివంబె, కానిచో
నీకరణి న్బ్రభాపటలి ♦ యేచు నెయంచను భక్తిసంభ్రమో
ద్రేకజకాలభాగ విప ♦ రీతమతిన్నిమి వెఱ్ఱిచాడ్పునన్. 22

గీ. అమలభక్తి ప్రవాహంబు ♦ నాఁచికొనును.
వింతవారలభక్తులు ♦ చెంతకరుగఁ
గూర్చువారలు చనుదెంచి ♦ కూరుచున్నఁ
బొంగుఁగద ! భక్తిపౌర్ణిమాం ♦ బుధివిధమున. 23

సీ. త్రోవలో నెదురయ్యె ♦ నే? వాసుదేవుండు
నామనోనాథుండు ♦ శ్యామలాంగుఁ
డెటకేగెనో చూచి ♦ తే? ప్రాణవల్లభు
నాజగన్మోహను ♦ నబ్జవదను
నెచటకుఁబరువెత్తె ♦ నెందుడాఁగెను నాదు
శ్రీకృష్ణమూర్తి వే ♦ చెప్పఁగదవె?
యంచునాసక్తితో ♦ నతిదైన్యవృత్తితో
నగపడునందఱ ♦ నడుగనిమిమొ

ఆ. గంబుఁజూచి వారు ♦ కన్నీళ్లువిడుతురు
వారిమొగముచూచి ♦ పద్మనేత్రుఁ
డింకరాఁడె! యంచు ♦ నెదఁబొక్కి గౌరాంగుఁ
డేడ్చు వెక్కివెక్కి ♦ కృష్ణుఁగూర్చి. 24

గీ. తమలపాకులు చేతను ♦ దాల్చి యొక్క
నాఁడు రాఁగ గదాధరుం ♦ డేఁడి కృష్ణుఁ
డనుచుఁ బృచ్ఛింప నీహృద ♦ యంబులోనె
యున్నవాఁడిక నెచ్చట ♦ నుండుననియె. 25

క. ఆమాటలు నిజమనుకొని
యీమాతెట కేగునంచు ♦ నిరుకేలనుర
స్సీమను జీఱుకొనన్నిమి
దామొనయ గదాధరుండుఁ ♦ దల్లియునంతన్. 26

చ. పరువిడివచ్చి చేతులను ♦ బట్టివదల్చి యిదేమి ప్రాణముల్
ఘారిగొను దేనఖాగ్రములఁ; ♦ బొందళుకుల్గల మేనిపైయయో!
వఱదలుగాఱు రక్తమిది ♦ పాపముగాదొకొ! యన్ననాతఁడే
నెఱుఁగను జేయు చేఁతల తః ♦ మింపుఁడనన్ గృతవందనంబులన్.

చ. మెలకువయందుఁ గూరుకున ♦ మేదినిపై జలమందు గాలిలో
పల సభమందు నిప్పనను ♦ బల్లైలనాటవికస్థలంబులన్
జలజదళాక్షుఁ జక్రిధరు ♦ శ్యామలగాత్రు నతండు భక్తివి
హ్వాలుఁడయిచూచు నఖులకు ♦ నన్నియుఁ గృష్ణమయంబులౌటచేన్.

క. శ్రీవాసు నింటిలోపల
నీవిధముగ నిమి విచిత్ర ♦ కృత్యంబులు మి
త్రావళికిఁ జూపునట్టివి
భావరులను లాఁతివారు ♦ వత్తురొయేమో! 29

క. అని యింటిచుట్టు నెత్తుగఁ
బెనుపడియున్నట్టిగోడఁ ♦ బెట్టినద్వారం
బును గట్టిగమూయుదురా
తనిమిత్రులు గాఢభక్తి ♦ తాత్పర్యములన్. 30

క. భంగాగమభీతిని స
త్సాంగత్యకుతూహలుండు ♦ ధన్యాత్ముండై
గంగాదాసుని బెట్టిరి
ప్రాంగణమునలోని కెవరు ♦ రాకుండంగన్. 31

క. తను ధారణాగతంబగు
మనుజత్వము నిత్యమైన ♦ మహనీయత్వం
బును డీకొని యీ తెఱఁగున
ననిశము రాపిడిని బెట్టు ♦ నా గౌరాంగున్. 32

మ. ధరయార్ద్రంబగునట్లు పొక్కుతఱిఁ జై ♦ తన్యున్నతంబేమి దు
ర్భరదుఃఖంబును బొందె దీవనుచు నె ♦ వ్వం డైనఁ బృచ్ఛింపఁగ
ట్టా! రమావల్లభుఁడిట్లు నన్ను విడనా ♦ డన్బుద్ధిఁ జీవింప నా
తరమా యింకని కుమ్మరించుమరలన్ ♦ ధారాగతిన్ బాష్పముల్.

శా. అంతస్స్వాంతగ నట్టహాసమును జే ♦ యన్ జెంతవారల్ నిమీ!
చింతల్వ్యోమె నెయంచుఁ బల్కునిదె నా ♦ జీవేశు శ్రీకృష్ణు నా
స్వాంతంబందున హేమశృంఖలముల ♦ న్బంధించితినట్టి నా
పొంతన్నాక యిఁకేడనుండునని న ♦ వ్వున్దాఁ బ్రమోదంబునన్. 34

ఆ. ఒడలు చెమటవట్టు ♦ నొక్కప్పుడొక మాటు
తప్తలోహమట్లు ♦ తనువు గ్రాఁగుఁ
గొలుములూఁదినట్లు ♦ వెలువడు శ్వాసంబు
లొక్కసారి, యాఁగు ♦ నొక్కసారి. 35

ఆ. మేను భారమౌచు ♦ నేనుంగు కాయంబు
వలెనె లేవనెత్త ♦ వలనుపడక
తోఁచు నొక్కమాటు ♦ తోడనే యూఁదినఁ
గదలు బెండుముక్క ♦ కరణిఁ దోఁచు. 36

ఉ. పుట్టువుచేత నిర్మలముఁ ♦ బూతమునయ్యుఁ బ్రపూర్ణతత్త్వమై
నట్టిపరాత్పరుండు విడి ♦ యన్దగు ధామముగా నొనర్పఁ జే
పట్టి వ్రజాంగనావిభుఁడు ♦ బాధలనెన్నియొ యిట్లు తోల్తఁదాఁ
బెట్టివిదగ్ధకాంచనము ♦ వీఁకవిశుద్ధముఁ జేసెఁ గాయముల్. 37

ఉ. భాగవతంబునన్వఱలు ♦ భక్తుల నానిమి యెంచిపల్కఁగా
సాగ్రుధువుండు భీష్ముఁడు ని ♦ శాచరబాలుఁడు రాధయున్మహా
భాగులు నారదప్రముఖ ♦ భక్తవరేణ్యులు తానెయంచు, స
ర్వాగమవేద్యతత్త్వమెద ♦ యఁదువసించి వెలుంగుచుండఁగన్. 38

శా. శక్త్యాదుల్మునిసత్తముల్దలఁపఁగా ♦ శక్యంబుగానట్టి యా
చక్రాంకుండెదనిండి ప్రాకృతమను ♦ వ్యత్వంబుపోకార్పనే
నక్రూరుండనటంచు నాతఁడనువా ♦ క్యంబుల్మహాభక్తి ని
ర్వక్రప్రక్రియఁబల్కుఁ దానునిమియ ♦ న్భావంబులేకింతయున్. 39

గీ. తన్మయత్వంబు పైకొని ♦ తన్నుఁగ్రమ్మ
ముద్దుఁగృష్ణుఁడు తానె య ♦ న్బుద్ధిఁ జేసి
యతఁడు శైశవమందున ♦ నాడినట్టి
మాటలను బాలకృష్ణుని ♦ మాడ్కిఁబలుకు. 40

క. నవ్వినవ్వుచు నేడ్చిన
నెవ్వగచే నేడ్చుచిట్లు ♦ నిమిమిత్రులతం
డెవ్వరుసనుండఁ గేవల
మవ్వరుసనె యుందురతని ♦ కాదర్శములై. 41

గీ. రేల నానందసుధయిట్లు ♦ గ్రోలివారు
ప్రాగ్దిశను బ్రొద్దువొడువ నీ ♦ బ్రహ్మరాతు
నుండపుడెవచ్చి సుఖమంత ♦ సురుఁగఁ జేసె
నంచు దూఱుదురాదిత్యు ♦ నాగ్రహమున. 42

ఉ. తంబుజమర్దళంబుఁ గర ♦ తాళములు న్మిళితంబుసేసి యు
ల్లాంబుల నాస్వనంబులను ♦ లగ్నముసేసి సుహృద్యమైన రా
గంబుల విష్ణుకీర్తనము ♦ కంఠము లెత్తుచుఁ జేసిచేసి నృ
త్యంబులు సల్పుచుందురసు ♦ రారిపదార్పితహృత్సరోజులై. 43

సీ. ఉద్బాహుఁడై నిమి ♦ యున్నేత్రపద్మఁడై
యుచ్ఛ్రిష్ఠుఁడై నాట్య ♦ మొనరఁ జేయు
చో నొద్దనుండెడు ♦ సుహృదులలో నొకం
డతిభక్తివిస్మృతి ♦ నవనిఁగూలు
నొక్కఁడుభూమిపై ♦ యూరక దొర్లును
హాసంబుఁగావించు ♦ నందొకండు
వెంటనేయొక్కఁడు ♦ వెక్కి యేడ్చు ; నొకండొ
కనిఁబట్టి బిట్టుతాఁ ♦ గౌఁగిలించు

ఆ. నొక్కతూరి యంద ♦ ఱొక్కగొంతుకతోడఁ
బైకిహస్తయుగముఁ ♦ బట్టిసాఁచి
హరి ! హరి ! హరి ! హరి ! య ♦ టంచు ఘోషింతురు
మహియునింగిగలసి ♦ మాఱుమ్రోయ. 44

క. పరిపక్వమధురఫలములు
వరవిత్తారామగేహ ♦ వాహనవితతుల్
సరిరావు త్వత్పదాంబుజ
సురుచిరభక్తికిఁ ద్రిలోక ♦ సుందర ! రామా ! 45

శ్రీరస్తు.

శ్రీరామచంద్రపరబ్రహ్మణేనమః

శ్రీ గౌరాంగచరిత్రము.

దశమాశ్వాసము.

ఉ. అంబుధులద్రిలుర్వరువు ♦ లప్పరభూచర జంతువుల్ఖగో
ళంబులుఁ గుక్షిఁ దాల్చి శత ♦ లక్షదివాకరకాంతి విశ్వరూ
పంబును నీదుభక్తజన ♦ పాళికిఁ జూపితివందురట్లు నే
నంబుదగాత్ర! చూడఁగల ♦ నా? కలనైన భవత్స్వరూపముఁ. 1

చ. వలసినవస్తువట్లు వెఱ ♦ వారికి భక్తియొసంగ మోదసం
కలనలఁ దేర్చుటన్వ్వని శు ♦ కప్రితతుల్ఫలవృక్షరాజి క్రే
వలకును బోవునట్లు నిమి ♦ పజ్జకు నేగుదు రెందఱో మహా
త్ములు పలుచోట్లనుండి పరి ♦ తోష ఫలప్రదభక్తిభిక్షుకై. 2

ఆ. గయకుఁ బోయి తెచ్చి ♦ కావలసినవారి
కెల్లరకును భక్తి ♦ యిడుదువందు
రించుకంతనాకు ♦ నిచ్చెద వేతండ్రి?
యంచు శచియు నిమిని ♦ నడిగినంత 3

గీ. అమ్మ! శ్రీకృష్ణమూర్తి, ద ♦ యాబ్ధి శుద్ధ
చిత్తులను సాధనములుగఁ ♦ జేసికొనుచు

భక్తజనులకు మేలుచో ♦ ప్పలుచు; నీవుఁ
బడయుదువుభక్తి తొందర ♦ పడకుమనియె. 4

చ. తహతహచెంది భక్తికి గ ♦ దాధరుఁ డాతనిమిత్రుఁడున్నదా
సహచరుఁడయ్యు వేఁడుటకు ♦ సందియమందుచుమాని యిర్వురున్
గృహమున నేకశయ్య శయ ♦ నించెడురాత్రి మహాత్మ! నీయను
గ్రహ మింకరాకపోయెనని ♦ కాళ్లపయింబడియేడ్చె దీనతన్. 5

గీ. ఏడ్చుమిత్రుని గౌఁగిట ♦ నెత్తినిమి, యి
దేమియేడ్చెదవనియన ♦ నెందఱినో త
రింపఁజేయుచు దాసుఁ ద ♦ రింపఁజేయ
వైతివికదా! యనుచుఁబల్కె ♦ నాతఁడలఁగి. 6

క. అనఁ జిఱునవ్వులునవ్వుచు
నెనయుదు రేపీవు గంగ ♦ కేగుము స్నానం
బును జేయుతఱిని భక్తిం
గనఁదగు నానందమనుచు ♦ గౌరాంగుఁడనెన్. 7

క. వేళాకోళపుమాటల
లీలను గనఁబడినవట్లు ♦ లెక్కింపక శ్ర
ద్ధాళువయి గదాధరుఁ డ
వ్వేళకు నదిలోనఁగ్రుంక ♦ వెడలెందమితోన్. 8

శా. స్నానంబాడి గదాధరుండు పరితు ♦ ష్టస్వాంతుఁడై కృష్ణభ
క్త్యానందామృత మాత్మవెల్లిగొని మ ♦ ద్యంబట్లు చొక్కింపఁగాఁ
దానట్లాడుచు వక్రిమాగతి నిమిన్ ♦ దర్శింపనేతెంచి మో
దానుద్బుద్ధవచస్థితిన్నిలిచె బా ♦ ష్పాక్రాంత నేత్రద్వయిన్. 9

క. నిలిచి తనమెడకు బట్టన్
గలయంజుట్టుకొని మోద ♦ కంపితగాత్రో

జ్వాలుఁడై నిమిగురు శ్రీపద
సలిలజములకెంతో భక్తి ♦ సాఁగిలఁబడియెన్. 10

క. చిఱునవ్వునవ్వుచు గదా
ధర ! నీకిష్టార్థసిద్ధి ♦ దయచేసెనె శ్రీ
వరుఁడనఁ గృతజ్ఞతను గనఁ
బఱిచెను గన్నీళ్లఁదడిపి ♦ పదములనిమికిన్. 11

సీ. నిమి బాల్యమందున ♦ నివసించి చెంతను
దనబిడ్డరీతి న ♦ తనినిజూచు
చూడలిపైధూళిని ♦ దుడుచుచుఁ జెక్కులఁ
గన్నులబాష్పము ♦ ల్గాఱనొత్తు
చిల్లువాకిలివీడి ♦ యిహసౌఖ్యములురోసి
సన్న్యాసియైపోయి ♦ సంచరించు
శుక్లాంబరుఁడు భక్తి ♦ సుఖమును నిజయోగ
యాత్రాదులనొకింత ♦ యైనఁబొంద

ఆ. లేక, కర్మములను ♦ లేదుసౌఖ్యంబని
యెంచియడిగినట్టి ♦ యెల్లరకును
భక్తిసుఖమునిచ్చు ♦ వాఁడఁట నిమియని
యొక్కనాఁడు వాని ♦ యొద్దకేగి. 12

క. పేరాసం గడుశ్రమపడి
ద్వారావతి మధుపురియును ♦ దక్కిన నానా
దూరస్థమహాక్షేత్రము
లారసివచ్చియును బడయ ♦ నైతినిభక్తిన్. 13

క. దేవాలయంబులెన్నియొ
దేవా ! దర్శించివచ్చి ♦ తిని వేసరి, నా

కీవా ? కృష్ణశ్రీపద
సేవామృతమందు నొక్క ♦ చిన్నకణంబుఁ. 14

గీ. అని యహంభావమునను శు ♦ క్లాంబరుండు
పలుకుపలుకులువిని నిమి ♦ షానిగర్వ
మును నడఁపనెంచి ద్వారావ ♦ తిని మధుపురి
యందు నక్కలుఁగుక్కలు ♦ న్నట్టువినమె ? 15

వ. అని ప్రత్యుత్తరంబిచ్చిన విని శుక్లాంబరుండు గతాభిమానుండై నేలవ్రాలి పశ్చాత్తాపసంజనిత బాష్పప్లుతలోచనుండై యిట్లనియె. 16

శా. క్షంతవ్యుండ, మహానుభావ ! దురహం♦కారుండ, లేశంబు నా
స్వాంతంబందలి గర్వమున్నడఁపఁగా ♦ శక్తుండఁగానైతి; గో
రంతేని న్హరిభక్తిఁ గైకొనఁగనే ♦ నర్హుండ నెట్లాదునీ
చెంతన్జేరితి నీకుఁదోఁచుపగిది ♦ న్జేపట్టిరక్షింపుమా. 17

మ. చ్యుతగర్వుండయి యట్లువేఁడికొను నా ♦ శుక్లాంబరుంజూచి దుః
ఖితులౌ నన్యులతాపభారమునకున్ ♦ ఖేదించు గౌరాంగుఁడా
నతబాధాపనయక్రియాత్మువరే ♦ ణ్యుంబౌ కరాబ్జంబువాం
ఛితసంసిద్ధిని వేగఁబొందుమని సాఁ ♦ చెన్సత్కృపాపాంగుఁడై. 18

ఉ. అంతట రోమకూపముల ♦ నబ్రపుఁగంతులుదోఁప దేహమం
దంతట ముండ్లయట్లు పుల ♦ కాంకురము ల్పొడసూప వీణపై
తంతులరీతి నంగములు ♦ తల్లడమందఁగ బాష్పపూరితా
క్ష్యాతరముల్స్రవింప నతఁ ♦ డందె నమానుషమోదమున్మదిన్.

ఆ. అంది దివ్యమైన ♦ యానంద మంతఃక
రణవిశుద్ధి మైమ ♦ అవునుబొరసి
మొసలికక్కసాల ♦ యుబ్బుఁదలూఁగ శు
క్లాంబరుండు చిందు ♦ లాడఁదొడఁగె. 20

క. ఈరీతిగఁ దన్నడిగిన
వారలకెల్లరకు భక్తి ♦ పరమానందం
బారఁగనిమి యిచ్చునమా
చారం బూరూరికడరి ♦ చయ్యనఁ బ్రాకెన్. 21

గీ. ఇలను బ్రార్థనభక్తి సు ♦ ఖేచ్ఛఁ దెల్పు
భక్తిసుఖవాంఛతత్ప్రాప్తి ♦ భంగకరము
లంతరంగంబునను లేవ ♦ టంచుఁ జూపుఁ
బ్రార్థనస్థితి యీరీతిఁ ♦ బరిఢవిల్లు. 22

గీ. ముక్తిసాధనములలోన ♦ భక్తిమార్గ
మంతసులభంబును నమోఘ ♦ మైనత్రోవ
యొండులే; దింక భక్తుల ♦ నోమువారి
కింకరుండయి మెలఁగుచుఁ ♦ గృష్ణమూర్తి. 23

క. చాలవు సద్వర్తనస
చ్ఛీలంబులుఁ బాపరహిత ♦ చిత్తము శ్రీకృ
ష్ణాలోకన సామ్రాజ్య
వ్యాలోలురకబ్బకున్న ♦ భక్తియుఁ గూడన్. 24

క. శ్రీకృష్ణనిరంతర భ
క్త్యాకీర్ణమనస్సరోజుఁ ♦ డౌ గారాంగుం
డేకడకుఁ గృష్ణుఁ జనుమన
నాకడకుం బోయి యొనఁగు ♦ నాతఁడు భక్తిన్. 25

గీ. ఇట్టిమహిమంబు వీక్షించి ♦ యెంతవింత
దేవునకుఁ బంపువెట్టునీ ♦ దివ్యపురుషుఁ
డతఁడు పంపినదూతయో ♦ యితఁడతండొ
యంచు నిమిచెల్మికాండ్రులో ♦ నెంచిరొండు. 26

చ. వెనుకను గృష్ణుఁడై ధరణి ♦ విష్ణువుపుట్టి సమస్తదుష్టనా
శనమును శిష్టరక్షణము ♦ సల్పెను, గల్క్యవతారమూని యో
ధునిగతి ఖడ్గపాణియయి ♦ తోఁచుటదక్క మఱొండులేదు, గా
వున నిమి విష్ణునంశమునఁ ♦ బుట్టుటయెట్టగునందురంతలోన్. 27

మ. అవతారంబునుబూనెనేని హరినీ ♦ లాంగంబు దామంబుఁ గృ
ధ్రవిహంగాశ్వము శంఖమున్గదయుర ♦ స్థంబైన శ్రీవత్సమున్
రవిచంద్రాత్మకనేత్రయుగ్మమును జ ♦ క్రంబిట్టి శ్రీదివ్యవై
ష్ణవచిహ్నంబులుదాల్చుఁగాదె యవిలే ♦ శంబైన లేవిక్కడన్. 28

క. ధరణికి శ్రీవిష్ణుఁడు తా
నరుదెంచునటంచుఁజెప్పె ♦ నద్వైతుఁడుము
న్నరుదెంచిన సముచితగతి
నరుదెంచెనుగాని యిట్టు ♦ లా! హరిరాకల్ ! 29

గీ. ఆజగన్నాథమిశ్రున ♦ కాత్మజుండు;
వేదపాఠుఁడు విద్యావి ♦ వాదశూరుఁ
డాఁకటనుఁదప్పి మనయట్టి ♦ యాతఁడేక
దా! నిమిని నెట్టులనఁదగు ♦ దైవమంచు? 30

క. ఐన నిమిభక్తిసుఖ మెవఁ
డేనియుఁ గాంక్షించి వేఁడ ♦ నిమ్మనికృష్ణున్
బూని నియమించు దైవము
తానేకానియెడ నద్భు ♦ తంబిఁకఁగలదే? 31

వ. అని జనులిట్లు పరిపరివిధంబుల నిమి యథార్థస్వరూపంబుంగూర్చి
డోలాయమాన మానసులై వితర్కించుచుండ. 32

క. ఇదిగో శ్రీకృష్ణుం డ
ల్లదిగో శ్రీకృష్ణుఁడిచటి ♦ కరుదెంచెనటం

చెదఁ బొంగుచు నిమియూప
ద్మదళాక్షుఁడువచ్చినటులె ♦ తత్తఱచెందున్. 33

ఉ. కన్నులు నోర్వములోగముఁ ♦ గాంచినవారికిఁ జాలిఁగొల్పుఁ బై
కొన్న ప్రశస్తభక్తి కనుఁ ♦ గొన్నజనంబుల మోహపుచ్చుఁదాఁ
గన్నవిధంబుగాఁ బరులు ♦ గాంచకపోయినఁ గృష్ణుఁడెక్కడో
సన్నిధినున్నయట్లె తన ♦ సన్నిధివారికిఁ గాననయ్యెదున్. 34

క. నిమియు న్నిమిమిత్రావళి
క్రిమముగ సామాన్యజనుల ♦ కరణింగాకా
స్యములుం గనులును మదిరా
ప్రమదములై కానిపింప ♦ వర్తింతురిపురిన్. 35

క. శ్రీవాసగృహాంతరకృత
సేవాప్రార్థనలు వృద్ధి ♦ చెందుచునుండన్
రావంబు మిన్నుముట్టఁగఁ
గావింతురువారు కృష్ణ ♦ కథనము కేలన్. 36

క. తలుపుబిగియించి హరినా
మల సద్గానంబుచేయు ♦ మాన్యులఁజేరం
దలఁచి జనులెంతయుఱచిన
దెలిసియొ తెలియమినోతలుపుఁ ♦ దీయరువారల్. 37

మ. పెఱవారిన్జొరనీకపోవుటయు ని ♦ ర్విణ్ణత్వముంబూని తా
మొరులంగూడమియు న్నిగూఢకృతభ ♦ క్త్యుత్కృష్టసంకీర్తనల్
కెరలంజేయఁగ నీర్ష్యఁగొందఱధము ♦ ల్క్రోశింతురీయయ్యలం
దఱు శ్రీప్రాసరతిన్బ్రసర్తురిటు న ♦ క్తంబందటంచున్బురిన్. 38

ఆ. భక్తికీర్తనంబు ♦ బహిరంగముగఁజేయ
వచ్చుఁగాని యిల్లు ♦ సొచ్చి రాత్రి

దొంగపనులుసేయ ♦ దొరకునే కైవల్య
మందు గిట్టనట్టి ♦ వాండ్రుచేరి. 39

సీ. ఈయుపవాదంబు ♦ లేమియు లక్ష్యంబు
సేయక యానంద ♦ సింధుమగ్ను
లైయున్న నిమిమొద ♦ లైనవారలఁజూచి
యీర్ష్యలోనెక్కుడై ♦ యేఁచుకతన
వంగదేశంబును ♦ బాలించు ముసలిమా
న్హూస్సేనుషా యను ♦ నొండుచండ
శాసనుండీదుష్ట ♦ సంఘంబుచేష్టల
నడఁపంగఁబడవల ♦ యందుఁబెట్టి

ఆ. క్రూరభటులఁబంపె ♦ వారు నేఁడోరేపొ
వచ్చి నిమిని సఖులఁ ♦ బట్టిచెఱను
వైతురనుచు నురక ♦ వదరంగఁజొచ్చిరి
కొందఱేచిపురిని ♦ గొంకులేక. 40

వ. ఇట్లుండ. 41

సీ. వైశాఖముననొక్క ♦ పగటిప్రొద్దునఁ జండ
కిరణుండు నిప్పులు ♦ గురియుచుండ
సుస్నాతుఁడై వచ్చి ♦ శుద్ధవస్త్రంబులు
దాల్చి శ్రీవాసుఁడు ♦ తలుపుమూసి
పూజాగృహస్థవి ♦ రాజితపీఠంబు
పైపట్టుదిండ్లపై ♦ వఱలుచున్న
కృష్ణవిగ్రహమున ♦ కెదురుగానిలఁబడి
కేల్మోడ్చి కూర్చుండి ♦ కేవలంబు

గీ. దైవపాదారవింద చిం ♦ తనముకొలఁకు

నేత్రము ల్మూసికొనునట్టి ♦ నిమిషముననె
తలుపుదీయుము ! తీయుమ ♦ ధ్వనియు గ్రుద్దు
వినఁబడఁగ నెవ్వరని యాతఁ ♦ డనియెఁ గనలి. 42

క. ఏవానిఁజూడ నీవీ
సేవాగృహమందుఁజొచ్చి ♦ చిత్తముస్థిరమున్
గావింపఁ గనులుమూసితొ
యీవాఁడేవచ్చెఁ దీయు ♦ మా ! తలుపు వెసన్. 43

క. అను వెడమాటలు వినఁబడఁ
గినుకమెయిన్లేచి తలుపు ♦ గెంటి తెఱచినన్
గనఁబడె నెదురుగ శ్రీవా
సునకున్ గౌరాంగుఁ డుదయ ♦ సూర్యునిపగిదిన్. 44

క. మతిచెదరఁ దోఁచి సేవ
చ్చితిఁగద శ్రీవాస ! యనుచు ♦ శ్రీకృష్ణాధి
ష్ఠిత కాంచన మృదుతల్పాం
చిత పీఠాసీనుఁడయ్యెఁ ♦ జెచ్చెర నిమిదాన్. 45

క. శతకోటి సభోమణులను
శతకోటిద్యుతివిశాల ♦ శంపాలతలన్
క్షితికిదిగి గదినిజొచ్చిన
గతి శ్రీవాసునకుఁదోఁచెఁ ♦ గన్నుల యెదుటన్. 46

క. హరిదర్శనంబుకొఱకై
చిరకాలము పలవరించు ♦ శ్రీవాసునకున్
హరిసాక్షాత్కారము దు
ర్భరమై చిత్తభ్రమాంక ♦ రంబయ్యెఁగదా ! 47

గీ. ఇందుచేతనె భక్తుల ♦ యెదుటనొక్క

సారెగాఁ గానిపింపక ♦ సచ్చిదాత్మ
యించుకించుక రుచిఁజూపి ♦ యిచ్చుఁదుదకుఁ
బూర్ణదర్శన మారూఢ ♦ పూరుషులకు. 48

శా. శ్రీవాసుం డొకకొంత సేపిటులు ని ♦ శ్చేష్టత్వముం దాల్చి స్వప్ర
త్యావిర్భావ మొకింతగాఁగ మరల ♦ న్హా! నేనునిద్రించి స్వ
ప్నావస్థాభ్రమఁ జిక్కియుంటినొ? సము ♦ ద్యజ్జాగ్రదున్ముద్రనే
త్రావస్థన్ దిలకింపఁగల్గితినొ యి ♦ ట్లంచు న్వితర్కించెఁదాన్. 49

మ. కలగాదిద్ది; యివేమినాకనులు మే ♦ ల్కన్నట్లు సాక్షుల్గదా!
కలదే యిట్టివిచిత్రదర్శనము ని ♦ క్కంబాచు నెట్లొంతు? శ్యా
మలగాత్రుండెదురై కనంబడినను ♦ భాగ్యోన్నతుం జేసెనే?
కలఁడే దేవుఁడటంచు నొక్కరుఁడు సా ♦ కారుండు వీక్షింపఁగన్.

వ. అని యిట్లు సందేహసందోహాందోళితంబై. 51

క. నడవు చుక్కాని వ్రోయిన
పడవతుపానునను వార్ధి ♦ పై యెటులుండున్
జెడి శ్రీవాసునిమనమటు
చిడిముడి పడుచుండెబాధఁ ♦ జెందుచుమిగులన్. 52

మ. జలజాక్షుండు ప్రసన్నుఁడై నరసమ ♦ క్షుంబాదుఁ గాన్పింప భ
క్తులడెందంబులు సంశయావృతములై ♦ తొట్రిల్లుటేమేలు; ప్ర
జ్వలితార్కద్యుతి నీలకాచపరిర ♦ క్షాదత్తనేత్రంబులే
తిలకింపన్దగుఁగాని పట్టికనులా ♦ ర్తింజెందవే? చూచినన్. 53

క. బెండడిలేని దృఢక్షో
ణిం దిరముగఁగంబమెట్లు ♦ నెలకొనునట్లే
సందేహాకర్కశాశయ
మందునఁ బాదుకొననిచ్చు ♦ హరిభక్తిగడున్. 54

క. సంతోషమద్యమత్త
స్వాంతుండయి సోలిపడెడు ♦ సమయమునందున్
వింతగ నిమి శ్రీవాసుని
శాంతాలోకనముచేతఁ ♦ జయ్యనఁ దేర్చెన్. 55

ఆ. తేఱుకొనినవెంట ♦ దివ్యమంగళవిగ్ర
హుండు గనులఁబడియె ♦ నుర్వి నన్నుఁ
బోలువాఁడెవండు ♦ పుణ్యార్జనంబున
జన్మమిపుడు నాకు ♦ సఫలమయ్యె. 56

గీ. అనుచు శ్రీవాసుఁడుప్పొంగి ♦ యంతలోన
నైహికాపేక్షచిత్తంబు ♦ నందుఁబొడమ
నే వరము వేఁడిపొందుదు ♦ నేను దుష్టి
నంచు లోలోనఁ జాలఁ జిం ♦ తించుచుండె. 57

గీ. ఏదికోరెదననుకొన్న ♦ నెదియొకీడు
గానిపించుచునుండె న ♦ ద్దానఁ దనకుఁ
దుష్టిఁబొందక దేనిచేఁ ♦ దుదకెఱింగెఁ
గ్రామ్యసుఖములు దుఃఖసం ♦ కరములనుచు. 58

గీ. శ్రీమహావిష్ణువెదురైన ♦ సిగ్గులేక
తుచ్ఛలౌకికసుఖముల ♦ త్రోవఁబడితి
నిట్టిపాపులు పుడమినెం ♦ దేనిఁగలరె?
యంచు శ్రీవాసుఁడెదను దుః ♦ ఖించుచుండె. 59

గీ. అంతలోపల దుఃఖోప ♦ శాంతిఁజెంది
యుచితసత్కారములఁ జేయ ♦ నుద్యమింపఁ
గాళ్లుచేతులు నాలుక ♦ గదలవయ్యె
నింకఁబాపము! శ్రీవాసుఁ ♦ డేమిసేయు? 60

క. అంతస్సంతోషస్థితి
యంతయుఁదెలిసికొని నిమిద ♦ యామయుఁడీవో
క్కింతజలంబును నాక
ర్పింతే స్నాతుండనౌదు ♦ శ్రీవాసయనెన్. 61

గీ. స్వామియానతి మరల శ్రీ ♦ వాసుశక్తి
మంతునిగఁజేయ నతఁడు సం ♦ భ్రమముతోడ
నిల్లువెలువడి నీళ్లనీ ♦ ళ్లెచటననుచుఁ
గేకలనుబెట్టుచుండ్రావా ♦ కిటనునిల్చి. 62

ఉ. ఆతనిసోదరుల్గృహము ♦ నందలి కాంతలుఁ బైకివచ్చి యిం
తాతురమేలకోయనుచు ♦ నాతనిపల్కులఁ జూడ్కులెంచి యీ
చేఁతలుగావు పిచ్చివి వి ♦ చిత్రమెదో పొడసూపెఁబోలుసం
చీతొర యేమిచెప్పుమని ♦ పృచ్ఛను జేసిరి వానిసందఱున్. 63

గీ. చేయుతోడనె శ్రీవాసుఁ ♦ డోయిమీరు
తెండు వేగమ గంగాన ♦ దీజలంబు
లరుగుదెంచె గృహంబున ♦ కల్లశేష
శాయి ; యాతఁడు స్నానంబు ♦ సేయుననియె. 64

గీ. అనినవెంటనె భక్తులా ♦ నందఱున్ని
భాండములుపుచ్చుకొని గంగ ♦ పావనోద
కంబు చయ్యనఁదెచ్చి గృ ♦ హంబులోన
నిడిరి సంభ్రమమభిలాష ♦ యొదఁదలిర్ప. 65

క. గౌరాంగుఁ జూడవచ్చిన
వారలు పూజాగృహంబు ♦ బైటనిలఁబడన్
గోరుదురొకరుఁడు లోపలఁ
జేరుటకించుకయు సాహ ♦ సింపఁడదేమో ! 66

క. అర్చాగారముచుట్టు స
మర్చినకటములు సరంధ్ర ♦ మధ్యములగుటన్
గూర్చున్నదివ్యపూరుషు
వర్చఃపుంజంబుపసలు ♦ పర్వెన్దెసలన్, 67

సీ. కాంచనపాంచాలి ♦ కనునిరసించెడు
పచ్చనిదివ్యరూ ♦ పంబుతోడ
వేసఁగిమధ్యాహ్న ♦ వేళసూర్యద్యుతి
ధిక్కరించెడుతను ♦ దీప్తితోడఁ
బీఁటపైనెలకొని ♦ ప్రియభక్తులందఱు
జాహ్నవీజలముల ♦ జలకమార్చ
వెలిఁగెడిగౌరాంగు ♦ వీక్షింపనోఁచని
మనుజజన్మంబు జ ♦ న్మంబుగాదు

ఆ. నీటనడుమనున్న ♦ నిమిమనోహరశరీ
రంబుపొల్చె లేఁత ♦ రంగుగాజు
కప్పులోనఁబెట్టి ♦ కట్టినసూఱుక్రొ
క్కారుమెఱపుమిసల ♦ సారమట్లు. 68

ఉ. స్నానముచేయభూస్థలికి ♦ జాఱిస్రవించుజలంబు పేరపసు
క్తానిచయప్రవాహము వి ♦ ధంబునఁ దళ్కులుదిద్దు; బట్టతోఁ
మేనిజలంబునొత్త నది ♦ మించెను మించును మించుకాంతితోఁ
బైనఁగడానిపూఁతగల ♦ వస్త్రముగీతి నదేమిచిత్రము! 69

క. స్నాతుండై యుపధానో
పేతార్చాపీఠినెక్క ♦ వెండియు నాతం
డేతెంచిగదికి; భక్త
వ్రాతము సేతులనుమోడ్చి ♦ బయిటనిల్చెన్. 70

వ. అంత. 71

సీ. పచ్చికమేయుట ♦ వదలి యఱ్ఱులువీను
లెత్తి మున్గోవులా ♦ లించినట్టి
పొదుగుపీడఁగఁ జేసి ♦ మొదవులమఱపించి
క్రేపులఁ గ్రేళ్లుఱి ♦ కించినట్టి
మొండిమొరళ్లచేఁ ♦ బొలుపారు చిగురాకుఁ
గెంపుటంగిని దోడి ♦ గించినట్టి
మసలుకొల్పుచు గొల్ల ♦ విరిబోండ్ల గృహకృత్య
విముఖలఁ జేసి ర ♦ ప్పించినట్టి

ఆ. భాగవతమునందు ♦ వర్ణింపఁబడినట్టి
యమృతమంజుమధుర ♦ మైనయట్టి
వేణునాదమొండు ♦ వినఁబడె గదినుండి
వచ్చి యచటిభక్త ♦ వారమునకు. 72

శా. వేణుప్రోద్గతనిస్వనంబు వినున ♦ వ్వేళన్జగంబంతఁ ద
ద్వేణుక్వాణమయంబుగాఁగనఁబడెఁ ♦ న్దీపించెఁ జిత్తంబు, క
ల్యాణంబయ్యెను శ్రోత్రసంతతికిఁ, బు ♦ ల్కల్వట్టె దేహంబుపైఁ,
ప్రాణంబుల్గనెఁ బారవశ్యము, నపా ♦ రంబయ్యె మోదాశ్రువుల్.

క. గౌరాంగుఁడంత శయనా
గారమునకుఁ జనెదననఁగఁ ♦ గడువడిదిండ్లన్
జారువితానము మెత్తయుఁ
జేరిచె లోపలికిఁ గూర్మి ♦ శ్రీవాసుండున్. 74

గీ. పాలనురుఁగునుబోలు దు ♦ ప్పటము మృదుల
శయ్యమీఁదనుబఱచి పు ♦ ష్పములుచల్లి
యొండసారకుండఁ దెఱలు వే ♦ యించెఁ దలుపు

లుండుచోట్ల గవాక్షము ♦ లుండుచోట్ల. 75

క. గదినుండి గదికిఁబోయెడు
నదనున గౌరాంగుదేహ ♦ మంతయు విద్యు
చ్ఛదమై నిర్మాంసంబై
ప్రిదిలినస్థూలతనుగాని ♦ పించె జనులకున్. 76

గీ. గద్దెఁగూర్చున్న గగనసం ♦ కాశమూర్తి
దీప్తికిని ఘర్మసూర్యప్ర ♦ దీప్తికున్న
తారతమ్యము సౌమ్యశ్రీ ♦ తలమొకండు
భీకరోష్ణంబొకండును ♦ వేఱులేదు. 77

గీ. మెడను జేతుల సిగచుట్టు ♦ నిడెనుబూవు
దండలెంతయు భక్తిఁ గ ♦ దాధరుండు
కప్పురంబును బుక్కాడి ♦ గలిపి మంచి
యగరుసేర్చిన చందనం ♦ బలఁదెనొకఁడు. 78

క. చామరము వేసె నరహరి
చామీకరవిగ్రహునకు; ♦ సర్వాధారుం
డౌ మాన్యుఁడిట్లు వఱలెను
బ్రేమంబునఁ దనదుభక్త ♦ బృందము నెదుటన్. 79

ఉ. అందముఁ, జిత్ప్రకాశము, మ ♦ హాబలసంపద, భూతిఁదాల్చి వెం
పొందెడు వేల్పు కట్టెదుట ♦ నున్నయతండని ప్రార్థనంబు సే
యందలపోసి భక్తులు మ ♦ హాత్ములు, నాలుకలాడకుంట చే
దందడిబాష్పవృష్టి కనుఁ ♦ దమ్ములనుండి వెడల్చిరచ్చటన్. 80

ఆ. స్వామికొంతసేపు ♦ సననిచ్చి యీరీతిఁ
బల్కెనిట్లు భక్త ♦ వరులమోదుట
శ్రోత్రపేయమైన ♦ సురుచిరవీణార

వంబుమించునట్టి ♦ స్వరముతోడ. 81

చ. ప్రీతినరహృత్సరోజమున ♦ వాసముచేసెడు వ్యక్తి నేనెయం
చతులిత బుద్ధిశాలియగు ♦ నాతఁడెఱుంగకపోఁడు; గాఢభూ
పతికడలంగఁబోకుఁ డది ♦ వట్టిభయంబని మీకుఁజెప్పవ
చ్చితి, నిజరూపదర్శనము ♦ సేయఁగనిచ్చితి మిమ్ము భక్తులార. 82

క. ఈపరినేఁ జనుదెంచుట
పాపుల శిక్షింపఁగాదు ♦ పాపపురుషులన్
గాపథమునుండి మఱలిచి
చూపించుచు భక్తిఁదెత్తు ♦ సుపథంబులకున్. 83

క. భక్తజనంబులు మోక్షా
సక్తిం జలుపంగవలయు ♦ సర్వవిధుల్నే
భక్తుండనౌచు సలుపుదు
ముక్తికిఁబడుపాట్లు పడుచు ♦ బోధ మొనర్తున్. 84

క. ఆచరణమున సమంజస
వాచాజృంభణముచేతఁ ♦ బ్రజనేఁ బేర్మిన్
గాచి ప్రపూతాత్మానం
దోచితులుగఁజేసి నన్ను ♦ నొందఁగఁజూతున్. 85

గీ. చండుఁడొకవేళ ముసలిమా ♦ నుండు మిమ్ము
బాధవెట్టఁగఁజూచిన ♦ వానికేమి
శిక్షసేయక కరుణార్ద్ర ♦ సిక్తహృదయుఁ
గానొనర్చెద మీరలే ♦ కాంతురద్ది. 86

క. శిక్షార్థముగాదు ప్రజా
రక్షార్థముపూనినాఁడ ♦ ప్రస్తుతరూపం
బక్షీణదయావీక్షల

శిశులనగుపనులఁ జక్కఁ ♦ జేసెదఁగనుఁడీ. 87

వ. ఈతెఱంగున జగన్మోహనాకారుండు తానీయవతారంబున నతినిపుణుండగు వెజ్జవలె జన్మపరంపరాసమార్జితంబు లగుపాపరోగంబుల ననాయాసకరంబు లగుసాధనంబుల రూపుమాపుదునని పునఃపునరుక్తవాక్యంబుల నొక్కిచెప్పి, యచ్చట శ్రీవాసుబందుగు నాల్గేండ్ల ప్రాయపుఁగూన నట్టాడుచుండ నక్కన్నియను 'నారాయణీ! యిటొకసారి రమ్మ'ని సైగఁజేసి, వచ్చినంత నామెపైకరంబిడి "అమ్మా! శ్రీకృష్ణభక్తి యెట్లుండునో యొక్కసారి మాకుఁ జూపింపు" మన నాబాలిక, 88

క. ఓనాకృష్ణా! కృష్ణా!
యోనాకృష్ణా! యటంచు ♦ నోడలెఱుఁగక భ
క్త్యానందరసాంభోనిధి
లోనన్మగ్నయయి బాష్ప ♦ లోచనయయ్యెన్. 89

గీ. అంతఁ జిఱునవ్వునవ్వి గౌ ♦ రాంగుఁడోయి!
భక్తవరులార! మిమురాజు ♦ బాధపెట్టఁ
దలఁచెనే నిట్టులే నేను ♦ సలుపువాఁడ
వానివలన మీకిసుమంత ♦ భయమువలదు. 90

క. అనుమాటలు శ్రీవాసుఁడు
విని స్వామీ! యిట్లుమీరు ♦ వెలసినపిదపన్
గనుటెట్లు రాజభయమిఁక?
ననెఁ దొట్రిలునాల్కతోడ ♦ నతిభక్తిమెయిన్. 91

ఆ. కొలఁదికాలముననె ♦ తిలకింతు నిమియెట్టి
బాలుఁడోయటంచుఁ ♦ బలికినట్టి
యమలచరితుఁడైన ♦ యద్వైతుపూర్వవా

క్ప్రీశతియపుడు తనదు ♦ స్మృతికిరాఁగ. 92

క. హరిఁబోరి గదాధరుఁడు శ్రీ
హరి యవతారంబటంచు ♦ నతని యొడలిపై
సురభిళ చందనమలఁదుచుఁ
బరిచర్యలు సేయుచుండెఁ ♦ బరమప్రీతిన్. 93

సీ. యాత్మత్రయంబుఁ గృ ♦ ష్ణాలోకనాసక్తి
ద్వారస్థమైతన ♦ ప్రక్క నిలువ
మాలిని శ్రీవాసు ♦ మానినియటనున్న
కడగొట్టుమఱఁది శ్రీ ♦ కాంతుఁబిలిచి
యేమిన్యాయంబయ్య ♦ మేము స్త్రీలమటంచు
సుందరాంగునిమాకుఁ ♦ జూపకుంట
యనిన నాదీకోక్తు ♦ లాలించి యందఱ
రానిండటన్న శ్రీ ♦ జాని, వారు
గీ. మేలిముసుఁగుల నించుక ♦ మీఁది కెత్తి
సిగ్గుఁగౌతూహలము భీతి ♦ చేరి యేఁచ
దరికినేగి భక్త్యావేశ ♦ గరిమమునను
సాఁగిలంబడిరాతని ♦ చరణములకు. 94

క. చరణజలజాతములఁ ద
చ్ఛిరములు స్పృశియింప నిమివి ♦ శేషదయాంతః
కరణుఁడయి "నాపదంబులె
యిరవగునని శంబు మీఁదు ♦ హృదయములక" నెన్. 95

చ. నలువురి కాంతులచ్చటనె ♦ నమ్రతనుండిరిగాని యేల మా
చెలువలుముట్టిరన్యనని ♦ చెందరు రోషమునీర్ష్య; ముందటన్
వెలసినవాఁడు లోకపిత ♦ విష్ణుఁడుగాని నరుండుగాఁడటం

చలరుమహానుభావు లెటు ♦ లందుదు రట్టినికృష్టభావముల్ ? 96

వ. ఇట్లుండ. 97

గీ. ‘అరుగుచున్నాఁడ వత్తునే ♦ మఱల ముందు
యుక్తకాలంబునం’ దని ♦ యొక్కకేక
వేసి నిమిమూర్ఛఁజెంది యు ♦ ర్విపయివ్రాలె
విగతజీవునివలె జను ♦ ల్బెగడువడఁగ. 98

క. శ్రీవాసాదులు వెంటనె
సేవలు పెక్కులొనరించి ♦ స్మృతియాతనికిఁ
రావింపఁ, దెఱచికన్గవ,
యీవైపావైపుఁబఱపె ♦ దృష్టిచయంబుల్. 99

క. ఈయిల్లు నీదిగాదా ?
యోయీశ్రీవాస! పండి ♦ తోత్తమ ! యానా
నీయిల్లె నేనెఱుంగుదు
నీయిరవునకేను వచ్చు ♦ టేలొకొ చెపుమా ? 100

క. అనినిమి యించుకయాలో
చనమున్బొనరించి నేను ♦ స్వప్నగ్రస్తుం
డనయితినేమో! యత్తఱి
ననఁగూడనిమాటలేమి ♦ యనలేదుగదా ? 101

ఆ. ఓయిమిత్రులార ! యున్మత్తుగతి నేను
గూఁతల నుచితములఁ ♦ గూసి కృష్ణుఁ
డమరవంద్యునెడల ♦ నపరాధములఁ గ్రొవ్వి
చేసినాఁడనేమొ ♦ చెప్పరాదె. 102

వ. అనునిమి ప్రశ్నంబులకును దీనాలాపంబులకు నటనున్నవారలు ‘మీ
రు మూర్ఛితులైతిరిగాని మఱొండులేద’ని ప్రత్యుత్తరం బొసంగిరి.

గీ. ఏగుచున్నాఁడ మఱల నే ♦ నేగుదెంతు
నని నిమిషవచించెఁ దల్లితో ♦ వెనుకనొక్క
తడవనుపనీతుఁడైన య ♦ త్తఱి, నదేవ్రి
కారమున నిప్డు రెండవ ♦ సారిపల్కె. 104

ఉ. ఇంతులు మీకునాపదము ♦ లే శరణంబులటంచు మున్న దా
నెంతయునొక్కి చెప్పిన ప ♦ రేశుఁడు, కృష్ణ! కృపాసముద్ర! నా
వంతలఁదీర్చి యైహికకు ♦ వాంఛలదోరిచి త్వత్పదాబ్జముల్
చింతనసేయునట్లు దయ ♦ సేయుమటంచిపుడుమ్మలించెదున్. 105

కం. పరమేశుఁడు పైతెఱఁగున
మురారిమొదలైన భక్త ♦ పూరుషులగృహాం
తరములవెలయుచు వారలఁ
బరమానందమిడి గళిత ♦ పాపులఁజేసెన్. 106

చ. నిమితనబాల్యమందుఁ బురి ♦ నేలకుఁగోలకుఁదెచ్చె నాటలన్
విమల కళాపరిపూర్ణుఁడయి ♦ వేఁవెను బండితపాళిమధ్యకా
లమునను, బిమ్మటన్ విషయ ♦ లంపటతన్బడకుండఁ గృష్ణభ
క్త్యమృతరసానుభూతి ప్రజ ♦ కందఱికిట్టిదటంచుఁ జూపెఁదాన్.

ఆ. పూర్ణభక్తిచేతఁ ♦ బొందెదునురుఫలం
బఖిలవేదవేద్యుఁ ♦ డగుటయనుచుఁ
గూడఁజూపె భక్త ♦ కూటంబునకు, నిమి
బ్రిహ్మమేలకాఁడు ♦ ప్రాజ్ఞదృష్టి? 108

కం. లీలాగృహీతసూక్ష్మ
స్థూలశరీరుండవౌచుఁ ♦ దొలిబాములకే
వేళన్నిన్దలఁచిన ధ
న్యాళికి సాక్షాత్కరింతు ♦ వయ్యా! రామా! 109

శ్రీరస్తు.

శ్రీరామచంద్రపరబ్రహ్మణేనమః

శ్రీగౌరాంగచరిత్రము.

ఏకాదశాశ్వాసము.

మ. తరుణప్రాయపు బుద్ధిమంతుఁడు కళ ♦ త్రప్రాప్తికై దోర్లభ
ద్ధురసంసారమహాప్రవాహతరణో ♦ ద్యోగంబునన్నెక్కుడా
తెరువుల్ద్రొక్కి యలబ్ధకాముఁడయి భీ ♦ తిన్జెంది నీపాదము
ల్దారకన్దానుగృతార్థుఁడౌనఁట దయా ♦ ళూ! రామచంద్రప్రభూ!

ఆ. వీరభూమియందు ♦ వెలసెడు నేకచ
క్రాఖ్యజనపదంబు ♦ నందుఁబుట్టి
వర్ధమానుఁడౌచుఁ ♦ బండ్రెండుసంవత్స
రములబాలుఁడు, నితి, ♦ గ్రాలుచుండె. 2

వ. అంత. 3

క. ఆతనితలిదండ్రులకడ
కాతత వైరాగ్యవిభవుఁ ♦ డౌ నొకశ్రమణుం
డాతిథ్యముఁ గైకొనఁగా
నేతెంచి కుమారుఁ దసకు ♦ నిమ్మని వేఁడెన్. 4

క. నిమియన్న విశ్వరూపుం
డమలుఁడె యీవచ్చినట్టి ♦ యతియం; డ్రిది గ్రం
థములన్గనఁబడమిని స
త్యమనుట కాధారమంద ♦ అాఁడెదునుడువే. 5

వ. తండ్రి యీవిపరీతప్రార్థనంబువిని యెట్లుసెప్ప నేమిసేయం బాలుపో
క చూచిచూచి. 6

శా. బాలుండెందుల కీవిరాగికని న ♦ వ్వాంజొచ్చి, సన్న్యాసులన్
మేలంబాడినఁబాతకంబని కడుం ♦ భీతిల్లి, యీపావనిన్
జోలెంబుజ్జనుదాల్చు జోగియెటువెం ♦ చున్దైవమా! యంచును
ద్వేలంబా వెతఁజెంది, తుట్టతుదక ♦ ర్పించె న్సుతున్యోగికిన్. 7

క. శ్రుత్యుదిత బ్రహ్మవిషయ
సత్యంబునుగఱచి యాత్త ♦ సన్న్యాసుండై
నిత్యానందుండయ్యెను
నిత్యాఖ్యయు నద్దికుదియ ♦ నిలిచెనతనికిన్. 8

గీ. విశ్వరూపుని తేజ మీ ♦ పిల్లవాని
మేనిలోఁదూఱెనందురు; ♦ మిత్రులుభయు
లేకమై కొంతకాల మ ♦ నేకతీర్థ
యాత్రలనుజల్పి రమితప్ర ♦ యాసమునను. 9

సీ. వింశతివర్షము ♦ ల్పెక్కుక్షేత్రంబులు
సేవించి, పుణ్యతీ ♦ ర్థావగాహ
నములుగావించి, కృ ♦ ష్ణక్రీడలనుబావ
నంబైన బృందావ ♦ నమునకరిగి,
పరిసరకాంతార ♦ వాసివై, నితి, గోప
బాలావలోకన ♦ లాలసుఁడయి,

యచ్చోట నిచ్చోట ♦ నచ్యుతాన్వేషణం
బును సల్పుచుండి, తాఁ ♦ గనియెమున్న

ఆ. గయను నియతితోడ ♦ గౌరాంగునకుఁ గృష్ణ
మంత్ర మొసఁగినట్టి ♦ మహితభక్తు
సతతకృష్ణనామ ♦ సంకీర్తనాసక్తు
నీశ్వరపురిసంజ్ఞ ♦ నెసఁగుయతిని. 10

క. నిమితోఁ బరేంగితాభి
జ్ఞతనీశ్వరపురివచించె ♦ "సాధూ! యెవనిఁ
వెతకుచునున్నాఁడవు? శ్రీ
పతినా? యట్లైనసాయ ♦ పడెదను నీకుఁ. 11

ఉ. ఈపురిలేఁడుకృష్ణుఁడిపు ♦ డీవెటుకాంచఁగఁగల్గు? దానవ
ద్వీపమునన్నిమిప్రథితిఁ ♦ దేజరిలున్నచిముద్దుబిడ్డఁడై
గోపసుతుండు; వానిఁగనఁ ♦ గోరికపుట్టినలెమ్ము పొమ్ము నీ
పాపము వాపుకొమ్మతని ♦ పాదములన్దరిసించి మిత్రమా!". 12

క. అనుపురిపల్కులు, నిమి, దా
వినిచెచ్చెరనిమివసించు ♦ వీటికిఁ జనియెఁ
జనివిడిసెనందనార్యుం
డనువిప్రునియింటనిమిగృ ♦ హమునకుఁజనకే. 13

వ. శ్రీనందనాచార్యుండును నిత్యానందుండు పరమభక్తాగ్రగణ్యుండని యెఱింగి యాషాఢంబునవచ్చిన యతనికత్యాదృతి వివిధపరిచర్యలు సేయుచు నాతిథ్యంబు నెఱపుచుండె. 14

గీ. నగరమునకింక నిమిమూఁడు ♦ నాల్గుదినము
లకును రానుండ, నేతెంచు ♦ నొకమహాత్ముఁ
డంచునిమిచెప్పెనాత్మభ ♦ క్తాళియెదుట;

వచ్చినంతనె యాతండు ♦ వచ్చెననియె. 15

గీ. పాండుబలరామునవతార ♦ మునుగనంగ
ననిపదంపడియావేశ ♦ మెనసినిమి, ని
జాక్షులురుధిరమున్గ్రక్క ♦ నాసనంబు
తెండు లేలెండు నాదగఁ ♦ దీర్చికొండు. 16

గీ. అనియెనామాటలకు వెఱఁ ♦ గందిభక్తు
లేమిసేయుటకునుదోఁచ ♦ కోమహాత్మ!
కృష్ణభక్త్యాసవముఁగ్రోల ♦ నెవఁడు తేఁగ
లండు? మీకడనేయద్ది ♦ యుండుననిరి. 17

ఆ. అంతస్మృతికివచ్చి ♦ యాతఁడో ప్రియులార!
వేగపురికిఁబోయి ♦ వెదకితెండు
వానిఁజూచుపాంథ ♦ వర్ధిల్లుచున్నది
యేచునిల్వఁజాల ♦ నింకననియె. 18

వ. అంత మురారి శ్రీవాసముకుంద నారాయణులను నల్వురు నాల్గు దెసలకుం జని నవద్వీపంబుగాలించి యెచ్చట నామహాపురుషుం గానలేక వేసారి యపరాహ్ణసమయంబునకు విన్నఁబోయిన మొగంబులతో నిమియొద్దకేతెంచిన నతండు మందస్మితవదనుండై " మన మందఱము వెదకంబోదమురం " డని. 19

క. స్నేహితులతోడనందను
గేహంబునకేగికాంచెఁ ♦ గించిదసితస
ద్దేహుఁ, బ్రాంశు, సమీచీ
నోహు, న్మత్తేహు, దారి ♦ తోత్కటమోహున్. 20

క. ముప్పదిప్రాంతపువయసున
నొప్పెడునితియోగి నీగ ♦ జోజ్జ్వలనేతున్

జెప్పకయ తెలిసికొని వా
రప్పుడు చాఁగిల్లిరతని ♦ యడుగులకెలమిన్. 21

క. మ్రొక్కినవారలులేవఁగ
గ్రక్కుననిమినితికి నెదురు ♦ గానిలఁబడి తా
నొక్కనుడువైననాడక
చొక్కించెఁదదేకదృష్టిఁ ♦ జూచుచునతనిన్. 22

శా. చూడంజూడనితత్త్వముక్కుచెడి వి ♦ ష్ణుత్వంబుదేహంబునం
దాడంజొచ్చె, స్వతంత్రితా స్మృతులు వ ♦ మ్మైపొయె, గారాఁగుమై
నీడంబోలెవిలోకలోకవశత ♦ న్వెన్నాడిపర్వెత్తెమా
టాడన్నేరకసంయమీంద్రుఁడమలా ♦ హ్లాదప్రకర్షాత్ముఁడై. 23

క. లేఁగలుగోవులవెంబడి
నేగెడుక్రియనున్నయంద ♦ తేగిరి శ్రీవా
సాగారమునకు ; నిమియా
యోగికినిజదర్శనంబు ♦ నొసఁగెవెసనటన్. 24

క. ఇరువది సంవత్సరములు
మురమర్దనుదర్శనంబు ♦ పొంటున్నానా
పురములు దిరిగిననితి, శ్రీ
వరుఁజూడంగల్గెఁదనదు ♦ భాగ్యోన్నతిచేన్. 25

క. జలదశ్యాముఁడుమురళీ
చలదంగుళిభాసమాన ♦ శస్తకరుండున్
జలజాతాక్షుఁడు కృష్ణుఁడు
కలలోసైతంబునితికిఁ ♦ గానఁగనయ్యెన్. 26

సీ. మతములుపాడైన ♦ మహినిబుట్టునుదేవ
దేవుండువానిని ♦ దిన్నఁబఱుప

దుష్టశిక్షార్థమై ♦ తోఁచెలోకంబున
రాముఁడుద్ధృతధను ♦ ర్బాణుఁడౌచు
ప్రేమావతారమై ♦ పిల్లఁగ్రోవినిబూని
శ్రీకృష్ణమూర్తియై ♦ క్షితినివెలసె
భక్తి స్వాచరణపూ ♦ ర్వముగబోధింపఁగా
మానితదండక ♦ మండలువులఁ

గీ. వెలఁగిగౌరాంగుఁ, డాజుబా ♦ హులనుదోఁచె
నితికి; నిజకేలవింటిన ♦ స్త్రితతిఁబూని,
రెండుచేతులమురళిధ ♦ రించి, రెంట
యోగదండంబుఁబాత్రము ♦ నొగివహించి. 27

గీ. చూచిషడ్బాహురూపంబుఁ ♦ జొక్కిపడియె
నితియతీంద్రుఁడు; నిమియంత ♦ నతనిఁజేతఁ
బాఁకి "లేలెమ్ము; నీవాంఛి ♦ తములుదీరెఁ
బడసితివి తీసికొనిపొమ్ము ♦ భక్తిపరిజకు. 28

గీ. భక్తిప్రేమంబు జనులకుఁ ♦ బంచిపెట్టు
మెవ్వఁడైననువలదన్న ♦ నెరియకుండ
నొసఁగుబతిమాలిబతిమాలి, ♦ యుర్వికృష్ణ
భక్తిమయముగఁజేయుమా ♦ సక్తి" ననియె. 29

గీ. దేనిఁగామించినితిచేతఁ ♦ బూనినాఁడొ
కట్టియునుబుట్ట, నదిహస్త ♦ గతముగాఁగ
వానితోనింకఁ దనకేమి ♦ పనియటంచు
వెంటరెంటినిఁ బెల్లున ♦ విఱిచివైచె. 30

క. ఏమాశ్చర్యసీరిగుణములు
శ్రీమద్భాగవతమందుఁ ♦ జెప్పఁబడియెనో

యామాడ్కి భక్తిగుణముల
తోమెలఁగనితియమినిత్య ♦ తుష్టిస్థగతిన్. 31

క. నిమియున్నితియున్గొనకొని
సమస్తకిల్బిషహరణము ♦ సల్పిజనులను
త్తములుగఁ జేసిరిమున్శ్రీ
రమణుఁడు బలరాముఁడవని ♦ రక్షించినటుల్. 32

మ. మఱునాఁ డాతనిఁ గూడఁగొంచు నిజస ♦ ద్మంబుఁ బ్రవేశించి య
మ్మకా! నీపుత్త్రుని విశ్వరూపుజనస ♦ మ్మాన్యున్సమీయాగ్రజో
దరునిన్దెచ్చితిఁ జూడుమన్ననిమి, య ♦ త్యంతప్రమోదాత్మయై
యరితిన్బర్వులువాఱివచ్చెశచి, పు ♦ త్త్రాలోకనాసక్తయై. 33

ఆ. వచ్చినిలిచినిఁ జూచి ♦ వానిపైఁ దనపెద్ద
కొమరునాకృతియును ♦ గొమరుఁ దేజ
ముండుటరసివంశ ♦ మండన! సౌభాగ్య
రాశి! విశ్వరూప! ♦ రమ్మటంచు. 34

చ. తనయునిదగ్గఱన్బిలిచి ♦ తండ్రి! నినుంగని చాలకాలము
య్యెనుగద! యంచుగద్గదిక ♦ నన్నియొప్రేమమీఱఁబల్కులాడి నీ
పుమదసచేతితోనిమిరి ♦ పొంగెడుసత్స్వాంతక శిరంబుమూ
ర్కొని శచి వెల్వరించెఁ గనుఁ ♦ గోనలనుండి ప్రమోదబాష్పముల్.

వ. కొంతసేపటికిఁ గన్నీరాఁచికొని శచినిమినింజూచి నిలితో నిట్లనియె.

ఉ. అమ్మకు నీవిపద్దశ న ♦ మాగతమైనది యాదిసేని నీ
తమ్ముని జూచి దిక్కెఱు వి ♦ ధాయకులెవ్వరు లేమిచేయఁగ
చ్ఛమ్ముగనుండెవాఁడని వి ♦ చారమునొందుచునుంటి; నిప్పుడా
యుమ్మలికంబుఁబ్రాయె, సుభ ♦ యుగ్మమునుంచిరి గోడునేడ్పుచున్. 37

క. అనిపల్కి నిమికిరంబును

దనపెద్దకుమారుహస్త ♦ తలమున నిడి నీ
యనుజుం బాయకు మెన్నఁడుఁ
దనయా! యని చెప్పి పుచ్చెఁ ♦ దల్లి యిరువుర౯. 38

క. నీపాదంబులసేవను
బ్రాపించిన పుణ్యపురుష ♦ వర్యుండిఁక దు
ష్ప్రాపంచికసౌఖ్యంబుల
కైపడునే పాట్లుభక్త ♦ కల్పక! రామా! 39

శ్రీరస్తు.

శ్రీరామచంద్రపరబ్రహ్మణేనమః

శ్రీగౌరాంగచరిత్రము.

ద్వాదశాశ్వాసము.

ఉ. వావిరిఁబైనయజ్ఞతను ♦ వైషయికప్రియదేచ్ఛలఁబ్రవృ
త్త్యావహాకావ్యపాఠముల ♦ సంగమనోబలసంపదల్ యశః
శ్రీవిగతత్త్వభీతినరు ♦ చిత్తముసంశయపంకిలంబుగాఁ
గా, విమలంబుసేయుదది ♦ గాంచిదయారసదృష్టి రాఘవా ! 1

శా. శ్రీవాసానుజుఁ గృష్ణభక్తసమలు ♦ శ్రీరామనామాంకితుల్,
దేవుండౌనిమిషగ్గజున్బిలిచి శాం ♦ తిప్రీకటాభిఖ్యఁబో
ల్పావీ జేస్తౌ ఊనేగిచొచ్చి గురుఁడా ♦ సద్వైతుఁదజ్ఞాయసీ
తావామాత్మునిదోఁచి తెమ్మిటకు భ ♦ క్తశ్రేష్ఠులాయిర్వురల్. 2

మ. ఉపవాసంబుల సత్ప్రిపాతముల భ ♦ క్త్యాదిప్రిక్తవాక్యంబులన్
వపురానందవివర్జనంబుల లస ♦ ద్వ్యాపారశీలంబులన్
నివుఁఖుంట్రైననుఁ పెచ్చోఁదానిలకు ; వా ♦ నిన్వానియిల్లాలిసీ
విపుడేతోడ్కొనిరమ్ము నాకడకునో ♦ యీ ! రామ ! పాసించిరే.

వ. అనిన మహాప్రసాదంబని యాజ్ఞఁగైకొని శ్రీరాముండు శాంతిపురం
బునకుం గదలిచనియె. 4

గీ. బుడుతటక్కులకును మోస • పోయితినని
సిగ్గుపడి శాంతిపురికిని • శీఘ్రవేళఁ
జల్లచల్లఁగ జాఱిన • శాస్త్రవేత్త
యిపుడు నిమిమాటపాటించి • యెట్లువినును ? 5

సీ. సకలవేదపురాణ • శాస్త్రసారజ్ఞుండు
చుఱుకైనబుద్ధిచే • మెఱయుప్రోడ
యకలంకచారిత్రుఁ • డమలాంతరంగుండు
నిస్తులభక్తిచే • నెగడుశిష్టుఁ
డవతారపురుషుఁడం • చందఱెన్నెడువాఁడు
గురువులకెల్లర • గురుగురుండు
పెక్కురుముండులు • విపులవిద్యావంతు
లవనిపాలురు శిష్యు • లైనమేటి

గీ. యెట్టివాగ్మిల నిట్టివా • కట్టుగట్టు
వాక్సమర్థతగలగట్టి • పండితుండు
వందనీయుఁడు జనులక • ద్వైతుఁడెట్టు
లరసిగౌరాంగుపనుపును • సరకుసేయు ? 6

శా. శ్రీరాముండిదియేమియొంచకలల • శ్రీకాంతుసందేశమె
వ్వారైనన్నిరసావహింపవలె న • న్భావంబుతోనిట్టిము
న్వారాశిన్గపిచాళలించినగతి • న్భక్త్యంతరానందమే
పారన్శాంతిపురంబుసొచ్చికనెలో • కాతీతునద్వైతునిన్. 7

మ. కనియాచార్యునిసన్నిధిన్నిలఁబడె • న్గౌరాంగదేవుండు పం
పినవార్తన్బ్రచురింపఁజాలక దితా • వీక్షించి సర్వాంగకం
పనముంబూచి యిదంతమోదకృతవా • గ్బంధంబటంచెంచి రా
మునితోనిట్లనె వృద్ధదేశికుఁడు మో • మున్గ్రిమ్ములేనవ్వులన్. 8

సీ. రామ! నే నెఱుఁగుదు ♦ రా! మున్నిమీనిమి
చేసెడు మోసంపుఁ ♦ జేష్టలెల్ల
నన్ను మీదేవుని ♦ సన్నిధికిం దీసి
కొనిపోవవచ్చితే? ♦ కుట్రవాఁడ
నిమిమాయలం బడ ♦ నే బాలుఁడను గాను
నాసత్తు నీకుఁ గ ♦ న్పడదు గాని
నే నెట్టివాఁడనో ♦ నీయన్న శ్రీవాసుఁ
డెఱుఁగును గొంతనీ ♦ వేగి యడుగు
గీ. మొన్న మొన్నటిదాఁక మీ ♦ పురమునందు
దిసమొలను వీథులం బడి ♦ తిరుగు నీవు
దేవుఁడై పోయె నేఁ డిప్పు? ♦ డీవిచిత్ర
మెక్కడ నేనిఁ గనివిని ♦ యుంటివొక్కొ? 9
క. కలికాలంబున దైవం
బిల నెన్నండైనఁ బుట్టు ♦ నే? మానవుఁడై
కలుగునని యేపురాణము
వలికెనో వినియెద నొకింత ♦ వాకొను రామా! 10
వ. అని యద్వైతుండాడు నిష్ఠురహాస్యోక్తు లానందాబ్ధిలో మునింగియు
న్న శ్రీరాము నాటమిం జేసి యాతండా ముదుసలి పండితుపంకఁ జూచి
యిట్లనియె. 11
క. నీకఠినవాక్యములతో
నాకుం బని లేదు రావు ♦ నాకే చదువుల్
లోకారాధ్యుఁడు పంపెను
నీకొకసందేశ మద్ది ♦ నియతిన్ వినుమా! 12
గీ. భక్తిచేతను బ్రేమచే ♦ భగవదైక్య

మున్నడసి సర్వదుఃఖవి ♦ ముక్తుఁడెట్లు
పురుషుఁడౌ దానినరులకు ♦ బోధసేయ
రమ్మని యొనర్చితఁటనీవు ♦ ప్రార్థనముఁలు. 13

గీ. వానినాలించి భువికిఁ దా ♦ వచ్చెనఁట కృ
పాళువౌ దేవదేవుండు ♦ వానిఁజూడ
నున్నవారలనున్నట్లు ♦ నిన్నునీదు
నతివఁగాని తెమ్మటంచు నా ♦ కాజ్ఞయొసఁగె. 14

వ. అని చెప్పిన. 15

మ. తొలుతన్రామునికడ్డురాఁదలఁచెనం ♦ తోమచ్చరీఁడౌచుఁగా
ని, లసద్వాక్యసుధాప్రవాహగరిమ ♦ స్థిరత్వమాత్సర్యముల్
తొలఁగంబాఱఁగఁ, బండితుండు పరతం ♦ త్రుండై విచిత్రంబుగా
వెలిచెన్గన్నులనుండి యశ్రుతతిదు ♦ ర్విజ్ఞేయమోదంబునన్. 16

గీ. వెనుకనేర్చినయెల్లప్ర ♦ వృత్తిశాస్త్ర
ములవలనఁగల్గుసందేహ ♦ ములనుముఱికి
తాఁకినమనంబు బాష్పధౌ ♦ తంబుగాఁగఁ
బండితుండిట్లుతత్తఱ ♦ పడుచుఁబల్కె. 17

సీ. వచ్చెనే శ్రీజాని ♦ వచ్చెనే నాతండ్రి
చివరకు నామొఱ్ఱ ♦ చెవినిబడెనె !
యాలింపఁడా ! సత్కృ ♦ పాళుండుగదవాఁడు
శాస్త్రగాథలకేమి ? ♦ శాస్త్రములను
వేదంబులనుదాఁటి ♦ వెలయుసర్వజ్ఞుండు
చిత్రమానేనుదీ ♦ సికొనివచ్చి
తిననితాననెనఁట ; ♦ ననుఁబెద్దసేయుట
కంతియేకాని నే ♦ నణువు; భూరి

ఆ. బలునిధరకునెట్లు ♦ పట్టితేఁగల్గుదు?
భారమంతనాదు ♦ పయినిబెట్టె
బుద్ధిపుట్టెతానె ♦ పుడమికిదయచేసెఁ
గానివేఱులేదు; ♦ కాదె? రామ! 18

క. అనివెఱ్ఱినవ్వునవ్వుచుఁ
దనభార్యంబిలిచి యోసి! ♦ త్వరగానిపుడే
మనమిద్దఱమునవద్వీ
పనగరమునకేగవలయుఁ ♦ బయనముగమ్మా! 19

గీ. అరితి శ్రీకాంతుఁడవనికి ♦ నరుగుదెంచి
మనలనిద్దఱవేవేగ ♦ తనయెదుటకు
వచ్చికాన్పింపుఁడని యాజ్ఞ ♦ యిచ్చెఁగాన
నాతి! నాతోడవేప్రయా ♦ ణంబుగమ్ము, 20

క. అనిచెప్పి పిచ్చివట్టిన
మనుజునిగతి గర్వకలిత ♦ మానసమడరన్
వనజాక్షుధరకుఁ దెచ్చితి
ననియఱచుచుఁగొట్టసాగె ♦ హస్తయుగంబున్. 21

క. కలమెక్కి వృద్ధదంపతు
లెలమిని శ్రీరాముతోడ ♦ నేగుచునుండన్
గలిగెఁజెలుచనద్వైతున
కలపూర్వపుసందియముల ♦ యలజడిమఱలన్. 22

క. నిమిదైవత్వాదైవ
త్వములఁబరీక్షింతమనెడు ♦ తలఁపునవద్వీ
పమునంగాల్వెట్టిననిమి
షమునవెబలపడెనుమాన ♦ సమునసతనికిన్. 23

వ. అంత నతండు రామునితో నిట్లనియె. 24

చ. మనసునఁబుట్టినట్టియును ♦ మానముచేనొకమాట సెప్పెదన్
వినుమునుమున్న నీవుసని ♦ నేనరు దేరఁగ సమ్మతింపలే
దనినిమితోడఁబల్కినబ ♦ యల్పఁడునెల్లనిజంబు ; దానిన
మ్మిన మనుజుండె ; లేనియెడ ♦ మిశ్రసుతుండలచక్రపాణియే. 25

క. ఈయుపకారము మాత్రము
సేయుము రామ ! యననతఁడు ♦ చిఱునవ్వొలయన్
శ్రీయుతుఁడు విష్ణుఁడేనిమి
యోయద్వైతాయటంచు ♦ నుత్తరమిచ్చెన్. 26

గీ. అంతనద్వైతుఁడో రామ ! ♦ యతనిపాద
మించుకేనియు మనమునఁ ♦ గొంచకుండ
నాశిరముపైనిబెట్టన ♦ న్నద్ధుఁడైన
బాలుఁడీశ్వరుఁడనియెంచు ♦ వాఁడననియె. 27

గీ. రాముఁడింటికిఁబోకపూ ♦ ర్వంబునందె
వడిగనద్వైతురమ్మని ♦ వార్త తిరుగ
వచ్చె ; నదిడిందుపడెడు వి ♦ శ్వాసవహ్నిఁ
గ్రిమ్మికగ్రిమ్మఁజఁగ్రమముగా ♦ రగులుకొల్పె. 28

క. ఆలుం దానును శ్రీవా
సాలయమునకేగుదెంచు ♦ నవసరమున నాం
దోళితహృది, సంభ్రమక
ల్లోలంబైకొట్టుకొనియె ♦ లోనొక్కమెయిన్. 29

వ. ఇట్లుచనిచని. 30

గీ. వడఁకుదేహంబుతోడ శ్రీ ♦ వాసునింటి
పంచపాళికివచ్చియా ♦ పైనినిమి వ

సించఁగదిలోని కేగళం ♦ కించిభార్య
యూఁతగా నిల్చి ఱెప్పల ♦ నొయ్యవిప్పి. 31

సీ. శ్రీవాసుఁగదినిశ ♦ చీపుత్త్రినకుమాఱు
కాంచెనద్వైతుఁడు ♦ కాంతిఁజిమ్ము
తలుపులుఁ గోడలుఁ ♦ దక్కఁ గృహోపక
రణములు సదుపచా ♦ రములు సేయు
కాంతికాయసు సేవ ♦ కప్రకరంబులుఁ
బదములొత్తెడు మహా ♦ భక్తచయము
భూరిశోభాయుక్త ♦ భూనభోమధ్యంబు
శ్రద్ధఁ బూజించు ని ♦ ర్జరగణంబు

గీ. వారినడుమను గరఁగిన ♦ స్వర్ణమును, ద
టిల్లతాప్రకరంబును, ♦ బల్లవాస్త్రి
దశశతమనోజ్ఞత, సహస్ర ♦ శశివికాస
మును, హసించెడు నొకముద్దు ♦ మోము వాని. 32

గీ. పండితుఁడ కతని భార్యకుఁ ♦ బరమపురుషు
దివ్యరూపంబుఁ గనినంత ♦ దృష్టులందుఁ
గ్రమ్మె మిఱుమిట్లు; కరములు ♦ గదలవయ్యె
వశము గావయ్యె నాలుక ♦ ల్పలుకుటకును. 33

ఉ. ఆతతధీబలంబునఁ బ్ర ♦ యాసమునన్గురుసేవఁ దొల్లియ
ద్వైతుఁడు నేర్చినట్టి పర ♦ తత్త్వము శేవను దాఁటి వర్ణనా
తీతమహాద్భుతాకృతిని ♦ దృక్కులకిన్గనిపించి సంశయ
వ్రాతము సంహరించెనిమి ♦ పంకజనాభుఁడటన్న వింత యే? 34

ఉ. పండితుఁ డెట్లు దైవమును ♦ భావన చేయుచు పాస్తి సల్పునా
నిండుచిదాత్మకెక్కుడయి ♦ నిల్చిక నంబడినట్టి విప్రబా

లుండదియేమిచేసెనో వి ♦ లోకనమాత్రపుటర్చదక్కయిం
కొండొనరింపఁజాలఁడతఁ ♦ డుత్తమభూసురుఁడయ్యు నచ్చటన్. 35

శా. ఆనందించెను జూచికాని యది వా ♦ క్యప్రౌఢిఁ జెప్పంగ లేఁ
డానప్రముండయి పూజసేయుటకునూ ♦ హాల్పెట్టెఁ బుట్టంగనే
సూనాదుల్గొని సేవసేయుసురల ♦ జ్జూడంగఁ బెన్నిగ్గునన్
దానాథన్యులప్రమోలనెంత నెడుచిం ♦ తస్వాంతకుందీసెడున్. 36

ఉ. చేతులనిండవందనము ♦ సేయఁగలేకయు నోటినిండనా
నేతకుస్తోత్రముల్సలుప ♦ నేరకయున్మదిపాఱుఁడాత్మసం
భూతభయప్రచాలితవ ♦ పుఃపరిపీడితుఁడౌచు నిర్భరఘుం
ఝూంతతఘూతభీతవివ ♦ శంపుటనంటిదళంబు కైవడిన్. 37

చ. పిలిచినవచ్చినాఁడుకద ♦ విప్రుఁడటంచుదయాబ్ధిదీనవ
త్సలుఁడవలోకనంబునకు ♦ శక్యముగాని నిజస్వరూపమున్-
గొలఁదిగదర్శనీయముగఁ ♦ గుంచఁగనెంచిమనోజ్ఞలక్షణం
బులుగలముద్దుబాలుఁడయి ♦ పొల్చెనువృద్ధునికన్నదోయికిన్. 38

క. కనఁబడి భక్తాగ్రేసరు
లను తాపసకుంజరులను ♦ లక్ష్మీదేవిన్-
మనసుఁగరంచినస్మేరా
ననమున నద్వైతుఁబిలిచి ♦ నలినాక్షుఁడనెన్. 39

గీ. ప్రజలదుఃఖంబులరసియో ♦ ర్వంగలేక
వారిముక్తికినై తపః ♦ ప్రార్థనములు
సల్పినాఁడవు ఘోరంపు ♦ సరణినీవు
సల్పిలాగితిభక్తిభూ ♦ స్థలికినన్ను. 40

క. కావున నద్వైతాచా
ర్యా! వచ్చితి మెచ్చినీన ♦ దర్పాతపముల్

నీవు వెదచల్లుమింక భువిఁ
భావనభక్తియును బ్రేమ ♦ వలసినపగిదిన్. 41

వ. లోచనదుర్భరంబై భీకరంబగు దివ్యతేజస్స్వరూపంబుమార్చి విలోక
నశక్యమనోహరమానవాకారంబుఁదాల్చి నిమియాడిన వాత్సల్య
సూచకంబులగు మంజులవాక్యంబుల కించుక ధైర్యంబుఁదెచ్చికొని
యద్వైతాచార్యుండు భక్తివినమితగాత్రుండై నిలఁబడి యల్లన
నిట్లనియె. 42

సీ. దేవునాకర్షించి ♦ తెచ్చితినని చెప్ప
నవనిపైనను నమ్ము ♦ నెవఁడు తండ్రి
యధమాధముఁడను నే ♦ నర్హుఁడనే ? తేరఁ
గుక్షిస్థలోకుని ♦ బత్తిగమను
నిర్హేతుకోద్భూత ♦ నిఖిలభూతదయాతి
రేకంబుననునీవె ♦ పృథ్వికేగు
దెంచిమమ్ములనుర ♦ క్షించితివయ్య ! నీ
తనయులెల్లరు ; వారి ♦ మనుచువారు

గీ. గలరెనీకంటెనితరులో ♦ జలదగాత్ర
యన్యసాధ్యంబుగానిలో ♦ కావనంబు
పొందెనీయవతారంబుఁ ♦ బూనిమాకు
నేత్రపర్వంబొనర్చితి ♦ నీరజాక్ష. 43

క. పేర్చిననాపాపముని
న్నర్చించిమహానుభావ ! ♦ హరియించెదనం
చర్చింపఁగనద్వైతుఁడు
గూర్చుండెన్నిమిపదముల ♦ కుఱఁగటనంతన్. 44

క. గంగోదకమునఁబాదము
లంగడిగిసుగంధిపుష్ప ♦ లలితాగరులు

ప్రాంగిసమర్పించుచుఁ బూ
జం గౌరాంగునకుఁ జేసె ♦ శాస్త్రోక్తముగన్. 45

క. ఆరసి నిశ్చలభక్తిని
గౌరాంగుం "డోయి! భక్త ♦ కంఠీరవమా?
కోరుకొను మెద్దియేనియుఁ
జేరిమి నిత్తు నొకవరము ♦ వెంటనె" యనఁగన్. 46

ఉ. కోరఁగ లేదు యౌవనముఁ ♦ గోరఁగ లేద మరాధిపత్యమున్
గోరఁగ లేదు సంతతిని ♦ గోరఁగ లేదు ధనంబు యోగ్యుఁడౌ
పాఱుఁడు, తత్సుఖప్రతతి ♦ ప్రత్యహదుఃఖకరంబటంచు; సం
సారమహార్ణవోత్తరణ ♦ సక్తమనస్కుఁడ వెట్లు కోరెదన్? 47

గీ. ప్రభుతకును మాఱు దాసత; ♦ స్వసుఖమునకు
మాఱు పరసుఖకరణంబు; ♦ మహితదైవ
భక్తి యంతయు నొక తానె ♦ పడయకుండ
నొరుల కొసఁగుట; యీకోర్కె ♦ లుదయమయ్యె. 48

క. హరిసందర్శనమున నీ
పరమపవిత్రంబులైన ♦ వాంఛలు వాడమున్
గరములు జోడించి ధరా
మరుఁ డిట్లడిగెను వరంబు ♦ మాధవు భక్తిన్. 49

క. వక్తృత, యోగ్యత, ధిషణా
శక్తియు, స్థితి, మతము, గనక ♦ సర్వజనులకున్
రిక్తార్థమునకు నేనిడు
భక్తిప్రేమముల దీన ♦ వత్సల! దేవా! 50

గీ. అఱుతనున్నట్టి భక్తులం ♦ దఱును గేక
లిడిరి "జయము! శచీదేవి ♦ బుడుతనికిని

ద్రౌపదీమానసంత్రాస ♦ భంజనాప్త
నరశిఖామణియద్వైతు ♦ నకు" నటంచు. 51

వ. అందులకు గౌరాంగుఁ డిట్లనియె. 52

ఉ. మేలవనీసురప్రవర! ♦ మెచ్చితి నీకువరంబునిచ్చితిన్
బోలును నీకెయిట్లుపర ♦ మోదకరేచ్ఛమనన్నుఁగోరుటేఁ
జాలఁగసంతసించితిని ♦ క్షాళితకిల్బిషచిత్తుఁడౌచుఁ జం
డాలుఁడుఁగూడనీదుకృప ♦ నన్బడయందగు మోక్షకాముఁడై. 53

వ. అంత నద్వైతుండు తత్కాలంబునకు గత సందేహుండై శాంతి
పురంబునకుం జనెనుగాని యుక్తిశాస్త్రవ్యాసంగంబు చిరకాలంబు
చేసినవాఁడు గావునఁ దద్వాసనాపంకిలంబైన మనంబు పునస్సంశ
యాస్పదంబై కళవళపెట్ట నాతం డిట్లుచింతింపఁ దొడంగె. 54

సీ. మనుజులుగొందఱ ♦ మానుషప్రజ్ఞచేఁ
జూపఱమోసపు ♦ చ్చుటయుఁగలదు
నిమియట్టిఁడా? లేక ♦ నిజముగా దేవుఁడా?
యీశంకయెట్లు ని ♦ వృత్తమగును?
గౌరాంగుఁడకలంక ♦ కనకభాస్వత్తేజుఁ
డసితాంగుఁడుగదనం ♦ దార్భకుండు
ధరియింపలేఁడు శ్రీ ♦ హరికృష్ణరూపంబు
నింద్రజాలికుఁడు నే ♦ ర్పెంతయున్న

గీ. వెండి, వెంటనె, నేనొక్క ♦ పిట్టకైనఁ
దెలియకుండంగఁజని నవ ♦ ద్వీపమునకు
నాఁడు బృందావనమునందు ♦ నాడినట్టి
గొల్లఁడవుగమ్మయని నిమిఁ ♦ గోరువాఁడ. 55

క. సందియముఁదీర్చునిదియం
చుందరలిధరామరుండు ♦ సొచ్చినిమిగృహం

బందున నాతనిఁ గానక
తొందర శ్రీవాసునింటి • త్రోవఁ జనియెన్. 56

మ. చని శ్రీవాసుగృహంబునందుఁ గనె శి • ష్యవ్రాతముం గూడి కృ
ష్ణుచారిత్రము భక్తిమై నుడువుకొం • చున్ గాలమున్ బుచ్చువా
నిని గౌరాంగుని ; గాంచి సాఁగిలఁబడె • న్వృద్ధుండు ; గౌరాంగుఁడా
తనికి ప్రత్యభివాదనంబులిడి సే • దన్బాపె నత్యాదృతిన్. 57

గీ. అంతనందఱు నాసీను • లైనపిదప
సస్మితాననుఁడై నిమి • సఖులఁ జూచి
"మృత్యుభయమిఁక మనకు నే • మియును లేదు
వచ్చె సీతాపతియొదయ • వచ్చి" యనియె. 58

క. ఉచితోత్తరమిచ్చెను బు
ద్ధిచమత్కారంబు సూపి • దేశికుఁ డంతన్
శచిసుతుఁడు "చెప్ప కేమీ
రు చనిరని విచారపడితి • రోషించితిరో?" 59

క. అనిపల్కు నంతలో భో
జనమునకు బిలిచె విప్ర • సత్తము గౌరాం
గునిజననినాఁగ 'మంచిది'
యనెఁ బండితుఁ డతికృతజ్ఞ • తార్ద్రాత్ముండై. 60

ఉ. వాసిగ నందఱున్ సరస • వాక్కులముచ్చటలాడుచుండ శ్రీ
వాసునికర్ణమున్ గదిసి • పండితుఁ డేదియొ పల్కఁగాంచి వి
ద్యాసదనాంతరంగుఁడు మ • హాత్ముఁడు నీచెవి నూఁదుసూక్తి సా
వాసము పేరిమిన్ దెలుప • వా! యనె మిశ్రసుతుండు నవ్వుచున్. 61

వ. అన శ్రీవాసుఁ డిట్లనియె. 62

శా. అత్యానందదకృష్ణరూపమును దే • వా! సత్కృపన్ జూపితా

నిత్యానందున ; కట్టిభాగ్యమెనయ ♦ న్లెనైతినింకంచుఁ బాం
డిత్యస్ఫారుఁడు నైష్ఠికోత్తముఁడకుం ♦ఠీభూతభక్త్యాత్ముఁడీ
వత్యోదారుఁడు లోనఁగుందుచనఁగాఁ ♦ జాలండు మీసన్నిధిన్. 63

క. చిఱునవ్వునవ్వుచ నెనిమి
«సరి! నానిజరూపమిద్ది ♦ చతుష్పర్వం
బరుదుగ నద్వైతధరా
మరునకొసర్పంగ లేదె? ♦ మాన్యచరిత్రా!» 64

మ. అనువాక్యంబులకేమిపల్కుటకు నో ♦ రాడంగ లేదయ్యె వృ
ద్ధున ; కారూపముచాలునన్న మదియం ♦ దున్నల్గు శ్రీకృష్ణమూ
ర్తినిదర్శించెదు వాంఛదీరదిఁక శౌ ♦ రిన్జూతు నీరూపుచేఁ
దనియన్జాలనటన్న మిత్రజునిచి ♦ త్తంబెంతో నొచ్చున్గదా! 65

ఆ. ఇట్లుకొట్టుకొనెడు ♦ హృదయంబుతోడ న
ద్వైతుఁడుంటగాంచి ♦ «పరమపురుష!
నీదు ముద్దురూపు ♦ నిరుపమానమెకాని
తరుణకృష్ణరూప ♦ ధారివౌచు. 66

క. కనిపించెదనని యద్వై
తునకున్మనుబానచేసి ♦ తోఁచఁగ లేవిం
కనని యతఁడుమ్మలించెడు»
నని శ్రీవాసుండుపలికె ♦ నాప్తుండలరన్. 67

వ. ఈమాటలకు నివ్వెఱపడి గౌరాంగుండు లజ్జావిషాద వినమితాననుం
డై యిట్లనియె. 68

సీ. ఒక్కొక్కసమయమం ♦ దోమిత్రవరులార!
పరవశతారోగ ♦ బాధచేతఁ
బిచ్చివానిగతిని ♦ ప్రేలుదునవియివి
యవియన్నిపాటిసే ♦ యంగఁదగునె?

యట్టియవసరంబు ♦ లందునా శ్రీకృష్ణు
నెడనపచారంబు ♦ లేవియేనిఁ
బలికినఁ జేసినఁ ♦ బ్రాణసఖులుమీర
లటుసేయకుండన ♦ న్నడ్డగింపుఁ
గీ. డయ్య! యని యెన్నిసారులో ♦ యంటినిగద
యోయి! యద్వైత! విస్మృతి ♦ నుండివదరు
దైవదూషణవాక్యము ♦ ల్దలఁచియటులె
సేయుమనికోరుటదినీకుఁ ♦ జెల్లునయ్య? 69

వ. శ్రీవాసుం డిట్లనియె. 70

క. వెనుకన్నిత్యానందున
కునుజూపఁగలేదె కృష్ణ ♦ కోమలరూపం
బనఘా? యదిమేమందఱ
మునుగాంచఁగలేదె? యేల ♦ మోసపుమాటల్. 71

వ. నిమి యిట్లనియె. 72

క. అటులా! శ్రీవాసా! నా
కటువంటిప్రభావమెట్టు ♦ లలవడుమీరం
తటివింతలెకాంచినచో
నెటుసెప్పదువానికవియె ♦ యేతెంచిచనెన్. 73

వ. శ్రీవాసుం డిట్లనియె. 74

శా. స్వామీ! నీకుస్వభావజాకృతియు న ♦ స్వాభావికోన్మత్తనే
తాశ్రీమోదప్రదరూపమొందుఁగలవం ♦ చాడంగనెట్లొప్పు, నన్
బాముత్సెట్టకుఁదెల్లమయ్యెనిఁక న ♦ స్వాభావికేత్యుక్తస
ద్రామాకారమె నీస్వరూప, మయథా ♦ ర్థంబుల్పరాకారముల్.

వ. నిమి యిట్లనియె. 76

క. అకలంకస్థిరభక్తి
ప్రకటితచిత్తంబుగలిగి ♦ భజియించునుపా
సకులోకయించుక శ్రీకృ
ష్ణకళాలేశంబుఁగాంచఁ ♦ జాలుదురెలమిన్. 77

క. ఆరూపంబద్వైతుం
డారయఁగోరిననిమిషాలి ♦ తాత్కుండై ధ్యా
నసాధనముననుండినఁ
గారుణికాగ్రణియతండు ♦ గనఁబడవచ్చున్. 78

వ. అద్వైతుండు శ్రీకృష్ణావలోకనలాలసుండై తద్దర్శనప్రాప్తింగూర్చి దృఢవిశ్వాసంబుగలిగి కన్నులుమూసికొని ధ్యానపరివిష్టుండయ్యెఁ దక్కుభక్తులందఱుఁ జిత్తంబుల విషయవిముఖంబులుగను ధ్యానోన్ముఖంబులుగను జేసి దృష్టుల నద్వైతుపైఁ గీల్కొల్పియున్నంత.

శా. ఆసీనుండయిభూసురోత్తముఁడు ధ్యా ♦ నాయత్తుఁడై యుండ ని
శ్వాసోచ్ఛ్వాసములాఁగె; దేహముగడు ♦ న్స్థాణుత్వమున్దాల్చె; ధ్యా
నాసక్తిన్విడనాడి విప్రునకపా ♦ యంబయ్యెఁగా ! యంచుసం
త్రాసంబొందుచుఁ జూచుచుండిరి నిమి ♦ న్రక్షింపుమంచందఱున్.

మ. పులకల్గన్పడెఁ బ్రాణిసూచకములై ♦ పుణ్యాత్మునైనంతనె
చ్చెలులున్జింతలుదక్కె; 'రేమిది' యనన్ ♦ శ్రీవాసుఁ, డాకృష్ణుదై
వలసద్దర్శనమందెనేమొమనయ ♦ ద్వైతుండు; తద్బాహ్యచి
హ్నలుగాఁదోఁచెను నివ్వియంచనెను గా ♦ రాంగుండు లేనవ్వులన్.

ఆ. ఆతనోమహాత్మ ♦ యద్వైతునకుఁ గృష్ణుఁ
జూపి మాకుఁగూడఁ ♦ జూపవైతి
వేమిపాపమయ్య ! ♦ యిది ! యని శ్రీవాసుఁ
డంతలోనె యిట్టు ♦ లనియెమరల. 82

క. మాకేమివిచారము లే
దో కంజదళాక్ష ! నీవ ♦ యున్నాఁడవు నీ
యాకృతియెచాలు ; స్మృతికిన్
రాకున్నాఁడితనిఁదేర్చి ♦ రక్షింపఁగదే. 83

వ. దానికి నిమి యిట్లనియె. 84

క. నీవంటివాఁడనేనుమి
శ్రీవాసా ! యెట్లునేను ♦ జేయఁగలుగుదున్
శ్రీవరుఁడొనర్చుకృత్యము
లేవాఁడున్వలదు ; స్మృతియ ♦ దేతావచ్చున్. 85

ఆ. కొంతసేపటుండి ♦ కూరుకుచాలించి
యదరిలేచిచూచు ♦ నతనిపగిదిఁ
దేజివిప్రవరుఁడు ♦ దెసలనుబరికించి
యుమ్మలించె నశ్రు ♦ లొలుకనిట్లు. 86

సీ. నీలమేఘద్యుతు ♦ ల్నెగడనల్దెసల నా
యెదుటఁగన్పడినవాఁ ♦ డేఁడియేఁడి ?
నెమిలిపింఛముదాల్చి ♦ నేత్రపర్వంబుగా
నిట్టట్టుమురిసెవాఁ ♦ డేఁడియేఁడి ?
మురళియూఁదుచునన్ను ♦ మోహపుచ్చినయింత
లేసికన్నులబాలుఁ ♦ డేఁడియేఁడి ?
వర్ణనాతీతమై ♦ వఱలునాస్యమున నా
యెదనుదొంగిలినవాఁ ♦ డేఁడియేఁడి ?

గీ. చిఱుతపదములఁ జిన్నారి ♦ చిట్టిగజ్జె
లెంతొరవళింపనాడెవాఁ ♦ డేఁడియేఁడి ?
నిండుపున్నమవెన్నెల ♦ ల్నీరసింప
నెలమిననుఁజూచినవ్వెవాఁ ♦ డేఁడియేఁడి ? 87

గీ. ఇట్లుకన్నులఁగట్టిన ♦ యట్లుకృష్ణు
వర్ణనముసేసివిలపించు ♦ వానిఁగాంచి
'యేమియద్వైత ! నీకన్ను ♦ లేమిగాంచెఁ
బలుకుమిటుసూచి' యంచు శ్రీ ♦ వాసుఁడడిగె. 88

వ. అందుల కద్వైతుం డెదుటనున్న గౌరాంగు వ్రేలుపెట్టిచూపి యిట్లనియె. 89

గీ. కట్ట! యిదియంత యీమోస ♦ గానిమాయ
యేనుగనుమాయతోడనే ♦ యెదనుదూఱి
కృష్ణుఁడై యిన్నిచేసితా ♦ నిట్టిపైకి
దూఁకి నిమియయికూర్చుండె ♦ దుడుకుచూడు. 90

ఆ. నిద్రఁగలనుగాంచి ♦ నిందింతెనన్ని
పల్కనిమి, యతండు ♦ వలికెనిట్టు
లెదనుదూఱుచుంట ♦ యీకనుల్గాంచెఁగా!
మోసమేలయోయి! ♦ ముద్దుఁగృష్ణ! 91

వ. అంత. 92

క. నునుసిగ్గున నిమియానన
మునువంచెను ; నీదుపూర్వ ♦ పుణ్యముచేతన్
గనఁగలిగితివీశునిగృ
ష్ణునినిరి నిమిమనమొకింత ♦ నొవ్వకయుండన్. 93

గీ. దేనిచేతను విప్రసం ♦ దియములంత
రించిపోకుండఁగ్రమ్మఱ ♦ నేగుదెంచి
సారెసారెకునతనిఁగ ♦ ష్టములఁబెట్టె
మహిమలెటుతన్నసంశయ ♦ మానసముల ? 94

క. గరువము విద్యయుబుద్ధియుఁ

బరువునహంభావమడరి ♦ భక్తింజెఱచున్
గరఁగుపడి యవ్విక్రమముగఁ
బురుషునిభక్తిసుఖపాత్ర ♦ పూరుషుఁజేయున్. 95

క. చదువులు సదివిననున్నత
పదభోగంబులునుదక్కు ♦ భాగ్యములెంతో
యొదవిననేమిప్రయోజన
మదినిన్భజియింపకుండు ♦ నెడ శ్రీరామా! 96

శ్రీరస్తు.

శ్రీరామచంద్రపరబ్రహ్మణేనమః

శ్రీ గౌరాంగచరిత్రము.

త్రయోదశాశ్వాసము.

మ. సిరిదూరంబయిపోవనీ ! సుఖముని ♦ శ్శేషంబుగాజాఱనీ !
పరిహాసంబులు నీసడంబులు జను ♦ ల్భాషింపనీ ! రక్తముల్
దొరఁగన్నైబ్బఁబడిమోఁదనీ ! యురువిప ♦ త్తుల్గ్రమ్మిబాధింపనీ !
హరిదాసుల్భవదంఘ్రిపద్మములఁ బా ♦ యన్నేరుగా ! రాఘవా ! 1

గీ. చిట్టిగాంగుననుండి వి ♦ శేషవిత్త
వంతుఁడౌపుండరీకుఁడ ♦ న్భక్తవరుఁడు
నరవతంసరామానంద ♦ నామధేయుఁ
డును ముముక్షుత్వమునఁజని ♦ రినిమికడకు. 2

క. ఆకాలపుభక్తవరుల
నేకులు గౌరాంగచరణ ♦ హృతమానసులై
యాశరణినెమోక్షేచ్ఛను
మూఁకలుగామూఁగిరతని ♦ పురవరమందున్. 3

క. నిమిశిష్యులలోనొక్క
క్కమహాత్ముఁడౌచాలు జనుల ♦ కల్మషములు దుః

ఖములుహరియించి భక్తి
క్రమమునుబోధించిముక్తిఁ ♦ గనఁజేయుటకుఁ. 4

క. ఈనుజనులఁజేదోడుగఁ
జేసికొనుచుదుష్టతముల ♦ శిష్టవరులుగాఁ
జేసెనలనందసుతుఁడు శ
చీసుతుఁడై కరుణనన్నుఁ ♦ జిత్రమెజగతిఁ ? 5

గీ. పుండరీకరామానంద ♦ పురుషులాత్మ
వర్తనంబులఁదెల్పిరి ♦ భక్తులెనయ
వచ్చుమెలఁకువ నిహసుఖ ♦ భాక్కులౌచుఁ
బారమార్థికసుఖమునిం ♦ డారననుచు. 6

శా. వాలాయంబుగభక్తులెందఱోనిమి ♦ ప్రజ్ఞాభవాశ్చర్యకృ
ల్లీలల్గాంచిచెలంగుచుండిరిఁకఁ ద ♦ ల్లీలామహాత్త్వంబుభ
క్తాళిస్తోత్రములన్నియున్దెలుపఁ శ ♦ క్యంబే ? మహాగ్రంథము
ల్బాళిన్వ్రాసినకాళిదాసకవియు ♦ న్వాల్మీకియు న్వచ్చినన్. 7

సీ. జెస్సూరులోపలఁ ♦ జేరినబొంగాంగు
నందలిపురిబురా ♦ నదెడుదాని
లోనున్నయొకముస ♦ ల్మానుండునిస్తుల
శ్రీకృష్ణభక్తిచేఁ ♦ జెలఁగువాఁడు
సకలభూతములందు ♦ సమదయగలవాఁడు
హరినామమునువిను ♦ నఖిలజంతు
వులుముక్తిఁజెందున ♦ న్పూర్ణవిశ్వాసంబు
గలవాఁడుబెనపోలు ♦ కానసంబు.

గీ. ప్రాంతమందుననొకచిన్న ♦ యాకుటిల్లు
గట్టికొని యందునివసించి ♦ గట్టిగాను

బగలురాత్రియు విసుగకొ ♦ క్కగతిఁబాడు
చుండుహరినామమునునోటి ♦ నిండభక్తి. 8

గీ. అచలమైనఁజలింపఁగా ♦ నగునుగాని
యితనిభక్తికిఁజలనమిం ♦ తేనిలేదు ;
సతతహరిదివ్యనామసం ♦ స్మరణకలన
నెనసెనీతఁడు 'హరిదాసుఁ ♦ డనెడుపేరు' 9

క. వీతాహంకారుండగు
నీతఁడుభక్తిక్రమంబు ♦ నెల్లయులోకా
తీతపరిజ్ఞాఢ్యుండ
ద్వైతునికడకేగిసేర్చి ♦ ధన్యుండయ్యెన్. 10

గీ. అడవిపొంతను నివసించు ♦ నపుడుమంచి
యౌవనంబందమునుగల్గు ♦ నతఁడెయైన
వార్ధకముననె యేగెన ♦ ద్వైతుపగిది
నిమినిగొలువంగ హరిదాసుఁ ♦ డమితభక్తి, 11

శా. తారుణ్యాంగమనోజ్ఞతోరుజవస ♦ త్వశ్లిష్టుఁడౌవిసికన్
ధీరత్వంబెటులుండుఁజూతమను బు ♦ ద్ధిన్దత్ప్రరేభ్యుండు బ
ల్పానుస్వైఖుల్ముద్దుఁగుల్కునొకవా ♦ ల్గంటిన్వయోమధ్యనో
య్యారిన్బంపెనుభక్తిగంగఁగలుప ♦ న్భావపరీభావంబులన్ 12

శా. సింగారంబుల, లోచనాశుగముల, ♦ న్జేసన్నల, న్జిత్తహృ
త్సంగీతంబుల, మందహాసముల, న ♦ ర్ధస్రస్తచేలాల్పగు
ప్తాంగవ్రాతముల, న్మిటారి, మటుమా ♦ యల్పెన్పఁగామాగ్నిలో
నంగాల్పన్హరిదాసుఁ, గానితనయ ♦ త్నంబుల్వ్యర్థమైచనెన్. 13

చ. ఇరుదెసగట్లుగోసి పరివ ♦ హించెడుసత్వరనిర్ఝరాంబువుల్
సొరఁబడియీఁదిప్రాణములు ♦ సోలఁగఁగొట్టుకపోవులేడిమా

దిరిజలజాయతాక్షి, యమి ♦ తీవ్రపుభక్తికి నద్భువచ్చి, యు
క్కరి, హరిదాసురాలగుట ♦ గగ్గైనుదానెనిష్కృతదోషయై. 14

ఆ. కామమునకుమాఱు ♦ కమ్రభక్తినిగొల్పి
బాజుఁగుమాఱుకృష్ణ ♦ మూర్తినునిచి
లోలబాహ్యదృష్టి ♦ లోచూపుగాఁద్రిప్పి
యతఁడుగులటభక్తు ♦ రాలిఁజేసె. 15

క. పుటభేదంబునకేగిన
విటపాళింగూడిచెడును ♦ వెలఁదియటంచ
క్కటికన్హరిదాసుఁడు తన
యుటజంబునఁబెట్టితామ ♦ యొకయెడకరిగెన్. 16

వ. ఆకాలంబున నుత్తరహిందుస్థానం బంతయు మహమ్మదీయుల యధీనంబై యున్నకతన నావంగదేశభాగం బొకముసలిమాన్ప్రభువుచేఁ బాలింపఁబడుచుండె. హరిదాసుఁడున్నగ్రామపు ఖాజీయతని వర్తనంబు సవిస్తరంబుగ జేనికివ్రాసిపంప నాహరిదాసుం బట్టి తనయొద్దకుఁ దత్క్షణంబు తగినభటులఁగావలియిడి పంపవలయునని ప్రభువు ఖాజీ కుత్తరువొసంగె. ఖాజీయు నట్లుగావించె. 17

క. హరిదాసుని శాంతియు నన
వరతము శ్రీహరినిదలఁచి ♦ వాక్కొనుటయు భ
క్తిరసోద్భూతాశ్రుకణము
లరయఁగవిభుచిత్తముకరు ♦ ణార్ద్రంబయ్యెన్. 18

గీ. కానియుద్యోగియొకఁడు కి ♦ గ్గాడిమొఱకు
'గోరి' నాముండుభూవరుఁ ♦ జేరియుండె
మేదినీపతిహృదయంబు ♦ మెత్తఁబడియె
నంచెఱిఁగివాఁడు విభుమ్రోల ♦ ననియెనిట్లు. 19

క. కట్టా! యిస్లామ్‌మతమునఁ
బుట్టియు హైందవమతంబుఁ ◆ బూనెను ద్రాళ్లం
గట్టి తెగఁగొట్టి పీనిం
గిట్టింపక యున్న మతము ◆ గిట్టెనె భూపా! 20

శా. సర్వోత్కృష్టమహామ్మదీయమతము ◆ స్థాలించి నిర్భీతిఁ ద
త్పూర్వంపుంగుమతంబుఁ దాల్చి తలపం ◆ వుట్టెచ్చె నీచాత్ముఁడీ
యుర్విం గల్గుమహామ్మదీయులకున ◆ య్యో! వీని శిక్షించి దు
ర్గర్వంబార్పక యున్న నింక మనవా ◆ రల్కిల్తురే భూమిపై? 21

ఉ. చూడుమహామ్మదు ప్రభుని ◆ జూడుమతంబుల తారతమ్యముల్
చూడుము రాలఁగట్టులను ◆ జొన్పుచు గుళ్లను మ్రొక్కుచుంట; కా
పాడుము దేవుఁడొక్కఁడని ◆ ప్రార్థన సేయు మతంబు; లేనిచోఁ
బాడగులోక, మన్యమత ◆ వర్తులునవ్వదురయ్య భూవరా! 22

ఆ. మనము పీఁకుచున్న ◆ మహిపతి విధియించె
మరణశిక్ష; 'గోరి' ◆ మాటఁబట్టి
ప్రభువు యోగ్యుఁడైనఁ ◆ బరిసర వర్తుల
లోటు చేతఁ బ్రజకుఁ ◆ జేటువచ్చు. 23

క. హరిదాసుఁ జంపఁగా దా
నరనాథుఁడు మరణదండ ◆ నము వేయుట, ధు
ర్మరణమునకు వెఱచి యతఁడు
దురకమతములోనఁ దిరుగఁ ◆ దూఱునను, మదిన్. 24

సీ. పట్టణంబున నిరు ◆ వదిరెండు సంతతా
వులుగల వందులోఁ ◆ దొలుత నొక్క-
స్థలమున కాహరి ◆ దాసుని దీసిక
చనియట నాతనిఁ ◆ జబుకుతోడ

ఘోరతరంబుగాఁ ♦ గొట్టంగవలయు ; న
ల్లైతక్కుఁదావుల ♦ నేఁచవలయు ;
నిరువదిరెండవ ♦ యొడమాత్రమేవాఁడు
గూలెదువఱకును ♦ గొట్టవలయు ;

ఆ. "బుద్ధివచ్చెనేను ♦ బొరపడితినినాడు
శుద్ధమతముమరలఁ ♦ జొచ్చువాఁడ"
ననిననిముసమునను ♦ యతనినివదలంగ
వలయు ; నంచుఖేఁడు ♦ సెలవొసంగె. 25

క. మతవిగళితమృతివీక్షణ
కుతుకముఁ, గాతరతఁబ్రదుకఁ ♦ గోరునొ యేమో
యతఁడనుశంకయు, నడరఁగ
యతికడకు 'న్గోరి' యేగి ♦ యనె నీపగిదిన్. 26

శా. వల్మాఖుస్వారియంచుఁబ్రేలెదవు నీ ♦ ప్రాణంబులన్నిల్పుకో,
తాల్మిన్దాల్చెదవెంతకాలము? కశో ♦ ద్దండప్రహారంబుల
న్బల్మిన్జంపకమాన, రీకుమతము ♦ న్వర్జించితొల్దొల్తనే
'కల్మా' చెప్పి మహమ్మదీయమతము ♦ న్నైకొమ్మశీఘ్రమ్ముగన్. 27

ఆ. ఒండురెండుమూఁడు ♦ దండనంబులు సైఁప
వచ్చుఁగాని వెట్టి ♦ వాఁడ! రెండు
పదులరెండుచోట్ల ♦ బాధలుభరియింపఁ
దరమె? నీవువదరు ♦ హరికినైన. 28

ఆ. తిరుగమతములోనఁ ♦ జొరఁబడితేని, నీ
హరినివేగసాగ ♦ నంపితేని,
యొడయనికడగొప్ప ♦ యుద్యోగమిత్తురు
ధనమువచ్చుఁజాల ♦ దానివలన. 29

వ. అందులకు దందహ్యమానమానసుండై హరిదాసుండు ‘గోరి’ కిట్ల
నియె. 30

చ. ఖలుఁడనినన్ను శిక్షకులు ♦ కండలుకండలుగాఁగఁగోసి కా
కులకును గంకగృధ్రముల ♦ కున్నదుపారఁగవిందువెట్టనీ!
తలఁకనుదానికించుకయుఁ ♦ దప్పదుపూర్వకృతానుభూతి; పు
ష్కలసుఖదాయి శ్రీహరి వ ♦ చఃకథనం, బదిమాననెన్నఁడున్. 31

గీ. ‘గోరి’ యాయుత్తరమునకుఁ ♦ గుపితుఁడౌచు
నోమతభ్రష్ట! యిదివఱ ♦ కున్న నేర
మునకుఁదోడుగ నధికారు ♦ లనుదిరస్క
రించి నీదోషమును ద్విగు ♦ ణించుకొంటి. 32

క. అని హరిదాసుని శిక్షా
వనికింగొనిపోయె; నట్లు ♦ భక్తుండీబా
ధనుసహాయించునో చూడం
జనుదెంచిరి పెక్కురు పురి ♦ జనులచ్చటికిన్. 33

క. హరిదాసుఁ డాత్మబాధల
నరకుఁగొనఁడుసాధుపీడ ♦ సల్పెడుపీరల్
పొరసెడు నరకార్తులనే
తెలిఁగునసమయింతునంచుఁ ♦ దీవరపడెడున్. 34

ఉ. చీమకునీఁగకేనెపుడు ♦ సెబ్బరసేయఁడు, పైనవ్రాలుచున్
దోమలుగుట్టిరక్తమును ♦ దోరపుదప్పినిబీల్చుచుండినన్
బ్రేముడివానినేమనఁడు, ♦ వెట్టిడిబాధభరించుఁగాని, యా
కోమలచిత్తుఁడజ్ఞజన ♦ కోటివిపత్తులుసైఁచుటెట్లగున్? 35

క. వదలుముహిందుమతంబును
వదలనిచో నిదిగొ దెబ్బ ♦ పైఁబడుననుచున్

బెదరించి చుఱుకుచుఱుకని
యదయతఁగొట్టంగసాగి ♦ రాహరిదాసున్. 36

వ. అతండు. 37

ఉ. ఇంతయుభీతిఁజెందఁడు, చ ♦ లింపఁడుదెబ్బల, కాస్యకాంతియా
వంతయుఁగోలుపోవఁడు, క ♦ శాంగములంటినయప్పుడెల్ల శ్రీ
కాంత! ఖగేంద్రరక్షక! జ ♦ గత్పతి! దీనజనావనా! యఘ
ధ్వాంతదినేశ! శ్రీహరి! కృ ♦ పామయ! యంచెలుఁగెత్తిపిల్చెడున్.

గీ. చూడవచ్చినవారిలో ♦ సుదతులర్భ
కులును బురుషులు మ్లుసలిమా ♦ నులును హిందు
వులునుగలరందఱుంగూడఁ ♦ బొక్కియేడ్చి
రాకశాఘాతములుదమ్ము ♦ నంటినట్లు. 39

సీ. కటకటా! వీరల ♦ కెటులాడుఁ జేతులీ
సాధువుబాధించి ♦ చంపననిరి
దీనవత్సలుఁడగు ♦ దేవుఁడీకూరకృ
త్యములెట్లుసహియించు ♦ నరసియనిరి
కాలమేతెంచెనీ ♦ ఖలులకుఁగానిచోఁ
బుట్టునేయిట్టిదు ♦ ర్బుద్ధియనిరి
ప్రళయకాలమువచ్చెఁ ♦ బాపంబుపండెనిం
కుండమెన్నాళ్లోయీ ♦ యుర్విననిరి

గీ. కాంచుచుండఁగ నెవ్వఁడో భూ ♦ కంపమొదవి
మనలనందఱదిగమ్రింగి ♦ మాపుననిరి
పాపకర్ములమయ్యయో! ♦ పరమశాంతు
ఘోరమరణంబుఁజూచుచు ♦ న్నారమనిరి. 40

వ. హరిదాసుండు భక్త్యానందశోభావిరాజమానంబగు మోము శిక్ష

కులవంకకుఁ ద్రిప్పి, కన్నీరొక్కఁబొట్టైన లేక, వారుసేయు పాపకృత్యం
బులకై చింతనొంది, పశ్చాత్తప్తచిత్తులై ముందైన బాగుపడుదురే
మోయను భ్రాంతితో నల్లన నిట్లనియె. 41

ఉ. మానుఁడిసన్నుఁగొట్టుటది ♦ మంచిదె? దానను లాభమేమి? మీ
కేనపకారమేమియొన ♦ రించితిసోదరులార! చెప్పుఁడీ!
ప్రాణులహింసపెట్టుటది ♦ పాపముగూడదటండ్రుగా! ముస
ల్మానులు హిందువుల్కొదువ ♦ మానవు, లియ్యది మీరెఱుంగరే!

గీ. నన్నుహింసించుచున్నారు ♦ నాదుబాధ
వాపుఁడీయనిమిము వేఁడు ♦ వాఁడఁగాను
బాపకృత్యంబులను జేయ ♦ బాధపడెద
రీరెయని యెంచిచెప్పితి ♦ నిట్లుమీకు. 43

గీ. అతనిపల్కులు న్యాయకా ♦ ర్యవహులందు
నందఱకునచ్చమిని ప్రభు ♦ నాజ్ఞఁదీర్ప
కున్న నాశిక్షయేవార ♦ లొందవలసి
వచ్చుననుభీతిఁగొట్టుట ♦ వదలరైరి. 44

గీ. అంతహరిదాసుఁ డింకేమి ♦ యనకవీరి
వారినింబట్టిప్రార్థింప ♦ వాయినొప్పి
ఫలములేదని యోజించి ♦ భక్తపాలు
విష్ణుబిగ్గర వేఁడె ని ♦ వ్విధముగాను. 45

శా. శ్రీలోలా! సుగుణాలవాల! యివిగో ♦ చేమోడ్పు; లజ్ఞానులై
యీలోకంబె సమస్తమన్మతిని న ♦ న్హింసించుచున్నారు, వీ
రేలాసేయుదురింతపాపము దయా ♦ బ్ధీ! యించుకీక్షించినన్
జాలింబొందితుమింపు తత్కృతములౌ ♦ సర్వాపరాధంబులన్. 46

క. ననుబాధవెట్టుచున్నా

రనియలుగంబోకుమయ్య ! ♦ యంబుజనేత్రా !
కనివీరిఁబ్రోచితే ము
క్తిని నాకీవాసఁగినట్లు ♦ కృష్ణ ! యలరెదన్. 47

శా. ఈరీతిన్హరిఁజాలవేఁడికొని సం ♦ తృప్తాంతరంగంబుతోఁ
దీనున్లోకతప్పకుండనను బు ♦ ద్ధిన్వారిజాతాక్షుసం
సారాంభోనిధిసక్తతారణచణు ♦ న్స్థాపించికొంచాత్మ, నా
థీనుండంతటఁబారవశ్యమునుబొం ♦ దెన్ధ్యాననిర్మగ్నుఁడై. 48

గీ. కొందఱిదినూచియాశ్చర్య ♦ మంది ; రశ్రు
వులనురాల్చిరికొందఱు ; ♦ పుణ్యపురుషు
బాఁదెదరదేల ! వానికి ♦ బదులుమమ్ము
బాఁదుఁడీ ! యనికొందఱు ♦ పలికిరపుడు. 49

ఉ. చచ్చెనుదాసుఁడంచు బల ♦ కాలులుశిశుకులామహాత్మునిన్
జెచ్చెరజాహ్నవీతటము ♦ చెంగటనీటను బాఱవైచిపో
వచ్చునుమీరలంచు జన ♦ పాళికిఁజెప్పి చనంగఁ బ్రాణము
ల్వచ్చెనుగాంగశీతలజ ♦ లంబులతాఁకున భక్తమౌళికిన్. 50

క. హరిదాసుఁడు శ్రీహరి ! శ్రీ
హరి ! శ్రీహరి ! యంచుఁబైకి ♦ నరుదెంచెను ; జె
చ్చెరనీవార్తను ధరణీ
వరునకుఁగొనిపోయిరచటి ♦ వారలుసెప్పన్. 51

ఉ. వింతగువార్తయొక్కటి చె ♦ వింబడ నారసివత్తమంచు భూ
కాంతుఁడు ఖాజియున్నని, జ ♦ గత్పతి ! శ్రీహరి ! కృష్ణ ! యంచును
స్వాంతమునన్భజించు యమి ♦ సత్తముఁగాంచి నమస్కరించిరా
కాంతునికిన్ని జాపకృతి ♦ జన్యవిషాదపరీతచిత్తులై. 52

సీ. హరిదాసుఁడేభక్త ♦ వరుఁడైయొసఁగుచుండ

దనుఁదాఁటుభక్తుఁడ ◆ ద్వైతుఁడంచు
నెఱిఁగియాతనిఁదన ◆ గురునిగాసేవించి
కలసెనాతనిశిష్య ◆ గణములోన
నద్వైతుఁడుతనకు ◆ నధికుఁడంతో యని
తెలిసిభక్తిని నిమిఁ ◆ గలసివెలసె
గురువులెందఱోయిట్లె ◆ కూడిరిగౌరాంగు
శిష్యులై, శిష్యప్ర ◆ శిష్యవితతి
గీ. యంటిరా, నిట్టులేగద ! ◆ యవనినెల్ల
యుపనదులుపెద్దనదులలో ◆ నోలిఁగలయు
గట్లనోరయుచుఁబాఱెడు ◆ గంగవంటి
గొప్పనదులెల్లవారాశిఁ ◆ గూడిపొంగు. 53

క. వాలికలోకనులను భ
ద్రాళికినెల్లవైవిశాల ◆ మాఫాలమునన్
గ్రాలెడునీమోముంగనఁ
జాలెడునాతనిదెధన్య ◆ జన్మమురామా ! 54

శ్రీరస్తు.

శ్రీరామచంద్రపరబ్రహ్మణేనమః

శ్రీ గౌరాంగచరిత్రము.

చతుర్దశాశ్వాసము.

శా. రారాయీశ్వర! రారతండ్రి! యిటురా ♦ రా! భక్తమందార! యం
చారావంబులనిన్ను వేఁడుదుమనం ♦ తాఖండదివ్యప్రభా
కారోద్వృత్తినిదోఁచితే నరయశ ♦ క్యంబా నెయీకన్నులన్
శ్రీరామా! యుచితావతారమునయ ♦ జ్ఞేకొన్నఁగాకీవిలన్. 1

సీ. చెంతలేఁడీశుఁడ ♦ న్స్థితియు, దేవుఁడు తన
చెంతనున్నాఁడను ♦ స్థితియుఁ, దానె
దేవుఁడన్స్థితియును, ♦ దివ్యనైజస్థితి,
తానెయక్రూరాది ♦ దైవభక్తు
లనుస్థితి, యీవైది ♦ టనునేదియోయొండు
స్థితినుండునెపుడు శ ♦ చీసుతుండు
స్వాభావికస్థితి ♦ వఱలెడుసమయమం
దెంతొమనోజ్ఞుఁడై ♦ యెసఁగుచుండు
గీ. శాంతుఁడై నమ్రుఁడై దయా ♦ స్వాంతుఁడగుచుఁ
బహులభాషించితనుఁగ్రింద ♦ పఱచుకొనుచు

సఖులతో నెకసక్కెము ♦ ల్సలుపుకొనుచు
నెగడఁ జేయుమ నెలనవ్వు ♦ నిత్యతుష్టి. 2

సీ. తనపొంతఁ గృష్ణుఁడు ♦ గనిపింప లేదను
నవసరంబున నిమి ♦ యాధిఁ దూలి
గుండెలు బ్రద్దలై ♦ కోల్పోవుఁ బ్రాణంబు
లనునట్టులవనిపై ♦ యట్టెవ్రాలు,
హృదయ చలనమాఁగుఁ ♦ గదలవు శ్వాసము
ల్తాళముల్పడిపోవు ♦ దౌడ, లిట్లు
కొంతసేపుండి తా ♦ నంతఁ గ్రమ్మఱ లేచి
వెక్కియేడ్చుచు నెయ్యు ♦ ప్రక్క కేగి

గీ. “పోవుచున్నది ప్రాణమీ ♦ ప్రొద్దు దాని
నాఁపఁజాలుదె? శాంతింపుమనెద వెంత
చేసినను హృది సేయదు ♦ చెప్పినట్టు
లేగనిమ్మోయి చెలికాఁడ! ♦ కృష్ణుకడకు. 3

క. పోనిమ్మా! యాఁపక సఖుఁ
డా! నన్నీవాఁపితేని ♦ యసువుల నిలుప
న్లేననుకో” యని మోమున
దీనత యచ్చుపడఁ బలుకు ♦ దిక్కులరయుచున్. 4

మ. జిలుఁగుం బుట్టము దాల్చి యొక్కపుడు నా ♦ జీవేశుఁడౌ కృష్ణుఁడిం
దులకున్వచ్చునటంచు సంభ్రమము సం ♦ తోషంబు పెంపొందన
ఖులమోదాశ్రులు గ్రమ్మ నాట్యములలోన ♦ ర్చు, న్సుందరాంగంబుపైఁ
బులకల్గన్పడ ‘వచ్చె నాథుఁ’ డని తా ♦ మూర్ఛిల్లు వెన్వెంటనే. 5

ఆ. ఇట్టులుండియుండి ♦ యితరులతో మాట
లాడుచుండి నరుని ♦ పోఁడిమంత

తోఱఁగిదివ్యరూప ♦ ధరుఁడౌచు శ్రీవిష్ణు
వల్లైనిమియగపడు ♦ నందఱకును. 6

మత్త. ఒక్కనాఁడుమురారితో సర ♦ సోక్తులాడుచునుండఁగా
దిక్కులన్గనకాభఁజిమ్మెడు ♦ దివ్యదీప్తిశరీరుఁడై
యుక్కమీఱిశచీసుతుండు మ ♦ హాగ్రపీఠులఁజూచుచున్
వాక్కుఘోరఘనాఘనారవ ♦ భాతిఱంపిలనిట్లనెన్. 7

గీ. ఒడలుపొఁగ రెక్కకాశిలో ♦ నుండిజోగి
యెల్లిదుఁడుప్రకాశానందుఁ ♦ డెట్లుకాఱు
లఱచుచున్నాఁడొ చూచితి ♦ రయ్య! మీరు
బుద్ధిసెప్పుదువానికి ♦ ముందుముందు. 8

గీ. తానపరిపక్వచిత్తుఁడై ♦ తానుగఱవు
మూఢజనపాళిసామర్థ్య ♦ మునురవంతఁ
జూడకుండంగభక్తిని ♦ సురుఁగఁజేయు
నతని 'బ్రహ్మోహ' మెట్టిదో ♦ యరయువాఁడ. 9

గీ. ప్రప్రథమమందు దైవరూ ♦ పగ్రహణము
గష్టముగఁగానిపించినఁ ♦ గ్రమముగాను
సుకరముగనవ్యవధిగనే ♦ చూపుచుండె
భక్తజనులకు నిమిపాప ♦ భంజకుండు. 10

గీ. ఒక్కనాఁడట్లుజరుగునం ♦ చోరులెఱుంగ
కుండ శ్రీవాసుగృహమునం ♦ దుండిస్నాతుఁ
డైనవెంటనె మిశ్రజుఁ ♦ డగపఱిచెను
విశ్వరూపంబుఁజూపఱు ♦ వెఱఁగుఁజెంద. 11

గీ. అందరిద్దానిజనులు "మ ♦ హాప్రకాశ"
మనుచుఁ; బూర్వపుమహిమంబు ♦ లనునతిక్ర

మించెనిదికాలదైర్ఘ్యమం ♦ దిరువదొక్క
గంటలవఱకుభక్తుల ♦ కనులఁదనిపి. 12

సీ. అచ్యుతోద్దీప్తమై ♦ యలరారుగద్దెపైఁ
గొంకించుకయు లేక ♦ కూరుచుండి
భక్తులఁగీర్తన ♦ ల్పాడుండనుచుఁజెప్పి
నిమి, యంతగది, కాంతి ♦ నిబిడమయ్యెఁ
గమ్మనివిరులతోఁ ♦ గైసేసెస్వామిని
దతభక్తియుతుఁడుగ ♦ దాధరుండు
ఛత్రంబువట్టెను ♦ సాధునిత్యానందుఁ
డనువుగాఁజామరం ♦ బునుగ్రహించి

గీ. వైచెనరహరి, యీరీతి ♦ వఱలియతఁడు
దెసలదేదీప్యమానాంగ ♦ దివ్యకాంతి
యెసఁగఁద్రిజగద్వశీకర ♦ నైకదక్షు
మైనచిఱునవ్వుభక్తుల ♦ పైనిబఱపె. 13

గీ. కవులుచిత్రకారులు మును ♦ ల్దవిలియూహ
సేయులిఖియించుమది నుపా ♦ సించుతత్వ
మారా! యానవద్వీపభ ♦ క్తాళియెదుట
నెసఁగితదధీనమయ్యెవా ♦ రెంతవారొ! 14

శా. ఆనందాబ్ధినిదోఁగిభక్తులు విశే ♦ షావేశుఁజాంపేయముల్
నానామూల్యపదార్థరాసులును వి ♦ న్నాణంపువస్త్రంబులున్
జ్ఞానానందమయస్వరూపునకుఁ గా ♦ న్కల్వెట్టిచిత్రంబులౌ
సూనంబుల్తులసీదళంబులును గొం ♦ చున్సల్పిరంఘ్ర్యర్చనల్. 15

క. ఆనీతప్రసవంబుల
లోనుత్తమమంతరంగ ♦ లూనప్రేమా

నానామోదదకమలము ;
దానిన్గొని నిమికి నర్పి ♦ తముసేసిరటన్. 16

క. తలుపుల్దెఱచిరిదయఁగా
వలసినవారటకువచ్చి ♦ పరమేశమహా
లలితాకృతిఁగనిమోదం
బెలయుదురని ; కాని తక్క ♦ వేమైరిజనుల్. 17

ఆ. కొద్దిమందియైన ♦ గురుతరనిశ్చల
భక్తితోడఁ బుష్ప ♦ వర్షములను
మంత్రనాదములను ♦ మహితాత్మునేక కా
లమునఁబూజసేసి ♦ రమలమతులు. 18

గీ. ఎవనిమట్టునకతఁడు తా ♦ నీశ్వరుండుఁ
దక్కనితరులు లేరను ♦ తలఁపుతోడ
నలుపుచుండెనుబూజని ♦ శ్చలమనమున
నెంతసందడియున్నన ♦ దేమివినక. 19

ఆ. ఒకఁడుపూలదండ ♦ నూనిస్వామీ! తాల్పు
మనుచునిమినివేఁడ ♦ నతనిమెడను
వఱలుదండఁదీసి ♦ భక్తునిమెడవేసి
యొగ్గఁదనదుకంఠ ♦ ముంచుమనుచు. 20

గీ. పట్టుమేల్బట్టలునుస్వాదు ♦ ఫలవితతులుఁ
బిండివంటలుఁబాల్కల ♦ కంషదధియుఁ
గట్టియారగింపులువెట్టి ♦ గంధమలఁది
చెలఁగిభక్తులునిమినిబూ ♦ జించిరపుడు. 21

క. నరవేషఁబునువిష్ణుఁడు
గరుణించిధరించితోఁచెఁ ♦ గావునవారల్

నరమోదకరపదార్థో
త్కరములనర్పించిరంతే ♦ కాకొండొనే ? 22

గీ. ప్రథితపీతాంబరునకేల ♦ పట్టుబట్ట
లఖిలజగదన్నదునకేల ♦ యారగింపు
కలితసురభిళాంగునకేల ♦ గంధచర్చ
కూర్చుభక్తులసంతుష్టి ♦ కొఱకుఁగాక. 23

క. ఈతఁడెఁ దెచ్చినభక్ష్య
వ్రాతములమితంబులైన ♦ వానిసుళువుగాఁ
జైతన్యుఁడుదినెనఁట యీ
చేఁతలునరమాత్రుఁడెట్లు ♦ సేయంగలుగున్. 24

గీ. కొమ్ముకొమ్మంచుభక్తులు ♦ కొసరియొసఁగు
నన్నిముసిముసినగవుల ♦ సందుకొనియె
భక్తవత్సలుఁడతనికి ♦ భక్తినిచ్చు
నణువుఁగూడమహామేరు ♦ వౌనుగాదె ? 25

ఆ. నన్నెచూచుచుండె ♦ నారాయణుండంచు
నందఱెంచుకొనెడు ♦ నట్లుసేసె
సతతముత్తరంగ ♦ సందోహకలితకృ
పారసాబ్ధిదీన ♦ బాంధవుండు. 26

ఉ. శ్రీవరదివ్యమూర్తియల ♦ రించెనుభక్తులనేత్రపాళి, మో
హావహదేహసౌరభము ♦ హాయినిగొల్పెనునాసికాళికిన్,
ధీవరుపోల్కిభక్తజన ♦ నిర్మలమానసమత్స్యరాజిపై
తావిగళత్కృపామహిత ♦ జాలమునన్నిమిలాగనేర్పసన్. 27

క. బంభరసదృశతమిస్రల్
కుంభినిపైవ్రాలుతఱిని ♦ కుంఠితతేజుం

డంభోజాతుండ నెవా
గ్గాంభీర్యముదోఁప భక్త ♦ కాండముతోడన్. 28

వ. త్రికాలవేదినగు నాకు మీమీచారిత్రంబులెల్లఁ గరతలామలకంబు
లుగుఁడీ యని శ్రీవాసాద్వైతాది భక్తపురుషుల యాజన్మకృతకృ
త్యంబులన్నియుఁ బూసగ్రుచ్చినట్లునుడివి తనసర్వజ్ఞత్వంబుఁ బ్రక
టింప నందఱాశ్చర్యనిమగ్నులై చేతులుజోడించికొని నిలువంబడిరి.

గీ. పగటిపూటనెదినకర ♦ ప్రభనుమించి
వెలుఁగు గౌరాంగుదేహము ♦ జ్వాలతరంబు
గాఁబిసాళించెనలనిశా ♦ కాలమందుఁ
జీఁకటులననివేఱుగాఁ ♦ జెప్పవలెనె? 30

గీ. అంతశ్రీవాసుఁడఖిలలో ♦ కాధిపతికి
నవ్యకర్పూరనీరాజ ♦ నంబునిచ్చు
సమయమయ్యెను శచియదొ ♦ సంగవలయు
నంచునద్వైతుతోడయో ♦ జించిచెప్పె. 31

ఉ. నాసుతుమీరయో! చెఱపి ♦ నారని మమ్ములదూఱుఁదల్లి; తా
నీసమయంబువ్రాకమును ♦ నిచ్చటికిన్జను దేరఁదెల్లవా
నాసుభగాంగునిన్జెఱపు ♦ నాగడకాండ్రముమేమొ? యాతఁడే
యీసరణిన్బ్రసర్చిమును ♦ నెల్లరనున్జెడఁదీయుచుండెనో? 32

క. అనిశ్రీవాసుఁడు చిఱున
వ్వనవ్విపల్కఁగనల్లై ♦ పొనరించుటలె
స్సనియద్వైతుఁడుచెచ్చెరఁ
బనిచెనుశచికోస; మామె ♦ వచ్చెను వెంటన్ 33

ఆ. వచ్చిగదినిజొచ్చి ♦ వర్ణనాతీతమగా
దివ్యతైజసాకృ ♦ తినివెలుంగు

వానిఁగాంచి వెఱఁగు ♦ పడి శచి తొల్దొల్త,
నిట్టులుమ్మలించె ♦ నెంతొ పిదప. 34

సీ. నాముద్దుబాలుఁడు ♦ నానిమి నాతండ్రి
నామోహనాంగుఁడు ♦ నాదుప్రాణ
మయ్యయ్యొ! దైవమే ♦ యైనాఁడు నేఁడెట్లు
సుతవియోగము సైఁచి ♦ బ్రతుకఁగలను?
పెద్దకొడుకుపోయెఁ ♦ బెనిమిటి మరణించె
నొక్కఁడు నిట్లయ్యె ♦ దిక్కెవండు?
నాబిడ్డలోకంబు ♦ నకుఁ దండ్రియయ్యెఁగా
యందఱి సొమ్ము నా ♦ యర్థమౌనె?

గీ. కొట్టితిని దిట్టితిని నాడు ♦ కొడుకనుకొని
వానినన్నింటి సైంచియో ♦ పరమపురుషుఁ
డెంత శిక్షించునో యది ♦ యెట్టులోర్తు
నంచు గడగడ వడఁకుచు ♦ నాపె నిలిచె. 35

క. తక్కినవారలఁ జూడఁడు
తక్కువగా; వచ్చినామె ♦ తల్లికదా యం
చెక్కువ సేయం, డందఱి
నొక్కపగిదిఁ జూచె నిమిమ ♦ హోదారుండై. 35

క. కని శ్రీవాసుం డదియో
జననీ! మ్రొక్కవదియేల ♦ సర్వాంతర్యా
మినిఁ జూచుట లేదొకో యనఁ
బొనరిచె నతిభక్తి సతులఁ ♦ బొలఁతుక యంతన్. 37

ఆ. తల్లి పలితశిరము ♦ దాఁకెను నిమిపదం
బంతెనతఁడుతసపు ♦ నడుగునామె

శిరముపైనిబెట్టె; ◆ శ్రీహరికెవ్వతె
తల్లి? లోకపితకుఁ ◆ దండ్రి యెవఁడు? 38

ఉ. ఆడఁగఁ జొచ్చెఁ బౌఱుతము ◆ దావృతమానసయై స్వభావజ
వ్రీడయుమానమున్ దొఱఁగి; ◆ విహ్వలవృద్ధకృశాంగగంతుల
జ్జూడఁగ నవ్వువచ్చెనటఁ ◆ జూపఱకెంతయుఁ, గూడదమ్మరో!
కూడదు సేకిదంచు శచిఁ ◆ గొందఱుబల్కిని నాఁపిరంతటన్. 39

చ. చదువినుమంత లేదయిన ◆ స్వచ్ఛముగా శచిపాడెఁ దొల్లి భ
ద్రదుఁడగు కృష్ణుఁడీశుఁడవ ◆ తారముఁ దాల్చి మాత దేవకీ
సుదతికి స్వస్వరూపమును ◆ జూపిన వేళ నమస్కరించి పె
న్ముదమున నామె సెప్పిన మ ◆ నోజ్ఞపుభాగవతస్థపద్యముల్. 40

గీ. మాలినీశచీప్రభృతులు ◆ మహితగుణలు
వయసుగడచిన స్త్రీలు స ◆ ద్భక్తిమీఱఁ
గప్పురపుటారతులనిచ్చి ◆ గారవించి
రీశునంతట శచితన ◆ యింటికేగ. 41

వ. ఇఁక గౌరాంగదేవుండు కొంతసేపట్లుండి. 42

క. అరఁటాకులు దూఁటయు నా
పురి నమ్ముక బ్రతుకునట్టి ◆ పుణ్యచరిత్రి
మురుని శ్రీధరునిం గొని
యురుదెండనిభక్తసమితి ◆ కాజ్ఞయొసంగెన్. 43

క. ఏకడ వెదకినఁ గనఁబడు
నీకమనీయగుణుఁడంచు ◆ నీశ్వరుఁడనుగన్
శ్రీకృష్ణస్మరణంబతఁ
డేకాలము సేయుచుండు ◆ నేగుంపటకున్. 44

క. అనిగౌరాంగుఁడుసెప్పిన
వినిభక్తులుపోయియంత ♦ వినిచిరతనికీ
శునిపనువువిన్నమాత్రం
బునసే శ్రీధరుఁడువ్రాలె ♦ భూస్థలిమూర్ఛన్. 45

క. శ్రీదయితప్రేషితవా
ర్తాదృతిధరఁజొక్కిపడిన ♦ యానిజుపేదన్
సాదరమతులై బుజముల
మీఁదన్బెట్టికొనిచనిరి ♦ మిశ్రజుకడకున్. 46

ఆ. కాయగూరలమ్మి ♦ కాలంబుగడపెడు
ముసలిబీదపాఱు ♦ మోసికొనుచుఁ
జనెషుభక్తవరులఁ ♦ గనిపురబాలకుల్
సనిరిచప్పటలను ♦ జఱచివెంట. 47

క. చిన్నతనంబునశ్రీధరు
నెన్నోతిప్పలనుబెట్టి ♦ యేడ్పించినయా
పన్నగశయనునియెదుట
న్దిన్నఁగఁదీసికొనిపోయి ♦ దింపిరివానిన్. 48

క. స్మృతిశ్రీధరునకువచ్చె
న్మితిమీఱినకాంతితోడ ♦ నిమిషమాఱుజగ
త్పతికృష్ణుఁడెకనఁబడఁగా
నతఁడూరకయుండెమాట ♦ లాడఁగలేమిన్. 49

వ. అంత మాయామానుషవిగ్రహుండగు గౌరాంగదేవుండెలనవ్వు పె
న్నెలలుపెదవులపైనట్టువలాడ నిట్లనియె. 50

సీ. శ్రీధరా! దుడుకులు ♦ సేసిమున్నీవస్తు
తతిఁదీసికొన్నయా ♦ తండెవండొ

చూచితివేయిప్పు? ♦ డేచియీరీతినిఁ
గావింతుమద్భక్త ♦ కాండమునకు
నాసొత్తువారిది ♦ నాదివారలసొత్త
టంచుబోధింపనే ♦ నల్లోనర్తు
నీవినావానిగా ♦ నేఁగంటినిదివఱ
కిఁక నాదినీదని ♦ యెఱుఁగఁ జేయు

గీ. సమయమే తెంచెనిపుడన ♦ స్వామి! నాకు
నెన్ని సారులో సాక్షాత్క ♦ రించినావు
'గంగజనకుఁడ' నని పలు ♦ కంగ లేదె
యజ్ఞుఁడనుగానఁ దెలియలే ♦ నైతినపుడు. 51

గీ. అంచుశ్రీధరుఁడాడఁగా ♦ రాంగుఁడనియె
భక్తరత్నమ! నీవస్తు ♦ పాళిఁగొంటి
నరఁటియాకులు మొదలైన ♦ వాఋణంబు
నిండుగాఁదీర్తుఁగోరుమా ♦ యొండువరము. 52

వ. అనుమాటలకనంగీకారసూచకంబుగ సస్మితుండై మార్వల్కక
శ్రీధరుండు బద్ధాంజలియైనిలఁబడి మిన్నకుండ గౌరాంగుం డిట్లనియె.

ఉ. ఆజ్యము లేసినీరసపు ♦ టన్నము నక్షుధవాపుకొంచునో
పూజ్యుఁడ! దుర్దరిద్రతను ♦ బుచ్చితివెట్టులో యింతకాలమున్
బాహ్యవినమ్రభక్తినను ♦ బాయవు కష్టములెన్ని వచ్చినన్
రాజ్యమునీయనుంటిని, ది ♦ రమ్ముగనీకువరమ్ముగోరుమా. 54

వ. అందులకు శ్రీధరుం డిట్లనియె. 55

చ. తగునెననున్న రాధముఁ బ్ర ♦ తారితుఁ జేయఁగనీకుఁ, బొట్టనిం
పఁగఁబడుచుంటి రేఁబవలు ♦ బాట్లవిచాలవెయింక రాజ్యమా
మిగిలిన దైహికంపుమిడి ♦ మేలపురాచటికంబునోల్లనో

జగదవనైకశీల! యొక ♦ సక్కములాడెద వేలకీనుతోన్. 56

వ. గౌరాంగుం డిట్లనియె. 57

ఉ. ఊరకపోవునానుడువు ♦ లుర్విని శ్రీధర! రాజ్యలక్ష్మినిన్
గోరననిష్టమేన్ వలయు ♦ కోరికఁ దెల్పుము దానిఁ దీర్చెదన్
భూరిబలంబొ యౌవనమొ ♦ పుష్కలవాక్చతురత్వమో మరు
న్నారులధిక్కరించునర ♦ నారుల కౌఁగిళులో మతెవ్వియో. 58

వ. అంత శ్రీధరుండు శిరఃకంపంబు సేసి భక్తిబాష్పపూరితలోచనుండై
యిట్లనియె. 59

ఉ. కోరుట తప్పదంటివి విదె ♦ కోరెద నల్లపు డేమనోజ్ఞపుం
బాలుఁడు బాలుఁడం గడికి ♦ వచ్చి హరించెన నంటి యాకులున్
గూరలు, మన్మనోధనముఁ ♦ గూడను జెచ్చెరఁ జూఱ కొంచు నా
వారిజనేత్రుఁ డీహృదయ ♦ పద్మమునం దెపుడుండఁగావలెన్. 60

క. అనుటయు గౌరాంగుం డెలుఁ
గననిన్మద్భక్తులందుఁ ♦ గటికిదరిద్రుం
డను రాజ్యమంత దానిన్
దృణముగఁ జూచునని తెల్ప ♦ నిట్లోసరిచితిన్. 61

శా. సీతారామపదారవిందభజన ♦ శ్రేయున్మురారిన్ గుణ
స్ఫీతుం డగ్గలిఁ జీరి మిశ్రజుఁడు న ♦ న్వీక్షింపుమా! యన్న నం
ప్రీతిన్గన్నుల నెత్తియాతఁడు గనెన్ ♦ శ్రీరామభూపుత్రికో
పేతున్సింగపుగద్దెఁ గట్టెదుటను ♦ ద్వ్యాలప్రభా కారునిన్. 62

గీ. చూచి నిశ్చేష్టితుండయి ♦ చొక్కపడియె
నంత గౌరాంగుఁ డోయిమా ♦ రారి! వదలు
వదలు మిఁక శుష్కవేదాంత ♦ పఠనగూఢ
యోగసాధనకరణముల్ ♦ వేగ నిన్న. 63

క. అనిపల్కునతఁడు తెలివిం
గనిస్వామీ! మంచివవ్వి ♦ కావ్యో! భవమో
చనసాధనములుగావ్యో
పరిణతుల్గొని చెప్పుమేల ♦ వదలుటవానిన్. 64

వ. అనియడిగిన గౌరాంగదేవుం డిట్లనియె. 65

ఉ. మంచివొ చెడ్డవొ తగవు ♦ మాటలలాభము లేదు బుద్ధులన్
మించినతత్త్వబోధములు ♦ నిశ్వసనోచ్ఛ్వసనావరోధముల్
గొంచెము మేలు లేని మొఱ ♦ కుల్పు చరించెడు తంత్రముల్ నన్
గాంచఁగఁ జేయ వెన్నటిక ♦ ఖండవినిర్మలభక్తికై వడిన్. 66

గీ. స్వామి! యీముండ్లపుంతలె ♦ వ్వాఁడు నాకుఁ
గఱపుననన వ్వియద్వైత ♦ గురుఁడు లేఁడె
యంచువచియించె శాస్త్రద్రు ♦ ప్రాంతరంగ
గర్వపరిహారిలోకోప ♦ కారిశౌరి. 67

క. తనుఁజావఁగొట్టుదుష్టుల
కును మోక్షమొసంగుమంచుఁ ♦ గోరిసహరిదా
సునిజీరివరముగోరుమ
యననాతఁడునిమికిసిట్టు ♦ లనియెస్భక్తిన్, 68

సీ. అంతరంగస్థర ♦ హాస్యంబులీ వెఱుఁ
గని వెవ్వియును లేవు ♦ వనజనాభ!
యక్షిగోచరుఁడవీ ♦ వయినకొలందినా
హైన్యంబువిస్పష్ట ♦ మగుచునున్న
దీవ్రుపవిత్రుండ ♦ వేవసామాంసరు
ధిరకృతహేయాంగ ♦ ధరుఁడనధిప!
ముమ్మరవాసిగ్గు ♦ మోహనాంగా! దయ

తోడనాతోమాట ♦ లాడునెడను

గీ. లలితగుణజాల! నాదున ♦ ల్పత్వమెపుడు
మఱవకుండెడునట్లు, త్వ ♦ న్మహితభక్త
దాసదాసానుదాసతఁ ♦ దనరునట్లు
వరమునిమ్మనినిమిమ్రోల ♦ వ్రాలెనతఁడు. 69

వ. అంత గౌరాంగుం డిట్లనియె, 70

సీ. మద్భక్తులందునీ ♦ మాడ్కివర్తించువాఁ
డెవ్వాండు లేఁడునీ ♦ వింక లెమ్ము
గొప్పవాఁడైతన ♦ గొప్పతనంబించు
కయు నెఱుంగకయుండు ♦ కలితచిత్తుఁ
డే! నాకుఁ బ్రియతముం ♦ డిలనమ్రతనునిన్నుఁ
గాంచి భక్తావళి ♦ గఱవవలయుఁ
బాపులునినుఁగొట్ట ♦ వారిపాపము వాపు
మనినన్నుఁ బ్రార్థించి ♦ తంతెకాని

ఆ. నిన్నుఁ బ్రోవమంచు ♦ నన్ను వేఁడఁగ లేదు
వారిఁజంపుటలఁతి ♦ పనియొయైన
నవనియందునీకు ♦ ఖ్యాతిని దెప్పింప
నట్లుసేయనైతి ♦ సకలుపాత్మ! 71

గీ. కొట్టినప్పుడు నన్నుఁ గై ♦ కొంచునాదు
హృదయపద్మంబులోనిడి ♦ పదిలపఱచి
తిన్నశాఘాతములునీమ ♦ దికిలతాంత
విసరమృదుపాతనిభములై ♦ పొసఁగునట్లు. 72

క. ఈవాక్యంబులునిజములు
గావా! హరిదాసయనినఁ ♦ గరుణామయ! న

స్నివేకాచితివప్పును
కావింపదొకింతబాధ ♦ కళయనిపలికెన్. 73

క. ఈరీతిగ గౌరాంగుఁడు
క్రోధుఁడువరమంచు నడిచెఁ ♦ గొదువజనులతో
వారుందోఁచినపగిదిని
గోరిరి ; స్వార్థపరుఁడౌచుఁ ♦ గోరఁడొకండున్. 74

క. కితవుండౌసుతునికియో
గ్యతయలవడఁ జేయుమంచు ♦ సర్థించునొకం
డతినాస్తికుఁడౌజనకుని
గతిమార్పుమటంచునొకఁడు ♦ కాంక్షించునిమిన్. 75

శా. సందేహాస్పదచిత్తులెక్కుడయిన ♦ న్సంధిల్లిరేవచ్చియా
సందేహంబులువాపుకొండభవునిన్ ♦ సర్వజ్ఞుఁజూడుండటం
చుదోడ్తెండిటకీయవారిననియు ♦ స్తోకానురాగంబుతో
సందేశంబుశచీజుఁడంపెజనర ♦ తూబుద్ధిభక్త్యాళిచేన్. 76

సీ. శైశవంబాదిగాఁ ♦ జక్కనిపాటలఁ
బాడుచు నాబాల్య ♦ భక్తి నెసఁగి
సన్యాసిరీతి నే ♦ సంచరించుచు, నిమి
పరమేశ్వరత్వంబు ♦ బయలునడక
మున్నె వైరాగ్యసం ♦ పన్నుఁడై యలరారి
గౌరాంగుప్రేమ నిం ♦ డారఁగాంచి
తచ్ఛాయపోల్కి న ♦ తనివెంటఁ బోవుచుఁ
గూర్మిమెలంగుము ♦ కుందభక్తుఁ

ఆ. దధిపుఁడింటిలోన ♦ నాడెడుపల్కులుఁ
జేయుచిత్రములను ♦ జెవులవినుచుఁ

గనుచుఁ దన్నుఁ బిలువఁ ♦ గాలేదని వసార
పైనిసలిచి దుఃఖ ♦ పడుచునుండె. 77

గీ. భక్తులందఱు నిదిగాంచి ♦ పరమపురుషు
చెంతకంపిరి శ్రీవాసు; ♦ నంత నతఁడు
" స్వామి ! నాసాహసంబును ♦ సైఁచితేని
మనవియొక్కటి నేఁ జేసి ♦ కొనెద " ననియె. 78

వ. గౌరాంగుండది యెద్దియో చెప్పుమన నతండు. 79

క. అందఱ ననుగ్రహించితి
వందారుప్రకరపాప ♦ పరిహారి ! హరీ !
యిందఱనలరిచి నీదుము
కుందున్గుణసింధు నేలొ ♦ కో మఱచితనే. 80

క. నావుడు గౌరాంగుండో
శ్రీవాసా ! నీకెవండు ♦ సెప్పఁదెగించె
నావాఁడు ముకుందుండని;
నావాఁడెల్లను వాఁడు ♦ నా, నతఁడంతన్. 81

క. నీవాఁడుకాక యాంతం
జేవానియతండు ? లోక ♦ మెఱుఁగదె ! యతఁడే
నీవాఁడుగానిచో నిం
కేవాఁడో నీయతండు ♦ కృష్ణా ! చెపుమా ? 82

ఆ. నీదుదివ్యకీర్తి ♦ నిరతి నాభక్తుండు
కంఠమెత్తిపాడు ♦ కాలమందు
నశ్రువులనురాల్ప ♦ నట్టివాఁడుండఁడే
యామముకుందుపైని ♦ నలుకయేల ? 83

వ. అనవుడు గౌరాంగుం డిట్లనియె. 84

క్కినభక్తులు బల్మిన్గొని
యునిచిరి గౌరాంగుఁబ్రోల ♦ నుల్లములలరన్. 98

వ. అంత గౌరాంగుం డిట్లనియె. 99

సీ. సృష్టియంతయును నా ♦ చేతిలోనిదిగాని
వశ్యుండమద్భక్త ♦ వరులకెపుడు
నీధృతిమహిమంబు ♦ నిష్ఠయు జగతికిఁ
దెలియంగ నేనిట్లు ♦ సలిపినాఁడ
సామాన్యజనకోటి ♦ జన్మదశాయుత
ములఁజేయు పుణ్యమో ♦ పూర్ణభక్త !
యొక్కనిమిషమందె ♦ యొనరింపఁగల్గితి
వెనయెవ్వఁడయ్య ! నీ ♦ కనఘచరిత !

గీ. సలిపినట్టి వేళాకోళ ♦ ములకుఁ గినిసి
వెరియకుముకుంద ! తలయెత్తి ♦ యరసినన్నుఁ
బొంగి కృతకృత్యుఁడవుగమ్ము ! ♦ పొసఁగదింక
నాప్రజనులకు జగడమ ♦ హార్యధైర్య. 100

క. కనఁగల్గుదునన్నని చె
ప్పినయంతనె యొడలుమఱచి ♦ పెద్దనటనముల్
పొనరిచిన మహాత్ముండిపు
డెనసిన యానందమెంతొ ♦ యెవ్వఁడెఱుంగున్. 101

ఉ. చూడనశక్యమైన శత ♦ సూర్యమహాద్యుతి దివ్యరూపమున్
వీక్షిధరాతలస్థజన ♦ వీక్షణపాత్ర మనుష్యవేషపుం
బోఁడిమిఁదాల్చి యిప్పుడొక ♦ పొల్కిమఱొక్కపుడొక్కఫక్కియున్
వేడుకలీనమిశ్రజుఁడు ♦ వీక్షితుఁడయ్యెను భక్తపాళికిన్. 102

సీ. ముసిముసినగవుల ♦ మోముసూచియొకండుఁ

గనులపై బొమవిండ్లు ♦ గనియొకండు
నెఱ్ఱనిజిగిమోవి ♦ వీక్షించియొక్కఁడుఁ
జొక్కంపుఁబల్త్రీగు ♦ సూచియొకఁడు
నలినశోభాకర్ణ ♦ నయనముల్గని యొకం
డనుపమ మృదుగాత్రి ♦ మంటియొకఁడుఁ
బద్మాలయాయత ♦ వక్షంబుఁగనియొకం
డమగుఁదమ్ములబెడం ♦ గరసియొకఁడు
గీ. తనువుకమ్మని వలపుమూ ♦ ర్కొనియొకండుఁ
గరణజాలంబు ధన్యతఁ ♦ గాంచెనిప్పు
డంచుఁ జొక్కెడునట్లు గా ♦ వించిమించె
సురగణేభ్యుండు సర్వాంగ ♦ సుందరుండు. 103
గీ. వేఱువేఱుగ భక్తులఁ ♦ బిలిచి సామి
వారినాలింగనముసేసె ♦ బాళి; సత్య
మయ్యెనపుడు "సోహంబ్రహ్మ" యనెడు వేద
వాక్యస్వానుభూతిని, మాట ♦ వలనఁగాక. 104
సీ. సనకసనందన ♦ సంయముల్వొరసిన
భక్తిమహానంద ♦ పటిమమెంతొ
ప్రహ్లాదుఁడసురారిఁ ♦ బాడుచుఁగ్రోలిన
యానందమధురిమం ♦ బద్దియెంతొ
చిన్నికృష్ణునిచెంతఁ ♦ జేరి రాధాగోపి
కలు చూఱకొన్నసౌ ♦ ఖ్యంబదెంతొ
శంకరప్రభృతి వి ♦ జ్ఞానిపుంగవు లొంది
నట్టి బ్రహ్మానంద ♦ మద్దియెంతొ
గీ. యెఱుఁగఁగోరినజనులార ! ♦ యోగియుడుగుఁ

డల్లగౌరాంగుకౌఁగిళు ♦ లందుఁజిక్కి
సుతసతీలోకికానంద ♦ వితతిమఱచి
హాయిఁదల్లీనులైన ధ ♦ న్యాత్మకులను. 105

వ. ఇట్లు దీర్ఘకాలంబు గడచె, నంత నద్వైతాచార్యుండు శ్రీవాసుచెవి చెంతకేగి "మిత్రమా! యీదివ్యరూపం బికఁ జాలింపరాదే! నాకన్నులకది దుర్భరంబుగనున్నది" యని గుసగుసలాడ శ్రీవాసుండు 'నాకు నిది విలోకనాశక్యంబై యున్న' దనియె; నంత భక్తులందఱొక్కచో రహస్యంబుగఁగూడి యాలోచించుకొని స్వామిసమ్ముఖమ్మునకుంజని ముకుళితహస్తులై వినమితాంగంబులతో నిట్లనిరి. 106

మ. ఒకభానున్గనలేని నీరసులకీ ♦ యుద్దండతేజశ్ఛటో
జ్ఝకసూర్యాయుతరూపమో యమరపూ ♦ జ్యా! చూడశక్యంబె? నీ
వికదివ్యాకృతిమాని యెప్పటియటు ♦ ల్హేమాంగదృక్ఛక్యబా
లకరూపంబునఁ దోఁచుమయ్య! ప్రణతు ♦ ల్గావింతుమే మచ్యుతా!

క. అన నిమిసవ్వుచు మంచిది
చనెదన్నే ననుచుఁ బల్కి ♦ చయ్యననొకకే
కనుబెట్టి నేలపైఁగూ
లెను మూర్ఛ; 'మహాప్రకాశ ♦ లీల' యుముగిసెన్. 108

సీ. పద్మముల్ముకుళించు ♦ పగిది మూఁతలువడెఁ
గన్రెప్ప; లూపిరి ♦ గదలదయ్యెఁ
దనుచాలనం బెటఁ ♦ గనఁబడదొక్కింత
నాడియుగుండెయు ♦ నాడకుండె
శ్వాసపరీక్షింప ♦ నాసాబిలంబుల
పొంతఁబెట్టిననూలు ♦ పోఁగుఁగూడ

నిశ్చలంబైయుండె; ♦ నిమి యవయవతతి
యెటుద్రిప్పఁ దిరముగా ♦ నటులెయుండెఁ

గీ. దనువుబిఱ్ఱబిగియకుంట ♦ తనువుకాంతి
దఱుఁగకుంటయు; మైవెచ్చ ♦ తగ్గకుంట;
ప్రాణచిహ్నంబులీమూఁడె ♦ కానవయ్యెఁ
గోదువవన్నియు భీతిని ♦ గొల్పుచుండె. 109

క. తొమ్మిదిగంటలకాలం
బిమ్మాడ్కినె స్మృతినిదక్కి ♦ యెంతటియుపచా
రమ్ములుచేసిన లేవమి
ముమ్మరముగ భక్తపాళి ♦ పొక్కఁగసాగెన్. 110

క. మృతుఁడయ్యెం గౌరాంగుఁడు
క్షితినిర్గౌరాంగమైన ♦ జీవింతుమె? మే
మతఁడరిగినయెడకుంజను
వితముంజింతింప మొదలు ♦ వెట్టెదమిపుడే. 111

ఆ. ఆత్మహత్య పెద్ద ♦ యఘమని ధర్మశా
స్త్రములువల్కుసరియె, ♦ నిమిగతింప
బ్రదుకఁజూచు, టన్న ♦ వారివాయువులుండ
నట్టిచోటనిలుచు ♦ టట్టుగాదె? 112

వ. అని యూరక విలపించువారలంగాంచి యొక్కమహాభక్తుం డన్న
లారా! మీకేదో పిచ్చిపట్టినట్లున్నది! భగవంతుండెక్కడ మరణం
బెక్కడ? యెవ్వరైనవిన్నచో నవ్వుదు రిక మీయేడ్పులుసాలించి
మనపూర్వపుణ్యఫలంబగు శ్రీగౌరాంగుందేర్చుటకు నాకుఁదోఁచిన
యొక్కయుపాయంబు సెప్పెదవినుండు. 113

గీ. రాధికాకాంత పొదరింట ♦ రాత్రిఁగృష్ణుఁ

గూఁడి తెల్లవాఱుటకూడ ♦ గుఱుతెఱుంగ
కుంజఁదన్మయతనువాని ♦ యురముమీఁదఁ
గూర్కుచుండఁగఁ గాంచిపై ♦ కూర్మిచెలులు. 114

క. చెలియా! యుదయంబయ్యెను
వలపులుసాలించి వెడలి ♦ వత్తువ! రావా!
తెలిసిననాఁడిడిపుత్తురు
పలుగాకులు నిన్ను మమ్ముఁ ♦ బర్వేందుముఖీ! 115

క. అని సుస్వరములఁబాడిన
యనుపమమహా 'కుంజభంగ' ♦ మనుగీతాళిం
గొని చక్కఁగ గానంబుం
బొనరుత, మదివిని యతండు ♦ మూర్ఛన్దొఱఁగున్. 116

చ. ఇదిమనయాంత్యగానమని ♦ యెంచియొసర్తుము మిత్రులార! య
య్యదిపనిసేయకున్న మన ♦ మందఱ మిష్టి నిరాశఁ బ్రాణముల్
వదలుదమన్న, నమ్మికను ♦ భక్తులు ధైర్యముఁబూని మూర్ఛమా
పుమని 'కుంజభంగము' ను♦బొంగుచుఁబాడిరియొక్కఁగొంతుకన్.

వ. అంత. 118

మ. పులకల్వొట్టెను మేనిపైని వెనుక, ♦ నుత్ఫుల్లాబ్జతుల్యంబులై
వెలసెన్నన్నులువిచ్చి, జృంభణముఁగా ♦ వించెన్నచీజాండు, భ
క్తులుగొండంతప్రమోదమంది హరి! శ్రీ♦గోపాలకా! యంచుఁ గే
కలనుంబెట్టిరి యాకసంబు భువియే ♦ కంబైనయట్లత్తఱిన్. 119

గీ. ఏమియిదియనియడుగ మ ♦ ఱేమిలేదు
దీర్ఘకాలము మూర్ఛనొం ♦ దితిరటంచు
వాఱువల్కిరి నిమికంత ♦ "మాన్యులార!
యెంతశ్రమపెట్టితినో కదా! ♦ యేనుమిమ్ము 120

క. అరనిముసమేనియు వృథా
పఱుపక హరిసేవసేయు ♦ భక్తులకాలం
బరయక వ్యర్థముసేసితిఁ
గరుణించిక్షమింపుఁ" డంచు ♦ గౌరాంగుఁడనెన్. 121

వ. అంత నితిసాహసించి యిట్లనియె. 122

గీ. ఈక్షమాప్రార్థనంబుల ♦ కేమి! నీకు
నాకు వీరికి నేఁడుని ♦ న్నయును నిద్ర
భోజనమునున్న గౌరాంగ! ♦ పోయిస్నాన
మాడి భుజియించి నిద్రింత ♦ మయ్య! వేగ. 123

వ. అన నందఱుంగదలిచని యట్లు గావించిరి. 124

క. ఏరూపంబుననిలలో
వారకనిన్పూజసేయు ♦ భక్తుఁడచలుఁడై
యారూపంబుననతనికిఁ
గారుణ్యపయోధి! రామ! ♦ కాన్పింతువుగా! 125

శ్రీరస్తు.

శ్రీరామచంద్రపరబ్రహ్మణేనమః.

శ్రీగౌరాంగచరిత్రము.

పంచదశాశ్వాసము.

శా. నానావర్ణవిచిత్రపుష్పముల వి ♦ న్యాణంపుఁ బత్రింబులన్
ఘ్రాణామోదకమంజుగంధముల నా ♦ కర్షించి భృంగాళికిన్
దేనెల్వోటుచుచెట్టురీతిని భవ ♦ ద్దివ్యాంగసమ్యగ్గుణౌ
ఘానీతప్రణతాళికిచ్చెదవురా ♦ మా! ముక్తిపీయూషముల్. 1

సీ. కాలమంతయువృథా ♦ యేలచేయఁగవలె
సోదరులార! యం ♦ చు నిమిసెప్పఁ
బగలురాత్రియుఁగూడఁ ♦ బచరింపసాగిరి
యేవైపుననొయొక్క ♦ యింటియొద్దఁ
గృష్ణకీర్తనములు ♦ కెరలిభక్తశ్రేష్ఠు;
లివిగాక శ్రీకృష్ణ ♦ వృత్తవిషయ
సత్ప్రసంగంబులు ♦ సల్పుచుండిరి; కూడుఁ
గూరుకువారికి ♦ శౌరినుడివె;
గీ. యప్పుడప్పుడు గౌరాంగుఁ ♦ డచ్యుతుఁడయి
యుచితబోధములనుజేయు ♦ చుండెవారి

కీసమాచార మాపురి ♦ నెల్లయెడలఁ
బ్రాఁకి నిమి యీశ్వరత్వము ♦ బయలుపఱిచె. 2

క. ఎందఱో నమ్మికను శచీ
నందను భక్తులయిరింక ♦ నమ్మిక లేమిన్
గొందఱు విషయాసక్తులు
సెందఁగ లేరైరొకింత ♦ శ్రీవరుకరుణన్. 3

క. గౌరాంగునిభక్తులలోఁ
బాఱులు పెక్కండ్రుగలరు ♦ పాఱులసంఖ్యన్
మీఱిరతనిశిష్యులలోఁ
జేరిన పెఱజాతివిమల ♦ చిత్తులు భక్తుల్. 4

ఆ. విష్ణుభక్తిరహిత ♦ పృథ్వీసురేంద్రుని
కంటె విష్ణుభక్తి ♦ కలితచిత్తుఁ
డైన యధమజాతి ♦ యతఁ డెన్నిమడుఁగులో
యెక్కుడంచు నిమి వ ♦ చించు నెపుడు. 5

శా. క్షుద్రానందములన్ద్యజించి భవసం ♦ క్షోభవ్యపేతాత్ములై
నిద్రాహారములన్దొఱంగి పవలు ♦ న్రేలు న్హరిధ్యానని
ర్నిద్రాంతఃకరణంబులన్వెలసి త ♦ న్నీరేజదృఙ్నామశుం
భద్రావ్యూర్జిత వాక్సుధల్గురియుచు ♦ న్భక్తాళివర్తించెడున్. 6

క. వారేమనుకొనెదరో యిఁక
వీరేమనెదరో యటంచు ♦ భీతిల్లక సం
చారముఁ బురిఁజేయుదు ర
హ్వారి సురాపాయిచయము ♦ పగిదిన్వారల్. 7

ఆ. కంటినిండనిద్ర ♦ కడుపారఁదిండియు
లేని దివ్యసుఖము ♦ లీలఁగనుఁడి

ధారిణీశునేనిఁ ♦ జీరికిఁగొననట్టి
వారివినయములును ♦ భక్తిఁగనుఁడీ. 8

శా. ముల్లోకంబులవారియందఱొకచోఁ ♦ బోఁగైవిరాజిల్లున
ట్లుల్లాసంబునుగొల్పు మోమున వివే ♦ కోదారతాప్రీతికృపా
వాల్లభ్యాన్యజనోపకారగుణ స ♦ ద్భక్తిక్షమాదుల్మనో
హృల్లీలాకృతిఁదాల్చె నానిమిధరి ♦ శ్రీదేవుఁ డొప్పెన్బురిన్. 9

క. భూతలమున లేఁడింతటి
పాతకియనువాఁడుఁ గృష్ణ ♦ భక్తిఁగొని సం
పూతాత్ముఁడయి తరించుట
కీతండ్రిని గంటఁజూచు ♦ టే తడవుగదా! 10

క. చిరసంచితపాపంబులు
విరిసెడు నిమినొక్కసారి ♦ వీక్షించినచోఁ
నిరులేండ్లకొలఁదిఁగూడినఁ
గరదీపికఁ జూపఁగానె ♦ కలఁగితొలఁగుఁగా! 11

క. ఘోరతపంబులుసేసియుఁ
దీరింపఁగరానియట్టి ♦ దురితములడఁగెన్
గౌరాంగుఁజూచుమాత్రన
గౌరాంగునికాలమట్టి ♦ కాలముఁగలదే? 12

సీ. శ్రీవాసునగరాళి ♦ సేసిన శాస్త్రగ
ర్వితుఁడు విఖ్యాతపం ♦ డితుఁడున్నైన
'చపలగోపాలు' న ♦ కపచారఫలముగా
మూఁడునాళ్లకె మైని ♦ బుట్టిపోయె
కుష్ఠదారుజ; నాఁట ♦ గోలె నాతండైదు
వత్సరంబులుబాధ ♦ పడెనుదాన;

నంతఁ బశ్చాత్తాప ♦ మంది దీనతవాఁడు
గౌరాంగుకడ కేగి ♦ కాళ్లమీఁదఁ
ఆ. బడి "క్షమించి వ్యాధిఁ ♦ బాపుమా ! పుణ్యాత్మ !"
యంచు నేడ్చి యడుగ ♦ 'నట్లు సేసి
ప్రోవఁ బావనుండు ♦ శ్రీవాసుఁడగుఁగాని
నేను జాల' నంచు ♦ నిమిషచించె. 13
క. అంతటఁ జపలుఁడు శ్రీవా
సాంతికమున కేగి యెఱిఁగి ♦ యరుదెంచిన వృ
త్తాంతంబంతయుఁ జెప్పినఁ
జింతిల్లెను వానిఁ గూర్చి ♦ శ్రీవాసుండున్. 14
క. నీపైఁ గోపము లేదో
గోపాలా ! నీదు వ్యాధి ♦ కుదురఁగఁ జేయున్
శ్రీపతి యను నిముసమున నె
రూపఱె రోగంబు ; మై సు ♦ రూపంబందెన్. 15
క. వెనువెంటనె గోపాలుం
డెనయుచు నెనలేని మోహ ♦ మేర్పడ గౌరాం
గుని శిష్యుఁడయ్యెఁ దనశి
ష్యని కాయముతోడ భక్తి ♦ సాంద్రాత్ముండై. 16
క. ఒకతురకబట్టలను గు
ట్టుకబ్రిదికెడువాఁడు నిమిప ♦ టుత్వంబందఁ
బాకనాఁడు సూచి మోహా
త్మకుఁడై 'యల్లా' నుగంటిఁ ♦ దంద్రిసటంచున్. 17
క. ననురక్షింపుము పాపా
త్ముని దేవా ! యంచుఁ జేరి ♦ ప్రాంతమ్మున భ

క్తి నిదాలిచి మున్నెన్నం
డెనయని యానందమెనసి ♦ యెసఁగెన్పురిలోన్. 18

ఆ. విశ్వమాతయైన ♦ విష్ణుప్రియాదేవి
బందుగుండుదేవు ♦ పట్లనాస్తి
కాధముండునైన ♦ మాధవాచార్యుండు
గ్రామ్యసుఖదకార్య ♦ కరణములను. 19

గీ. చాలకాలముపుచ్చి తాఁ ♦ జనుటగలిగె
నొక్కదినమున శ్రీవాసుఁ ♦ డుండునింటి
కచటఁజూచుటగల్గె గౌ ♦ రాంగునదియె
తరణసాధనమయ్యె నా ♦ తనికిబళిర ! 20

చ. తొలఁగెను నాస్తికత్వమును ♦ దుష్టతమైహిక చిత్తవృత్తులున్ ;
గలిగెమహాద్భుతంబుగ న ♦ ఖండపుభక్తి నిమింగనంగనే
యిలపయి గొప్పభక్తుఁడయి ♦ యాతఁడువ్రాసెను వెన్కఁగృష్ణమం
గళమనుగ్రంథరాజమది ♦ కల్మషహారి పఠించువారికిన్. 21

ఉ. 'పొందుముభక్తి' యన్ననిమి, ♦ పొందెడుఁదత్క్షణమెంతపాపియున్
గందొవలల్లవిప్పికని ♦ కమ్మహాత్ముఁడవన్న వెంటనే
చిందులుద్రొక్కుబాలుఁడును ♦ శ్రీహరి ! శ్రీహరి ! యంచునిట్లు గో
విందకృపాసుధారసము ♦ విందిడె మిశ్రిజుఁ డెల్లవారికిన్. 22

ఉ. నాకృతిప్రాయెనంచు రఘు ♦ నాథుఁడు గంటను నీరువెట్టఁగా
వ్యాకులచిత్తుఁడై తనమ ♦ హాకృతి గంగనుద్రోసిసట్టి య
ప్రాకృతదివ్యవిగ్రహుఁ డ ♦ పారకృపామతి యుమ్మలించుఁ దా
లోకులకష్టముల్గనిన ♦ లోననియక్కఱ లేదు సెప్పఁగన్. 23

మ. తనకంటెన్ఘనభక్తులెక్కుడని చి ♦ త్తంబందు నీధాత్రిను
న్ననరస్తోమము చింతసేయవలె న ♦ న్భావంబుతోఁ దాను జే

సినసత్కార్యములెల్ల నాసదయుతే ♦ చేకూర్చినారంచుఁ జా
టును గౌరాంగుఁడు, చిన్నికృష్ణునకుఁ దా ♦ టోటుల్స్వభావంబు లే.

చ. తృణనిభుఁడై వినమ్రితను, ♦ వృక్షసదృక్షశమక్షమాదులన్
గని, పరసంస్తుతుల్వినుచు ♦ గర్వముసెందక, దూషణంబులన్
వినికుపితుండుగాక, కడుఁ ♦ బెద్దగఁజేయుచు దూఱువారి, ధా
త్రినివసియించువాఁడె తగు ♦ దేవుని నిక్కపుభక్తుఁడంటకున్. 25

క. మనుజుం డింద్రియసముదయ
మునుజంపఁగనేల? వలదు ♦ పూర్ణంబుగదా
నిని వశపఱచుకయుండిన
వినోదమదిగొల్పువాని ♦ వీక్షణములకున్. 26

క. గరళకరాళవ్యాళము
ధరనుపకృతిసేయుఁ గొంత ♦ తానదో, దానిం
బరిమార్పక కోఱలనుం
బెఱికివిడిచెనేని లేదు ♦ వెఱపెవ్వనికిన్. 27

గీ. పాములనుబట్టి బ్రతుకునే ♦ ర్పరులయెదుటఁ
బడగలెత్తుచు హాయిగాఁ ♦ బాటవినుచుఁ
జెప్పినట్టులు తిరుగుచుఁ ♦ జెలఁగియాడుఁ
బండ్లుపీఁకిన క్రూరస ♦ ర్పములు జగతి. 28

క. అని శిష్యాళికి నిమిబో
ధనమెప్పుడుఁజేయు; నొక్క ♦ తఱిని యశోదా
తనయుఁడగునొక్కతఱి నా
తనికై విలపించురాధ ♦ తానైపొక్కున్. 29

సీ. రమ్మునిత్యానంద! ♦ రా! నన్నుఁబట్టుకో
యింతంతగాదు నే ♦ నెనయుబాధ

జనులకు హరినామ ♦ మును విందు వెట్టఁగాఁ
దలఁచెదఁగాని యా ♦ బలవదాఖ్య
హృదయంబులో సెల ♦ యేటిపోలికఁ బాఱి
యేమిచేయుదునయ్య! ♦ యేదిముంచు
జనులకు ఋణపడి ♦ తినినేను ; దద్వ్యము
క్షముఁడఁగాను వారిము ♦ క్తులుగఁ జేయ
గీ. నంతకాలము, దేహము ♦ నందుఁజిక్కి
యుంట కిదిసుమి కారణ ♦ మోసఖుండ!
యెవఁడు నాబాధలార్చువాఁ ♦ డీవుదక్కఁ
గష్టములు సెప్పుకొన నాకుఁ ♦ గలడెవండు? 30
క. అయ్యో! పాపార్తుల నె
ట్లయ్యా! రక్షించుటింక ♦ హరినామమెవం
డయ్యా! వారలకిడువాఁ
డియ్యెలనని నిమివచించి ♦ యేడ్చెన్నిగులన్, 31
క. వీరలనేఁచెడుపాపము
లారయ నాగుండెలవియు ♦ నన్నా! యంచున్
గౌరాంగుఁడు నితిమెడఁబే
రారటమునఁ గౌఁగిలించి ♦ యడలఁగఁబొచ్చెన్. 32
క. పాపులఁజూచిననితనికిఁ
గోపము నేవయును లేవు ♦ కోమలహృత్సం
తాపోద్గత బాష్పాపగ
లేపారి స్రవించుఁగనుల ♦ నెడతెగకుండన్. 33
ఉ. దారులుగొట్టునొక్కపటు ♦ తస్కరుఁడుండు వనస్థదుర్గమా
గారముసొచ్చినిల్చె నిమి ♦ కాంచనకాయుఁ డొకప్పు, డంత నా

చోరుఁ డిదేమి పాపి యిలు ♦ సొచ్చుటగల్గెను స్వామి ! మీకనన్
ధీరుఁడవు న్మహాత్ముఁడవు ♦ నీవనె మిత్రసుతుండు వాసిలోన్. 34

క. చెడుపనులు సేసిబ్రతికెడు
కడుపాపాత్ముఁడను నేను ♦ గట్ట ! నను మహా
త్ముఁడవని స్తుతింతు రేలని
సుడివాల్గొరతోడనుడివెఁ ♦ జోరుండంతన్. 35

వ. దానికి నిమియిట్లనియె. 36

చ. ఎఱుఁగుదు నిన్మహాత్మునిగ ♦ నెందుల కీశకువత్తుఁగాని చో
ముఱికిపటంబులోపల స ♦ మూల్యపురత్నముఁ గట్టనచ్చుఁ జూ
పఱుగను నీశరీరమది ♦ పాపము లెన్నియొ చేయుచున్నఁ బోఁ
తఱవడి భక్తిరత్నము స ♦ దా వెలుగొందెడు దానిలోపలన్. 37

క. అది పైకిలాగిచూపినఁ
గద ! నీయౌన్నత్యమెంతొ ♦ కనసగుసనఁగా
నుదితాశ్రుల వాఁడడిదము
వదలి నిమిందపిలిపోయె ♦ భక్తిన్వాంటన్. 38

క. ఒకదుష్టులలోదుష్టుని
వికచాంబుజలోచనుండు ♦ వీక్షించిరయొక
ష్ఠిక వీనింబ్రోచుటయె
ట్లోకొయని కన్నీళ్లురాల్చె ♦ నుర్విఁ బొటపొటన్. 39

ఉ. అంతటవాఁడువచ్చి చర ♦ ణాబ్జములంటి నమస్కరించి పా
పాంతక ! యూఱడిల్లు నర ♦ కార్తులనైన సహింతుఁగాని నీ
వంతను జూడఁజాల నభ ♦ వా ! భవదంఘ్రిపవిత్రరేణు వ
త్యంతపు భక్తిశీర్షమునఁ ♦ దాల్చిభజించి తరింతు నేననన్. 40

ఆ. కోరపూతిగంధి ♦ కుంఠితాస్పృశ్యతా
యంబువారిఁజూచి ♦ సాశ్రుఁడౌచు
నేగి మిశ్రసూతి ♦ కౌఁగిలింపఁగఁ బటా
పంచలౌను వారి ♦ బాధలెల్ల. 41

ఉ. తాఁకులఁజూపుల న్స్వచరి ♦ తంబులమాటల దుష్టపాళి న
స్తోకకృపాళువైన నిమి ♦ శుద్ధమనఃకృతకృత్యపాళిగా
నీకరణింబొనర్చె నతఁ ♦ డీశ్వరుఁడౌటఁ, గుబుద్ధిమానవుల్
వారౌను నల్పబోధనపుఁ ♦ బల్కులుమార్చునె దుస్స్వభావులన్. 42

గీ. భక్తివైరాగ్యగుణపరి ♦ పక్వచిత్త
కలితులును గృష్ణనామసం ♦ కథనపటువు
లైన నితిహరిదాసుల ♦ నర్మిలి నిమి
పిలిచి యొకనాఁడు వారితోఁ ♦ బలికె నిట్లు. 43

గీ. అర్థమతవైదుషీయోగ్య ♦ తాస్తికత్వ
తనుమనోబలబంధుత్వ ♦ తారతమ్య
ములనుజూడక కేవల ♦ మోక్షదాత
లౌచు నింటింటికరిగి యి ♦ ట్లనుఁడిమీరు. 44

ఉ. సోదరవర్య ! నాదెసను ♦ జూడుము ; దేహమశాశ్వతంబు ; దే
హాదిసుఖేప్సముఖ్యపురు ♦ షార్థము నేమఱియుంటివయ్యయో !
యాదవవంశమండనుఁడు ♦ దాపఁడు కృష్ణుఁడు సర్వపాపవి
చ్ఛేదకుఁ డాతనింగొలిచి ♦ చింతనసేయుము వానినామమున్. 45

క. అనిసెలవిచ్చినఁ ‘జిత్తం’
బని భక్తద్వయము ప్రీతిగృ ♦ హద్వారము పొం
తనునిలిచి ‘కృష్ణ ! శ్రీహరి !’
యనిపల్కఁగనింటి వార ♦ లర్థిభ్రాంతిన్. 46

ఆ. తెలుపుదెఱచివచ్చి ♦ తండులంబులుముష్టి
వెట్టఁబోవ వారు ♦ వెఱఁగుఁ జెంది
బిచ్చమెత్తమేము ♦ విడివడిరాలేదు
కృష్ణభక్తిఁగొనుఁడి ♦ యిత్తుమనఁగ. 47

క. కొందఱు ధన్యులు పరమా
నందంబున భక్తులైరి; ♦ నమోత్తరముల్
కొందఱువల్కిరి; తస్కర
బృందంబిదియనిరి కొంద ♦ ఱెంతయుభీతిన్. 48

గీ. పీటనుండువయోవృద్ధ ♦ విప్రవరులు
యశమునొందిన పండితు ♦ ల్స్వాతిశయపుఁ
జూపులను భక్తయుగమును ♦ జూచి యాత్మ
పాండితీగర్వ మేపారఁ ♦ బలికిరిట్లు. 49

శా. సాంగామ్నాయ సదాగమాంతచయ భా♦ష్యగ్రంథ విజ్ఞాన ము
త్తుంగప్రౌఢిమఁ జూఱకొంటిమి, లస♦ద్యోగక్రియల్ నేర్చి మా
యంగవ్రాతము ముద్దసేసితిమి బ్ర♦హ్మాలోకనాసక్తి; మా
కుం గాన్పింపఁడతండు మూఢులిఁక జో♦గుల్మీరు సూపింతు రే? 50

క. చదువెఱుఁగని మూర్ఖులు న
మ్మదు రేమో! మీరువల్కు ♦ మోసపుమాటల్
చదివిన పెద్దలకడ నిటు
వదరక మీరింకఁజనుఁడి ♦ వచ్చినత్రోవన్. 51

క. ఏకఫణితిఁ జెవిఁగోసిన
మేఁకలవలె నఱచుచిట్లు ♦ మిట్టిపడెదరీ
వీఁకవదలి వడినేగుఁడు
పోకార్తుము మీదుపొగరు ♦ పోవకయున్నన్. 52

ఆ. ఇటులు తూలనాడు ♦ చటులస్వభావులఁ
జూచి, యదయుఁడౌచుఁ ♦ జొనిపె మనల
స్వామియిట్టిపనుల; ♦ భక్తిని వెంటనే
యందునట్లు సేయఁ ♦ డయ్యెజనుల' 53
క. అని నితి హరిదాసునితో
డను విసుగున, బల్కఁగటక ♦ టా! యసకిట్టిల్
ఘనకార్యము లీధరలో
నొనగూడునె శ్రమముపడక? ♦ యొడయఁ డెఱుఁగఁడే? 54
క. ఈ యాలస్యము సేయుట
యేయద్భుతములకుఁ గతమొ ♦ యెవ్వఁడెఱుఁగు నీ
నాయల్పపుటూహల నహి
శాయి రహస్యంబుఁ దెలియఁ ♦ జాలుదుమయ్యా? 55
క. హరిదాసుఁ డిట్లువల్కఁగఁ
"బురిలో సోదరులు విప్ర ♦ ముష్కరులౌ యి
ర్వురుగలరు జగన్నాథుఁడు
మఱి మాధవుఁడనెడువాఁడు ♦ మాన్యచరిత్రా! 56
ఆ. మొదట వారికడకుఁ ♦ బోయి శ్రీహరిభక్తి
నియతిఁ గఱపుదము" ని ♦ నితియనంగ
నట్టివారికడకె ♦ యాదిని బోవుద
మా! యని హరిదాసుఁ ♦ డడిగెనితిని. 57
వ. నితి యిట్లనియె. 58
సీ. ఈపట్టణంబున ♦ కేలికయా మున
ల్మాన్ఫాందుఖాజియ ♦ స్సహితుక్రింద
పీరు కొత్వాలుబు; ♦ విప్రులై పుట్టియుఁ

జండాలకృత్యము ♦ ల్సలుపువారు
బలశాలులందఱు ♦ వశులుగాఁ జేసిక
కావింతురి పల్దుండ ♦ గములు పురిని
శక్త్యుపాసనమిష ♦ సలుపుదు రామిష
భక్షణంబును సురా ♦ పానమెపుడు

గీ. పేరు సెప్పిన నూరంత ♦ బెగడునట్లు
బుజ్జిలంగొట్టి విత్తంబుఁ ♦ బోగు సేసి
మత్తు లైఖాజిభయమను ♦ మాట లేక
స్త్రీలఁ జెఱగొని చెఱపుచుఁ ♦ జెలఁగుచుంద్రు. 59

క. దురితముల పుట్టలింతటి
మొఱకులు భువి లేరు వీరి ♦ ముందఱఁ బురిఁగాఁ
పురమొల్లు పొసఁగుఁ జదువుల
మరగి జనులు వీరిబాధ ♦ మఱవక యున్నన్. 60

ఆ. ఇట్టి నరపశువులఁ ♦ గృష్ణభక్తులఁ జేయ
వలనుపడియె నేనిఁ ♦ బట్టణంబు
వారలందఱొక్క ♦ సారి గౌరాంగుని
వారలాదురతని ♦ పదములంటి. 61

మ. అనిచెప్ప న్హరిదాసుఁ డిద్ది కడు శ్లా♦ఘ్యంబె! సరే! కానివా
రినిదర్శించి హరిన్వచింపఁగ, రుషో ♦ ద్రేకంబున న్మోఁదవ
చ్చినఁ గావించెడి కార్యమేది? యన నా ♦ శ్రీకాంతుఁ డేదిక్కు దం
డనముల్ని కలవారౌ; లెమ్మని యె నా ♦ నందుండు లేనవ్వులన్. 62

గీ. పోయి యంతనా బ్రాహ్మణ ♦ బ్రువుల యెదుట
నిలియు, వెన్కను [illegible]ముండు, ♦ నిలువఁబడిరి
'తండ్రి, కృష్ణుఁడుమి మ్మోమ్రము ♦ త!' మనెనొక్కఁ

‘డన్నలారా! హరినిగొల్వుఁ’ ♦ డనియె నొకఁడు. 63

గీ. పాదతాడిత రౌద్ర స ♦ ర్పములపగిది
లేచి విప్రాధములు “పొండి! ♦ లెంపకాయ
లన్దినక లేచిపొండి వై ♦ శంబ” యనుచుఁ
దూలనాడిరి కృష్ణభ ♦ క్తులనుగనలి. 64

ఉ. తిట్టుల లక్ష్యపెట్టక ని ♦ తి న్హరిదాసుఁడు నిల్వఁజూచి పి
రట్టిటు సేయఁబోవరని ♦ యాధరణీసుర యుగ్మమంతలోఁ
బుట్టినకోప మిన్మడిని ♦ బొందఁగ నొడలు పంటనొక్కి చీ
కొట్టి మహాత్ములన్వడలఁ ♦ గొట్టెను దెబ్బలుగొట్టి గెంటుచున్. 65

వ. ఇట్లవమానితులై చనిన పిమ్మట నిద్యానందుం డయ్యో! వీరిపాపం బులెట్టుకడ ముట్టునని చింతాక్రాంతుండై కంటఁ దడివెట్టుకొని హరిదాసుతో నిట్లనియె. 66

శా. అన్నా! యొక్కమహోపకారమును జే ♦ యంగావలె న్నీవు; నీ
వన్నన్బ్రాణము మిశ్రసూతి కతనిం ♦ బ్రార్థించి యీమూర్ఖుల
న్దిన్నంజేయుము భక్తమాళి! మఱవ ♦ న్నే నెన్నఁ డీమేలు నా
ప్రన్నతాణున కెంత కార్యమిది ప్రో ♦ వ న్బుద్ధి పుట్టించితేన్. 67

ఉ. ఇచ్చజనించెనే జగము ♦ నెల్లను బ్రోవఁగలాఁడవయ్య శా
ర్చిచ్చగుఁ దన్మలాటవిహ ♦ రింపఁగ నీయుపకారవాంఛ; వా
రచ్ఛపుభక్తి శ్రీహరిక ♦ టాక్షమునం గొనుసట్టి కాలమున్
వచ్చెను రమ్ము పోదమని ♦ పల్కెను దాసుఁడు మిత్రవర్యుతోన్.

గీ. ఉభయులరిగిరి గౌరాంగు ♦ నొద్ద కతనిఁ
గనినతోడనె వారికిఁ ♦ గల సమస్త
శాంతిశక్తులుసూపి య ♦ నంతరంబె
యడుగుదము స్వామి ననునూహ ♦ వొడమెమదిని. 69

వ. హరిదాసుఁ డిట్లనియె. 70

చ. ప్రజకిటు కృష్ణభక్తి బల ♦ వంతముగాఁ గొని యిచ్చుచున్నఁడు
న్నిజముగ నేనెఱుంగనితి ! ♦ నేర్వఁగవచ్చును శాంతచిత్తతా
సుజనుల కెంతయైన నిఁకఁ ♦ జూచినఁ బైఁబడు ద్రొంగుఁబోతులా
ద్విజకులహీనవర్తనులు ♦ వీరలయొద్దకె యేలపోవలెన్. 71

వ. నితి యట్లనియె. 72

మ. మనగౌరాంగుని చిత్రచిత్రకృతి మ ♦ ర్మంబుల్గనన్నేర్తుమే ?
చనుమంచు న్పరికొల్పు నెమ్మదిని వి ♦ శ్వాత్రితయా నాతఁడే
మనిచెప్పందగుఁగాని విప్రియుగ చ ♦ ర్యాజన్యపాపంబులన్
గనినన్నన్నులసీరువచ్చు ఖలుల ♦ న్గావంగఁదప్పేసఖా ! 73

వ. అంత. 74

మ. హరిసంకీర్తనసల్పు వీధిన ప్రజా ♦ త్యంతాపదాపాదనై
కరుపాక్రాంత మనస్కులిర్వురును జా ♦ క్కంపుంబటాగారముల్
నెరయన్నిల్పి వసింపఁగోరుల్పులుల గా ♦ లింబీల్చు వెంటన్మృగో
త్కరముల్వాపెడు మాడ్కిఁ బాజీరి విభీ♦తస్వాంతులైయుండఱున్.

క. పాఱిపోకుండ నిల్చిన ♦ వారలైనఁ
బగటనే తోడుచూచుక ♦ పైకివత్తు
రిరులుప్రాలినపిమ్మట ♦ నిండ్లుదూఱి
వెడలిరారు మఱలఁ బ్రొద్దు ♦ వొడుచువఱకు. 76

వ. ఇంక సోత్కంఠుండై నిత్యానందుండు. 77

శా. ఈవేళన్నిసిఁ గృష్ణకీర్తనము నెం ♦ తేభక్తిఁ జేయంగ దు
ర్భావప్రాపేతులకర్ణముల్గదిసి యా ♦ భవ్యంపు గానంబు స
ద్భావంబుల్నెలకొల్పి దాష్ట్యమునడం ♦ పంజాలు గౌరాంగుఁడే
కావించున్మతభీష్టసిద్ధియని వ ♦ క్కాణించు మిత్రాళితోన్. 78

చ. ప్రతిదినముం దొసర్చుగతి ♦ భక్తులు మిశ్రసుతుండుఁగూడి య
చ్యుతభజనంబుసల్ప నది ♦ శ్రోత్రములంబడె రాత్రినంతఁ ద్రో
పితమతి విప్రసోదరులు ♦ చెచ్చెర లేచి కరంబులన్సురా
యుత కలశంబులన్గొని మ ♦ హోద్ధతివచ్చిరి గానలోలురై. 79

చ. తలుపులు వేసి గట్టిగను ♦ దారిబిగించుటచేత వారు లో
పలికరుగంగఁ జాలక య ♦ పారముగాఁగరతాళకంఠమ
ర్దళమృదుభక్తిని స్వనమ ♦ రంపమునీనుల, నోటఁ జేతులన్
గలసురఁగ్రోలుచుండిరి య ♦ గారబహిస్థలి రాత్రియంతయున్. 80

క. గోవింద గానములువిని
కావించుచు నర్తనములు ♦ కాదంబరినిన్
ద్రావుచుఁ బెనుభూతంబుల
కైవడిఁ గునుకక యారేయిఁ ♦ గడపిరి విప్రుల్. 81

మ. వెలువాతన్హరిభక్తపుంగవులు శ్రా ♦ వ్యంబైన గానంబునాఁ
పి, రుడావేశముచేతఁ దుచ్ఛలధిపు ♦ న్బీడింతురన్భీతిసం
దలు గౌరాంగుని ముట్టునిల్చి గుమిగా ♦ ద్వారంబునుం దాఁటి స
త్వరులై వీధిఁబట్టిపోవు నెడ మో ♦ దంబంది యాయిర్వురున్. 82

క. గౌరాంగునిగని మోయ
య్యా! రాత్రిఁ బాడినట్టి ♦ యనుపమ మృదుశ్రం
గారపు నాటకకీర్తన
లేరివి? యెక్కడివటంచుఁ ♦ బృచ్ఛింపంగన్. 83

క. దానికి మార్వల్కకు దా
సీనత నిమిదాల్చి చనియెఁ ♦ జెచ్చెరనయ్యా!
హీనులు దరింపలేరై
రీనాఁడు సటించు నితి ద ♦ పించెన్నిగులన్. 84

వ. అంత. 85

మ. హరిదాసున్నితిఁగూడి క్రమ్మఱ హరి ♦ ధ్యానావబోధేచ్ఛ భూ
సురగేహంబులకేగి "కృష్ణపదము ♦ లుద్ధాత్ములై కొల్చి సో
దరులారా! తరియింపుఁ" డన్నన తిరో ♦ ద్రింబై సరూపంబులన్
దఱుమం జొచ్చిరి వారు దిట్టుచు మదాం ♦ ధత్వంబున న్భక్తులన్. 86

గీ. ముందుభక్తులు వెన్కను ♦ భూసురులును
బరువులెత్తిరి చూపఱు ♦ వెఱఁగుసెంద
సింక దొరకరు వీరని ♦ కొఁకొంత
వడికిఁ దిరిగిరి వెన్కకు ♦ బడలివారు. 87

శా. గౌరాంగుఁడును భక్తులుండు నెడ దు ♦ ర్గర్వప్రచండాత్మకుల్
డేరావేసినదాదిగాఁ బ్రజల గుం ♦ డెల్గొట్టుకోఁ దొట్టి నా
క్రూరుల్సేసెడి వన్నిసైఁచినను ని ♦ ర్దోష ప్రశాంతాత్ములన్
వారిభంగిన గౌరవించుటది సైఁ ♦ పన్లేక భక్తర్షభుల్. 88

వ. గౌరాంగునొద్ద కామధ్యాహ్నంబున నేయొక్కన్నుడినేగి చేతులు
జోడించుకొని యాఱ్ఱవాఱిన మొగంబుతో నామాధవజగన్నాథు
లు పెట్టుబాములన్నియు విన్నవింప నిశ్చయించుకొని నిలువంబడ
నాతండు దరహాసచంద్రికాశోభితం బగువదనంబు వారి వంక కుఁద్రి
ప్పి 'యిప్పుడేల వచ్చితి' రని యడుగ. 89

సీ. స్వామి! వీరలు పెట్టు ♦ బాధ యింతంతని
మనవి సేయఁగఁజాల ♦ మనిమి నొకఁడు
ప్రభువరా! సుందరీ ♦ రత్నంబులకు మాకు
వాటిల్లెఁ జేటని ♦ పలికె నొకఁడు
నితికి దాసునకిట్టి ♦ గతివట్టె మేమింక
నెట్లునిల్చుట యని ♦ యేడ్చె నొకఁడు

భక్తిఫలంబు దె ♦ బ్బలుఁ దిట్లుఁ దలవంపు
లయ్యెఁగా! యయ్యయ్యొ! ♦ యనియె నొకఁడు
గీ. మమ్ము రక్షించు టటులుంచి ♦ మహిత తేజ!
తొలుత వీరలపాపము ♦ ల్దొలఁగఁ జేసి
ప్రోచినంగాని పురియెల్లఁ ♦ బొలియుననిరి
భక్తులందఱుఁ బతితపా ♦ వనునియెదుట. 90
వ. నితి గౌరాంగున కభిముఖుండై యిట్లనియె. 91
మ. జమలిన్దండము నీకుఁ గృష్ణునికిఁ కీ ♦ చండాలుల న్భక్తిర
త్నములం జేసెదు దాఁక వీటికి జన ♦ న్దథ్యంబు బోధింప; లా
భము లేదయ్య భవత్ప్రభావమును జూ ♦ పన్మాకు నట్టింట; నో
నిమి! నీపాపపవిత్రకృచ్ఛపథము ♦ న్నెగ్గించుకొ మ్మియ్యెడన్. 92
వ. గౌరాంగుం డిట్లనియె. 93
ఉ. ఇంతటిపాపకర్ములె మ ♦ హీసురవంశజు? లట్టులైనఁ దా
మెంతటిబాధఁ జెందెదరొ ♦ యింతయు వారలెఱుంగ రక్కటా!
శాంతినిఁగొల్పి పాపములఁ ♦ జయ్యనఁ జెండి సుఖంబుఁ గూర్పఁ గం
సాంతకు నామ మొండెయగు ♦ నన్యము దోఁచదు నాదుబుద్ధికిన్. 94
ఉ. ఇందఱు భక్తశేఖరులు ♦ నిందఱు లోకహితైకతత్పరుల్
డెందములందు వీరలక ♦ డింది యఘంబులు డిందఁ గోరుచోఁ
జెందకపోరు భక్తి; యిఁకఁ ♦ జెచ్చెరఁ బిల్వఁడి భక్తవారమున్
ముందఱి కేగి నేర్పుదము ♦ మోక్షసుఖప్రద కృష్ణనామమున్. 95
క. అనునంత విప్రకులపాం
సనులిఁకఁ దరియించిరంచు ♦ సంబరపడుచున్
వినుతించిరి భక్తులు హరి
వనమాలీ! కృష్ణ! భక్త ♦ వత్సల! యనుచున్. 96

వ. ఇట్లు హరినామోచ్చారణంబుసేసి వారు సల్లడలకుం బరువులెత్తి చుట్టుపట్లనున్న తోడిభక్తులందఱు సమావేశంబుసేసి నగరసంకీర్తనంబునకు సర్వంబు సిద్ధపఱిచిరి. ఈభక్తులలో ననేకులు సకలవిద్యాపారంగతులు వృద్ధులు నైనను హరిభజనం బొనర్చుచు వీధులందిరుగుట కించుకయుఁ గొంకరైరి. ముఖంబుల నూర్ధ్వపుండ్రంబులును మెడలఁ దులసితావళంబులును జేతులఁ దాళంబులును గాళ్లఁజిఱుగజ్జెలును ధరియించి యందఱు వెడలిరాఁగ నవద్వీపంబు సారూప్యముక్తాకీర్ణం బగుమహావైకుంఠంబు కైవడిఁ గాన్పించె. మృదంగనాదంబులు భక్తుల కంఠరవంబులతో సమ్మేళనంబుగాంచి శ్రవఃకుహరంబుల న్బ్రవేశించి మనంబుల నిష్కల్మషంబులుగఁజేసి శ్రీహరిభజన సముచితస్థితికిం దెచ్చె. అంత సకలదురిత భంజకుండును బరమదయాళుండు నగుశ్రీహరి యనంతకల్యాణనామంబులు లలిత పదాలంకార భూయిష్ఠంబు లగుగీతికలం బొందుపఱిచి గానంబుసేయఁ జేయువారును వినువారునుంగూడ భక్తిపారవశ్యంబునొంది నాట్యంబులొనర్ప మొదలువెట్టిరి. క్రమక్రమముగ భక్తానీకంబనేక నదీసంగమోత్తుంగతరంగ శోభితంబగుమహార్ణవంబుపగిది జనబహుళంబై యమంద నేత్రానందం బొసంగె. 97

చ. తొలుత హసించుచు న్గనిన ♦ దుష్టులుఁగూడను గృష్ణనామసం
కలిత సునాదగీతములు ♦ గర్ణములం బడు వెంటఁ గన్నులన్
జలజల రాల్చి బాష్పములు ♦ చక్రినుతించుచుఁ బోవువారిలో
పలఁ జొరఁబాఱి యాడుచును ♦ బాడుచు నేగిరి భక్తమాళులై. 98

ఉ. ఘోరతపంబులన్దను వి ♦ కుంఠకకర్మముల న్రసాంచితా
హారనిరోధకవ్రత చ ♦ యంబులనేఁచక యీమనోహరా
కారుఁడు మానవాళికిడెఁ ♦ గా! యపవర్గ మహాసుఖంబు సం

సార దురంతదుఃఖముల ♦ మాపుచుఁ బాటల నర్తనంబులన్. 99

గీ. నితియు దాసుఁడు ముందఱ ♦ నిలిచియుండ
వెనుకఁ బార్శ్వంబులందు న ♦ విరళముగను
భక్తులంటిరానొప్పె వి ♦ శ్వంభరుండు
రిక్కలనడిమి కల్వల ♦ ఱేనివగిది. 100

ఆ. పూర్ణభక్తిదీప్తిఁ ♦ బొల్పారుమోములఁ
గొరలి మిన్నుముట్టు ♦ కీర్తనముల
నొడలుమఱచి చేయు ♦ నురునర్తనంబులఁ
జూచి యెవ్వఁడిలను ♦ జొక్కకుండు? 101

గీ. భక్తసంఘంబుసనె నిట్లు ♦ బ్రాహ్మణాధ
ములు వసించెడు పటగృహం ♦ బులయెదుటకు;
నంతనాగానములు సుప్తి ♦ నడఁగియున్న
చెనఁటిపాఱుల పాపపుఁ ♦ జెవులఁబడియె. 102

సీ. సాధువులంబట్టి ♦ చాఁగొట్టినట్లు దా
రులుగొట్టి ధనహృతి ♦ సలిపినట్లు
కులసతీమణులను ♦ బలిమిఁ బట్టినయట్లు
లిండ్లకు ననలమం ♦ టించినట్లు
దారిఁబోయెడువారిఁ ♦ జీరిదూఱినయట్లు
శిష్టవిప్రుల గేలి ♦ సేసినట్లు
నంజుడుముద్దలు ♦ నంజుకతిన్నట్లు
తృప్తిగాఁ గలుత్రాగి ♦ త్రేన్చినట్లు

గీ. పాపకృతులెన్ని జాగ్రద ♦ వస్థయందుఁ
జేయుటలవాటౌ యవియెల్లఁ ♦ జేసినట్లు
స్వప్నములుగాంచి నిద్రించు ♦ వార లిపుడు

కన్నులఱవిచ్చి చూచి మే ♦ ల్కాంచిరంత. 103

గీ. రాత్రి నిర్నిద్రతను జెఁద ♦ ద్రాగి నిదుర
నిపుడు మునిమాపుదాపున ♦ నెనసియున్న
వార లెంతయుఁ గినిసి సే ♦ వకులతోడ
ఘోషనాఁపుడియని వెండి ♦ కునికిరంత. 104

గీ. దండడినిబోయి భటులు సం ♦ తాపిసపెట్టి
యాఁగుఁడాఁగుఁడియని చాల ♦ నఱచి రంతె
కాని భక్తులు మునుపటి ♦ కంటె నెక్కు
డైనభక్తిని జేసిరి ♦ హరిభజనము. 105

శా. అంత న్వారలుపోయి భక్తతతి మా ♦ ర్గ్యంబెల్లఁ జెప్పంగనేఁ
డంతంబంపెదు వీరి మర్కటపుఁగృ ♦ త్యంబుల్సరే! యంచు దు
స్స్వాంతుల్చివ్వునలేచి ఘోరదహన ♦ జ్వాలాస్ఫులింగంబు ల
క్ష్యాంతర్భాగములేచి క్రిక్కిఁజని ర ♦ త్యంతాగ్ర హాయత్తులై.

గీ. పండ్లు పటపటఁగొఱుకుచుఁ ♦ బైని గుడ్డ
లైనఁ దిన్నగఁగప్పకో ♦ కాఁకరమున
భక్తులను జంపవచ్చిరి ♦ పైకిఁగాని
మఱచిపోయిరి కత్తుల ♦ మాటయేమొ. 107

క. జనముఖమున నిఱియుంటం
గనినంతనె మండిపడిరి ♦ గంతుల నిడుచుర్గ
మును పేరెచ్చినయెద్దులు
గని యెఱ్ఱపటంబు రేఁగు ♦ కరణిన్వారల్. 108

ఉ. కన్నుల నీరువెట్టుకొని ♦ గద్గదికన్నితివల్కెఁ "గృష్ణమూ
ర్తిన్నలినాయతాక్షు విను ♦ తింపుఁడి సోదరులార! కొల్వుఁడీ
పన్నగశాయి సాటిచెలి, ♦ బంధుగు, దైవము గానరాఁడు మే

వారిఁదిలకించి ధార్ష్ట్యంబుఁ ♦ బట్టిపిండి
భయదగంభీరవాక్కులఁ ♦ బలికెనిట్లు. 118

ఉ. సిగ్గులు లేవె మానితిని ♦ జేసితిరిట్టులు, మీకు నాతఁడే
యెగ్గులుసేసె? శాంతుఁడు య ♦ తీశ్వరుఁడు న్గరుణాంతరంగుఁడై
లగ్గొనరింపవచ్చిన ల ♦ లాటము భగ్నముసేసినారు, మీ
వగ్గయి శౌర్యమున్నృకుల ♦ పాంసనులార! నుతింపశక్యమే? 119

క. ఊరికిఁ గ్రొత్త; కలంబున
మారక సాధనము లేదు ♦ మాధవుభక్తిన్
నేరుపవచ్చెను వీనిం
దోరింపఁగఁ బూనుటంత ♦ దురితముగలదే? 120

వ. అంత. 121

ఆ. ఇండ్లుదోఁచికొనుట ♦ యిల్లాండ్రఁజెఱుచుట
హత్యలేచిచేయు ♦ టాటపాట
లైన క్రూరతములు ♦ మ్రానుపాటున విని
రిన్ని మందలింపు ♦ లేమియనక. 122

వ. గౌరాంగుండు వెండియు నిట్లనియె. 123

చ. పుడమిని విప్రవంశమునఁ ♦ బుట్టియు వాకొనరాని వెన్నియో
చెడుగులొనర్చినారు; తగు ♦ శిక్షను జేయుదుమీకు; నెవ్వఁడుం
గుడువక తప్ప దాత్మకృత ♦ కుత్సితకర్మఫలంబు; మీమదం
బడఁచి సుశీలురన్మనుచు ♦ నాతఁడు లేఁడని యెంచినారొకో. 124

సీ. అని పల్కునెడను జ ♦ ల్లనిచూపుఁ గన్దోయి
పదుపతామ్రచ్ఛవు ♦ ల్గురియఁదొడఁగె
నిద్దంపుటద్దంపు ♦ నెమ్మోముఁ జెక్కిళ్లుఁ
జిగురాకువీఁకను ♦ జేగురించె

నురుఫాలఫలకంబు ♦ గరగరికలువీడి
చూడఁ దీక్ష్ణంబొచు ♦ సుల్లువాతెఁ
గన్బొమసింగాణి ♦ కవవంపుసొంపేది
కదిసి గ్రంథిలతఁజీఁ ♦ కట్లుజిమ్మె

గీ. నురముపైఁ బచ్చవల్లెవా ♦ టూర్పువడిని
పైకిఁ గ్రిందికి లేచుచుఁ ♦ బడుచునుండె
నభయహస్తంబు దుర్నిరీ ♦ క్ష్యంపుటుగ్ర
దహనకీలల చక్రంబుఁ ♦ దాల్చియుండె. 125

వ. అంత. 126

శా. శ్యేనంబున్గనుపావురంబుల క్రియ ♦ న్నింగంబుగాన్పింప స్వ
స్థానోత్తంభితమైన లేళ్లగతి సం♦త్రస్తాత్ములై యెంతయు
న్మేనుల్గంపమునొంది చెమ్మటలచే ♦ నిండంగఁ జేమోడ్పుల
న్మానంబుల్దిగనాడి నిల్చిరి జగ♦న్నాథుండుఁ దద్భ్రాతయుః. 127

శా. దోషుల్దండన కర్తసమ్ముఖమున ♦ న్దోర్బంధముంబొంది సం
భాషింపన్ధృతిలేక నిల్చునటులీ ♦ పాఱుల్పుపాగర్వ దు
ర్వేషంబుల్విడి చింతనొందిరి తము ♦ న్విశ్వంభరుండో మునో
రోషంబంది సుదర్శనంబనిపి ని ♦ ర్మూలించునో యంచటః. 128

క. నక్రంబున్దుర్వాసుని
జక్రిని దూఱినటువంటి ♦ చైద్యున్మద్ద
ర్వక్రింబై యేఁచినయీ
చక్రిముఁ గనఁజాలమనిరి ♦ చకితభ్రాతల్. 129

గీ. అనిలకంపితపత్రాయి ♦ తాంగులొచుఁ
దలఁకుచుండెడు విప్రుల ♦ దైన్యమరసి
రూఢమార్తాండకరసన్ని ♦ భేక్షణముల

వారిఁగనుచుండు ప్రభువుకో ♦ పంబునరసి. 130

గీ. నిమికడకునేగి నితి "కృపా ♦ నియతివీరి
నజ్ఞులనుగాచి రక్షింపు ♦ మయ్య! స్వామి!
నీకరంబులు దాఁకంగ ♦ నేమహాత్మ!
క్షితిని గల్గినబాధలు ♦ సమసిపోయె." 131

క. అని చుబుకమంటి ప్రతిమా
లిన నిమి యాగ్రహపుదృష్టి ♦ లేశముఁబోకుం
టను గాంచి నితి భయంపడి
కనుఁగవ బాష్పములుగాఱఁ ♦ గా నిట్లనియెన్. 132

సీ. పూర్ణశిక్షార్హులె ♦ పో! వీరు గౌరాంగ;
దైనఁజెల్లునె సమ ♦ యంబుమఱవ?
నీయవతారమం ♦ దెన్నఁడు లోకర
క్షణముకై భీకర ♦ శస్త్రమెద్ది
ధరియింపనంటివి; ♦ కరుణతో మోహనాం
గంబుతో మనసులఁ ♦ గరఁతునంటి
సత్కృపాగళదశ్రు ♦ సందోహమునఁబాపి
కల్మషంబులనెల్లఁ ♦ గడిగివైతు

గీ. నంటి; చేసినబాసలే ♦ మయ్యెనయ్య!
యిచటఁ జక్రంబుతోఁ బని ♦ యేమి, స్వామి?
యయ్యో! వీరు సుదర్శన ♦ హతులెయైన
నెవ్వరున్నారు రక్షింప ♦ నింకనీకు? 133

వ. అని యెంతచెప్పిన నింతయుఁ జలింపక చూచుచున్న గౌరాంగుంగని 'యయ్యయ్యో! యిదేమిపంత! పరులబాధలంగని కన్నీరు మున్నీరుగా విలపించు నీకరుణామయున కింత క్రౌర్యంబింత చలం బె

చ్చటనుండివచ్చెఁ? గానీ! యింకొకయుపాయంబు వన్నెదనని యో
జించి నితి యిట్లనియె. 134

గీ. మనుచుటయుఁ జంపుటయు నీదు ♦ మనసుగాని
వినుము నాపల్కు నుభయులఁ ♦ గొనివధించు
టనుచితముసుమ్మి నాకు నీ ♦ యసువులిచ్చి
నది జగన్నాథుఁ డఖిలలో ♦ కాధినాథ, 135

వ. ఈమాటలకుఁ జివ్వున నితివంకకుందిరిగి ' యేమంటి ' వని యడుగ
నతండు యావద్వృత్తాంతంబు వివరించిన విని దరహాసవికసిత వద
నారవిందుండై ' జగన్నాథుండు నీకుఁ బ్రాణదానంబు సేసినాఁడా?"
యని యతనిందిలకించి టక్కులమారి గౌరాంగుం డిట్లనియె. 136

శా. అన్నా! మానితిప్రాణరక్షణము నీ ♦ వా! సేసి యుద్వేలమా
పున్నెంబుంగనినాఁడ వీఋణమెటు ♦ ల్పూర్ణంబుగాఁ దీర్పనోఁ
గన్నారన్నినుఁగాంచి యాత్రిపడు నా ♦ గాటంపుఁ గౌఁగిళ్లలోఁ
గొన్నంగాని మనంబు దృప్తిఁగనదీ ♦ కోర్కె న్బ్రసాదింపవే? 137

గీ. అని జగన్నాథుమాతఁ క ♦ ల్పాగశాఖ
లైన చేతులఁబట్టి య ♦ త్యంతకృపను
నిమి కృతాలింగనునిఁజేయ ♦ నేలవ్రాలె
భక్తిసంభవ చిన్మోద ♦ పరవశుఁడయి. 138

క. ఇనుము లసద్భర్మంబుగ
నొనరించెను స్పర్శవేధి ♦ యోజన్గాత్రా
త్ముని భక్తపుంగవుని జే
సెను నిమి స్పృశియించి యిట్టి ♦ చిత్రముగలదే? 139

సీ. జీవితాశనువీడి ♦ జీవచ్ఛవంబయి
నిలఁబడి భీతిచేఁ ♦ బలుకలేక

యున్న మాధవునకు ♦ నుదయించెఁ దరణాశ
సోదరుభాగ్యంబుఁ ♦ జూచు వెంటఁ
"ప్రజలలో నావంటి ♦ పాతకుండుండునే?
పారంబులేదు నా ♦ పాపకృతుల"
కంచుమ్మలించెడు ♦ నతఁడిప్పు డీతండ్రి
తలఁచెనే రక్షింపఁ ♦ గలఁడు నన్ను
ఆ. రూఢిగానటంచు ♦ గాఢవిశ్వాసంబుఁ
బూని దయనుజూపు ♦ పుణ్యపురుష!
శరణుశరణు కృష్ణ ♦ జలజలోచన! యని
వ్రాలె నిమిపదముల ♦ పైఁదెగించి. 140
వ. గౌరాంగుం డదిగాంచి నీపాపనివారణంబు నీవనుకొనునంత సులభ
సాధ్యంబుగాదని నుడువ నతం డిట్లనియె. 141
క. జనులందఱు నీపిల్లలు
చనునే నన్ద్రోసివేయ ♦ స్వామీ! హరి! నీ
తనయులలోపల నొక్కఁడం
డనుగానే కోపమేల ♦ నాపైఁ దండ్రీ. 142
వ. అందులకు నిమి యిట్లనియె. 143
సీ. దైవపుత్రుఁడవె మా ♦ ధవ! నీవు తలఁచితే
యిదివఱకారీతి ♦ నెన్నఁడేని
నటులైన సోదరు ♦ లైన యీపురివారి
నేలబాధించితి? ♦ నీవె ప్రభుఁడ
వందఱ కెందఱో ♦ హస్తముల్జోడించి
కొనినిల్తురి నీప్రమోల ♦ గొప్ప చేసి
యట్టివారలుసూడ ♦ నర్థివై ప్రార్థింతె?

ప్రజలు నీపీడచే ♦ వనరునట్లు

ఆ. పొక్కచందమైన ♦ పొంజరీచేలంబు
మాయునట్లుపొర్లి ♦ మట్టిలోన
దిక్కలేనివాని ♦ తెలుఁగున దేవురిం
చెదవు జనులు నవ్వ ♦ సిగ్గులేదె? . 144

మ. బలమున్నార్యము నీకొసంగెదయ గో ♦ పాలుండు లోకోపకా
రులకుండోడయి వానిఁజూపుదని వై ♦ రుధ్యప్రధానుండవై
బలభాగ్యంబులులేని పొరులఁ గడు ♦ న్బాధించి శ్రీకృష్ణుబి
డ్డలలో నొక్కఁడనంచుఁ బల్కుటకుఁ గట్టా! నాల్కయెట్లాడెనో!

వ. మాధవుండు కంపితకంఠస్వరుండై యల్లన నిట్లనియె. 146

క. నూవాఁడు జగన్నాథుఁడు
గావంబడె నన్నుఁగూడఁ ♦ గరుణాత్ముఁడవై
ప్రోవంగదె! పాతకమా
నోవరదా యిర్వురందు ♦ నొక్కనిఁ బ్రోవన్. 147

వ. అందులకు నిమి యిట్లనియె. 148

గీ. ముమ్మభక్తులు హరినామ ♦ మునువచించి
యొసఁగవచ్చిన యప్పుడే ♦ నసిగమెలఁగి
యుంటిరేఁ బాపములువోయి ♦ యుండు ; నట్లు
వలనుపడమినిఁ దిరుగరా ♦ వలసివచ్చె. 149

గీ. అప్పుడేని జగన్నాథు ♦ నట్లయూర
కుంటివే వానివలెనె ధ ♦ న్యుండవాదు
వీవు దుర్భాగ్యుఁడవుగాన ♦ నినుమడించి
కొంటిపాపంబుఁ బెంకుతోఁ ♦ గొట్టినితిని. 150

క. భక్తుఁడు సాధువు సుకృతా

సక్తుఁడునితి ; మేలుఁగోరు ♦ సకలజనులకుఁ
యుక్తమెఱుంగక యాతని
రక్తమెచూపితివి నిన్ను ♦ రక్షింతునురా ? 151

వ. అంత విఫలమనోరథుండై మాధవుం డిట్లనియె. 152

గీ. ఇంక క్షమియింపుమంచు ని ♦ న్నేఁచఁదలను
దఱుగుశిక్షకు నేనియుఁ ♦ దలఁకఁగాని
నీపదాంబుజసేవయు ♦ నీకటాక్ష
మెప్పుడెట్లగు నాకది ♦ సెప్పుచనెద. 153

క. ఈమాటలు వినినంతనె
మోమునఁ దీక్ష్ణత్వమెల్లఁ ♦ బోయి యెదదయా
ధామంబుగాఁగ నిమి వా
క్యామృతములు చిల్కె నిట్టు ♦ లాతని చెవులన్. 154

మ. అటులైన న్వినుమిత్రమా ! యిపుడు నీ ♦ యాత్మత్వేసన్భావనా
పటిమల్సాలవు నిర్దయన్నితిక్షమిం ♦ పన్గల్గె నేనప్డు నీ
చటులాఘప్రకరంబుఁ గూల్చుటకు నే ♦ సాయంబుగా వచ్చు ; న
క్కుటికంపుంజలరాశిగాఁడె నితి వే ♦ గంబేగు మచ్ఛోటికిన్. 155

గీ. పోయెఁ బొఱుఁదుచాప ని ♦ ర్ముక్తబాణ
మువలె నను వెంట నానందు ♦ ప్రేమాల ; కేగి
కావుకావుము నను గృపా ♦ కరయటంచు
నతని పదములపైఁబడె ♦ నశ్రులొలుక. 156

క. పరమానందంబున నితి
కరుణన్గనఁబఱుపఁ బోవఁ ♦ గానే వడిఁద
త్కరము ల్వట్టుకొనుచు శ్రీ
వరుఁడిట్లనె నితినిఁజూచి ♦ వాత్సల్యమునన్. 157

సీ. ఇంతవేగమె క్షమి ♦ యించితే, మాధవుం
డాత్మదోషంబుల ♦ నల్పములుగ
నెంచి క్రిమ్మఱం బాప ♦ కృత్యములజ్జేయు
నెట్టులో వీనిక్ష ♦ మింపవలయు
క్షమియించి కృష్ణభ ♦ క్తప్రకాండంబుల
కొరులకుఁ గలభేద ♦ ముర్వఁజాట
వలయు ; మాధవులెన్నఁ ♦ దిలకింపనీ ! "తన
పాపము ల్గదుమెండు ♦ వానిఁబాప
గీ. నేనుఁగూడను జాలక ♦ యితనినతనిఁ
దోడుగాఁగొని తారణో ♦ ద్యోగమందుఁ
జొచ్చితి" నటంచు ; నట్టుగాఁ ♦ జూడకున్నఁ
బూర్వగతి కేగు మఱల శ్వ ♦ పుచ్ఛమట్లు. 158
వ. నితి యిట్లనియె. 159
మ. ధరణీనాటకసూత్రధారుఁడవు త ♦ థ్యంబీవు గౌరాంగ ! స
త్కరుణన్మాధవు నీవుబ్రోచి యతి నా ♦ కార్యంబుగాఁజూపఁ డ
క్కరిపై వన్నెద వింతతంత్రిము సరే ♦ కానిమ్ము ; మన్నించి య
క్కఱయేనిత్తు మదీయపుణ్యఫలమిం ♦ కన్వీని కబ్జోదరా ! 160
ఆ. హరి ! హరి ! హరి ! యంచు ♦ నచ్చటిభక్తులు
గొరలి నితినిబొగడి ♦ కేకలిడిరి
జయము ! జయమటంచు ♦ జనులందఱుంగూడ
హస్తములనుగొట్టి ♦ యాడిరంత. 161
గీ. రమ్మమాధవ ! సఖుఁడ ! రా ♦ రమ్ము వేగ
యాస్తవగులకు మనకుఁ బో ♦ రాటమేల ?
ప్రజలు మనసఖ్యమును గన ♦ వలయునంచుఁ

గరములనుజాఁచి నిమివానిఁ ♦ గౌఁగిలించె. 162

క. కరఁగువడిన కల్మషములు
నురుగులుగాఁగాతె నోటి ♦ నుండి ; తనసహో
దరుగతి బ్రహ్మానందముఁ
బొరసియొఱగె మాధవుండు ♦ భూస్థలినంతన్. 163

క. కోమలహృదయా ! నీవీ
భూమి నమితపాపపాళిఁ ♦ బోఁచితివి ; సరే !
నామాట యేమిచెప్పెదు
శామా ! చిత్తార్తిచయ వి ♦ రామోద్దామా ! 164

శ్రీరస్తు.

శ్రీరామచంద్రపరబ్రహ్మణేనమః.

శ్రీగౌరాంగచరిత్రము.

షోడశాశ్వాసము.

చ. పడవల నీఁతనేరుఁవని ♦ వారలముంచెడు గొప్పయాపగల్
పుడమి ఫలింపఁజేసి సుఖ ♦ పుష్టినొనర్చెడుమాడ్కి మానవుల్
పడునురుదుఃఖమున్ద్రొఁగు ♦ బాష్పజలంబుఁ బురస్సుఖంబుఁ గూ
ర్చెడు నుపకారకారులగుఁ; ♦ జిత్రకృతుల్గద నీవిరాఘవా! 1

చ. సలిపినకీర్తనంబు పెలు ♦ చన్శ్రమపెట్టెను భక్తపాళిఁ బి
చ్చిలెఁ జెమటల్శరీరములఁ ♦ జిత్తములుగ్గల గుండుసెందె ను
జ్వలతర ఘర్మభానుఁడుగ ♦ భస్త్రిబలంబటి యస్తమించె భ
క్తులు శ్రమవారణంబుకయి ♦ కోరిరి గంగను స్నానమాడఁగన్. 2

గీ. అందఱుపవిష్టులౌచు గృ ♦ హాంతరమున
గంగకేఁగఁగఁ జూచుచుం ♦ డంగఁ దలుపు
దగ్గఱను ‘ స్వామి ’ యనెడునా ♦ ర్తస్వనంబు
వినఁబడియె సంత నెవరువా ♦ రని యడిగిరి. 3

గీ. స్వామి మేమర్థులమటన్న ♦ సరగనేగఁ
దలుపుఁ దెఱవ మురారిస ♦ త్త్వజనశాలి

మరలివచ్చి జగన్నాథ ♦ మాధవులని
విన్నవించెను నిమితోడ ♦ వినయమునను. 4

గీ. అధిపుఁడాజ్ఞయొసంగ ము ♦ రారివారి
నిష్వరను గతుములయందు ♦ నిమిడిచికొని
తనుబలంబునఁ దనకంటెఁ ♦ దక్కువయుని
తెల్పనోయన నిమిత్రమోలఁ ♦ దెచ్చియునిచె. 5

క. గౌరాంగుఁ జూచినంత నె
వారలు రక్షింపుమమ్ముఁ ♦ బాపాత్మకులన్
గారుణి కాగ్రణియని క
న్నీరొలుక నోస్సెలిపడిరి ♦ నేలన్జాలిన్. 6

వ. అంత గౌరాంగుఁడు నితివంకఁజూచి యిట్లనియె. 7

శా. శ్రీపాదా! పరితప్తచిత్తులయి న ♦ న్నేరంగనే తెంచి రీ
పాపు; ల్వీరల నీకొసంగెదను నీ ♦ వారాటచే; వీరలన్
గాపాడన్వలె వేగ; పూతజలగం ♦ గన్ముంచి కర్ణంబులం
బాపోద్ఘాటక దివ్యభవ్య హరినా ♦ మంబూఁదుమో మిత్రమా! 8

వ. అపారప్రేమార్ద్రహృదయుం డగుశ్రీపాదనిత్యానందుం డీమాధవజ
గన్నాథులం గొనిపోవుతఱి వారితోఁబల్కిన యనుకంపామేదుర
వాక్యంబులు శ్రీ గౌరాంగదేవు చరిత్రంబులయందు గీతరూపంబు
గా నిట్లు గానంబడియెడు. 9

ద్వి. రండుసోదరులార! ♦ రండు జాహ్నవికిఁ
గొండు శ్రీహరినామ ♦ కుసుమాసవంబుఁ
గుండవెంకన నన్నుఁ ♦ గొట్టితినంచు
గుండె చిల్లులువాఱఁ ♦ గుందకుమయ్య!
సంతోషనృత్యము ♦ ల్సల్పుచుఁ బుణ్యా

వంతమానదికిరా ! ♦ వడిగ మాధవుఁడ !
యంతమాత్రమున నే ♦ హరిభక్తి నేర్పి
సంతసంబిడుట కే ♦ సందేహపడను
ఖాండఖండముతోడ ♦ ఫాలంబుఁగొట్టి
దుండగంబున నాకుఁ ♦ దొందరసేయు
చందునిపై పగ ♦ ల్సాధించుటఁగన
ఖండభక్తియుఁ బ్రేమ ♦ గలుపుశేసుమ్మి. 10

గీ. మృతకళేబరముల యట్లు ♦ మేదినిపయిఁ
బడిన యిర్వురఁ జేతుల ♦ పైనిబెట్టి
కొని మహాభక్తులు నిమితోఁ ♦ జనిరి గంగ
కార్భటిని నృత్తగీతవా ♦ ద్యములతోడ. 11

గీ. బొబ్బలిడి విష్ణుగానంబుఁ ♦ బొసరుచుటకు
నాడుటకు లజ్జపడరు గా ♦ రాంగుచెంత
నతనిభక్తులు ; డెబ్బది ♦ యూజుదాఁటి
నట్టి యద్వైతుఁడుంగూడ ♦ నట్లసేయు. 12

క. గంగకడకుఁజని యందు ము
నుంగం భక్తాళిసారఁగ ♦ నూల్కొని యెదలు
ప్పొంగ న్విప్రసహోదరు
లుం గూడంజొచ్చిరి నది ♦ లోనంగ్రుంకఁగ. 13

సీ. మిత్రుల బుజముల ♦ మీఁదను నిలుచుండి
కుప్పించి నీటిలోఁ ♦ గూలువారు
జలములమున్గి యు ♦ చ్ఛ్వాసించి బుడబుడ
మను ధ్వనుల్గావించి ♦ యలరువారు
కాళ్లువట్టుకలాగి ♦ నీళ్లలోఁ బడఁద్రోసి

యయ్యకు 'దాసోహ' ♦ మనెడువారు
మోములపైనీళ్లు ♦ మోఁది దోసిళ్లను
క్కిఱిబిక్కిఱినిగొల్పి ♦ కేరలువారు
గీ. హరిహరీయనిపడి యీఁత ♦ లాడువారు
భక్తు లిట్లమితానంద ♦ యుక్తి, స్నాన
మాడుచుండిరి చంద్రోద ♦ యనమయమున
బాలు రట్టులు గంగ గ ♦ గ్గోలువెట్టె. 14
ఉ. కేకలఁజల్లులాటలను ♦ గ్రీడియొనర్చెడు మాటలన్నతా
నేక ముకుందసంస్తుతుల ♦ నెంతయు భక్తులు చాలకాలమూ
దాఁకఁ జెలంగి స్నానపరి ♦ తాంతులుగాఁగ శచీజుఁడంతనే
దోకయి సన్నసేసెఁ; గని ♦ యూరకనిల్చిరి భక్తులందఱున్. 15
ఆ. చాలమందిజనులు ♦ జరుగుచిత్రంబులు
గాంచు కౌతుకమున ♦ గంగయొడ్డు
పైనినిలిచియుండి ♦ పరికించుచుండిరం
త నిమి నితినిబిలిచి ♦ యనియెనిట్లు. 16
మ. పరితాపంబునఁ గుందువీరలను నీ ♦ పాల్సేయుదునోసదరా!
హరినామంబిడి వీరిఁ బూతులుగఁజే ♦ యంబూను శ్రీపాద! దు
ర్భరపాపౌఘము లెన్నియున్న ననుకం ♦ పాపూర్ణ కృష్ణాఖ్యతా
హరియింపంగలదంచుఁ జాటవలెస ♦ య్యా! లోకమందంతటన్.
గీ. నడుమ గౌరాంగుఁడాతని ♦ యెడమప్రిక్క-
నితియుఁజుట్టును భక్తులు ♦ నిమియెదుటను
మొగుడుకై దామరల విప్ర ♦ యుగమునిట్లు
లోలసి మొలబంటి నీటిలో ♦ నిలిచియుండ. 18
వ. గౌరాంగుండు గంభీరభాషణంబుల నా మాధవజగన్నాథులతో ని

ట్లనియె. 19

మ. కులశీలంబులు బుగ్గిలోఁగలపి సం ♦ కోచింప కాజన్మమున్
ఖలకార్యంబులొనర్చి, చేసితి రసం ♦ ఖ్యాకంబులౌ పాపముల్
గలఁడే నీని భరించిపోఁచుటకు నొ ♦ క్కండేని నాదోషముల్
దొలఁగంబాఱినఁగాక కావుగదపూ ♦ తుల్మీరు సేయుండిటుల్. 20

క. చెలులారా! గంగోదక
తులసీతామ్రములమీఁదు ♦ తోరపుఁ బాపం
బులనన్నిటి నాయీకర
తలమున నీపుణ్యనదిని ♦ ధారవిడువుఁడీ. 21

వ. ఈభీకర గభీరవాక్యంబుల కందఱు నివ్వెఱపడి పిడుగువడినట్లు నిశ్చే
ష్టితులై మిన్నకుండ మాధవజగన్నాథులు ధైర్యంబువీడక బద్ధాం
జలులై యిట్లనిరి. 22

గీ. అధిప! నెఱవేర్ప లేనట్టి ♦ యాజ్ఞయిడకు
నీతికుత్సార్త దుర్ఘోర ♦ పాతకులము
కాని యింతటిపని కొడి ♦ కట్టునట్టి
స్వార్థపరనీచ చిత్తుల ♦ మయ్య! మేము. 23

క. అనునంతనె బళి! శ్రీహరి!
యని భక్తులు కేకలిడిరి ♦ హైమెనన్నిమి, చె
ప్పినయట్లు చేయవలె వల
దనుమానమటంచు వెండి ♦ యాజ్ఞయొసంగెన్. 24

వ. అందులకు విప్రసోదరు లేమియుం జేయలే కిట్లనిరి. 25

మ. క్షమియింపన్వలె దేవదేవ! సకల ♦ త్సామ్రాలోకమామోదవ
త్కమనీయప్రసవోరు మాలికలతో ♦ నైనేసి పూజించు నీ
కమనీయాంగము వానికేమొటులు ని ♦ ర్భాత్యంత్యాత నిస్సిగ్గులే

యయ్యకు 'దాసోహ' ♦ మనెడువారు
మోములపైనీళ్లు ♦ మోఁది దోసిళ్లను
క్కిరిబిక్కిరినిగొల్పి ♦ కెరలువారు
గీ. హరిహరీయనిపడి యీఁత ♦ లాడువారు
భక్తులిట్లమితానంద ♦ యుక్తి, స్నాన
మాడుచుండిరి చంద్రోద ♦ యసమయమున
బాలు రట్టులు గంగ గ ♦ గ్గోలువెట్టె. 14

ఉ. కేకలఁజల్లులాటలను ♦ గ్రోణియొనర్చెడు మాటలన్నృతా
నేక ముకుందసంస్తుతుల ♦ నెంతయు భక్తులు చాలకాలమా
దాఁకఁ జెలంగి స్నానపరి ♦ తాంతులుగాఁగ శచీజుఁడంతనే
దోకయి సన్నసేసెఁ; గని ♦ యూరకనిల్చిరి భక్తులందఱున్. 15

ఆ. చాలమందిజనులు ♦ జరుగుచిత్రంబులు
గాంచు కౌతుకమున ♦ గంగయొడ్డు
పైనినిలిచియుండి ♦ పరికించుచుండిరం
త నిమి నితినిబిలిచి ♦ యనియెనిట్లు. 16

మ. పరితాపంబునఁ గుందువీరలను నీ ♦ పాల్సేయుదునోసొదరా!
హరినామంబిడి వీరిఁ బూతులుగఁజే ♦ యంబూను శ్రీపాద! దు
ర్భరపాపౌఘము లెన్నియున్న ననుకం ♦ పాపూర్ణ కృష్ణాఖ్యతా
హరియింపంగలదంచుఁ జాటవలెన ♦ య్యా! లోకమందంతటన్.

గీ. నడుమ గౌరాంగుఁడాతని ♦ యెడమపక్క-
నితియుఁజుట్టును భక్తులు ♦ నిమియెదుటను
మొగుడుకై దామరల విప్ర ♦ యుగమునిట్టు
లొలసి మొలబంటి నీటిలో ♦ నిలిచియుండ. 18

వ. గౌరాంగుండు గంభీరభాషణంబుల నా మాధవజగన్నాథులతో ని

ట్లనిరొ. 19

మ కులశీలంబులు బుగ్గిలోఁగలపి సం ♦ కోచింప కాజన్మముల్
ఖలకార్యంబులొనర్చి, చేసితి రసం ♦ ఖ్యాకంబులౌ పాపముల్
గలఁడే వీని భరించిప్రోచుటకు నో ♦ క్కండేని నాదోషముల్
దొలఁగంబాఱినఁగాక కావుగదపూ ♦ తుల్మీరు సేయుండిటుల్. 20

క. చెలులారా! గంగోదక
తులసీతామ్రములమీఁదు ♦ తోరపుఁ బాపం
బులనన్నిటి నాయాకర
తలమున నీపుణ్యనదిని ♦ ధారవిడువుఁడీ. 21

వ. ఈభీకర గభీరవాక్యంబుల కందఱు నివ్వెఱపడి పిడుగువడినట్లు నిశ్చే
ష్టితులై మిన్నకుండ మాధవజగన్నాథులు ధైర్యంబువీడక బద్ధాం
జలులై యిట్లనిరి. 22

గీ. అధిప! నెఱవేర్పలేనట్టి ♦ యాజ్ఞయిడకు
నీతికుస్వార్థదుర్ఘోర ♦ పాతకులమె
కాని యింతటిపని కొడి ♦ కట్టునట్టి
స్వార్థపరనీచ చిత్తుల ♦ మయ్య! మేము. 23

క. అనునంతనె బలి! శ్రీహరి!
యని భక్తులు కేకలిడిరి ♦ యైనన్నిమి, చె
ప్పినయట్లు చేయవలె వల
దనుమానమటంచు వెండి ♦ యాజ్ఞయొసంగెన్. 24

వ. అందులకు విప్రసోదరు లేమియుంజేయలే కిట్లనిరి. 25

మ. క్షమియింపన్వలె దేవదేవ! సకల ♦ క్ష్మాలోకమామోదవ
త్కమనీయప్రసవోరు మాలికలతోఁ ♦ గైసేసి పూజించు నీ
రమణీయాంగము వానికేమొటులు ని ♦ ర్దాక్షిణ్యత న్సిగ్గులే

ఆ మహాపాప దురంతదుఃఖములు కా ♦ న్కల్వెట్టనో నయ్యయో!

క. దరిలేని నరకబాధల
భరియింతుముగాని తప్ప ♦ భర్గాంగ! మహా
దురితాత్ముల యఘములలో
నెరసేనియుఁదాఁకనీము ♦ నిన్ను మహాత్మా! 27

ఉ. అందులకున్ శచీజుఁ డిసు ♦ మంతయు నీకొనకుంటసూచి యా
నందుఁడు మందహాసవద ♦ నంబునఁ బాలులయొద్దకేగి యా
నందియమేలపొందెదరు ♦ సల్పుఁడి చెప్పినయట్లుకూడ వీ
కొందలపాటు లేమియును ♦ గోపకుమారుని సమ్ముఖమ్మునన్. 28

సీ. పాపంబులు హరించి ♦ పతితపావనబిరు
దంబొందఁజేయు సా ♦ ర్థకతనిపుడు
మీమూలమున నిది ♦ మేదిని బ్రకటితం
బౌను సోదరులార! ♦ యాలసింప
కింతయుఁ గొంకక ♦ యేలిక సెప్పిన
చొప్పనఁజేయుఁడు ♦ చెప్పి నాతఁ
డెవ్వఁడో యదిమాత్ర ♦ మెంచిచూడుఁడు దాన
నెదలోనిసందియం ♦ బెగసిపోవు

గీ. మీకలుషములెకా వెల్ల ♦ లోక కల్మ
షములు గూల్చెడుశక్తి యీ ♦ నిమికిఁగలదు
మలినతనుఁజెందఁ డతఁడు; స ♦ మస్తవస్తు
శోధకాగ్నిని ముఱికిదా ♦ సోఁకఁగలదె? 29

వ. అని పల్కిన. 30

సీ. మాధవుండును జగ ♦ న్నాథుండు నితిబోధ
నములకు నీకొని ♦ నిమియెదుటను.

నిలఁబడి తోయము ♦ ల్తులసీదళంబులు
దక్షిణయుంగొని ♦ తంశ్రిఁ దాత
గోత్రంబుఁ గులమును ♦ సూత్రింబు వేదంబు
నుడివి యథావిధి ♦ విడిచి రాత్మ
కృత మహాఘోరాఘ ♦ వితతులు పతితపా
వనుఁడు సాఁచినకరం ♦ బునను భక్తిఁ;

గీ. దాతలిటుసల్ప నాగ్రహిం ♦ తయును శాస్త్ర
విదితమార్గంబులను లేని ♦ పితనుదాతఁ
జదివి కైకొంటి మీపాప ♦ సమితినంచు
ఘనఘనారవ సదృశవా ♦ క్యములఁబలికె. 31

మ. నిమి బంగారపుదేహమంత నల్పైపై ♦ నిల్చెన్ని మేషంబు కే
తుమహాగ్రహ నిరస్తతేజ కరఖ ♦ ద్యోతప్రతీకాశమై;
యమలాభోజ్జ్వలమయ్యె వెఁటసది; ని♦త్యానందుఁడున్వారి శ్రో
త్రిముల స్శ్రీహరినామమున్నొడివె; నం♦తన్బోయె విప్రాఘముల్.

గీ. అంత గౌరాంగునింటికి ♦ నరిగిరంద
అచట హరికీర్తనముసేయ ♦ నవనిసురులు
పూతులైరని నితియూత్మఁ ♦ బొంగిపొంగి
నాట్యమాడంగఁదొడఁగె ను ♦ న్మత్తుపగిది. 33

వ. జరిగిన హరికీర్తనంబున భక్తిపరవశులై సంతోషంబు పట్టఁజాలక నందఱాడందొడంగిరి. వారితో మాధవజగన్నాథులుంగూడఁగలిసి నర్తనంబులు గావించిరి. తన్నర్తనంబులుసూచి ప్రజలుసెందిన యాశ్చర్యం బిప్పటికి నుత్తరదేశంబునఁ బాడఁగొను నీగీతంబునఁ గానంబడియెడు. 34

ద్వి. తనువులుమఱచి మా ♦ ధవజగన్నాథు

లనుపమభక్తి నృ ♦ త్యములుగావింత్రు
నర్తింపఁగా జగ ♦ న్నాథుఁడౌనే మొ
ధూర్తుఁడీమాధవ ♦ దుష్టరాక్షసుఁడు
పరమభాగవతుండై ♦ పడి నెట్లు కూడి
హరిభక్తిమగ్నుఁడై ♦ యాడుచున్నాఁడు
ధారణినిట్టి చి ♦ త్రములు సూచితిరె?
గౌరాంగుచేఁతల ♦ క్కజములుగావె? 35

క. ఆఁగెను గీర్తన ; మందఱు
చేరిరి తమయిండ్లకైన ♦ నేగక శ్రీవా
సాగారంబుననుండె వి
రాగుండయి మాధవుండు ♦ రాత్రియుఁ బవలున్. 36

ఉ. కూసుకుత్రోరెమున్నొఱఁగి ♦ కుంఠితచిత్తత మాధవుండు ల
క్ష్మీరమణుండు సూపిన య ♦ మేయకృపన్గొసఁ దాన సర్వముల్
భీమత నేకధారగను ♦ వీక్షణరోధక బాష్పసంతతుల్
గాఱఁగ నేడ్చుచుండె నది ♦ గాంచి తపించిరి మిత్త్రులందఱున్. 37

వ. నితి శ్రీవాసప్రముఖులు దగ్గఱకుజని దుఃఖోపశాంతికరణోద్యుక్తులై యిట్లనిరి. 38

శా. అయ్యా! మాధవ! యేలయేడ్చెదవు గౌ ♦ రాంగుండు నీపాపముల్
వ్రయ్యం జేయఁగనైతి పూతుఁడవు ని ♦ ద్రాభక్తులన్మాని య
య్యయ్యో! పూచికపుల్లవయ్యెదవు స ♦ ర్వాఘంబులు న్స్వామిపా
లయ్యెన్నైనె నాతఁడవ్వి యుఁక శాం ♦ తాత్ముండవై యుండుమా!

వ. దానికి నితితో మాధవుం డిట్లనియె. 40

క. హృదయాశుగమై గురువర!
యిదియే నన్నేఁచుచున్న ♦ దీలోకేశుం

డదయత నన్వీక్షించినఁ
గదురదు నాకెన్నఁడిట్టి ♦ కష్టంబకటా ! 41

క. నాకోస మీమహామహుఁ
డీకనకోజ్జ్వల శుభాంగుఁ ♦ డీకరుణాళుం
డాఁకపడి నాయకంబులఁ
గైకొని యయ్యయ్యో ! యేల ♦ గాసిలవలయున్. 42

క. ఏపాపంబులకైనను
రూపఁణుమార్గంబుగలదు ♦ రుచిరాంగకృపా
వాపికి నిమికేఁజేసిన
పాపంబునకో మహాత్మ ! ♦ పారముగలదే ? 43

క. ఈరీతిఁ బొగులుచుండుట
యారసి నితి నిమికిఁజెప్పె ♦ సంతటఁ గరుణా
వారాశి సాశ్రులోచనుఁ
డైరయమున నాతఁడుండు ♦ సచటికినేగెన్. 44

ఉ. పెట్టినభోజ్యవస్తువులు ♦ పెట్టినయట్టులెయుండ మోరిలఁదాఁ
దొట్టెడుబాష్పపూరముల ♦ తోఁ దపియించెడు మాధవుస్గయిన్
దట్టి శచీజుఁడిట్లనియె ♦ " దారుణకృత్యము సేయఁజెల్లునే ?
గిట్టెదెయన్నమున్దినక ? ♦ కీర్తిని జెందదె యాత్మహత్యచేన్. 45

క. నీపాపంబులనన్నిటిఁ
బాపంగాలేదె మాధ ♦ వా ? నుడువుమొ వే
లోపములున్నం ; బూర్తిగఁ
దాపాపనయంబొనర్తుఁ ♦ దక్షిణముసఖా ! 46

మ. సతతానంద నిమగ్నచిత్తుఁడగు నీ ♦ సద్భక్తుఁ డాసంటుఁడా
తత దుఃఖాబ్ధిమునుంగు నీవెడఁగుచేఁ ♦ తలూస్చి, నీఘోరదు

ర్గతులన్బాపిన పుణ్యపూరుషుని దుః ♦ ఖంబైనయోజించి యూ
ర్జితచేతఃకలితుండవై వదలు ని ♦ ర్హేతువ్యధల్ మాధవా ! 47

వ. అందులకు మాధవుం డిట్లనియె. 48

సీ. చెప్పెదవినునాదు ♦ చింతకుఁగారణం
బర్థంబులందుత్త ♦ మార్థమంది
నాఁడ ; నెఱుంగుదు ♦ నాపాపమంతయుఁ
బోయినదని కాని ♦ పొంగిపొంగి
గంగాతరంగ సం ♦ ఘంబుమూఁక్కనివచ్చి
గుండెనుగొట్టు ప్ర ♦ చండశోక
బాష్పంబులఁబ నా ♦ వల్లఁగాకున్నది
నాదుఃఖహేతువు ♦ నీదుకృపయె

ఆ. పారరహిత పాప ♦ పంకిలుండనునేను
నీవు నిర్మలత్వ ♦ నిధివి ; నన్నుఁ
బ్రియతనూజువలెను ♦ వీక్షింతువీదృష్టిఁ
డంత ప్రేమమునకు ♦ నర్హుఁడయ్య ? 49

ఆ. ఘోరపాపములకుఁ ♦ గ్రూరశిక్షను జేసి
యుంటివేని నింత ♦ యుమ్మలింప
నిట్లునాకు నీవు ♦ కృపసూపినకొలంది
వెల్లివిరియులోని ♦ వెతమహాత్మ ! 50

క. కనుఁగొంటినిపుడు పాపులఁ
బనిగొని శిక్షించుకంటె ♦ పరమసుఖదమో
యెనసితినిగాని నీకృప
ఘనమయ్యెను శిక్షకంటెఁ ♦ గరుణయె దేవా ! 51

క. ఎదుట గౌరాంగుఁడుండిన

మెదుకల్గిను శోకము దిగ ♦ మ్రింగి; యతండిం
కెదుటన్లేకున్న వచిం
పఁ దరముగానట్టి వంత ♦ మాధవుఁడు వడున్. 52

క. ధారాళముగా నాతఁడు
గౌరాంగునితోడఁ బల్కఁ ♦ గాజంకిన న
వ్వారి నితితోడ నిట్టులు
గూరిమిమెఱుఁ బల్కుహృదయ ♦ కుహరస్థార్తుల్. 53

క. కామాదివికారములకు
ధామంబై పుణ్యవృత్తి ♦ తతిరహితంబై
నామనసు చచ్చియుండఁగ
స్వామి సజీవంబుఁజేసెఁ ♦ జచ్చినదానిన్. 54

క. నను నాపాపవ్రాతముఁ
గొని నిమి యటుసేసెఁగాని ♦ గురువర ! ప్రాణం
బెనసిన నామనమిప్పుడు
కనఁబఱచెడు నవ్వియేవొ ♦ కట్ట ! యెఱుఁగుదే ? 55

సీ. మత్పూర్వకృతకార్య ♦ మండలంబందొక్క
టేనియు సంతసం ♦ బిచ్చి ధైర్య
ము నొసంగునదిలేదు ♦ మొదటినుండియు స్వార్థ
పరుఁడనై మహితపా ♦ పనివహంబు
నార్జించుకొంటి ; మ ♦ ద్యవిగతస్మృతిచేత
నెన్నిదుష్కార్యంబు ♦ లేను జేసి
నాఁడనో యెందఱిఁ ♦ బాడుచేసితినో పూ
ర్ణంబుగాఁ దెలివికి ♦ రాకయున్న,
గీ. నందుఁ గొన్నికనఁబడుఁ బ్ర ♦ త్యక్షముగను

బ్రాతి దురితకార్య మాకృతిఁ ♦ బడసివచ్చి
బల్లెములు శూలములుగొని ♦ బలిమి మర్మ
భాగములయందుఁ బొడిచెడు ♦ పగిదిఁదోఁచు. 56

చ. చెఱిపినస్త్రీలుఁ దండ్రులున ♦ శించినబిడ్డలు నాసికాదులన్
దఱిగినదీనులు న్దహన ♦ దగ్ధగృహార్థపదార్థరాసులున్
ఖరతరదృష్టి నాకనుల ♦ కట్టెదుట న్గనిపింపనక్కటా!
గురువర! స్వస్థతన్గనునె ♦ గుండెలు? కంటికి నిద్రవచ్చునే? 57

ఆ. నేను బాధవెట్టి ♦ కానిపనులు సేసి
నట్టిమనుజకోటి ♦ యయ్యో! యిప్పు
డెట్లు కాలదూత ♦ లట్లు భీకరవీక్ష
ణములనిలుచు నాదు ♦ సముఖమందు? 58

ఆ. సమయఁజేయఁజూచు ♦ జాగ్రదవస్థ; యీ
బారినిద్రవోయి ♦ పాపుకొందు
నంచుఁ గునుకస్వప్న ♦ మందునఁ గనఁబడుఁ
బూర్వదురిత భయద ♦ మూర్తులకట! 59

శా. గౌరాంగుండిట నాకుఁజేసిన మహా ♦ ఖ్యాతోపకారంబిఁక
వ్వారిన్నేల్బవలొక్కరీతిఁ గనుల ♦ న్బాష్పంబులన్రాల్చి దుః
ఖోరు శ్వాసములూర్చు శక్తినిడుకే! ♦ యొక్కింత గన్నీళ్లదు
ర్వారంబౌ వెతతగ్గ; లేనియెడఁ బా ♦ పజ్వాల నన్నేర్చదే! 60

క. అంత స్తాపానలమున్
శాంతింపఁగఁ జేయనోనఁగెఁ ♦ జల్లనిదృక్
ప్రాంతాంబుపూరములు; నిమి
యంతటి పుణ్యాత్ముఁడవని ♦ యందుంగలఁడే? 61

వ. అని వెక్కివెక్కి యేడ్వంజొచ్చె. 62

సీ. విషపదార్థముదిన ♦ వెలికివచ్చును బొల్తు
వాంతితోఁ; నదెయల ♦ వాటుపడిన
నేదియే నౌషధ ♦ మిచ్చి విషంబంతఁ
గ్రక్కింపవలెఁ; జిర ♦ కాల కృతవి
శేషపాపాకీర్ణ ♦ చిత్తమాలిన్యంబు
వెలుపలికింగొట్ట ♦ విశ్వవిభుఁడు
మాధవునకుభక్తి ♦ మందిడె; నద్దాన
లోనికల్మషరాశి ♦ లోచనాంబు
ఆ. రూపముననుబైకి ♦ రోదనమ్మైవచ్చె;
దానివలనబాధ ♦ తగ్గుచుండెఁ;
బాపకార్యజన్య ♦ పరితాపమిల్లై లో
కమునకెంతయొ యుప ♦ కారియగును. 63

వ. మాధవుండు వెండియు నిట్లనియె. 64

మ. అపచారంబులొనర్చి నేను బహుబా ♦ ధాయత్తులజ్జేసిన
ట్టి పవిత్రాత్ముల యార్తిరావములుఁ గుం ♦ ఠీభూతదీనాస్యముల్
గృపయింతేనియు లేక పట్టుదలతోఁ ♦ గీడ్పాటునొందించి న
న్నెపుడున్ బాపిశివెట్టు; నేబ్రిదుకుబె ♦ ట్లింకీభువిన్దేశికా. 65

వ. అని పొర్లిపొర్లివచ్చు దుఃఖంబాఁపికొని మఱల నిట్లనియె. 66

శా. ఈబాధల్భరియింపఁజాల నితి! యిం ♦ కేరీతి హృచ్ఛాంతియా?
నె బాధించినవారినంటఱఁ గడు ♦ న్దీనుండనై ఫాలభా
గాబద్ధోభయపాణుల న్క్షమకునై ♦ ప్రార్థించి ప్రాపించి చే
తోబాధాతతి యంతటన్జనునా! హా ♦ దో! యప్పు, డేఁజూ చెదన్.

ఆ. ఎవ్వరట్టివార ♦ లెందఱెచ్చటనున్న
వారలయ్యొ! యనుచు ♦ వనరివనరి

మాధవుండు గుండె ♦ మహితప్రయత్నము
సలిపి దిటవుచేసి ♦ పలికెనిట్లు. 68

ఆ. స్నానఘట్టములకుఁ ♦ జని యటకేతెంచు
బాలవృద్ధపురుష ♦ వనితలచర
ణములకెఱఁగి నన్ను ♦ క్షమియింపుఁడని యోద్వ
గురువరేణ్య! మనము ♦ గుదుగుపడదె? 69

ఆ. అట్లుసేసితేని ♦ నడఁగునీచింతలు
మాధవా! యటంచు ♦ మాన్యుఁడైన
నిశివచింప నతఁడు ♦ నెట్టనశ్రీవాసు
గృహము వెడలివచ్చెఁ ♦ గృశతదోఁప. 70

చ. ఘనతరదుఃఖమాస్యమునఁ ♦ గన్నులబాష్పము లుప్పతిల్లఁ బ
త్తనమునఁ బాదచారియయి ♦ దైన్యమునన్జను మాధవుం బురీ
జనతతిగాంచి పెద్దపులి ♦ వచ్చిననొద్దకుఁ బోవలేని స
త్వనిచయమట్లు మూఁకలుగ ♦ వచ్చినిలంబడి చూచుచుండిరిన్. 71

చ. శిరమునువంచి యాత్మ నిమి ♦ సేవను జేయుచునేగు విప్రవ
ర్గజకరుగంగలే, కవని ♦ కంటకుఁ డెప్పుడు చచ్చునెప్పుడం
దఱకును బంధువౌనని జ ♦ నంబులుదూఱిరి కాని యొక్కఁడే
నెఱుఁగఁడు దొంటిమాధవుని ♦ కిప్పటియాతనికుండు భేదముల్. 72

గీ. వెంటఁబోయెడు పురజన ♦ వితతిలోన
నొకఁడు గోపంబుఁబట్టఁజా ♦ లక యొకశిలఁ
గొని విసరివైచె, నది మాధ ♦ వునికిఁదగిలి
ద్రిప్పి చిత్తంబుఁ దెలివికిఁ ♦ దెచ్చెనతని. 73

చ. మునుపటియాతఁడేనితను ♦ ముట్టినవానిఁ గృతాంతమందిరం
బున కతిథింబొనర్చు; నటు ♦ పృచ్ఛకు మాధవుఁడాత్మపాపవ

ర్తనములకు న్వ్యధింపనగు ♦ దారుణశిక్షను స్వల్పమాత్రదం
డనమిదియంచునెంచి యెల ♦ నవ్వాలయించెను శాంతిమూర్తియై.

గీ. రాయి చేఁగొనివిసరిన ♦ రాలుగాయ
మహితపరితాపనిస్తేజ ♦ మాధవాస్య
మించుకీక్షించెనే నట్టు ♦ లెట్లుసేయు?
వెనుకకరుగదె కొట్టఁబో ♦ యినకరంబు? 75

శా. గంగాతీరముమీఁదనుండి యటమూఁ ♦ కల్గట్టినిల్చున్నవా
రింగన్నిళ్లనుగాంచి మాధవుఁడు పే ♦ ర్మిన్నేతులన్మోడ్చి ప
ల్కెం గంపావిలకంఠనాదమున నీ ♦ లీల "న్గటా! వీటియం
దుం గొత్వాలుగనుండి గర్వితుఁడనై ♦ దుష్టక్రియల్సేసితిఁ. 76

క. పూతులఁ బెద్దలమత్పద
ఘాతంబులపాలుసేసి ♦ బాధించితి నీ
పాతకు మీచరణంబుల
చేతన్స్పృశియించి పూతుఁ ♦ జేయరె మీరల్" 77

వ. ఇట్లు కేవల క్రూరరాక్షసుండును మహామదాంధుండు నను ప్రతీతిఁ గాంచిన మాధవుండాడుపలుకులకు నివ్వెఱఁగుపడి యాతనిపై కోపంబువోయి యందఱు సదయస్వాంతులై యున్నంత మఱియొకండచ్చటికి స్నానార్థంబరుదేరఁగాంచి మాధవుం డాతనిచరణంబుల పైఁబడి యిట్లనియె. 78

మ. కరుణాసాగర! నీకు నేనపకృతు ♦ ల్గావించినానేమొ నే
నెఱుఁగ న్స్వామి నుఁడఁ బాపకర్ముఁడను స ♦ ర్వేశుండు రక్షించున
న్నరితి న్నీరుక్షమించినామసిన న ♦ య్యా! నన్నుమన్నించి నీ
చరణం బీతలపైనిబెట్ట మనఘ ♦ జ్వాలాళిఁ జల్లార్పవే? 79

క. ఆతఁడు నిశ్చేష్టితుఁడయి

యీతనికిం బిచ్చివట్టె ♦ నేమో! లేకీ
రీతి న్నెలియొనర్చెడి
నో! తెలియదటంచు నెంచి ♦ యూరకయుండెన్. 80

వ. ఆకళవళంబుఁ గాంచి మాధవుండు వెండియు నిట్లనియె. 81

గీ. అఖిలపాపహరణచణ ♦ మైనతనదు
సత్కృపాబలమును జూప ♦ శచితనయుఁడు
పాపకర్ములలో మహా ♦ పాపియైన
యీమరాత్ముని నన్నుఁ దా ♦ నెంచికొనియె. 82

గీ. స్వామినిరవధికానుకం ♦ పాసమేతుఁ
డతనికరుణకు లోఁగని ♦ యఘము లేదు
వానిచేఁ బూతుగాఁజేయఁ ♦ బడఁగలేని
ప్రాణిలేదంటకేని తా ♦ ర్కాణఁజుమ్మి. 83

చ. కనులకు దర్శనీయమగు ♦ కాయము నాసకు హాయిఁగొల్పు స
త్తనుగతసౌరభంబు నమృ ♦ తప్రతిమానవచోవిలాసముల్
జనతతి దుఃఖమార్పఁగల ♦ శక్తియు సత్వమయాంతరంగముల్
గని విలసిల్లుచుండ్రు ధరఁ ♦ గంజదళాక్షుని భక్తరత్నముల్. 84

క. ఇలలోపల నివసించెడు
ఖలులం దతినీచదుష్ట ♦ కర్ముఁడితఁడు భ
క్తులలో నురుభక్తుండయి
వెలసెనటులె చిత్రమింక ♦ వేఱుగఁగలదే? 85

క. తనచేతులతోఁ బాఱను
గొని స్నానాగతజనాళి ♦ కొఱకొకఘట్టం
బును గట్టె మాధవుండది
పెను పడునిప్పటికి నతని ♦ పేరన్బరిలోన్. 86

క. మాధవుసంతతివారుర
మాధవుఁడై నట్టినిమిని ♦ మదిఁగొల్చుచుఁబు
ణ్యాధికులయి జనవందిత
సాధువులయి జీవయాత్ర ♦ సలిపిరిధాత్రిన్. 87

క. ఇహపాపకర్మసంచయ
తుహినస్తోమంబుఁబట్టి ♦ త్రుంపఁగజగతీ
మహితోపకారకరభవ
దహీనదయ సూర్యరశ్మి ♦ యాఁగా! రామా! 88

శ్రీరస్తు.

శ్రీరామచంద్రపరబ్రహ్మణేనమః.

శ్రీగౌరాంగచరిత్రము.

సప్తదశాశ్వాసము.

ఉ. నీకృపచేత ముక్తిఁగన • నిర్మలమానస సత్యశీలముల్
ప్రాకటభక్తిగావలయు • వర్ణముతోఁబనిలేదు శ్రౌతక
ర్మైకపరాయణోత్తమ మ • హీసురమండల మల్లభక్తిపై
న్నాఁక, కబీరుతోడ సరి • వచ్చునె యెన్నఁటికేని రాఘవా! 1

శా. శ్రీగౌరాంగునిపాదపద్మములు సం • సేవింపుచు స్సక్తంపు
న్నాగఖ్యాతి మహాసురక్తిని జగ • న్నాథుండుఁ దద్భ్రాతయుఁ
రాగిల్లంగని మోక్షకాంక్షఁ బురదా • రస్థుల్విశేషంబుగా
మూఁగన్జొచ్చిరి శిష్యులౌట కతఁడం • భోజాక్షుఁడన్బుద్ధితోన్. 2

సీ. కుష్ఠాదిరోగులు • గ్రుడ్డివారును గుంటి
వారు బాధలుదీర్చి • బాటప్రక్కఁ
స్వామి యింటికివచ్చు • సమయమారసి కూరు
చుండి యాతనిజూచి • నిండుభక్తి
'శ్రీహరి!' యని మ్రొక్కఁ • జెచ్చెర నీరోగ
దేహులైపోదురు • గేహములకు

సశ్శక్తి భక్తుల ♦ కిచ్చె శచీజుఁడు
వారు నీరీతిని ♦ స్పర్శమాత్ర
ఆ. జనులదుఃఖములను ♦ సమయించి లోకోప
కారకరణములను ♦ గ్రాలుచుండి
రిద్ధిపూర్వభక్త ♦ కృతమైన యీక్రింది
దివ్యగీతమునను ♦ దెలియవచ్చు. 3
ద్వి. అలనవద్వీపంబు ♦ నందకలంక
జలజారియుదయింపఁ ♦ జటులతమంబు
గలఁగఁబాఱుచువిచ్చెఁ ♦ గడుఁజిత్రముగను
దళితశోకాత్ములై ♦ ధరలోనిపురుషు
లానందమున నోల ♦ లాడుచున్నారు
కానని పొందుౖను ♦ గలుషచిత్తులును
గుంటివారును మహా ♦ కుష్ఠార్తులధిపు
వెంటనత్తురుగదా ! ♦ పిండులుగట్టి. 4
ఆ. భక్తసంచయంబు ♦ బహుళమాకొలఁదిని
మిశ్రిసూతికీర్తి ♦ మించుకొలఁది
నగరిలోని బ్రాహ్మ ♦ ణప్రకరంబుల
యీర్ష్యద్వేషబుద్ధి ♦ హెచ్చుచుండె. 5
మ. హరినామామృత మెల్లవారలన నా ♦ యాసంబుగాఁ గ్రోలఁజే
సి రమాకాంతునిభక్తి శాశ్వతముగాఁ ♦ జేకూర్చి సంసారని
స్తరణానందమునిచ్చు మిశ్రజునిచేఁ ♦ దలూన్చి స్వోత్కర్షసం
హరణోద్వేల భయార్త భూమిసురులీ ♦ ర్ష్యాగ్రస్తులై రంతయుఁ.
గీ. స్వామి స్వాచరణమె ముఖ్య ♦ సాధనముగఁ
జేసికొని హరిభక్తులఁ ♦ జేసెజనుల

నెవ్వఁడే ముక్తి నెనయుట ♦ యెట్టులనిన
నిత్య హరినామసంస్మృతి ♦ నియతిననును. 7

ఉ. గోపకుమారకీర్తనల ♦ కుంఠితభంగి నెసంగె నానవ
ద్వీపగృహంబులందు; నిమి ♦ దివ్యతమప్రభఁ గాంచి యాతనిన్
రేపునుమాపు నెందఱో పు ♦ రింగల ముక్తిపరుల్ చిరాత్తసం
తాపకరాఘసంఘహన ♦ సంబునకై దరిసింతురర్థులై. 8

సీ. కృష్ణుఁడై తనవారి ♦ కింగల భక్తిసం
దేహంబులను బాపు ♦ దివ్యలీలఁ
దనుఁజేరువారల ♦ దార్ఢ్యంబుఁబట్టియు
నధికార తారత ♦ మ్యంబుఁబట్టి
సత్కర్మపరిపాక ♦ సరణిఁబట్టియుఁ దత్త
దనుకూలతరణ సా ♦ ధనములొకని
కొకరీతి మఱియొక ♦ నికి మఱియొకరీతి
గౌరాంగుఁ డతికృపఁ ♦ గఱపుచుండు

ఆ. నిట్లు దేహతత్త్వ ♦ మెఱిఁగి వైద్యుఁడు రోగ
ములను రూపుమాపి ♦ పూర్ణదేహ
సౌఖ్యమొసఁగునట్లు ♦ శచిబిడ్డ వివిధమా
ర్గములనెల్లడికిడె ♦ నమృతభిక్షు. 9

గీ. ఒకనికాహారమైన దిం ♦ కొకనికి విష,
మిపుడు ఘోరవిషంబైన ♦ దింకొకప్పు
డమృతసన్నిభ, మాను ము ♦ క్త్యర్థభక్తి
విహితగురులసదుపదేశ ♦ విషయమందు. 10

గీ. లోఁతుగాఁ ద్రవ్వకొలఁదిని ♦ శీతరుచ్య
బహుళతరజలమగునట్టి ♦ బావిపగిది

యెంతలోఁతున కేఁగిన ♦ నంతసుఖము
నొసఁగు హరిభక్తిభక్తుల ♦ కుర్విలోన. 11

మ. నిమియోద్రైవ మతండెసద్గురువు తాం ♦ డ్రిన్వాఁడె పౌరాళి, కు
త్తమవిద్యాకరమైన పట్టణము భ ♦ క్తస్తోమ సంకీర్ణమై
విమలానందరసప్రవాహమయి కా ♦ న్పించె న్మహావిష్ణులో
కము భూలోకమునందు నున్నపగిది ♦ న్గౌరాంగుఁ డందుంటచేఁ.

క. ఇదియంతయు స్వార్థపరుల
మొదలీర్ష్యల నెనయఁ జేసె ♦ నెంతయుఁ బురిలో
నొదవిన యీయాపదయెటు
వదలిచనునటన్న చింతఁ ♦ బడిరవ్వారల్. 13

క. క్రోధి జగన్నాథుండును
మాధవుఁ డిపుడుండిరేని ♦ మన వైపున నీ
బాధసను తెప్పపాటున
నాథుండెవఁడింకఁ బట్టు ♦ ణస్థులకకటా ! 14

క. వారిని దనపక్షంబును
జేరంగాఁ జేసికొనియె ♦ జిత్తులకిర వా
గౌరాంగుఁడు; దిక్కేఁక ఖా
జీ, రండిపుడేగి మనవి ♦ సేయుదమ చటన్. 15

వ. ఇట్లూహించుకొని యీర్ష్యాళురందఱు గుంపుగూడి తరలిచని. 16

సీ. వంగదేశప్రభు ♦ వరుమనుమఁడు ఛాందు
ఖాజి నవద్వీప ♦ ఘనవిభుండు
భయదశౌర్యస్ఫార ♦ బలవత్ప్రతాన్భట
మండలరక్షిత ♦ మహితతేజుఁ
డురుగుణశాలియు ♦ ద్యోగంబునందు ని

ప్పక్షపాతుండయి ♦ వఱలువాఁడు
యావనమధ్యస్థుఁ ♦ డందఱికిష్టుఁడై
పరిపాలనము సేయు ♦ ప్రజ్ఞగల్గు

గీ. మాన్యుఁడేకాని కొన్నిస ♦ మయములందుఁ
జాలఁజలమరి చండశా ♦ సనుఁడు; నట్టి
కఠినతమ నిరాఘాటాఘ ♦ కారుఁడైన
తురకదొరమౌలిలఁ బల్కఁగాఁ ♦ దొడఁగిరిట్లు. 17

క. రాజు మహావిష్ణువుగద!
రాజప్రతినిధియు నట్లె ♦ రాజ్యమునందున్
దేజరి బాధన్గుందుఁబు
రీజనమతమయ్యో! యుద్ధ ♦ రింపుమ! ఖాజీ. 18

ఉ. డెందములోన నిద్దురఁగ ♦ డింది సుఖంబుననొందు దేవునిన్
సందడిలేక పూజలను ♦ జల్పి యుపాసనసేయఁగావలెన్
హిందుమతప్రకార, మది ♦ యేమియుఁజూడక పెద్దకేకలన్
గందరగోళపెట్టు నిమి ♦ ఖాజి! మతావసమున్బ్రసర్పవే! 19

క. ఈపాపపుఁగృత్యంబులఁ
బాపినఁగాకాగడములు ♦ భగవంతుఁడు దా
సైఁపండెపుడో మననవ
ద్వీపము నాశనముసేయుఁ ♦ బెర్రోసమునన్. 20

శా. రాజద్వైదికమార్గవర్తులగు వి ♦ ప్రశ్రేష్ఠులీబాలుఁడీ
యోజన్హిందుమతంబునుం జెఱుపన ♦ య్యో! యెట్లుసైరింతురో
ఖాజీసాహెబు! మమ్ము మామతమును ♦ న్గాపాడువేవేగ; నీ
తేజంబించుకచూపకున్న నిమిభీ ♦ తిన్నిల్వలేమిప్పరిన్. 21

క. మీబాధలఁ బాపుదునని

యీబడుగుల కభయహస్త ♦ మిచ్చినవారె యిం
కేబాసటలేకున్న న
వాబుకడకునేగి పెట్టి ♦ వత్తుముమొఱ్ఱల్. 22

క. హిందువులచేతఁ బూజలు
వందనములుఁ బడయునట్టి ♦ పరదైవతముల్
నిందాపాత్రపిశాచపు
బృందంబనినమ్ము తురక ♦ విని యిట్లనియెన్. 23

ఉ. మంచిది యిండ్లకేగుఁడిఁక ♦ మానివిచారము ; మిశ్రిసూతిగా
వించెదు కృష్ణకీర్తనలు ♦ వీటనుజల్పఁగరాదటంచుఁ జా
టించెద ; దానిమీఁద నవి ♦ డిందినమేలటుగాకయున్నఁ బం
పించి భటాళిభక్తతతి ♦ పీఁచమడంచెద దండనంబులన్. 24

క. అని వారిఁబంపి ఖాజీ
యొనరించెను జెప్పినట్టు ♦ లూరంబడి కీ
ర్తనములు భంగముసేయుట
కును దోడఁగిరి పాపులైన ♦ క్రూరపఠాణుల్. 25

క. ఒక్కెడఁగొట్టిన మఱియొక
చక్కని హరిభజనములను ♦ సాగించిరి ; యీ
మొక్కలపు భక్తవారపు
ఫక్కినివేదించి రేగి ♦ ప్రభునకు వారల్. 26

సీ. అతఁడంతనుగ్రుఁడై ♦ యరుగుదెంచెఁ బఠాణ
చయముతో నొకనాఁటి ♦ సాయమునను
వచ్చి కీర్తనసేయు ♦ వారియిండ్లనుజొచ్చి
దోఁచిసర్వస్వంబుఁ ♦ ద్రోవకడ్డ
మైనవారలఁగొట్టి ♦ కానిపనులఁజేసి

పాడెడిభక్తులఁ ♦ గీడుపఱచి
తాళమర్దళ ముఖ్య ♦ దైవార్చనాసాధ
నములఁ బగులఁగొట్టి ♦ యమితబాధ

ఆ. వెట్టి యింకనూర ♦ నిట్టిసంకీర్తనల్
సలిపిరేని తలలు ♦ నిలువవనుచు
బెడిదములువచించి ♦ బెదరించి సేనతో
ఖాజియుంతఁదన న ♦ గరున కేగె. 27

గీ. ఖాజి తనసేనతోఁజొచ్చి ♦ కఱకరియయి
భజనమర్దళనికరంబుఁ ♦ బగులఁగొట్టి
నట్టిపురవీధి 'ఖోల్భంగ' ♦ మాదురిప్ప
టికిని ; మృతిలేదు దుశ్చేష్ట ♦ లకుధరిత్రి. 28

ఉ. అంతట భక్తులందఱు ని ♦ జాత్తవిపత్తుల విన్నవింప నా
శాంతుఁడు మిశ్రిసూనుఁడు "వి ♦ చారముదక్కి యిహార్థసంకుల
స్వాంతులుగాక కృష్ణుపయి ♦ శ్రద్ధను బూర్తిగఁబెట్టికొల్వఁడా
దంతివరాసురక్షకుఁడె ♦ తప్పక ప్రోచును మిమ్ముఁబొం" డనెన్. 29

వ. ఈగౌరాంగుని ప్రోత్సాహవాక్యంబులు నీరసించుచున్న భక్తులధైర్యవిశ్వాసంబుల బలపఱిచె వారునని యెప్పటియట్ల విజృంభించి హరిభజనలు గావించుచుండి రీసమాచారంబువిని ఖాజి యాత్మాజ్ఞోల్లంఘనోద్భూత మహాక్రోధవిఘూర్ణ మానభీకరలోచనుండై యమకింకరులంబోలు నిజసైన్యంబుతోఁ గదలి చని. 30

సీ. పచ్చితురకలను ♦ వంటయిండ్లకుఁబంపి
మంచిపదార్థము ♦ లైలపఱచి
భక్తిపరవశులై ♦ పాడువారలనోళ్లు
మూయించికీర్తన ♦ ల్పాలియఁజేసి

కరతాళములు వేయు ♦ హరిసేవకుల లెంప
కాయలుగొట్టించి ♦ కలఁత వెట్టి
భక్తివందనములు ♦ పచరించువారి జు
ట్లనుబట్టి వంచున ♦ ట్లనువుపఱిచి
గీ. వంగనామపు మొగములఁ ♦ బ్రామఁ జేసి
మద్దెలల్బ్రద్దలగునట్లు ♦ గ్రుద్దఁ జేసి
పెట్టఁగలపాట్ల నన్నియుఁ ♦ బెట్టెఁగాని
ప్రాణహింసకుమాత్రము ♦ పూనఁడయ్యె. 31
గీ. వీధులను భజనలుసేయ ♦ వీలుపడదు
చేరియిండ్లనె కీర్తన ♦ ల్సేయుదమని
యట్టుగావించు భక్తుల ♦ కిట్టిపాట్లు
వచ్చెనిఁకనెట్లు వారలు ♦ బ్రదుకఁగలరు ? 32
ఉ. ఈకఱతల్మహాత్ములు స ♦ హింపఁగనేరక ఖాజిసేనపె
న్ధాకకునిల్వలేక శచి ♦ నందను మ్రోలకుసేగి చెప్పినం
గాక భయంబుదక్కదని ♦ కట్టలుగట్టుక యేగి మోముల
స్తోకవిషాదచిహ్నములు ♦ సూపఁగఁబల్కిరి యిట్లుస్వామితోఁ. 33
సీ. తండ్రి! మీచెప్పవి ♦ ధంబున నోరిమి
పట్టి యున్నాళ్లనీ ♦ పట్టణమున
నెట్టులోనివసించి ♦ కృష్ణసంకీర్తన
ల్సలుపఁగల్గితిమింకఁ ♦ జాలమట్లు
సేయ ; నేమని మీకుఁ ♦ జెప్పుదుమయ్య ! దె
బ్బలుఁదిట్లుఁ దన్నులు ♦ భటుచయముల
జడిపింపు లపవిత్ర ♦ చటులకృత్యంబులు
సర్వంబుమాకిప్డు ♦ సంభవించె

గీ. మాధవార్చనలైనను ♦ మానవలయు
నన్యపురమునకైన మే ♦ మరుగవలయు
స్వామి! యిక్కడమీపాద ♦ పద్మసేవ
సేయుచుఁగ హరికీర్తన ♦ ల్సేయలేము. 34

క. జలజాక్షు భక్తిమానుట
గలుగదు మాకెన్నఁడింక ♦ ఖలవిఘ్నభయం
బులువీడి కృష్ణభజనలు
సలుపుట కనువైనయెడకుఁ ♦ జనియెదమనఘా! 35

క. అని భక్తులనినమాటల
వినుతోడనె పూర్ణచంద్ర ♦ బింబనిభంబౌ
నును మోము జేవురింపఁగఁ
గనుల శ్రువులొల్కనిట్లు ♦ గౌరాంగుఁడనెన్. 36

సీ. దైవకీర్తనలాపఁ ♦ దలఁచెనే! ఖాజి, న
న్నాఁపరమ్ముఁడైన ♦ నాదియందుఁ
బారులారా! యీవి ♦ భావరియందె కీ
ర్తనము నీపురినెల్ల ♦ తావులందుఁ
జలుపంగఁదలఁచితి ♦ ఖలుఁడెట్టు లడ్డగిం
చునొ చూతమీరలు ♦ సనితలకొక
దివ్యఁగైకొనిరండు ♦ ధీరులైనాతోడఁ
జరమాద్రికినుఁడు దాఁ ♦ జనకమున్న
గీ. ఖాజియానకుఁ బ్రత్యాజ్ఞ ♦ గాఁగదీని
వీటి సందులగొందులఁ ♦ జాటుఁడయ్య!
వీడు ప్రేమరసంబున ♦ నేఁడు వెల్లి
గొల్పి శత్రునిరోధము ♦ ల్గొట్టివైతు. 37

క. నిత్యానందా! నీవీ
సత్యంబును బ్రకటపఱుపు ♦ సర్వజనులకున్
గృత్యాకృత్యవివేక
వ్యత్యస్తుఁడు ఖాజినేఁడె ♦ హతగర్వుండై. 38

క. సౌదామినీలతా శో
భోదంచితజలదగర్జి ♦ తోపమరుట్కీ
లోదగ్రవీక్షణోద్గత
నాదంబులువినిరి భయవి ♦ నమ్రుల్భక్తుల్. 39

వ. విని మహాప్రసాదంబని తమకష్టంబు లెఁకగట్టైక్కనను దృఢవిశ్వా
సంబుతోఁ గృష్ణసంకీర్తనాలోకన కౌతుకంబుతో భక్తులందఱు న
ల్దెసలకుంజని గౌరాంగునాజ్ఞఁ దెలియపఱిచిరంత. 40

సీ. శత్రుపక్షంబువారలు ♦ శచితనూజుఁ
డిట్టిసంకీర్తనముసేయ ♦ నెట్లువిప్రు
వట్టిటక్కులెయివి; ఖాజి ♦ పైకిలేవ
గుండెలుండునె యీముద్దుఁ ♦ గుఱ్ఱనిమికి? 41

మ. అని వైరుల్పసరైరి ఖాజికడ కా ♦ వంతేని శ్రీకృష్ణకీ
ర్తనభీతింగనకుంటఁ; జారులెఁక యు ♦ క్తంబైనవేషంబులన్
ననదండల్హారిచందనంబు గొనబా ♦ నామంబులున్దాల్చి కే
లనుదివ్వెల్గొని నాల్గుగంటలగువే ♦ ళన్వచ్చి రాసక్తితోన్. 42

ఆ. వచ్చి నిమిగృహంబు ♦ వాకిట, లోపల
నెదుటవీథిలోన, ♦ నెన్నరాని
సంఖ్యగల్గువారు ♦ తుమయీసినట్లుగా
మూఁగియుండి రధిక ♦ మోదమునను. 43

క. ధనవంతులు ధనహీనులు

దనుజారిభజనము సేయఁ ♦ దద్దయుభక్తిఁ
జను దెంచిరి సుస్నాతులు
ననులిప్తాంగులయి దీపి ♦ కాంచితకరులై. 44

సీ. గృహబహిస్థల మలి ♦ కించి సమ్మార్జించి
వింతవింతలమ్రుగ్గు ♦ వెట్టువారు
గుమ్మంబులకుఁ దోర ♦ ణమ్ములుగట్టించి
వెలుపలఁ బందిళ్లు ♦ వేయువారు
పసుపులుఁ గుంకుమ ♦ ల్ప్రామిద్వారంబుల
కెనలేనిశోభల ♦ నిచ్చువారు
వెలిగోడలకుమంచి ♦ వెల్లలుగొట్టించి
బైట ననంటులు ♦ పాఁతువారు

గీ. నైరి రాఁబోవు ప్రకటిత ♦ హరిభజనము
సూచుకౌతూహలంబున ♦ సుందరాంగుఁ
డైనగౌరాంగు నందులో ♦ నరయుకోర్కెఁ
గరితలును బూరుషులు నాఁడు ♦ పురమునందు. 45

క. తలలంటుకొని ప్రశస్తపు
వలువలుధరియించి పూలుఁ ♦ బసలొల్కెడు భూ
షలుదాల్చి పుష్పలాజా
దులు గుప్పఁగనుండి రిండ్లఁ ♦ దోయజనేత్రల్. 46

క. ధారణిఁ బ్రోవఁగవచ్చిన
గౌరాంగుని కమితసదను ♦ కంపాత్మునికిఁ
నీరాజనమీయఁగఁ గ
ర్పూరపుబిళ్లలును బళ్లె ♦ ముల్గొని రబలల్. 47

ఆ. మత్తుమందువడిన ♦ మనుజులమాడ్కిఁ శ

చీఁజశత్రుపాళి ♦ సేయుచున్న
యత్నములనుగాంచి ♦ యడ్డంబుసనుటకు
మాఱుకూడ నెదుటి ♦ వారితోడ. 48

ఆ. తండ్రిశత్రుఁడేని ♦ తనయుఁడుభక్తుఁడౌ
మగఁడు శత్రువైన ♦ మగువభక్త
యిట్టులుంటఁజేసి ♦ యిండ్లన్నియు నలంకృ
తంబులయ్యెఁ బట్ట ♦ ణంబునందు. 49

వ. భక్తులు మిత్రులుదాసీనులు శత్రులందఱు నొక్కదుర్జ్ఞేయంబగు శక్తిచే నాకర్షింపంబడి నిమి గృహంబుచెంత గుంపులుగూడి నిలువంబడి రోదసీకుహరపూరక 'హరిహరి' శబ్దంబులుగావించుచుండి రంతమందిజనులు నవద్వీపంబున నెట్లు పట్టిరనుసందేహంబెల్ల వారలకుంబొడమె నిట్లుండ. 50

గీ. నరహరి గదాధరుండును ♦ మఱియుఁ గొంద
ఱాప్తులింటను గౌరాంగు ♦ నధికరక్తిఁ
గూడి చెలికత్తెలొకపెండ్లి ♦ కూఁతునట్లు
హాయలుమీఱంగఁ గై సేయు ♦ చుండిరెలమిఁ. 51

సీ. చిఱునవ్వు మొగముపై ♦ శ్రీతిలకముదిద్ది
దువ్వెనతోనెఱు ♦ ల్దువ్విముడిచి
సిగచుట్టు రంగుపూ ♦ చిఱుదండలనుజుట్టి
మేల్తావిగందంబు ♦ మేననలఁది
పొడుగుపొగడమాల ♦ మెడ వ్రేలఁగావేసి
దానితోఁ గొన్నిపూ ♦ దండలుంచి
కడుబెడంగగుచేలఁ ♦ గట్టించి సవరించి
పచ్చనవస్త్రమువలె ♦ వాటువేసి

గీ. వసుధలో సర్వసుందర ♦ వస్తువులను
దవిలిచేసిన బంగారు ♦ తండ్రినెట్లు
దిద్దితీర్చినబాగో యా ♦ తీరుగాను
దిద్దితీసికవచ్చిరి ♦ తెరల్పైకి. 52

క. సచ్చిదానందమూర్తి లో ♦ చనపథంబు
నందుఁబడినంత వినఁబడె ♦ హరిహరిహరి
యనెడు కేకలు ; కొంతసే ♦ పట్లు ననిన
పిదప నానందబాష్పము ♦ ల్పృథ్విఁగురిసె. 53

ఆ. చాలనోటనుండి ♦ లాలారసంబూరు
నధికరుచ్యవస్తు ♦ వాను వెంట;
నక్లైకనులనుండి ♦ యానందబాష్పము
ల్గాఱుదివ్యపురుషుఁ ♦ గనినతోడ. 54

సీ. స్నానముల్సేసి వ ♦ స్త్రంబులుధరియించి
చందనచర్చలు ♦ సల్పుకొని ప్ర
సూనముల్దాల్చి ♦ సురుచిరకింకిణీ
నికరంబు పాదంబు ♦ లకునమర్చి
చిన్నితాళంబులు ♦ జెండాలుసూఁదుఁగొ
మ్ములు మర్దళంబులుఁ ♦ బూనిచేతు
లను గాగడాలను ♦ దనయానఁదలఁబూని
తాల్చివచ్చినభక్త ♦ తతుల, నిసుక

గీ. చల్లినను రాలనట్టుగా ♦ గొల్లుమనుచు
నిలిచియున్నట్టివారల ♦ నిమిస్మితాన
నంబుననుగాంచి చాలనా ♦ నందమంది
పుడమియద్రువంగ హుంకార ♦ మునుబొనర్చె. 55

ఉ. శంకను భీతిదుర్బలత ♦ స్వాంతములందున నుండనీక న
ల్వంకలఁ బాఱఁదోలి చటు ♦ లంబగు భక్తియు ధైర్యమిచ్చు నా
హుంకృతి మాటిమాటికి మ ♦ హోగ్రముగా నిమి సేయ విన్నవా
రింకను గృష్ణకీర్తన క ♦ దేటికి రారని యుండిరచ్చటన్. 56

వ. అంత. 57

సీ. భక్తవారము నాల్గు ♦ భాగముల్గావించి
యద్వైతు నొకదాని ♦ కధిపుఁ జేసి
యొకదాని శ్రీవాసు ♦ నకు నిచ్చి మూఁడవ
దాని కేలిక హరి ♦ దాసుఁ జేసి
నాల్గవదానికి ♦ నాథుఁడు నిమియయ్యె,
నిశిగదాధరులిందె ♦ నిమికిఁదోడు
గానుండి; రిట్లు మొ ♦ గ్గరమును దీరిచి
వరుసగా మొదట ము ♦ వ్వురను బంపి

ఆ. వెనుకఁ దానుగదలి ♦ చనె; నిట్లు మూర్ఖతా
మాంసబలబలంబు ♦ మదమడంపఁ
బ్రేమ భక్తి శాంతి ♦ నీరులతోఁడఁ జై
తన్యుఁ డరుల పైకి ♦ దాడివెడలె. 58

గీ. దివియలన్నియు వెలిగింపఁ ♦ బవలుగానె
తోఁచె నారాత్రి; భక్తిసం ♦ తోషగీత
రామకృష్ణ హరీత్యాది ♦ నామసమితి
వీచులం దధికామృత ♦ వృష్టిఁ గురిసె. 59

క. అందఱిలోపలఁ బొడువున్
సౌందర్యము దివ్యకాంతి ♦ జాలముగల యా
నందమూర్తి నిమి, కాం

చండెల్పకయ నరతతికి ♦ స్పష్టముపడియెన్. 60
శా. నీపాదంబులు నాదుచిత్తమును సం ♦ ధింపంగరాదే హరీ!
గోపీమానసచోర! కృష్ణ! యని భ ♦ క్తుల్పాడ, మిశ్రాత్మజుం
డాఁ పంజాలనిభక్తి నుద్ధృతకరుం ♦ డై యాడ, నాపాదచూ
డాపర్యంతముగప్పె నాతని నఖం ♦ డద్యోతమానచ్ఛవుల్. 61
క. మనఖాజీ యీహాదికీ
ర్తనసంగతి నెఱిఁగెనేని ♦ దండనములు సే
యును వీరి; నేఁటితో శచి
తనయునిపని సరియె యని ర ♦ తనిపరిపంథుల్. 62
క. వీరికిఁ గూడను గంగా
తీరంబునఁ బోవునిట్టి ♦ దివ్యాకారున్
గౌరాంగు నరయుతోడనె
దూరంబుగఁ జనియె లోని ♦ దుష్టపుటూహల్. 63
సీ. మనశచిబిడ్డఁడీ ♦ మహితాత్ముఁడాయని
కళవళంబుననిముఁ ♦ గాంచికాంచి
మనవీధులను బెంకె ♦ తనములు సేసిన
దీశాంతుఁడాయని ♦ యెంచియెంచి
ప్రతివాదిభీకర ♦ పండితుండీతఁడా
యనినాసవ్రేలుంచి ♦ యరసియరసి
పెద్దలవెన్నాడి ♦ వెక్కిరించినదుష్ట
తముఁ డితండాయని ♦ తలఁచితలఁచి
గీ. యతని యాకారమధురిమ ♦ కతనిదివ్య
తేజమునకును భక్తిక ♦ ధీనులగుచుఁ
జొక్కి యవశతగుంపులోఁ ♦ జొచ్చిపడిరి

పరమశత్రులు నాతని ♦ పదములపయి. 64

సీ. ఇరువది మూఁడేండ్ల ♦ మురిపెంపుముద్దుల
మూటఁజూడవె పూవుఁ ♦ బోఁడియనుచు
నవమోహనాంగు శం ♦ దను జేసికొనె నెట్టి
భాగ్యరాశియొ శచీ ♦ వనితయనుచు
మననవద్వీపంబు ♦ మహితపుణ్యంబేమొ
యిట్టిరూపరియందుఁ ♦ బుట్టెనంచు
మనుజుఁడీతండను ♦ మాటవట్టిది చిన్ని
కృష్ణుఁ డీరూపుధ ♦ రించెనంచు

గీ. నల్లవైకుంఠపురవాసు ♦ లందఱిట్లు
వచ్చిరే కాని యీజన ♦ ప్రికర మెన్నఁ
డేని యీపురిఁజూచితి ♦ మే ? యటంచుఁ
దెఱవలనుకొనసాగి ర ♦ చ్చెరువుఁజెంది. 65

క. ఫుల్లాబ్జవదన ! భక్తిం
బెల్లుగ వెదచల్లుమవని ♦ ప్రేమమునను జొ
బ్బిల్లఁగ ; నీతల్లికడుపు
చల్లఁగ వర్ధిల్లుమనిరి ♦ చందనగంధుల్. 66

క. అరవిందనయన ! కన్నుల
కఱవఱ నినుఁజూడనోయి ♦ గౌరాంగా ! భా
స్కరచంద్రతారలుండెడు
వఱకున్ జీవింపుమయ్య ! ♦ భాగ్యోన్నతితోన్. 67

గీ. ఇట్టులాశీర్వదించి ప ♦ ర్వేందుముఖులు
సేసలలరులు లాజలు ♦ చేతఁగొనుచుఁ
జల్లి చల్లనికాంతులఁ ♦ జల్లు కప్పు

రంపుటారతులిడిరొయా ♦ రంపునిమికి. 58

ఆ. మేడలందునున్న ♦ మించుఁబోండ్లాతని
భక్తిఁజూచి మనసుఁ ♦ బట్టలేక
కనులనుండినీళ్లు ♦ కాల్వలుగాఁగా
సాఁగిలఁబడిరచట ♦ శచిసుతునకు. 69

చ. అమలుఁడు మిశ్రసూనుఁడు ద ♦ యన్హరినామ సత్సుధారసం
బమితముగా నొసంగె మన ♦ కంతమునొందెను బాపమృత్యువుల్
యమునిభయంబిఁకేల? వడి ♦ నాతనిఁబట్టుక కట్టికొట్టుఁడీ!
క్షమకయివేఁడినన్నరియె ♦ చంపుఁ డతండటు సేయకుండినన్. 70

క. అని కొందఱు సంఘములో
మనుజునొకనిఁజూచి తద్య ♦ మభ్రాంతిని యా
తనలిఁకఁబెట్టవుగద!. యొ
వ్వానిననిమోఁదుదురు భక్తి ♦ పరవశులౌచున్. 71

ఉ. మంచియుఁ జెడ్డఁజూడక ప్ర ♦ మత్తుఁడు ఖాజిముకుందకీర్తనల్
కొంచక యడ్డపెట్టునఁట ♦ కొట్టుఁడు మూర్ఖునటంచుఁ ద్రోవఁగా
న్పించిన చిన్నమొక్కలను ♦ బీఁకి కరంబులఁబట్టి బిట్టుక్రో
ధించియిఁకందుఁగొందఱతి ♦ తీవ్రతమొత్తుదు రుత్తనేలపై. 72

ఆ. కొంద ఱొకనిఁబట్టి ♦ క్రూరుఁడు ఖాజియా
తండెయంచు బద్ధ ♦ తనుని జేసి
మోచికొంచువచ్చి ♦ మొఱ్ఱో! యనుచునుండ
వైతురు శచిబిడ్డ ♦ పదములపయి. 73

ఉ. ఎక్కడకేఁగుచుంటివి ర ♦ మేశుఁడు మిశ్రజుఁడుండుచోటికా?
యక్కడకేఁగిచూచుటకు ♦ నక్కఱలే దిటువచ్చిచూడు! నే
నిక్కడనున్నవాఁడ హరిఁ ♦ గృష్ణుఁడ నేలికనంచు నందుల్లో

నొక్కఁడు వల్కె భక్తి మెయి ♦ నూరక చిందులు ద్రొక్కె మత్తతన్.

క. రంగులు వింతలుగా గౌ
రాంగుని మెయిచుట్టుఁ దోఁచె ♦ నతఁడాడుతఱిన్
భృంగంబులు పద్మముచు
ట్టుం గవిసెడియట్లు ప్రజవ ♦ డున్నచిసుతుపై. 75

క. గీర్వాణ ముఖ్యభాషలు
నేర్వక పోయినఁ దదీయ ♦ నిర్మలభజనా
ఖర్వశ్లోకంబులు శ్రుతి
పర్వంబుగఁ బాడిరచట ♦ భక్తులు గడిమిన్. 76

ఉ. నందసుతుండుదా మురళి ♦ నాదము సేయుచు వన్యపుష్పముల్
గందొవవిందు సేయఁగ న ♦ ఖండవిలాసముతోడ వచ్చె గో
విందముకుంద కృష్ణహరి ♦ విశ్వపితృప్రముఖాఖ్యలిండ్లలో
నందులకించి మోహ్రఁగునని ♦ నాట్యమొనర్తురు గొందఱందునన్. 77

వ. గంగయొడ్డుననే కొంతసేపిట్లు గౌరాంగానుయాయి భక్తానీకంబు పూర్ణిమేందూత్తుంగభంగోద్ధతం బగు వార్నిధిభంగిఁ జనఁజన విశ్వంభరుండు చటాలున ఖాజీయుండు పట్టణబాహ్యస్థ హర్మ్యంబునకుం గొనిపోవు మార్గంబునకుం దిరుగ 'ఖాజిఁ గొట్టుఁడు!' 'ఖాజిఁ గొట్టుఁ' డనుభీకరారావంబులతో భక్తతండంబు నట్లు తిరిగె. 78

గీ. తిరిగినప్పుడు గౌరాంగు ♦ దివ్యకాంతి
మంతమగు నెమ్మొగంబొక ♦ యింతచూచె
నేని యెవఁడేని ధనధాన్య ♦ గృహకళత్ర
సుతులవిడనాడి యతనిదా ♦ సుండుగాఁడె? 79

ఉ. ఆతనిశత్రులారసి త ♦ దంచిత తేజము, జాలిఁ జెంది ని
ర్భీతిని ఖాజివీధి నడ ♦ పించెడు నీతఁడు భక్తబృందమున్

ఘాతుకులాపఠాణులిఁగఁ ♦ గత్తులతోఁ బయిఁబడ్డ నెత్తురుల్
సూతుమొయేమొయం చడలఁ ♦ జొచ్చిరటం బరితప్తచిత్తులై. 80

సీ. రండనిమింటితా ♦ రలగుంపులట్లుగాఁ
బెద్దసంఘంబు ర ♦ ప్పింపఁగలఁడె
తీక్ష్ణప్రతాపసం ♦ దీప్త ఖాజిభయంబు
గప్పకుండఁగదానిఁ ♦ ద్రిప్పఁగలఁడె
పూఁటయేగడువుగఁ ♦ బురమెల్లఁగన్నుల
వైకుంఠముగఁజేసి ♦ వఱలఁగలఁడె
దివ్వటీల్దెప్పించి ♦ దీధితులెలయించి
పెన్రేయిపవలుగా ♦ వింపఁగలఁడె

గీ. కోమలుల చిత్తములయందుఁ ♦ బ్రేమఁగూర్చి
చిత్రచిత్రిసపర్యలఁ ♦ జెందఁగలఁడె
మిశ్రసుతుఁ డల్లలోకైక ♦ మిత్రుఁ డఖిల
కలుషహరణుండు కృష్ణుఁడే ♦ కాకయున్న. 81

ఉ. మొత్తనిపూలుఁదాళములు ♦ మేల్చిఱుగజ్జెలు మర్దళంబులా
యిత్తము సేసికొంచు నసు ♦ హృత్తనుకంపక భీకరంబులౌ
కత్తులు బల్లెముల్గొని య ♦ కాలపుమృత్యువులట్లు వచ్చుకై
యొత్తుపఠాణులంజెనక ♦ నేగెళచీజుఁ, డతండు మర్త్యుఁడే? 82

ఆ. బొంగుగొంతువారుఁ♦బొలుపారు కంఠనా
దంబుతోడఁ గృష్ణ ♦ దైవభక్తి
కలితగీతములను ♦ గానంబొనర్తురు;
కలవె యిట్టిచిత్ర ♦ ములు ధరిత్రి. 83

ఉ. రాతిరితొమ్మిదాసరిక ♦ రాతియగారముసూచె నాశచీ
సూతిబలంబు; ఖాజిచెవి ♦ సోఁకెనుసందడి; భక్తదీపికా

వ్రాతముఁ గన్నులంబడెఁ; వి ♦ వాహముగాఁదలపోసి సంబరం
బేతనిదో కనుంగొనఁగ ♦ నేగుఁడటంచుతఁడంపె బంటులన్. 84

గీ. ఉత్సవముడగ్గఱఁగ ఖాజి ♦ యూహసేసె
వచ్చునది కృష్ణభజనకా ♦ వచ్చునంచు
నంతఁదప్పాస్త్రరక్తాస్యుఁ ♦ డౌచు నాతఁ
డెదుటిబంటులఁ దిలకించి ♦ యిట్టులనియె. 85

మ. భటులారా! కనిపించునద్ది యలబాఁ ♦ పండౌ శచీజుండు పో
త్కటగర్వంబునఁ జేయుకీర్తనముగా ♦ దా! చూడుఁడాభక్తులన్
బటుబాహాబలయుక్తిఁగొట్టి, కరము ♦ ల్బంధించి గౌరాంగు ని
చ్చటికిం దెండు! చనుండు వేగమునఁ బై ♦ శాచోత్సవంబాఁపఁగన్.

క. ఎదిరించిన నొక్కింతయు
బెదరక కైదువులుసూపి ♦ భీకరలీలన్
జదుముచు నపరాధుల దు
ర్మదులన్నీసికొని మీరు ♦ రండిటకువడిన్. 87

సీ. ఈయాజ్ఞఁగొని భటు ♦ లేగుచో భక్తులఁ
జూచినంత నెశక్తి ♦ నురిఁగిపోయె
నడిదముల్కరముల ♦ యందుండెఁ గదలక
ప్రతిమలకైనుండు ♦ బాఁకులట్లు
కొందఱు బాష్పప్ర ♦ కోపంబుచే మాట
లాడనేరక చొచ్చి ♦ రాటలందుఁ
దురకలమనుమాట ♦ మఱచి కొందఱు హరీ!
కృష్ణ! మాధవ! యని ♦ కేకలిడిరి

గీ. మఱచి యధిపతి, నాజ్ఞల ♦ మఱచి, యొడలు
మఱచి, ఖాజీసిపాయిలు ♦ మహితభక్త

గణములోఁ బడిపోయిరి ♦ కజ్జలల్ల
బాణవేగంపునిర్ఘర ♦ వారినట్లు. 88

ఆ. తానుబంపినట్టి ♦ దండనభటులింక
రాకయుంటనూచి ♦ మూఁకరోదయు
దీపచయము తేజ ♦ తిశయించుటనుజూచి
భక్తులకును జిక్కె ♦ భటతతియని. 89

క. చండప్రతాపవంతుల
భండనవీరులను మూర్ఖ ♦ భక్తనికరమున్
జెండి మఱిరండటంచొక
దండునుబంపించె ఖాజి ♦ తలఁకి యరులపై. 90

క. వారుంగూడను బూర్వపు
వారిగతి న్మఱలరామి ♦ పరికించి మహా
భీరువయి ఖాజిచెమ్మట
లూరఁగ వడఁకుచును మిన్న ♦ కుండెన్మదిన్. 91

క. అంతట భక్తజనుల్గే
హాంతికమున కరుగుదెంచి ♦ రల్లరిహెచ్చన్
హంతవ్యుఁడు గాఁడితఁడు
హంతవ్యుఁడు ఖాజిఁగొట్టుఁ ♦ డనిరందఱొగిన్. 92

క. ఈకేకలువిని ఖాజీ
యేకాంతస్థలికి వీర ♦ లేగుదురని హృ
ద్వ్యాకులతఁబోయిలోనికి
మూఁకల్గాకుండఁ దలుపు ♦ మూసెన్భీతిన్. 93

క. రెండవపరిఁ బట్టణపా
లుండంపినసేన జలధి ♦ లోఁగలసినవాఁ

కాండముగతి నేమై యెట
నుండెనో తెలియంగరాక ♦ యుండెనెవరికిన్. 94

క. ఇదిమాత్రము నిజ, మెవ్వరు
నదయన్వారలనుదాఁకి ♦ హానియొనర్పం
గఁదిపురలే, దట్టులెనిమి
సదయుఁడు వారికి మఁదలనో ♦ సఁగెనో యేమో. 95

సీ. గౌరాంగునకు ముందు ♦ గా ఖాజియిలుసొచ్చి
భక్తులుపాత్రలఁ ♦ బగులఁగొట్టి
ఖాజినిబట్టుఁడు ♦ కట్టుఁడు కొట్టుఁడు
కృష్ణకీర్తనలకు ♦ నెప్పుడడ్డ
పడకుండనని కేక ♦ లిడుచుఁ గవాటంబు
లవియఁగుద్దుచు మోత్రల ♦ నగపడునవి
యన్నిధ్వంసముచేయు ♦ చలరుఁదోఁటనుజొచ్చి
పూల్దుంచి జుట్లఁజె ♦ వులనుబెట్టు

గీ. కొనుచుఁ జెలరేఁగుచుండ వై ♦ కుంఠనాథుఁ
డబ్జనేత్రుండు గౌరాంగుఁ ♦ డరుగుదెంచి
కూడదనిచెప్పి వారిఁజీకొట్టె; నంత
సద్మమంతయునుండె ని ♦ శ్శబ్దముగను. 96

గీ. ఎచటనున్నాఁడు ఖాజిసా ♦ హేబటంచు
నడిగి గౌరాంగుఁ డతఁడల్ల ♦ యంతిపురిని
దూఱియున్నాఁడనివిని యా ♦ తురకఁ జేని
ప్రియతములఁ గొందఱనుజేరఁ ♦ బిలిచిపలికె. 97

ఆ. వేగ మీరలేగి ♦ వెంటనేఖాజినా
యెదుటఁబెట్టుఁడతని ♦ కేమిభయము

వలదటంచు నాదు ♦ పలుకులుగాఁ జెప్పఁ
డగుగుఁడాలసింప ♦ కతనికడకు. 98

ఆ. నెయ్యురేగి చెప్ప ♦ నిస్త్రాసుఁడై లేచి
బయిట కేగుదెంచి ♦ బద్ధపాణి
యగుచు శిరము వాంచి ♦ యఖిలేశుమ్రోలను
నిలిచియుండె నల్ప ♦ నివలె ఖాజి. 99

ఆ. వానిఁ జూచి నిలువఁ ♦ బడి యెను రేగి యా
ప్రభున కెట్టిగౌర ♦ వంబుసూప
వలెనో యట్లుసూపి ♦ పద్మాక్షుఁ డాతని
గూరుచుండఁ బెట్టి ♦ కూరుచుండె. 100

గీ. నిమికిఁ దాతయు శచికిఁ దం ♦ డ్రియును జాల
ఖ్యాతపురుషుఁడునైన నీ ♦ లాంబరునికి
ఖాజికిని స్నేహ మెక్కుడు ♦ కాన ఖాజి
వానిఁ బిలుచుచుండెడువాఁడు ♦ బాబువావి. 101

క. ఆకతమున గౌరాంగుఁడు
రాకేందునిభాస్యుఁ డమృత ♦ రసమొల్కులస
ద్వాక్కుల ఖాజికినిట్లనె
వ్యాకులతా దమనమంద ♦ హాసచ్ఛవులన్. 102

శా. మామా! యేమిది! నీగృహంబునకు స ♦ మ్మానంబులం బొంద భా
వ్యామోదంబున నాప్తవర్గమును సా ♦ హాయ్యంబుగాఁ గొంచు రాఁ
గా మా చప్పుడు విన్నమాత్రమున స ♦ త్కారంబు లట్లుండ మే
మేమో శాత్రవులట్లు డాఁగితిది చ ♦ న్నైబాదు గౌవానికిన్? 103
104
వ. అందులకు ఖాజీ యిట్లనియె.

శా. జామాతా! యపచారముల్సలిపితి ♦ న్జాలంగ నీకందు చే

నీమూఁకల్ల నుశిక్ష సేయుటకునై ♦ యేతెంచెనంచెంచి మ
ద్ధామాంతఃపురవాసినీ నిచయసం ♦ త్రాణార్థమున్బ్రాణ ర
క్షామార్గంబది యొండెయంచుఁ జనితి ♦ న్సంత్రస్తచిత్తుండనై. 105

క. ఆపదఁ గడవఁగ నప్పుడు
చూపట్టక పోయె యొండు ♦ సులభోపాయం
బాపద్రక్షణ సామ్య
వ్యాపృతిగఁ జూపు లిప్పు ♦ డభయంబొసఁగుఁడీ. 106

క. ననుక్షమియించితివని నీ
కనికరపుం దీరుచెప్ప ♦ కయ చెప్పశేచీ
తనయా! వలయు సపర్యలఁ
గొనుమా నీకిప్పుడాత్మఁ ♦ గొంకకొనర్తుఁ. 107

వ. గౌరాంగుం డిట్లనియె. 108

ఉ. ఈయొక ప్రశ్న మేనడుగ ♦ నెంచితిఁ జెప్పుము దుఃఖమోక్షసం
ధాయిపథంబులందొకటి ♦ నందతనూజుని కీర్తనం, బనా
పాయకరం, బదూష్యమటు ♦ వంటిది యాఁవఁగ నేల? ముక్తిమా
ర్గాయుతమందు వేని కెది ♦ యాసది సేయఁడె వాఁడు మాతులా.

క. శ్రీకృష్ణదివ్యకీర్తన
నీకిష్టము గాదు సరె! య ♦ నీతిరహితమే
కాక సుఖప్రదమట్టిది
లోకము సేయంగనీకు ♦ లోటేమయ్యా! 110

గీ. తనకుఁ గలయట్టిసేన యె ♦ వ్వనికి లేద
టంచు లోపల గర్వించు ♦ నట్టి ఖాజి
గర్వమడఁచంగ నెవ్వరు ♦ గణన సేయ
లేనిసంఘంబుఁ గూర్చె శ్రీ ♦ జానియార! 111

గీ. గర్వపరిహార కరణమా ♦ ర్గంబులందు
మోటుబలమొక మార్గమా ♦ పుంతఁద్రొక్క-
ఖాజిపట్టునశౌరి, రో ♦ గంబు నెఱిఁగి
మంచిమందిచ్చునలభిష ♦ జ్మణిపగిదిని. 112

గీ. అట్టి పద్మాయతాక్షు గౌ ♦ రాంగు నెదుటఁ
గాంచుతోడనె త ♦ ద్బలగరిమ మొంతొ
స్వానుభవమున నెఱిఁగిన ♦ యతఁడె కాన
ఖాజిభయభక్తి వినయసం ♦ కలితుఁడయ్యె. 113

గీ. నిమిని మోమెత్తిచూచిన ♦ నిమిషముననె
యెద్దియోశక్తియొక్కటి ♦ యెదనుదూఱి
ప్రాణములుతోఁడి తన్నది ♦ వశుని జేసి
కొనుచు నున్నట్లు ఖాజికిఁ ♦ గనఁగనయ్యె. 114

గీ. అట్టిస్థితినుండి ఖాజియు ♦ ట్లని వానిమికి
సరియె నీచెప్పునదియెల్ల; ♦ సర్వమింక
విన్నవింతుఁదొలుత నెట్టి ♦ పేర నిన్నుఁ
బిలువవలెనో యెఱుంగఁ బ్ర ♦ స్ఫీత తేజ! 115

క. అల్లుఁడ! యనుటకు నాలుక
యల్లాడకయున్నదయ్య! ♦ యాకృతిఁగనిన న్
ఫుల్లాబ్జవదన! నిర్జర
తల్లజుఁడవు నీవటన్న ♦ తలఁపుగలిగెడు న్ 116

క. నరుఁడవుగా, వయ్యది నే
నెఱుఁగుదుఁ బౌరతతి నిన్ను ♦ నెట్లుపిలుచునో
యెఱుఁగుదు ననునట్లని
న్నరిఖిస్మరహరియంచు ♦ ననని మ్మనఘా! 117

సీ. పావనకీర్తన ♦ భంగహేతువు కేవ
లంబేనకాదు ని ♦ జంబునమ్ము
మీవారిలో ముఖ్యు ♦ లౌవారు పురినున్న
హిందువులే నీవు ♦ హిందుమతము
నకు విరుద్ధములైన ♦ నవ్యకుమార్గము
ల్ప్రజలకుబోధించి ♦ పాడుచేయు
చుంటివి మతమని ♦ యూరక నేరము
ల్మీఁదనెన్నొ క ♦ ల్పించిచెప్ప
గీ. మొదలువెట్టిరి నాతోడఁ; బురజనులను
జెఱుపుచుంటనుజూచియుఁ ♦ జేయవలయు
శిక్షలను మీకు వేగనేఁ ♦ జేయకున్న
వారు సెప్పెదమనిరి న ♦ వాబుతోడ. 118
క. ఇంక నుపేక్షను జేయఁగఁ
బంకేజదళాక్ష! నాకు ♦ భయమయ్యె; న్నే
సంకోచపడుచునే మీ
కంకిలినై కృష్ణభజన ♦ లాఁపఁదివిరితిన్. 119
క. అమితముగాఁ బ్రజ నీవిష
యము సెప్పెడుమాటలన్ని ♦ యాలించితి ని
న్నమలుంజూచిన హరినా
మము వెంటనెవచ్చు నన్న ♦ మాటయువింటిన్. 120
క. హరిభజన మడ్డఁబోయిన
ఖరతమ మత్సేవకులును ♦ గరుణార్ద్రాంతః
కరణులయి కనులనశ్రూ
త్కరములు రాల్చిరఁట, యదియుఁ ♦ గర్ణములఁబడెన్. 121

క. అని చెప్పినంతలోపల
ఘనమౌ నొకవింతయైన ♦ కలఁతయు బాధా
జనకమగు నొక్కయలజడి
యును బెనుపడ ఖాజి వెండి ♦ యుం బలికెనిటుల్. 122

గీ. "దేవుఁడొక్కఁడె; హిందుజా ♦ తినిజనించి
నట్టివారలు వాని నా ♦ రాయణుఁడని
పిలుతు; రాతఁడెనీవఁట; ♦ తెలుపుమయ్య
మోసపుచ్చక సత్యమం ♦ భోజనయన! 123

వ. అంత జగన్మోహనాంగుం డగుగౌరాంగుండు చల్లనిపసలు సద్దెసలం
జిమ్ము నొకచిఱునవ్వునవ్వి ఖాజిప్రశ్నంబున కుత్తరంబుసెప్పక యా
పాదమస్తకానిర్వాచ్య మహానందవ్యాపక స్పర్శకంపనకరం బగుని
జకరంబున నాతనిచేతి వ్రేలొక్కటిపట్టుకొని యిట్లనియె. 124

మ. హరి! నారాయణ! కృష్ణ! యంచిపుడుమా ♦ మా! యంటివేవింటిఁ; దు
స్తరసంసారమహాబ్ధిమగ్న జనులదో ♦ షక్లిష్ట దుస్స్వాంతవ
త్పృథుపోత్తారకమం దొకండె; యిఁకనీ ♦ పుణ్యంబునెన్నంగ నా
తరమా! త్వత్కృతపాపసంచయము ద ♦ గ్ధంబయ్యెఁబూర్ణంబుగన్.

సీ. అనినతోడనె ఖాజి ♦ యంగంబు గంపనం
బంది నిల్వన సూఁగు ♦ లాడఁదొడఁగె
శ్మశ్రుపటలియెల్ల ♦ సంసిక్తమౌనట్లు
కన్నీళ్లుకాల్వలై ♦ కాఱఁదొడఁగె
నీతెఱంగున లేచి ♦ "యీశ్వరుఁడవునీవె
నిజమిదినిజమయ్య! ♦ నిజము! నిజము!
నాతప్పుక్షమియించి ♦ సన్నుఁగైకొనిప్రోవు
మఖిలాఘసంహతి ♦ కాటపట్టు

గీ. నయ్య! సుభగాంగ! నేజగ ♦ దవనచంగ!
హోఁదరించుటకిఁక నీదు ♦ కృపయెదిక్కు"
టంచు మనసునుగరఁగించు ♦ నాస్యమునను
బడెను గౌరాంగుపదముల ♦ పైనిఖాజి. 126

గీ. వలదువలదిదియని యడ్డు ♦ పడుచుఖాజి
కనియెనిట్టులు గౌరాంగుఁ ♦ "డాప్తవర్య!
పావనంబగు శ్రీహరి ♦ భవ్యనామ
ములుసుమీ ప్రోచినవినిన్నుఁ ♦ బుణ్యుఁజేసి! 127

గీ. నాదియొకప్రార్థనము పురీ ♦ నాథ! యింకఁ
గృష్ణకీర్తనమునకు నీ ♦ వెన్నఁ డడ్డ
పడనని ప్రమాణములుసేయ ♦ వలయు" నన్న
ఖాజియిట్లనె వినతము ♦ ఖంబుతోడ. 128

చ. హరికథలాఁపకుండుట మ ♦ హాకృతియే? నలినాక్ష! వానిని
ద్ధనఁబ్రబలంగఁజేసి సత ♦ తప్రమదంబునుగాంచి నాయనం
తర మటుసేయఁగావలయు ♦ ద్రవ్యమొసంగుదు; నిట్లు నాపరం
పర దరియింపనో హరికృ ♦ పామహిమంబున భూసురోత్తమా!

క. నేనిచ్చెదు నీధనమెవఁ
డేనియు హరియింపఁదలఁచె ♦ నేని, వినిహత
ప్రాణాత్మజ దారార్థుం
డౌనట్లు శపింతునేఁ, ద ♦ దవనార్థంబై. 130

ఆ. ఇట్లు ఖాజివల్కుఁ ♦ గృష్ణసంకీర్తన
సలుపమిశ్రసూతి ♦ సన్నఁజేసె;
ఖాజివెంటఁబడఁగ ♦ గౌరాంగుఁడాతని
మానువలదటంచు ♦ మానిపించె. 131

క. తిరిగిచనుచుఁ ద్రోవను శ్రీ
ధరునింటికిఁ బోయి యచట ♦ దగఁదీర్చుకొనెన్
హరి ; దానికి శ్రీధరుఁడెదఁ
బరమానందంబుఁ బొంది ♦ పరవశుఁడయ్యెన్. 132

క. మఱునాఁటి యుదయమందునఁ
బురవీధులు భక్తపాద ♦ ములఘట్టనచే
నొఱపై లాజాతండుల
సురుచిరపుష్పమయమౌచుఁ ♦ జూడ్కులఁదన్పెన్. 133

ఆ. విగతగర్వులౌచు ♦ విద్వేషులందఱు
నాప్తమహితభక్తు ♦ లైరినిమికి
నంటఁగండిపోవు ♦ నలరుదండలుసని
యాజియందు ఖడ్గ ♦ రాజిగెల్చె. 134

గీ. విద్దెలకుఁ డెంకియౌ నవ ♦ ద్వీపమందు
నిప్పటికి ఖాజిగోరీ ర ♦ హించుఁజాల
యాత్రికేగిన దైవభ ♦ క్తాగ్రగణ్యు
లెంతయోశ్రద్ధ దానిద ♦ ర్శించివత్తుర్. 135

క. అమిత ధనధాన్యరాసులు
సమధిక విద్యాచయంబు ♦ సమకూడుట క
ష్టముగాదుకాని త్వత్పద
కమలార్చా భాగ్యమబ్బఁ ♦ గష్టము రామా ! 136

శ్రీరస్తు.

శ్రీరామచంద్రపరబ్రహ్మణేనమః.

శ్రీ గౌరాంగచరిత్రము.

అష్టాదశాశ్వాసము.

ఉ. పుట్టుటయన్న దుఃఖములఁ బుట్టాట; యీనిజ మీధరిత్రిలోఁ
బుట్టినవెల్లవారికి సుబోధమె, యారయ స్వానుభూతిచేఁ
బుట్టుటఁగిట్టుట న్నడచి పోవఁగ నివ్వజియించుభక్తి వి
భ్రాట్టులుమాత్ర మోయిరఘు రామ! భరింపఁగనేర్తురాపదల్.

సీ. గౌరాంగుఁడిల నవతారమొందుట వంగ
దేశంబునకుఁ జాలఁ దెచ్చెమేలు
స్త్రీవిద్యహెచ్చెను స్త్రీలెందఱో కృష్ణ
భక్తులై ప్రజలకు భక్తినిడిరి
వంగభాషయుఁగూడ వర్ధిల్లె భక్తికా
వ్యములందులో వ్రాయఁబడుటచేత
నాధారరహిత దురాచారములువోయె
జాతివిద్వేషము ల్నమసిపోయెఁ

ఆ. గాలవృష్టిచేత నేలలు పుష్కలం
బుగనుబండె శాంతి పొదలియుండె

నిండుసౌఖ్యమునను ♦ నిరుపప్లవంబయి
యుండె మిశ్రసూతి ♦ యుండుచోటు 2

గీ. వంగదేశంబు తురకల ♦ పాలఁబడక
మున్ను దానికి ప్రభువౌ సు ♦ బుద్ధిరాయఁ
డంటుపడియెను మ్లేచ్ఛుల ♦ హస్తములను
దాఁకినజలంబునవశుఁడై ♦ త్రావుకతన. 3

క. దానికిఁ బ్రాయశ్చిత్తం
బానతియిండనుచు ఛాంద ♦ సులనడుగఁగాఁ
బానము సేయుము సజ్వా
లానల తప్తోష్ణమైన ♦ యాజ్యంబని యోర్వ. 4

క. ఈరీతిని మరణించుట
కారాజు తెగింపలేక ♦ యడలుచునుండన్
గౌరాంగుకడకుఁ జనుమఘ
మారణమగునని యెనొక్క ♦ మాన్యుఁడతనితోన్. 5

ఆ. అంత నతఁడువోయి ♦ యయ్యా! ప్రాయశ్చిత్త
మేమియనుచు నడుగఁ ♦ గృష్ణనామ
ములను నోరునొవ్వఁ ♦ బలుకుటయేయని
చెప్పిపుచ్చెనతని ♦ చిత్తమలర. 6

వ. రాజు నామాష్టకంగావించి శ్రీకృష్ణనామస్మరణ జన్యమహానందమ
గ్నుండయ్యె. 7

సీ. నిమిదొల్తఁ దనహరి ♦ త్వమునూపినది కృష్ణ
భక్తుఁడైనట్టి శ్రీ ♦ వాసునింటఁ
ప్రథమసంకీర్తన ♦ పచరించినది కృష్ణ
భక్తుఁడైనట్టి శ్రీ ♦ వాసునింటఁ

దలచుగా హరికథ ♦ లాలపినర్తించుట
భక్తుఁడైనట్టి శ్రీ ♦ వాసునింటఁ
దన యింటలేనప్డు ♦ చని నిమియుండుట
భక్తుఁడైనట్టి శ్రీ ♦ వాసునింట

గీ. మహితభక్తుఁడు శ్రీవాసు ♦ మనుమఁడైన
ధన్యపూత బృందావన ♦ దాసుఁడధిక
పావనంబగు చైతన్య ♦ భాగవతము
వ్రాసి ప్రకటించినదియు శ్రీ ♦ వాసునింట. 8

గీ. ఇట్లు యొకరేయి శ్రీవాసు ♦ నింటిముంగి
టనుజరగు కీర్తనకు భక్త ♦ జనులు వేగ
వచ్చి రాలస్యమైనఁ గ ♦ వాటబంధ
నంబుసేయుదురేమొ య ♦ న్భయముచేత. 9

క. తలఁచుగఁ గీర్తనలారయ
నిరుగుపొరుగు కాంతలటకు ♦ నేతెంచుటయున్
జరగిన నారాతిరి యె
వ్వరురారైరొకసికిఁట ♦ వ్యాధిదవులుటన్. 10

గీ. ఆమొకండును శ్రీవాసు ♦ నాత్మజుండు
తల్లిదండ్రుల కొక్కఁడే ♦ తనయుఁడింక
నతనినంటినది విషూచి ♦ యనివచించి
రచటి వైద్యులవగుణము ♦ లన్నియరసి. 11

క. స్త్రీలకు సేవకులకు నా
బాలునిదా నప్పగించి ♦ భగవద్భజనా
శీలుర నెయ్యురఁగూడెన్
బాళిన్ శ్రీవాసుఁడాత్త ♦ భక్త్యుచ్ఛ్రియుఁడై. 12

గీ. అంత భక్తాళి యెప్పటి ♦ యట్లతలుపు
మూసి, యచట గంగాదాసు ♦ మొనపి కాపు
కొలకుఁ, దొడఁగిరి కీర్తన ♦ జరుప; నొక్క-
రుండెఱుంగఁడు బాలకు ♦ రుజతెఱంగు. 13

ఉ. భాసురగాత్రుఁడవ్యయుఁ డ ♦ పారకృపామయుఁడింటనుండె; జా
యాసుతవిత్తముల్గలల ♦ యందలియర్థము; లాత్మయత్నమా
యాసము; కృష్ణుఁడంతకు ని ♦ యామకుఁడౌనని యెంచి యిట్లు శ్రీ
వాసుఁడుసేసె; నేకసుత ♦ వత్సితయింకొరుఁడట్లొనర్చునే? 14

గీ. భక్తులందఱు నానంద ♦ వార్ధిమగ్ను
లౌచు నర్తించుచుండ గృ ♦ హంబుదాసి
వచ్చి పైనుండియుండి శ్రీ ♦ వాసుఁజూచి
సన్నచేసె; నతండంతఁ ♦ జనియె వెంట. 15

క. చని లోపలఁగుట్టుసురులఁ
బోనుపడియున్నట్టి సుతునిఁ ♦ బోద్గతదుఃఖం
బునుబట్టలేక పొగిలెడు
తనవనితను దక్కబాధు ♦ తతినింజూచెన్. 16

గీ. మృతికి సిద్ధుఁడుగానున్న ♦ సుతునిజూచి
యవల నానందమునసాడు ♦ హరినిజూచి
కొంతయలజడిఁబొంది తా ♦ నంతనిశ్చ
యించుకొని యేడ్చువారితో ♦ నిట్టులనియె. 17

క. పుట్టునవియెల్ల నయ్యో!
గిట్టుటతప్పదిఁక మనము ♦ గిట్టుదుమెపుడో
యిట్టిదితను; వీచిదుగుల
కట్టెకునై యిట్టులడలఁ ♦ గా ఫలమేమో? 18

ఉ. ప్రాణము దేహమున్వదలి ♦ పర్విడుకాలమునందు నింటిలో
మానులకందనట్టి వన ♦ మాలి, సమస్త దురంతపాప ని
ర్వాణకృతి క్షమాఖ్యుఁడు, కృ♦పానిధి నృత్యముసేయుచుండె ; నా
సూనునివంటి ధన్యపురు ♦ షుండుగలండె ధరిత్రిలోపలన్. 19

గీ. చిరతపశ్శాలు లీతని ♦ సరసి యీసుఁ
జెందఁగానగు మీరింత ♦ కుంద నేల?
సంతసింపంగవలసిన ♦ సమయమందు
నెందులకునేడ్తురు ; వివేక ♦ హీనులార ! 20

వ. అనియంత, లోపలనుండి దుఃఖరూపం బగునొకముద్దగొంతునకెగఁ
దట్ట మాటాడనేరక కొంతసేపూరకుండి తరువాతఁ గ్రమ్మఱనిట్లనియె.

ఉ. జ్ఞాను స్వభావమెవ్వరికి ♦ నడ్డఁగ శక్యముగాదు ; దుర్బలుల్
మానవు ; లందుఁ గొందఱబ ♦ లల్లడమీరలు ; మ్రోలనున్నయీ
కూన యతిప్రియుండగుటఁ ♦ గొంచెము దుఃఖమురాకమాన ద
ట్లైనను గొంతకాలమది ♦ యాఁపుఁడిమీరలు ధీరచిత్తులై. 22

ఆ. ఇట్టులేడ్చుచున్న ♦ నిదియెట్టులోఁ బైకి
వచ్చి కీర్తనంబుఁ ♦ బాడుసేయు ;
నద్దిపాప ; మదియు ♦ నయిపోవుఁ ద్వరగనే
యపుడు మీరలేచి ♦ యడలవచ్చు. 23

క. ఈలోపల మీ రేడిచి
శ్రీలోలుని నర్తనములు ♦ చెఱిపితి రేనిన్
జాలించెద గంగంబడి
బాలకుతో నింకనాడు ♦ బ్రదుకుంగూడన్. 24

గీ. అంతటనుబాలు ప్రాణంబు ♦ లంతరించె
నేడ్పుదిగ్రమింగి కూర్చుండి ♦ రింటివారు

శవముచుట్టును; శ్రీవాసుఁ ♦ డవలికేగి
కూడి హరిభక్తవారంబు ♦ నాడఁజొచ్చె. 25

గీ. భక్తుఁడొకని కీసంగతి ♦ బయలుపడఁగ
నతఁడు శ్రీవాసు నాస్యము ♦ నరసెఁగాని
వంత యావంతయుం గనఁ ♦ బఱువ కాడు
చుండె నుద్బాహుఁడై భక్తి ♦ యుక్తినతఁడు. 26

గీ. ఒకరినుండి మఱొకరికి ♦ నొయ్యఁబ్రాఁకె
నీసమాచార; మంతక్షీ ♦ ణించెభజన;
బాలమరణజ్ఞులైనట్టి ♦ భక్తవరులు
వెఱఁగుపడిరి శ్రీవాసుని ♦ స్వప్రహతగాంచి. 27

సీ. ఒకఁడనె “శ్రీవాసుఁ ♦ డకలంకభక్తవ
ర్యుఁడుగదా! నిమి, యింట ♦ నుండికూడ
నింతయాపద వాని ♦ కేలకల్గించె” నం
చదివిని మఱియొకం ♦ “డమితఘోర
కష్టంబెవచ్చెను ♦ గాని శ్రీవాసుఁడు
దాని నాత్మనొకింతఁ ♦ దాఁకనీయఁ
డట్టిచో సుతమృతి ♦ యాపదయనియెట్లు
చింతించియరసినఁ ♦ జెప్పఁగలము?

ఆ. చూడు మాతఁడెట్టు ♦ లాడుచునున్నాఁడొ
యందఱనుగలంచు ♦ నార్తిమహిత
మేరుధీరుఁడైన ♦ మిశ్రిజుసద్భక్తు
నించుకేనిఁగలఁచ ♦ ” దంచుఁబలికె. 28

వ. అంత భక్తినుండి తెరలి విన్నఁబోయిన వదనంబులతోనున్న భక్తు
లంగని గౌరాంగుండు. 29

క. ఆనందము నాకింతయుఁ
గానఁగరాకున్న దార్తి ♦ కలుషంబయ్యెన్
మానస మింతకుఁగతమే
మో? నుడువుఁడటంచు భక్త ♦ పురుషులనడిగెన్. 30

వ. వారలు మిన్నకుంటసూచి గౌరాంగుండు 31

క. నాయెడఁద పీఁకుచున్నది
యేయాపదయేనిఁ గల్గె ♦ నే? శ్రీవాసా!
నాయాన; చెప్పుమయ్యా!
నాయన! యనియడిగెఁ గ్లిన్న ♦ నయచుండగుచున్. 32

వ. శ్రీవాసుం డిట్లనియెం. 33

క. ఓమజ్జీవితజీవమ!
స్వామీ! నన్నిట్లు దుఃఖ ♦ సంచయమంటున్?
నీమానితపదములు నా
ధామము మెట్టుచును నన్ను ♦ ధన్యునిజేయన్. 34

ఆ. స్పర్శవేధితాఁకు ♦ సర్వము స్వర్ణమా
నట్లు నీపవిత్ర ♦ మైనయడుగు
లంటనానసమస్త ♦ మయ్యెఁబూతము దుఃఖ
లేశమేనినాకు ♦ లేదుతండ్రి! 35

వ. అద్వైతుండంత దుఃఖంబుపట్టఁజాలక సాహసించి నిమికడకేగి. 36

క. నిజమే! కష్టమువచ్చెను
త్రిజగన్నుత! యితనిసుతుఁడు ♦ మృతుఁడయ్యెనన్
గజిబిజిపడి నిమియడిగెను
ద్విజసుతుఁ డెప్పుడకటా! గ ♦ తించెనటంచున్. 37

వ. అయ్యా! రాత్రి తొమ్మిదిగంటల కనఁగా నిప్పటి కేడెన్మిదిగంటల

కుఁ బూర్వము శ్రీవాసునొక్క కుమారుండును మరణించెనని య
ద్వైతుండు గద్గదకంఠంబుతోఁ జెప్ప గౌరాంగుండు శ్రీవాసు నొక
కొంతసేపు ఱెప్పలుమూయక తేఱిచూచి సాశ్రులోచనుండై యి
ట్లనియె. 38

గీ. నేఁడు శ్రీవాస! శ్రీకృష్ణు ♦ నిర్జయించి
వశపఱుచుకొంటి; విట్టిది ♦ భక్తియనఁగఁ;
ద్వాదశోదార భక్తాను ♦ బంధములను
ద్రెంపుకొనిపోవుటయ్యొ! దా ♦ రించుగుండె. 39

వ. అందులకు వలవలయేడ్చుచు శ్రీవాసుం డిట్లనియె. 40

చ. కొమరునిచావువంటి వెతఁ ♦ గోటులు నర్బుదముల్భరింతు నో
నిమి! భయమింతలేదు ధర ♦ ణీస్థలిఁ గష్టములన్నఁ; గాని బా
ష్పములను నీవురాల్చినఁ బ్ర ♦ పంచము చీఁకటియౌను నేను బ్రా
ణమునిలుపంగలేను గరు ♦ ణామయ! యట్లొనరింపకెన్నఁడున్. 41

క. నీచిత్తము నొచ్చునని యె
దాఁచితి నాసుతునిమృతిని ♦ దానికినై యా
లోచింపకు నాతండ్రీ!
యాచింత యొకింతయేని ♦ నంటదునన్నున్. 42

ఆ. నీవు గృహమునందు ♦ నృత్యముల్సేయుచు
నుండ నాకుమారుఁ ♦ డుసుఱుదొఱఁగె
నింతకంటె భాగ్య ♦ మేది? నామృతసుతు
నకును దండ్రినైన ♦ నాకుఁగృష్ణ! 43

వ. గౌరాంగుఁ డిట్లనియె. 44

సీ. నీచెప్పినదియెల్ల ♦ నిజము శ్రీవాసుఁడ!
శ్రీకృష్ణదాసుఁడు ♦ చింతఁదవులఁ;

డాపత్కదంబక ♦ వ్యాళంబునకుహారి
భక్తిగారుడమణి ♦ భక్తసింహ !
యాలింపు మొకరహ ♦ స్యంబు సెప్పెదనీకు
నీవు నేనును సౌఖ్య ♦ నివహములను
గూర్చుండి కుడుచుట ♦ కుంగాదు వచ్చితి ;
మయ్యయ్యో ! దుఃఖమ ♦ యంబుధరణి ;

గీ. మనముబ్రదుకుట యీపృథ్వి ♦ జనుల వెతల
సాధ్యమైనంతవఱకును ♦ సమయఁజేయు
కొఱకుఁ ; గావున మనబాధ ♦ లరయఁదీఱ
కయుఁగలదె మనకిచ్చటఁ ♦ గలుషదూర ! 45

ఉ. ఒక్కఁడెనీకుఁబుత్త్రుఁ ; డతఁ ♦ డొక్కఁడునున్మరణించె ; నింతకే
మెక్కుడుకష్టముల్గలుగు ♦ నెవ్వనికేనిల ? నవ్వియేమియున్
లెక్కగొనంగరావు ; కద ♦ లింపవుచిత్తము ; నిన్నుఁబోలువా
రెక్కడనుందురయ్య ! పరి ♦ కింపఁగ నీధరణీతలంబునన్. 46

ఆ. కొట్లుతిన్నకోలఁడిఁ ♦ గొమరుండు తల్లివ
ఱుంబుఁదూఱుపగిదిఁ ♦ గష్టమెంత
యెక్కుడైన నంత ♦ యెక్కుడుభక్తితోఁ
గృష్ణుఁగొల్తువీవు ♦ కీర్తనీయ. 47

గీ. చిమ్మచీఁకటినేగు జ ♦ నమ్మునకతి
తేజమిచ్చెడు దివ్వటీ ♦ తీరుగానె
మార్గసూచకుఁడవు నీవు ♦ మహితభక్త !
పుడమి దుఃఖార్తులైన ము ♦ ముక్షువులకు. 48

క. మునుపటికంటె విరాగత
పెనుపడె నీమనమునందు ; ♦ వెన్నునికడకున్

జనుదెంచితి దగ్గఱగాఁ
దనయునిమృతికిదియె ఫలము ♦ తత్వజ్ఞమణీ? 49

గీ. అయిన మాయమ్మ మాలిని ♦ యడలుచుండుఁ ;
జలుపవలెఁగొంత దుఃఖోప ♦ శమనచర్య ;
వడిగ నీబిడ్డమృతకళే ♦ బరము నిటకుఁ
దీసికొనిరండటంచుఁ బ్రా ♦ ర్థింపుమయ్య ! 50

వ. అంత. 51

గీ. శవముతోడుత నందఱు ♦ శచితనూజు
కడకువచ్చిరి ; వారిము ♦ ఖంబులరయ
నరుఁడెవండేని నీకఁ బ్రమా ♦ ణాబడుగఁడు
వసుధ దుఃఖమయుంబగు ♦ వాక్యమునకు. 52

క. కాంచఁగవలెనే బాలుని
దించెదరే యిచటనంచుఁ ♦ దెచ్చినవారిఁ
గాంచి నిమియుడుగనలె కా
వించిరి వారెవనుమిగుల ♦ విస్మయపడుచుణ్. 53

గీ. చూచిశవము శచీజుఁడు ♦ సుందరాంగ !
చచ్చిపోయితివే? యొక ♦ సారి మాట
లాడు ! నీకోస మమ్మయు ♦ నాప్తవరులు
నేడ్చుచున్నార " టంచు శా ♦ సించెదాని. 54

గీ. చనినప్రాణంబు తిరుగనా ♦ తనువుసారఁగ
బిడ్డఁడిటుపల్కెఁ జూపఱు ♦ వెఱఁగుఁజెంద
" నీశరీరంబువిడిచి నే ♦ నేగువాఁడ
నుత్తమంబగు జన్మంబు ♦ నెత్తువాఁడ. 55

చ. హరి ! కమలాక్ష ! శేషశయ ♦ నా ! నరకాంతక! కృష్ణ! కేశవా!

మరణమునొంది దీనికిని ♦ మంచిభవంబును గాంచువాఁడని
కరుణను ; దేవదేవ ! నను ♦ గావుము ; నామనమెప్పుడు నీద
త్పరమపవిత్రదివ్యపద ♦ పద్మములంటి భజించుఁగావుతన్ ! 56

క. అని గౌరాంగుని కోకవం
దనమున్గావించి మఱలఁ ♦ దరలిచనియె బా
లునియాత్మము ; శవమయ్యెం
దనువెప్పటియట్ల ; చేష్ట ♦ దక్కిరి ద్రప్పల్. 57

వ. బాలునిజనకులు చింతవదలి యన్యవిధబాష్పప్లుతలోచనులై నిలఁ బడిరి. అక్కడనున్నవారందఱు మరణంబన, నవ్యజన్మకై నోద్వా రంబుగదాయని మృత్యుభీతిందక్కి యాశ్చర్యమగ్నులై యుండిరంత గౌరాంగుండు మాలినీశ్రీవాసులంగని యిట్లనియె. 58

క. మానితదంపతులారా !
సూనుఁడుపోయెనని మీరు ♦ స్రుక్కఁబడకుఁడీ !
నేను న్నిత్యానందుఁడు
సూనులమౌదుమిఁక మీదు ♦ సుతునకుఁ బ్రతిగా. 59

గీ. అంత శ్రీవాసుఁడనుజ భా ♦ ర్యాదిగేహ
వాసులందఱితో నిమి ♦ పజ్జకేగి
యార్తిసుఖములయందెప్పు ♦ డభవ ! నీదు
వారమేకద మేమని ♦ పలికి మ్రొక్కె. 60

క. కొనిపోయిరి శ్రీవాసుని
తనయున్దహనంబుకొఱకుఁ ♦ దక్కినవారల్
ననిరంతట నిమిమహిమం
బున నేకవిధంబులుగను ♦ బొగడుచుభక్తిన్. 61

ఆ. భక్తులార ! మిమ్ము ♦ వదలిపోవుట మది

కేగుదెంచినప్పు ♦ డెల్ల గుండె
లవియుచున్నవంచు ♦ ననె నిమిమనల నా
తండ్రివిడిచిపోవఁ ♦ దలఁచెనేమొ. 62

క. అక్కటికవిడిచి మిశ్రజుఁ
డక్కరణిం జేసెనేని ♦ యయ్యో! మనకుఁ
దిక్కెవ్వఁడు? గంగంబడి
యొక్కమ్మషిఁ జత్తమింక ♦ నుండకయుర్విన్. 63

వ. అని భక్తులందఱు భావిభయవ్యాకులచిత్తులై యుండిరి. వారు భయంపడినట్లే కొన్నినెలలపిమ్మట శ్రీకృష్ణచైతన్యనామంబున గౌరాంగుండు సన్యసించె. 64

ఆ. ఇపుడు బాలకృష్ణుఁ ♦ డపుడల్ల రాధయు
నౌచునిమి, జనాళి ♦ నలరఁజేసె
భక్తిజీవమైన ♦ ప్రభుఁడె బోధించిన
నేలప్రబలదిలను ♦ గృష్ణభక్తి? 65

క. చిగురాకు మోవినాడెడు
నగవులఁ ద్రైలోక్యమోహ ♦ నకరములగును
న్జిగిచూపులఁ జిమ్ముచు నో
మఁగదే! కారుణికరత్న ♦ మా! స్రనామా! 66

శ్రీరస్తు.

శ్రీరామచంద్రపరబ్రహ్మణేనమః.

శ్రీగౌరాంగచరిత్రము.

ఏకోనవింశత్యాశ్వాసము.

ఉ. జ్ఞానము, భక్తి, మోక్షజన ♦ కంబులె కాని, ద్వితీయమందులో
మానసరంజకంబు సుక ♦ మారతరంబగుమార్గ; మెవ్వఁడేఁ
దేనియఁ గ్రోల దానిరుచి ♦ తేటపడంగల; దట్లుగాక యా
తేనియ నేనెయాదుననఁ ♦ దీపిభుజించుటయెట్లొ? రాఘవా! 1

క. శ్రీకృష్ణలీలనొందుఁ
గైకొని యొకనాటకంబుఁ ♦ గట్టిరిభక్తుల్;
వీఁకనటఁగొనిరి నిమి రా
ధాకృతియును గృష్ణురూప ♦ మద్వైతుండున్. 2

గీ. అందుజరగిన వృత్తాంత ♦ మంత దీని
ముందువచ్చెడు నాశ్వాస ♦ మందుఁ గనఁగ
వచ్చు; శ్రీకృష్ణుఁడైనస్మృతి ♦ వదలియాడి
పాడి డెబ్బదాఱేండ్ల య ♦ ద్వైతుఁడటను. 3

క. ఈసంగతి యదిచూచుట
కోసము వచ్చినటువంటి ♦ కొందఱు వెలుఁగుం

జేసిరొ యేకతముననో
వేసిరి యావృద్ధు చెవిని? ♦ వెంటనతండున్. 4

క. తుద కెట్లయ్యెనునాగతి?
బ్రదికితి డెబ్బదియునాఱు ♦ వత్సరములు నా
చదువెల్లఁ బడటఁగలసెను
ముదిమిని మదిచంచలించి ♦ పోయెఁ గటకటా! 5

క. తలనరసె; ఖర్జూరపు
ఫలములపై ముడుతలట్లు ♦ వళులంగముపైఁ
దిలకింపనయ్యె; దంతం
బులుజాఱిన తోఁటయయ్యె ♦ ముదివక్త్రంబున్. 6

క. నా కేటికి బాలురతోఁ
గేకలు పాటలును వెట్టి ♦ కీర్తనములునున్
గాకుల మూఁకంగూడిన
కోకిల క్రియనాదుపరువుఁ ♦ గోల్పోయితిఁగా. 7

క. నా వేదము నాశాస్త్రము
పావనవిద్యాపరిసంగ ♦ వర్తనములు జ్ఞా
నావనబోధములుంగల
లోవార్తలెయయ్యెనిమికి ♦ లోంగితినయ్యో! 8

క. ఈనిమి మ్రాంత్రికుఁ డీతని
చే నిటుసల్లురును నవ్వఁ ♦ జెడిపోయితి నిం
కేనుండ నిచట నిమివల
లోనం బడనెప్పు; డెట్టు ♦ లో? యిట్టయితిన్. 9

క. కాటికిఁ గాల్సాఁచుకొనియు
వేఁటకేఁ బసిబిడ్డనౌచు ♦ నిమి బాలునితో

నాటకమాడితి నాకీ
పీటన్దలయెత్తితిరుగ ♦ వీలేయింకన్ ? 10

క. చాలింతు మూఢభక్తి ; సు
శీలత వేదోక్తవిధులఁ ♦ జేయుదుఁ బరమా
త్మా లోకనలాలసులకు
నేలా ! యీమద్యపాయి ♦ కృత్యంబులిలన్ ? 11

క. జ్ఞానము సర్వోత్కృష్టము ;
జ్ఞానమె మోక్షార్థసాధ ♦ నంబని నుడువన్
గా ! నిత్యపఠితబుధ స
మ్మానిత గీతాదిసత్త ♦ మ గ్రంథంబుల్. 12

క. దాని నె యికఁ బోధింపఁగఁ
బూనెదఁ జని మాదు శాంతి ♦ పురమునకు ; శచీ
సూనుని మాయలలోఁబడి
పోనిదె ! శపథంబువ్రాని ♦ పోయెదనటకున్. 13

వ. అని లజ్జాక్రోధ విషాదసంకులం బగుమనంబున నెవ్వరితోఁ జెప్పక యద్వైతాచార్యుండు శాంతిపురంబునకుంజని తనకుంగల శిష్యకదంబకంబునకు జ్ఞానోత్కృష్టతయు భక్తినికృష్టతయు నుదయాద్యాసాయము లేని యోపికఁ దెచ్చికొని బోధించుచుండె. వారిలో హరిదాసుఁ డొక్కరుండుమాత్రము శ్రీగౌరాంగదేవుపై భక్తి పిసమంతేనివీడక యయ్యో! యీముదుసలిపండితుం డింతసంశయపంకిలుం డింతచలచిత్తుండయ్యెఁగా ! యని దుఃఖించుచుండె. సర్వజ్ఞుం డగు గౌరాంగుం డిదియెఱింగి యొకనాఁడు ప్రాతఃకాలంబున నిత్యానందునితో శాంతిపురంబునకేగి యద్వైతాచార్యుం దర్శించివత్తమని చెప్పి శచీజనని యాజ్ఞంబడసి కదలి నవద్వీపంబుకి్రిందఁ బదిమైళ్ల

దూరంబున భాగీరథీతీరస్థంబైయున్న యాగ్రామంబున కభిము
ఖుండై నితితోఁ జనియెనంత. 14

గీ. అర్ధదూరంబునం దప్పు • డచటనుండి
యవల నేటనుగలిసిన • యట్టి లలిత
పురమనెడునూర, నాపగ • దరిని, విసరి
వేసినట్లున్న గుడిసె గా • న్పించెనొకటి. 15

గీ. అంత గౌరాంగుఁ డిందెవ్వ • రయ్య! యున్న
వారటంచును బృచ్ఛింప • వాస్తవంబు
నెఱిఁగియుంటను నితివల్కె • నిచట దార
యుతుఁడగుచు నొక్క సన్న్యాసి • యుండునంచు. 16

వ. గౌరాంగుం డిట్లనియె. 17

క. ఇదియేమయ్యా! యతికిఁ
ముదితల పొత్తెట్లుపొసఁగుఁ • బొలఁతుకఁ బైఁడిఁ
వదలినవాఁడెకదా! యతి
పదమునకర్హుఁడగుఁ; జూచి • వత్తము రమ్మా! 18

వ. ఇర్వురుఁ గుటీరంబుసేరంజన సన్న్యాసియగునితిని మొదటఁజూచి, తన్నివాసియగుసన్న్యాసి, స్వాశ్రమాభిమానంబునఁ బ్రత్యుద్గమించి వాని గౌరవించి. 19

గీ. కొంతసే పన్నలార! వి • శ్రాంతికొఱకు
నిచటనుండుఁడు భగవంతుఁ • డిచ్చినంత
కొలఁది నాతిథ్యమొసఁగెదఁ • గొనుఁడటన్న
వల్లెయనెనితి; నిమియేమి • పల్కకుండె. 20

ఆ. వెనుకనున్నయట్టి • విశ్వంభరుండంత
నెదుటికరుగుదెంచి • యెంతొభక్తిఁ

గేలుఁగవను మోడ్చి ♦ నేలపైఁ జాగిల్లి
జోగిపాదములకు ♦ జోత సేసె. 21

వ. అంత నాభిక్షుకుండు. 22

క. చాలఁగ విద్యయు, సిరియుఁ,
శీలము వినయంబుఁ గల్గు ♦ చెలియు, విధేయుల్
బాలకులు, నీకుఁ గల్గెడు
బాలుఁడ! యని దీవనలను ♦ బచరించెదయన్. 23

వ. దానికి శుద్ధస్వాంతసూచక వినిర్మలాకాశ సంకాశవదనంబున నతి
వినయంబున నిమి యిట్లనియె. 24

శా. యోగీశా! త్వదనుగ్రహార్థమిటు ల ♦ త్యుత్కంఠతో మ్రొక్కి, స
ద్భాగప్రాప్తికి మాఱుప్రత్యహ దురం ♦ తస్వాంత చింతాకర
ప్రాగల్భ్యక్షణభంగురాత్మజ కళ ♦ త్ర శ్రీముఖార్థంబులన్
దోఁగం జేసెడి దీవనల్వని మన ♦ స్తుష్టిన్గనన్లేశముఁ. 25

క. నశ్వరముల నొసఁగితివహా
నీశ్వర! నీయట్టి తపసి ♦ యిచ్చెడు వరముల్
శాశ్వతసౌఖ్యప్రదము, ల
నశ్వరములు నొచునుంట ♦ న్యాయము సుమ్మా! 26

వ. అన మహోగ్రాకారుండై సన్యాసి యిట్లనియె. 27

శా. యాత్రల్సేసితి సేతుశీతనగమ ♦ ధ్యప్రక్త నాంచన్మహా
క్షేత్రప్రాజ్యపురప్రకాండములకు; ♦ న్సేవించితిన్గల్బిషా
రత్రత్రాణైక సురాలయంబులఁ; దపో ♦ ధనాత్మధామోల్లస
ద్గోత్రంబుల్గని పెక్కుపుణ్యనదుల ♦ న్దోఁగించితి న్దేహముఁ. 28

క. దేవి దేవగణంబుల
సేవించితి నధికనిష్ఠఁ ♦ జిరకాలము నా

నావిధ యోగక్రియలం
గావించితి నోరులు మెచ్చ ♦ కరణిన్మిగులన్. 29

క. ఇటువంటి నన్ను గర్వో
ద్భటతార్భటిఁ బెద్దపిన్న ♦ వాసిం గనకీ
విటు సేయు మట్లు సేయుకు
మటంచుఁ బల్కుటకు బాల ♦ కా! జంకవుగా! 30

వ. అనునంతలో నిత్యానందుం డడ్డపడి పోనీ! సోదరా! తెలియ కీ
కుఱ్ఱఁ డిట్లు వచించె. ముక్కుఁబచ్చలాఱని యీపసికూన నీమహా
త్మ్యం బెట్లెఱుంగంగలఁడని నుడివి శాంతింపంజేయ నాజటిలుండు
స్ఫురద్రూపుఁడగు బాలుని మోసపుచ్చి తోడి సన్న్యాసియగు నితి
యెందులకో కొనిపోవుచున్నాఁడని తలంచి యాతనిపై మఱి కోపిం
పక లోనికిం జని స్వాదుఫలంబులం గొన్ని తెచ్చి వారియెదుటం బెట్టి
నితితో నిట్లనియె. 31

క. విందిమ్ముటకు మాయాశ్రమ
మందింతకుఁ దక్క నేమి ♦ యాహారంబుల్
సందర్భపడవు; చని "యా
నందం" బొక్కింత తెత్తు ♦ నా! యనునంతన్. 32

క. లోపలనుండి కళత్రము
దోపనికై యతనిఁ బిల్చెఁ; ♦ దొందరపడుచున్
లోపలికిఁ బోయె నాతం;
డాపదమున కర్థమేమి ♦ యని నిమియడిగెన్. 33

గీ. ఇతఁడు తాంత్రికసన్న్యాసి ♦ యిట్టివారి
కంగనాసంగమంబు మ ♦ ద్యరసపాన
మును విహితములె కాని కూ ♦ డనివిగావు

పెక్కు రీతుపంటిజోగులీ ♦ పృథివిఁ గలరు. 34

క. సురనే 'యానందం' బను
పరిభాషను బిల్తురదియె ♦ పట్టుకవచ్చున్
మఱి మనకుఁ గూడ నతఁడని
చిఱునవ్వునఁ జెప్పెనితి శ ♦ చీనుతుతోడన్. 35

వ. అంత హరి! హరీ! యని గౌరాంగుం డర్ధభుక్తఫలంబు లట్టులె విడిచిపెట్టి, వెంటరమ్మని నితిక్కిఁ జేసన్న చేసి యిదివఱకువచ్చిన రాజమార్గంబుం బట్టిచనక కరధృత సురాద్రవంబుతో సన్యాసి వెంటఁబడు నేమోయని హర్యక్షుదర్శియగు హరిణంబు కరణి నొక్కపర్వ్వన గంగకుంజని యందులో నుఱికె, నితియు నట్లుగావించె. 35

మ. జపసత్త్వాఢ్యులు, ధైర్యశాలు, లుభయు ♦ ల్శారీరకష్టంబు లెం
తవియైన స్థిరియింపనేర్తురిఁక నీ ♦ తన్విస్తులప్రజ్ఞగ
ల్గువయస్వంతులు, గాన నేటఁబడియే ♦ క్రోశద్వయాధ్వంబు, ను
ద్దవిడినొవ్వఁగ నిశ్చయించుకొని యీఁ ♦ దన్ద్రొట్టిరా యిర్వురున్. 37

చ. మకరవితాన భీకరత ♦ మంబగు నిమ్నగ నీఁదుచున్నవా
రికి నొకజంతువేని యొన ♦ రింపదుకాని; భయంబుఁ జేసి చెం
తకుఁ జనకుండఁ బొఱనఁట ♦ నక్రములన్నియు; వారలిట్లు కొం
కక చని యేటివాలునను ♦ గాంచిరి శాంతిపురంబుఁ జెచ్చెరన్. 38

మ. చనుచుండ న్నిమిమానవత్వమటి శ్రీ ♦ జానిత్వము న్దాల్చి మిం
చెను; గంగాజలమంగసంగతిని బో ♦ ల్చెన్దివ్యతేజశ్ఛటన్;
"మనయద్వైతుఁడు భక్తివీడి పరిజకున్ ♦ జ్ఞానంబు తానేర్పుచుం
డెనుగా! నేఁడెకుదుర్తురోగ" మనియా ♦ డెన్నిమ్మశ్రజుండుగ్రుఁడై. 39

మ. నితి యద్వైతుని కెంతశిష్యుఁ యగునో ♦ నిర్మాయచిత్తుండుగా!
యతఁడంచు న్వెత సెందుచుండె; నిమి ది ♦ వ్యాకారమంతంతకున్

మ్యతివృద్ధిన్గనుచుండె; నిట్లుసని యా ♦ యూరిన్బ్రవేశించి రు
ద్గతులై విప్రునిస్నానఘట్టముకడ ♦ న్గౌరాంగుఁ డానందుఁడున్. 40

క. వీరెక్కిన గట్టునకుం
జేరువ యద్వైతుగృహము; ♦ శిష్యావృతుఁడై
పాఱుండుండెనగారము
గౌరాంగుఁడు సొచ్చునట్టి ♦ కాలమునందున్. 41

క. ఇటులున్న వృద్ధదేశికుఁ
డటుకున నిమిమెదురుకొనఁగఁ ♦ దత్తఱపడి యె
ప్పటియట్టులతఁడు మన్నిం
చుటకై హరిదాసుతోడఁ ♦ జొక్కి నిలఁబడెన్. 42

చ. సకలజగత్ప్రభుండతఁడు ♦ సల్పుసపర్యలనందుకోక, రు
ట్ప్రకటకలోచనంబులను ♦ బాఱునిఁజూచుచుఁజెప్పు! ముక్తిదా
యకములరెంటనిష్టతర ♦ మైనదినీకెది? జ్ఞానమా? యఘాం
తకహరిభక్తియా? నుడువు ♦ నాయెదుటన్విశదంబుగాననెన్. 43

క. కృతనిశ్చయుఁడై యుండిన
కతమున నద్వైతుఁడంత ♦ గౌరాంగునితో
మతిదృఢతఁబలుక, జ్ఞానమె
గతినా, కదిభక్తికంటెఁ ♦ గడుశ్రేష్ఠమనెన్. 44

వ. అంత గౌరాంగుండు. 45

క. అవు నెఱుఁగుదు దుశ్చింతలు
దవిలెను నీమనసునంచు ♦ దానికిఁదగు శి
క్షవిధించిచేసి నిన్నదె
సవరించెదనంచుఁ గొట్ట ♦ సాగెన్విప్రున్. 46

చ. ఇరువదిమూఁడువర్షముల ♦ యేపునఁ బీవరకాయసంపదన్
బరఁగు శచీజుఁడర్ధశత ♦ వర్షములవ్వల నిర్వదాఱువ్రే
వ, రదవిహీనవక్త్రమున ♦ వాడినమోమునఁ బొట్టమేనదు
ర్భరజరఁజిక్కి గాసిలెడు ♦ పండితుపైఁబడి మోఁదుచుండెఁదాన్.

ఉ. ఎందఱుశిష్యులున్న నది ♦ యేమొ! యొకండును జెంతకేగి యాఁ
పందివురండుమిశ్రజుని, ♦ వాల్చిక ఱెప్పలఁజూచుఁగాని; యీ
చందముఁగాంచి వృద్ధసతి, ♦ చచ్చెను మీగురువయ్యొ! చూచుచి
ట్లుందు రదేమిపాపమని ♦ యూఱడకేడ్చెను బద్ధపాణియై. 48

ఉ. నేలనుగూలవైచి ధర ♦ ణీసురశేఖరుఁ, బైనవ్రాలి యు
ద్వేలకరప్రఘాతములఁ ♦ బీడనొనర్చుచు వ్యాఘ్రపోతమా
భీలచపేటపాతముల ♦ వృద్ధవృషంబును దాఁకి క్రూరదు
ష్టేలనుఁజొచ్చునట్లు నిమి ♦ చిత్రముసేసెను సీతబెగ్గిలన్. 49

క. నానాథుఁడు జనులారా!
ప్రాణముఁ గోల్పోవనున్న ♦ వాఁ డయ్యయ్యో!
యీనిమి కడ్డముసని నా
ప్రాణేశునిగాచు పుణ్య ♦ వంతులు లేరే? 50

క. నాపసుపుంగుంకుమయును
బాపఁడు నేఁడపహరింప ♦ వచ్చెఁ గటకటా!
మీపదములపైఁబడియెద
నాపన్నారక్షసేయ ♦ రయ్య! మహాత్ముల్. 51

వ. అని సీత యశ్రుసంసిక్తవదనయై యొంతయుఱచిన నొక్కండురాక, పలుకక, కదలకమెదలక నిర్జీవప్రతిమావలోకన ప్రతిమానలోచనంబుల రాపడిచూచుచు మిన్నకుండెనంత నామె పూర్వదృష్టవిశ్వరూపస్మృతి యంతయువీడి పతిశిక్షావీక్షణంబున కోపకలుషితయై

నిమివంకకుం దరిగి యిట్లనియె. 52

ఉ. ఏమిర ! దుష్టబాల ! యిటు ♦ హింసనుబెట్టెదు జీవితేశు,నీ
భూమిసురాగ్రగణ్యుఁడు రు ♦ బోధకుఁడాగమశాస్త్రవేత్త ప్రి
జ్ఞానహితుండు వృద్ధుఁడు స ♦ నాతనమార్గచరుండు దుష్కృతం
బేమియొనర్చె నీకతని ♦ నీగతి మోఁదెదు హ్రీవిహీనుఁడా ! 53

క. ఆఁగుము కొట్టకుమిఁగనీ
వాఁగక యిటు బాఁదితేని ♦ యసువులు రాల్చున్
భాగవతోత్తముఁ; డంతట
భోగింతువు బ్రహ్మహనన ♦ భోగము లెల్లన్. 54

వ. అని యెన్ని మాటలాడిన నిమి విడువక కొట్టుచుండ నిఁక నద్వైతుండు.

ఉ. ఏడువఁ దుండుముండుమని ♦ యింతయు వేఁడఁడు క్రూరహస్తసం
తాడనపీడ మోమునఁ గ ♦ నంబడనీయఁడు మోదవార్థిలో
నాడిమునుంగువాని క్రియ ♦ నాస్యదృగోష్ఠరుచుల్ వెలార్చు నీ
పోఁడిమి గాంచి యచ్చెరువుఁ ♦ బొందిరి దగ్గఱనున్నయందఱున్. 56

వ. మఱియు నిమి గ్రుద్దుచుండ నద్వైతుండిట్లనియె. 57

క. ఓయీ ! గౌరాంగా ! యీ
హాయికి నెనయైనసుఖము ♦ నెయ్యెడఁగన న
బ్జాయతలోచన ! మానక
చేయుము సతతంబు నిట్టి ♦ శిక్షను నాకున్. 58

క. నీకృపయే కృప ! దానిని
వాకొనశక్తుండు గాఁడు ♦ వసుధ నెవండున్
నీకోప మింత సుఖకర
మే కరణి నినుందుఁ బూర్ణ ♦ కృపగల్గినచోన్. 59

వ. నిమి కొట్టి కొట్టి విడిచిపెట్టి రోఁజుచు లేచి వెడలి వసారాపైఁ గూర్చుం

డి యందఱకు వినఁబడునట్లు తనలోఁదానిట్లు గొణఁగుకొనియె. 60

గీ. జ్ఞానమే ముక్తిసౌఖ్య సం ♦ ధాయియేని
శాస్త్రవేదాంతపఠనంబె ♦ చాలునేని
యుమ్మలించుచు నన్ను రా ♦ రమ్మటంచుఁ
బిలిచి యవతారమెత్తించి ♦ వేఁపనేల? 61

వ. అద్వైతాచార్యుండును లేచి యుద్ధృతబాహుండై మహానందద్యో
తకంబు లగునర్తనంబులుసేయుచు నిట్లనియె. 62

శా. భాస్వద్దేహుఁడు, లోకపావనుఁడు, శ ♦ శ్వత్సౌఖ్యసంధాత, ప్రే
మస్వాంతుండు, యశోదబిడ్డ, ప్రజలం ♦ బాలింపఁగానిస్తులో
జస్వంతుండయి పూజ్యయాశచికిఁ దా ♦ జన్మించియున్నాఁడిటన్
భూస్వర్లోకనివాసులార! కనుఁడీ ♦ పుణ్యంబు పార్జింపుఁడీ! 63

క. నేవిడిచిన హీనమతిన్,
దావిడువక నాదుమూర్ఖ ♦ తన్గనకుండన్
గావించి పెద్దపయనము
నావేశ్మము సొచ్చిచూచి ♦ నన్గరుణించెన్. 64

క. పెడమార్గంబునఁబోయెడు
బడుగు న్గరుణాబ్ధియైన ♦ వారిజనాభుం
డడుగకయెవచ్చి గ్రుద్దుల
వడిదిద్దియొసంగెఁ గృష్ణ ♦ భక్తిన్మజిలన్. 65

మ. నిమి తన్నన్నపపెట్టినట్టి నొడుల ♦ న్నిన్విన్న యద్వైతుఁడం
తమహాకాంతినిబొల్చు బాలకునిచెం ♦ తన్జేరి తత్పాదయు
గ్మముఁ జేదోయినిబట్టి గట్టిగ మహా ♦ త్మా! నన్నుమన్నింపు; నే
రము నాదే! యనియంఘ్రిపద్మములమూ ♦ ర్ధంబుంచిచుంబించెఁదాన్

ఆ. అంత మానుషత్వ ♦ ముందెనునిమి; గురు

నతులఁగాంచి చాల ♦ నానసెంది
లోకవంద్య! నన్ను ♦ శోకపెట్టకుమింత
లేసిపనులు నాకుఁ ♦ జేసియనియె. 67

క. కలఁగని మేల్కాంచి నతని
వలెనిమి గళవళము సెంది ♦ పాపపుఁబనులన్
జలిపెనొ యేమో తానను
నలుకున నద్వైతుతోడ ♦ నని సీపగిదిన్. 68

శా. ఆచార్యా! యపచారకృత్యముల నే ♦ నజ్ఞుండనై చేసినన్
వాచావేత్రకరప్రఘాతముల మ ♦ త్పాపప్రచారంబులున్
నీచాప్రాజ్ఞ కృతుల్మఱల్చి మదిలో ♦ నీతిన్నలిన్గొల్పి ధీ
రోచిష్ణున్నయశీలుఁజేయఁగదె కా ♦ రుణ్యంబునన్నన్వసన్. 69

క. సుతునవినీతుని బ్రోచెడు
పితగతిఁ జ్యుతనీతియైన ♦ వీనిని, మీాయ
చ్యుతునింజూచెడువీఁక
నృతతంబరయంగరాదె ♦ సద్గుణజలధీ. 70

వ. అను నీవింతవాక్యంబులాకర్ణించి యద్వైతాచార్యుండు నిత్యానం దుండును నవ్వులడరుమొగంబులతో నన్యోన్యావలోకనంబు గావించుకొనిరి. ముకుళితకరసరసిజుండై నిలువంబడిన గౌరాంగుం జూచి యద్వైతుండు పెద్దఱికంబుదాల్చినరియేకాని యార్ద్రవస్త్రంబులతోఁ బంకలిప్తాంగంబుతో నున్నవాఁడవు, స్నానంబాడవలదా! మనమందఱము గంగకుంబోవు సమయంబయ్యెనని నుడివిలేచె నంతఁ జెంతనున్న సీతంజూచి నిమియిట్లనియె. 71

శా. అమ్మా! యాఁకలిగొంటినమ్మ! కడునా ♦ యాసంబుమైఁగ్రమ్మె; శీ
ఘ్రమ్మాహారమువండి కృష్ణునకు న ♦ ర్పల్సేసి వేగన్నివే

ద్యమ్ము లెవ్వట్టి ప్రసాదము న్వడిగ మా ♦ యాచార్యుఁడున్నేము స్నా
నమ్ముల్గంగను జేసినచ్యుతజికి ♦ న్వడ్డించి యుంచన్వలెన్. 72

క. అని తల్లిఁగని చనవునఁ
దనయుఁడువల్కుగతి మిశ్ర ♦ తనయుఁడువల్కన్
వనితగనుల్నెమ్మగిలన్
వెనుకటి కోపమునుమఱచి ♦ ప్రేమస్గదిరెన్. 73

క. ఈలలితాకారునిగని
ప్రేలితి నేమే మొకార్లు ♦ విష్ణుఁడెనిజవిభో
బాలకుఁడని కాంతామణి
వేళములోనికిసిబోయె ♦ వ్రీడావిలయై. 74

క. చని షడ్రసనంయుతభో
జనసంభారములఁగూర్చి ♦ చక్కఁగఁ బచనం
బును జేసిపెట్టె సీతా
వనితామణి యాత్మ ♦ వంతనశింపన్. 75

గీ. గంగకేగినవారల ♦ భంగలీల
నంతరంగస్థమోదంబు ♦ నాఁపలేక
పెల్లుగానీఁది విహరించి ♦ చల్లులాడి
స్నానమూడుచునుండిరి ♦ చాలసేపు. 76

గీ. కొంతవడి కేవలకువచ్చి ♦ పొంతనున్న
యట్టిరాధికాకృష్ణ దే ♦ వాలయంబు
సొచ్చి దేవుని దేవిని ♦ జూచి పూజ
సేసి సాష్టాంగనతులను ♦ జేసిరంత. 77

ఆ. నిమియు నితియు భక్తి ♦ సమితిదర్శించుటఁ
జేసి దివ్యభవ్య ♦ సేవ్యపరమ

పావనాలయముగ ♦ భావించు నీదేవ
ళంబు నిప్పటికి జ ♦ నంబుభక్తి. 78

క. ఒఱగెను ముందఱనిమి; త
చ్చరణంబుల శీర్షమొరయఁ ♦ జాఁగిలె సీతా
వరవర్ణినిపెన్మిటి; యా
గురుపిఱుఁదన్నాసుఁడొఱగె ♦ గురుతరభక్తిన్. 79

గీ. ఇద్దిపరికించి నిలివల్కె ♦ నిలనుగల్గు
వారు దుస్తరసంసార ♦ వార్థిదాఁటి
యల్లబృందావనంబున ♦ కరిగి సౌఖ్య
పడుట కిదియొక్క పెన్వింత ♦ వంతెనయని. 80

గీ. నరులఁగాని చనునద్వైతు ♦ దరికి దాసుఁ,
డతఁడు గానిచనువారి గౌ ♦ రాంగుకడకు,
నిమియె వారిరాధాకృష్ణ ♦ నిలయమైన
విమల బృందావనంబున ♦ విడిచివచ్చు. 81

వ. ఈకిరింది గీతికాద్వయంబు గౌరాంగుమహత్త్వంబుఁ దెల్లంబుగా వించు నందు రెండవది నిత్యానందకృత ప్రజాసంబోధన కలితగా నంబై యొప్పు. 82

ద్వి. మదనసుందరుఁడవౌ ♦ మాలిమికాఁడ!
సదయుండవైమమ్ము ♦ సంసారజలధి
దాఁటించి యవ్వలి ♦ దరిఁజేర్పుమయ్య!
నేఁటికిఁగాన్పించె ♦ నీరేవు మాకుఁ
దరణేచ్ఛమేమిటు ♦ తత్తఱపడుచు
నరుదెంచినాము గౌ ♦ రాంగ! నీకడకుఁ
గరుణాపయోధివ ♦ న్ఖ్యాతినాలించి

నిఱుపేదలముమేము ♦ నీ రేవు వెదకి
కొంచువచ్చితిమయ్య! ♦ గోవింద! నీకు
నించుకే నాతర ♦ మీయంగలేము. 83

ద్వి. అవలిగట్టునకేగి ♦ యానంతమంద
నెవరేనిఁగోరిన ♦ నేతెందువేగ
కరుణఘువైన మా ♦ గౌరాంగుఁడవని
నరుదుగాధర్మార్థ ♦ మందఱికొఱకు
నొక రేవువెట్టఁగే ♦ వొక కాసునడుగఁ
డిఁక జాగుసేయుట ♦ కేమి కారణము?
జారులుఁజోరులుఁ ♦ జటులవర్తనులు
ఘోరపాపులు మహా ♦ కుటిలాత్మకులును
జండాలకృత్యము ♦ ల్సల్పెడువారు
రండు! తరింపమి ♦ శ్రీజుఁడుండుకడకు! 84

గీ. శాంతిపురినుండి యద్వైతు ♦ శచిసుతుండు
శంకలడఁగించి భక్తిని ♦ శ్చలుని జేసి
తీసికొనిపోయెఁ దన నవ ♦ ద్వీపమునకు;
నంతకును మున్న కావించె ♦ వింతయొకటి. 85

సీ. శాస్త్రవేత్తయు శిష్ట ♦ సత్తముండును భక్తుఁ
డైన గౌరీదాసుఁ ♦ డనెడువాఁడు
సంసారమునురోసి ♦ సన్మోక్షసంధాన
చణములైనట్టి వ్యా ♦ సంగములను
దవిలి నిర్మానుష ♦ స్థలమున నేకాంత
ముగ నుండనెంచి ని ♦ మ్నగకు నవలి
యొడ్డునఁగాల్నాపు ♦ రోపాంతమందున

జ్ఞానభక్తిధ్యాన • కలననుండి

ఆ. కృష్ణుఁ జేగుదెంచె • నిలకనివినెఁగాని
యరయ లేఁ దిటుండ • నతనిమ్రోల
నొక్కనాఁడు తెడ్డు • నొకదానిభుజముపైఁ
బెట్టికొని శచీజుఁ • డిట్టితోఁచె. 86

క. పండితగౌరీదాసుఁ డ
ఖండద్యుతిభాసమాన • కాయముతో ని
ల్చుండిన బాలుంగని మా
ర్తాండునిగనినట్లు బాధి • తాక్షుండయ్యెన్. 87

క. మిఱుమిట్లుగొనెడుకనులన్
గరమున్నిశ్చేష్టమైన • కాయంబునఁ ద
న్నరయుచున్న విపశ్చి
ద్వరుతో నిమి యిటు గభీర • వాక్కులఁబల్కెన్. 88

ఆ. శాంతిపురమునుండి • చనుదెంచుచున్నాఁడ
నర్శులనవలియొడ్డు • నకుఁగొనంగఁ
దెడ్డునొక్కదానిఁ • దీసికవచ్చితి
నీకొఱకునటంచు • నిమివచించె. 89

వ. గౌరీదాసుండు. 90

ఆ. ఇంతభారమును వ • హింపఁగా శక్తుండ
నైనఁగాక యెట్లు • లందుకొందు
స్వామి! యిట్టితరణ • సాధనంబనిపల్కి
కరముఁగొంకె దానిఁ • గైకొనంగ. 91

వ. అంత గౌరాంగుం డదియెంతకార్యంబె? ముఖ్యంబుగా నట్టిశక్తిఁ
బడసెదవన గౌరీదాసుం డాశ్చర్యభయసంభ్రమసంకలితచిత్తుండై

యీతఁడెవ్వండింతధైర్యంబుగఁ బల్కుచున్నవాఁడని యించుకచిం
తించి ‘అయ్యా! నీవెవ్వండ విట్లు సాహసించి నాకాజ్ఞయొసంగు
చుంటి’ వన. 92

గీ. నే నవద్వీపమందలి ♦ నిమినటంచు
నుత్తరంబీయ నాభక్తుఁ ♦ డుత్తమాంగ
మును ధరణివఱకును వంచి ♦ పుచ్చుకొనియె
నాయరిత్రింబు భక్తిబా ♦ ష్పంబులొలుక. 93

క. గౌరీదాసుఁడునిల్పిన
గౌరాంగానందరూప ♦ కలితప్రతిమల్
చారుతరార్చలనందుచ
వారిగ, నాయూరవెలయుఁ ♦ బ్రస్తుతమందున్. 94

ఆ. ఇతఁడుగట్టినట్టి ♦ యీదేవళంబున
నల్ల, నిమియొసంగి ♦ నట్టికేని
పాతకంబు నేఁటి ♦ వఱకును యాత్రార్థ
మరుగు జనులువ్రాయి ♦ యరసివత్తురి. 95

శా. గౌరీదాసుఁ డుదారభక్తుఁడను వి ♦ ఖ్యాతిన్సమార్జించి కం
సారిధ్యానమహాప్రభావము విశే ♦ షాసక్తిబోధించి వి
స్ఫారంబౌనల యోఢ్రదేశపుఁ బ్రజ ♦ న్భక్తాళిగాఁజేసె; వి
స్తారంబౌనిమిభక్తి యిప్పటికిఁ గాం ♦ చంగల్గు నోఢ్రంబునన్. 96

ఆ. పరుసవేదియినుము ♦ బంగారుగాఁజేయుఁ
గాని స్పర్శవేధి ♦ గానొనర్పఁ
జాల; దింకనిమియొ ♦ జనులభక్తులుగ భ
క్తకరులుగనుగూడఁ ♦ గరుణఁజేసె. 97

గీ. ప్రజలనాస్తికతాబుద్ధి, ♦ పాపవృత్తి,

నిర్ఘృణత్వాది దుర్గుణ ♦ నిచయ, మెట్లు
కంటఁగని నిమివాపెనో ♦ కనఁగవచ్చు
ధన్య "చైతన్యచరితామృ ♦ తంబు" నందు. 98

క. జనకులు తమబిడ్డల లా
లనతాడనసాధనముల ♦ లలితాత్ములుగా
నొనరుచునట్లక్కటిక
స్మనుతువుగా! నీదుభక్త ♦ మండలి, రామా! 99

శ్రీరస్తు.

శ్రీరామచంద్రపరబ్రహ్మణేనమః.

శ్రీగౌరాంగచరిత్రము.

వింశాశ్వాసము.

ఉ. ఆటలు మాకుబాల్యమున, ♦ యౌవనమం దెలనాగతోడ స
య్యాటలు, వానివెన్కను ని ♦ రంతరసంసరణప్రయాసముల్,
గాటపుఁజింతలామయ వి ♦ కారములంతమునందున, జ్జగ
న్నాటకసూత్రధార ! రఘు ♦ నందన ! నీకిది చిద్విలాసమా ! 1

క. వెనుకటియాశ్వాసము నా
దిని సూచింపంగఁబడిన ♦ దివ్యమనోము
జ్జనక శ్రీహరిలీలా
ప్రణీతనాటకము వేయఁ ♦ బడె నీపగిదిన్. 2

వ. ఒక్కనాఁడు గౌరాంగుండు భక్తులతోఁ «జెలులారా! శ్రీకృష్ణలీల యొండు నాటకంబాడుదము. దానంజేసి చిత్తశుద్ధియును దివ్యాత్మానందంబును జేకుఱు" నన వారలాశ్చర్యపడి «స్వామీ! నాటకంబు కట్టుండివురునది, యేలీల? అంకవిభాగంబుతోఁ దొల్దొల్త నొకనాటకంబు మనోహరంబుగ రచియింపవలయుఁ; బిమ్మటఁ బాత్రలఁ బాత్రులగువారికిఁ బంచిపెట్టవలయు; వారు వారివారిభా

గంబులు గట్టిగ వల్లింపవలయు ; నట్లు సేసిరో లేదో, యభినయంబు సమంజసంబుగ నున్నదో లేదో కొన్ని రహస్యప్రదర్శనంబులం జేయించి కనవలయు ; నింత కావించినపిదపఁగదా యానాటకంబు ద్రష్టల సమక్షంబున బహిరంగముగాఁ జూపుట" యనఁ జిఱునవ్వుతో గౌరాంగుండిట్లనియె. 3

ఉ. అక్కఱ లేదు మీనుడువు ♦ నట్టిప్రయత్నము లేమి ; వ్రాయఁగా
నక్కఱ లేదు నాటకము ; ♦ నాడుతఱి న్బ్రతి వేషధారి స
మ్యక్కృతవాక్ప్రసంగముల ♦ నందఱను స్ముదమొందఁ జేయు ; సం
దొక్కఁడుఁ బూర్వపాఠకల ♦ నోదిత కష్టము వొందఁడింతయున్. 4

క. కావలసిన కార్యంబులు
గావించునొరుండువచ్చి ♦ కాలంబున ; భ
క్తావళి యొకపటుమాంత్రికు
కైవసమైనట్టి బొమ్మ ♦ కైవడిఁదిరుగున్. 5

క. మామామ చంద్రశేఖరు
ధామంబున నాటకముఁ బ్ర ♦ దర్శింతము, త
త్సామగ్రి సదాశివుఁడున్
త్సోమహితుఁడు బుద్ధిమంత ♦ ఖానుఁడుఁగూర్చున్. 6

వ. అందుఁకు భక్తులు సరియే ! కాని యెవ్వరెవ్వ రేవేషంబులు దాల్చవలయునో యదియైన ముందు నిర్ణయింపరా ! యనియడుగ గౌరాంగుం డిట్లనియె. 7

సీ. పవలు శ్రీకృష్ణు ♦ పై మోహమున వేఁగు
నలరాధికాకాంత ♦ నౌదు నేను
"లలితా" యువతి, రాధ ♦ చెలికత్తె వేషంబుఁ
దాల్చి కాన్పించు గ ♦ దాధరుండు

వయసుదాఁటిన రెండ ♦ వసఖియూ ' వర ' యాను
నితి, పూజ్యుఁ, డెనలేని ♦ నేర్పుసూపి
గోలోకమునసుండు ♦ కొత్వాలుగాఁదోఁచు
హరిదాసుఁ డమలభ ♦ క్తాగ్రగణ్యుఁ,
ఆ. డనవరతము నచ్యు ♦ తాఖ్యల నుడువుచుఁ
బాడుచాడునట్టి ♦ పరమయోగి
మండనుండు, నార ♦ దుండౌను శ్రీవాసుఁ
డిదియె నాటకమున ♦ కేరుపాటు. 8

వ. అంత నద్వైతాచార్యుండు ముకుళితకరుండై యెదుటనిలువంబడి, యేతన్నాటకంబున నేఁజేయఁదగిన దేమైనంగలదా! యనియడుగ స్మేరాననంబుతో నిమి యిట్లనియె. 9

శా. నీవా! సర్వము నీవె చేయువలయు ♦ న్నీకంటె నన్యుండెటు
ల్గావింపంగలఁ డింత కార్య? మఖిల ♦ త్మైకర్తయు న్భర్తయుఁ
భావాతీతుఁడు, వల్లవీహృదయ శం ♦ భద్భాగ్యచోరుండు, శ్రీ
దేవీవల్లభుఁడైన కృష్ణునిలన ♦ ద్దివ్యాకృతిన్దాల్పుమా! 10

వ. నీవు నాప్రాణనాథుండవగుదువు; బహుజాగరూకుండవై యుండి నంగాని నీకు మోసంబు వాటిల్లు నేలన. 11

క. కనివిని యెఱుఁగనియొఱపుల
తనువున్గానివత్తునేను ♦ దప్పక యటకున్;
గనలేఁడు వెట్టిఁదవులక
విన్గ్రితేంద్రియుఁడుగాని ♦ వీరుండెవఁడున్. 12

గీ. అంచువచియింప నద్వైతుఁ ♦ డమ్మ! మోహ
నాంగ! నీమాయలకు నెవ్వఁ ♦ డాఁటువాఁడు?
నేను విజితేంద్రియుఁడనని ♦ నిల్చునెవఁడు?

నాటకముఁ జూచుటకుఁగూడ ♦ నాకుజంకు. 13

వ. వెంట శ్రీవాసుండు ముందున కేతెంచి యిట్లనియె. 14

గీ. నాకు నద్వైతునకు నట్లు ♦ నాటకంబుఁ
జూడకుండఁగఁ జనుటకు ♦ సుందరాంగ!
సెలవొసంగుము క్షమియించి; ♦ చిత్తనిహిత
కామమోహాదిశత్రుల ♦ నడపలేను. 15

వ. అందులకుం బకపకనగి శచీసుతుండిట్లనియె. 16

క. వేళాకోళపుమాటల
కేలా భీతిలుదురిట్లు? ♦ హృద్యమదీయో
ద్వేలాంగ రామణీయక
జాలానాసక్తచిత్త ♦ సత్వమునిత్తున్. 17

వ. అంత. 18

సీ. చంద్రశేఖరునింటఁ ♦ జక్కఁగా రంగస్థ
లం బేర్పఱుపఁబడె; ♦ లలితమైన
పూఁదీఁగెలును జిన్న ♦ మొక్కలుఁ గుంజముల్
కుదురుగానందులోఁ ♦ గూర్పఁబడియె;
మీఁదమేల్త్రిగుల ♦ మేలుకట్టులుగట్టఁ
బడియెఁ; దివాసులు ♦ పఱుపఁబడియె;
నాఁడువారలకొక్క ♦ యనువైనభాగంబు
పురుషులకవల నే ♦ ర్పఱుపఁబడియె;

గీ. వేషధారుల కొకగది ♦ విడువఁబడియెఁ;
గల్లమీసాలుఁ దలకట్లు ♦ గడ్డములును
గణెము మద్దెలతాళము ♦ ల్గజ్జెలెల్ల
పరికరంబులు సంసిద్ధ ♦ పఱుపఁబడియె. 19

గీ. భక్తులందఱుఁ దమకుటుం ♦ బములతోడఁ
జూడవచ్చిరి ; శచియు, వి ♦ ష్ణుప్రియయును
మాలినియుఁ దోడికోడండ్రు ♦ మఱిమురారి
భార్యయుంగూడ వారితో ♦ వచ్చిరటకు. 20

వ.. పుండరీక విద్యానిధియుఁ, జంద్రశేఖరాచార్యుండును, సానుజుండైన శ్రీవాసుండును, నాటకంబునందు గానంబుసేయ నియమింపఁబడిరి. వాసుదేవాచార్యునిచే నలంకృతులగుటకు నన్నిపాత్రలవారును లోనికింజనిరి. ద్రష్టలు రంగపురోభాగంబునఁ గిక్కిఱిసి కూర్చుండిరి. నాటకప్రదర్శనంబునకు నర్వ మాయితంబయ్యెనంత, లోపల శ్రుతిసమ్మేళనంబొనర్చికొని గాయకబృందం బీక్రింది ప్రార్థనంబు తొల్దొల్త గావించె. 21

శా. శ్రీధామంబగు నీపదద్వయము సం ♦ సేవింపుచీరాతిరిక్ష
బాధాసంకుల సంసృతిభ్రమణ దు ♦ ర్వ్యాపారములాత్మని, స
ర్వాధివ్యాధిహర త్వదీయశుభలీ ♦ లాసక్తిఁగ్రీడింతు, మో
రాధాకృష్ణ! యఖర్వభక్తి నపవ ♦ ర్గంబు న్ప్రసాదింపవే. 22

క. ఈపాడినపద్యంబును
జూపఱువిని, ధౌతపాప ♦ సురుచిరభక్తి
వ్యాపృతమనస్కులై ముద
మేపారఁగఁ గేకలిడిరి ♦ కృష్ణా! యనుచున్. 23

వ. అంత.

సీ. మిసమిసలాడు ప్రే ♦ ల్మీసముల్ధరియించి
యొడ్డుపొడుగుగల్గు ♦ నొడలుపెంచి
యంసతలంబున ♦ నతిభీకరంబును
ద్రాఘిష్ఠమౌగదా ♦ దండమూని
హరిదాసుఁడేతెంచి ♦ యందఱియెదుటను

గై మ్రొక్కి నిలిచి రం ♦ గస్థలంబుఁ
బూలతోఁ బూజించి ♦ నీలాంబుదశ్యామ !
రాధావిలాసినీ ♦ రమణ ! కృష్ణ !

గీ. రంగమంతయు భక్తిత ♦ రంగములను
దడిపి దానిని నీదు బృం ♦ దావనముగ
మార్చుమా ! యన శ్రోతల ♦ మనము లెట్టు
లుండెనో స్పష్టపఱుచుట ♦ కోపు నెవఁడు ? 25

వ. హరిదాసుండు సభ్యులదిక్కు మొగంబై నేను గోలోకరక్షకభటాధి
నాథుండనని చెప్పి యిట్లనియె. 26

సీ. మాధవసంసేవ ♦ మఱచి ప్రమత్తతా, మతిమాంద్యనిద్రాని ♦ మగ్నులౌచు
నున్నారమాధులీ ♦ యుర్వివారిని లేపఁ, బనిగొని యిటకు నే ♦ వచ్చినాఁడ
చెలులార ! నావిధి ♦ చేసికొనిచనెద, లెండు సుప్తినివీడి ♦ లెండు ! లెండు
మేనులనిత్యము ♦ లమృత్యుదేవత యెప్పు, డో ! వచ్చికొనిపోవు ♦ నుసురులయ్యొ !

ఆ. దార, ధనము, సుతులు, ♦ తమ్ముళ్లు, నన్నలు
బంధుజనము, మిత్ర ♦ వర్గ, మిండ్లు,
విపులరాజ్యభోగ ♦ వితతియుఁ గీర్తియు
వెంటరావు ! రావు ! ♦ వెఱ్ఱులార ! 27

క. కనకఖని యొకనకాంగియొ
కనఁబడ మైమఱచి జనని ♦ కాయముసనుఁ బ
ర్వ్వనఁ ; గాని గొప్పభక్తుఁడు
జనియించిన వానికడకుఁ ♦ జనఁ డొక్కండున్. 28

ఆ. ఐహికార్థములెటు ♦ లలవడఁ జేయునో
యాప్తులార ! నిక్క ♦ మైనసుఖము ?
దానిఁ గృష్ణభక్తి ♦ తత్పరుఁ డొక్కఁడే
యనుభవించి తాఁ గృ ♦ తార్థుఁడౌను. 29

క. శ్రీకృష్ణుని ధ్యానింపుఁడు
శ్రీకృష్ణ పదాబ్జసేవ ♦ సేయుఁ డనిశమున్

శ్రీకృష్ణునె నుడువుండిఁక
శ్రీకృష్ణునిలోవసించి ♦ చెలఁగుచుమనుఁడీ. 30

వ. అంత వెన్వెంట శ్రీహరీ! శ్రీకృష్ణా! యదువంశోద్ధారకా! రుక్మిణీ మనోహరా! యనునుద్రావంబులు సభనుండివెడలి మిన్నుముట్టె. హరిదాసుండును గొత్త్వాలువేషంబు చాలించి సూత్రధారుండై మఱలవచ్చి. 31

"నేను నేఁడు బ్రహ్మలోకంబునకేగి బ్రహ్మకుంబ్రణమిల్లి లేచినతోడనే పూజ్యుఁడైననారదుండగపడి, యోయీ! శ్రీకృష్ణలీల యొండు నాటకరూపంబునఁ జూడవలయుననుకోరిక నాకుఁ జిరకాలంబునుండి కలదు. నీవది తీర్పఁగలవాయని నన్నడిగెను. ఆమహామహునియభిలాష లెస్సగా నెట్లు నెఱవేర్పఁగల్గుదునని యాలోచించుచున్నాఁడను." అని పారిపార్శ్వకవేషంబునవచ్చి నిలుచుండిన ముకుందునిం దలయెత్తిచూచి "పారిపార్శ్వకా! నారదాదేశంబు నీవిప్పుడు వింటివికదా! అందులకుఁ గావలయునన్నియు సిద్ధపఱుపుము. 32

పా—ఓహో! నీపలుకు లత్యాశ్చర్యకరములుగనున్నవే!

సీ. కనులకుఁ గనఁబడ ♦ కరయె యన్నిగనువాని, నఖిలాత్మలకు నాత్మ ♦ యైనవాని
వస్తుబాహ్యాంతర ♦ వ్యాప్తుఁడై సర్వప్ర, పంచమందునఁ బ్రకా ♦ శించువాని
సత్తపస్స్వాధ్యాయ ♦ సంపన్నులకు శిష్ట, వరులకు నేనిలోఁ ♦ బడనివాని
నంటియుండంటక ♦ యఖిలసృష్టివిచిత్ర, ముల నెఱజాణయై ♦ నలుపువాని
ఆ. నిట్టిఁడట్టిఁడంచు ♦ నెవ్వరూహింపఁగఁ
బలుకవశముగాని ♦ వానినజ్ఞుఁ
డరయలేక యొక్క ♦ యవతారపురుషున
ర్చించునన్న విశ్వ ♦ సింతుఁగాని. 33

క. నారదుఁడు యోగశాస్త్ర వి
శారదుఁ డాత్మానుభవజ ♦ సద్బ్రహ్మానం
దారూఢుఁడు నరులీలల
నారయఁగోరెనన నెవ్వఁ ♦ డయ్యా! నమ్మన్. 34

సూ—అయ్యో! శ్రీమద్భాగవతముంజదివియు నిట్లందువేమి?

సీ. మనసునకందని ♦ మహితాత్మయంచు, వ। వాగ్గోచరపుఁ బర ♦ బ్రహ్మమంచు,

సురలలోసూత్రంబు ♦ కరణివ్యాపించెదు, సత్స్వాత్మచైతన్య ♦ శక్తియంచు,
యోగసాధనముల ♦ యుక్తుల వేదాంత, పఠనంబులను గన్న ♦ వారుఁగూడ
నంది బ్రహ్మానంద ♦ మంతటితోఁ దృప్తి, నొందక శ్రీకృష్ణుఁ ♦ దుర్విఁజేసి

గీ. నట్టిలీలలఁ జెవులార ♦ నాలకించి
కనుల కఱవాఱఁగని కాని ♦ తనియలేరు;
కనుక నరసి బ్రహ్మానంద ♦ మునకు నెక్కు-
డనఁగవలయుఁ బ్రేమానంద ♦ మును సఖుండ!

నాపుత్త్రికలు లీలాలోలలై బృందావనమునకేగిరి. వారిది లేఁబ్రాయము. ప్రి
పంచజ్ఞాన మేమియులేదు. బృందావనమున నపాయములు మెండు. వారి క్షేమ
ముంగూర్చి నాగుండెలు తటతట కొట్టుకొనుచున్నవి. 35

పా—అట్లనెదవేమి? వారు 'వరా' రక్షితలైయున్నారే? 36

సూ—మూఁడుకాళ్లముసలిది వర యేమిసాహాయ్యము చేయఁగలదు? 37

(మహతిధరించి నారదుఁడు ప్రవేశించును.)

శచి—ఆహా! యీపుణ్యాత్ముఁడు గ్రంథస్థుఁ డైనయథార్థపు నారదుఁడుగాని వేష
ధారియైన శ్రీవాసుఁడుగాఁడు. మాలినీ! యీతఁడు నీమగఁడేనా? 38

మాలిని—కాఁబోలు. ఆయన నారదవేషము వేయుదురని యిదివఱకుఁ జెప్పిరి కావున
నట్లనుకొనవలయుఁగాని యీదివ్యతేజశ్శాలి నాపెనిమిటియని చెప్పుటకు మఱి
యొకయాధారము గనఁబడదు. 39

గీ. నాటకమునాడుతఱిని, బృం ♦ దావనమున
లీలలెవ్వరునడపిరో ♦ యోలివారె
వత్తురిటకని నీబిడ్డ ♦ వల్కెఁగాన
నామగఁడు నారదుండయి ♦ నాఁడొయేమొ?

నా—(అనుచరుం డగుశుక్లాంబరుంజూచి) నాటకీకృతమైన శ్రీకృష్ణలీలం జూడవచ్చితి
ని. ఇచట నాటయులేదు పాటయులేదుకదా! (అంతలోఁ బ్రవేశించిన
కొందఱుగోపికలంజూచి) సుందరులారా! మీరెవరు? 40

గో—మేము వ్రజవాసినులము. సదాశివునిఁ బూజింపఁజనుచున్నారము. అయ్యా!
మేమిట్లు సంభాషింప నోఁచికొన్న పుణ్యపురుషులెవరో యడుగవచ్చునా?

నా—బిడ్డలారా! నేను శ్రీకృష్ణభగవానుని యొక యల్పభక్తుఁడను. నన్ను నారదుఁ
డందురు. 42

(సంభ్రమముతో గోపిక లాతనికిఁ బ్రణమిల్లుదురు.)

గోపిక—(బాష్పలోచనయై) ఆర్యా! మీరు నారదమహర్షులేయైన నిపుడు నవద్వీపమందు శచీగర్భపావనుఁడై పుట్టిపెరుగుచున్న శ్రీకృష్ణుని దివ్యపాదారవిందములసేవ మా కించుకప్రాప్తించు నట్లనుగ్రహింపఁ బ్రార్థించుచున్నారము.43

నా—కల్యాణీ! నీమనోరథము సంపూర్ణముగ సిద్ధించుఁగాక! కాని.

గీ. పరమసుందర పూర్ణేందు ♦ వదనలార!
నాకుఁ బ్రియదైవతంబగు ♦ నందసుతుని
కాటపట్టైన వ్రజములో ♦ బోటులేని
వేఁడెదనుమిమ్ము నొకనాట్య ♦ మాడరమ్మ! 44

వ. అంత. 45

సీ. చక్కనిగోపికా ♦ శ్యామయైన గదాధ
రుండు శ్రీకృష్ణుపై ♦ నొండుగీత
మును మనోహరముగా ♦ నొనరించి తాళమ
ర్దళనిస్వనములతోఁ ♦ దనదుకంఠ
నాదంబుఁ గలిపికి ♦ న్నరనారులనుమీఱి
మాధుర్యమార్దవ ♦ మహిమ మెప్పఁ
బాడి భక్తిసుఖాను ♦ భవజన్యపారవ
శ్యం బవయవముల ♦ నలముకొనఁగ

ఆ. "నన్నువిడిచిపోవ ♦ న్యాయమా శ్రీకృష్ణ!
రార! వేగరార! ♦ రార!" యనుచు
హావభావసూచ ♦ కాభినయంబుల
నవ్యహృద్యలీల ♦ నాట్యమాడె. 46

హరి—

మాలినీవృత్తము. సోదరులార! ని ♦ శుద్ధమనస్కులై ♦ సుందరకృష్ణు యశో ♦ దసుతున్
మేనురభక్తి స ♦ మేతమ్మురూత్తుల ♦ మించెడుపాటల ♦ మేన నగు
ర్పాదటఁబుట్టఁగ ♦ హాయిగఁబాడుఁడి ♦ యాడుఁడి వేఁడుఁడి ♦ యర్థకళ
త్రాదులు చంచల ♦ మానవిహానికి ♦ నైపను వెత్తుకుఁ ♦ డయ్య! తమిన్ .47

క. చాలఁడు మృత్యాగమనపు
వేళంగన నెవ్వఁడేని ♦ వేళమకృష్ణున్
బాళినిగొల్వఁడు! కొల్వఁడు!
కాలమునసుఁజాపముక్త ♦ కాండముపగిదిన్. 48

క. హరిదాసుఁడిట్లు తా నోడ
లెఱుఁగక రంగస్థలంబు ♦ నెక్కి పురజనో
త్కరములకుఁ బెద్దగొంతున
సురుచిర నాట్యములఁగఱపఁ ♦ జొచ్చెన్భక్తిన్. 51

ఒకగోపిక—ఓసీ! చెలీ! మనకాలస్యమవుచున్నది. బృందకుఁ బోవలెననియెఱుఁగవా?

(గోపిక నాట్యమాడుచు నేగును.)

శు—(నారదునితో) అయ్యా! మనముఁగూడ బృందావనమునకువెళ్లి కృష్ణలీల చూత
ము. రండు. 51

నా—ఏమీ! ఇదికాదా బృందావనము? 52

శు—స్వామీ! మీకు నిజముగా వెఱ్ఱియెత్తినది. ఇది బృందావనమనెదరేమి? 53

నా—నిజమే, నాముద్దుఁగృష్ణుఁడు తనవారి నానందోన్మత్తులఁజేయును. రా! బృంద
కుఁబోదము! నాచేయిపట్టుకొని నడపింపుము. ఆనందబాష్పాంధుఁడనై త్రోవఁ
జూడలేకున్నాను. 54

శు—(కోపముతో) ఇట్లైన బృందావనమున కెన్నఁడును బోలేము. 55

నా—ఏమెందుచేత? 56

శు—ఇట్లు చిందులుద్రొక్కుచు మీరు గంటకొకయడుగు వేసెదునెడ నాపవిత్రస్థాన
ము చేరుటకొక యుగముపట్టును. 57

నా—అయ్యయ్యో!

మ. శతవర్షంబులు యోగముల్సలిపియు ♦ జ్ఞానులందు మౌనీంద్రుఁ డం
చితకృష్ణాంఘ్రుల నించుకేనిఁగన, నా ♦ శ్రీకృష్ణునేపొందిరా
తతభక్తిన్వ్రజకామినీమణులు బృం ♦ దస్బ్రీమఁజూపించి; భ
వ్యతమంబౌ నటకేగువారలకు స్వ ♦ త్వంబు ల్విచిత్రంబులే? 58

ఓరీ! శ్రీకృష్ణభగవానుల క్రీడాస్థలం బగుబృందావనంబునకుంజని మనమెప్పు
డో క్రోలంగల్గు నానందరసంబుచే నిప్పుడే నాకు మైకంబుపుట్టుచున్నదిసుమా!

(అంత జగన్మోహావేశకరంబగు శ్రీకృష్ణవేణునాదంబు దూరంబున వినఁబడును.)

నా—ఉ. అల్లదె వేణునాద, మదె ♦ యచ్యుతదేహజసౌరభంబు, నా
యుల్లము పొంగుచున్నది మ ♦ హోదధియట్లు ప్రమోదమంది, శ్రీ
వల్లభులీల లెట్లు కన ♦ వచ్చునె దుర్బడె నేని యాతఁడీ
వల్లరులందు డాఁగుదము ♦ వచ్చెను విస్మృతి నాకనిప్పుడే. 59

(అని నిష్క్రమించునంతలో గోపబాలురతో శ్రీకృష్ణుఁడు ప్రవేశించును.)

సీ. సప్తతిపై యాఱు ♦ సంవత్సరంబులు
దాఁటినముసలి య ♦ ద్వైతసూరి
ద్రష్టృచక్షుఃపర్వ ♦ ద, మనోజ్ఞయువకాయ
మును దాల్చి వారల ♦ మ్రోలనిల్చెఁ
జూపుమెఱుంగుల ♦ సుస్మితకాంతుల
నలరారెముద్దుల ♦ యాననంబు
మధురమంజులగాన ♦ సుధలొల్కు వేణువు
హస్తతలంబున ♦ నమరియుండె

ఆ. సంగశోభ చూచి ♦ యవయవసౌష్ఠవం
బరసి నడలబెడఁగు ♦ నరసి భక్తి
మోహపరవశులయి ♦ పూరుషుల్గాంతలు
కృష్ణ! హరి! యటంచుఁ ♦ గేకలిడిరి. 60

కృ—(ఒకగోపబాలునితో) శ్రీదామా! సృష్టిప్రదేశములలో నాకీబృందావనమంత ప్రియమైనది లేదుసుమా! ఇది శాంతిప్రేమములకుఁ బుట్టినిల్లు. ఏమీ సామరస్యశోభ! ఒక్కయెడ నేని వైరస్యకాలుష్యము కనఁబడదే? అన్నియు నానందదాయకములేకదా! చూడుము.

చ. వలపులుగుప్పి నాసికను;♦ వర్ణములన్నుదోయిఁ, బుష్పముల్
సొలయఁగఁజేయు; గానములఁ ♦ జొక్కఁగఁజేయును వీనులంబత

త్రులు; వలికమ్మతెమ్మెరలు ♦ దోఁగఁగఁజేయును మోదవార్ధిపై,
నలసటఁదీర్చి; బృందకడ ♦ హాయి మఱొక్కెడఁ గల్గునే సఖా? 61

శ్రీదా—అవును. బృందావన మతిమనోహరమే! కాని నాకు నీవును నీక్రీడలును మనోహరతరములు. 62

కృ—సరిలే! మన 'మధుమంగళుఁ' డు గనిపించుటలే దతఁడెచటను న్నాఁడో? 63

(విదూషకుఁడైన మధుమంగళుఁడు ప్రవేశించును.)

మధు—(వగర్చుచు) చెలికాఁడా! నేను జాల నదృష్టవంతుఁడనని యనుము. అనవేమి? ఈపాటికీయుత్తమబ్రాహ్మణునకు శివసాయుజ్యము సిద్ధింపవలసిన దే? కాని నీపుణ్యమా! యని యావిపత్తుతప్పినది. విను చెప్పెదను. అచ్చరకన్నెలను ధిక్కరించుసౌరుగల పెక్కురు గొల్లచేడియలను వెంటఁబెట్టుకొని బృందావనమునకు వచ్చుచున్న యొక నూరేండ్లముసలిదానిని జూచితిని. నేను సత్యవ్రతుఁడను. దానికి నూరేండ్లు దాఁటినదాఁటవచ్చును. శరీరము వంగి వరుగువలె నెండి శుష్కించిపోయినది. వెక్కిరించుటకైన నొకపల్లు లేదు. విరాగము సహింపలేక దౌడలు దగ్గఱఁజేరినవి. కొన్ని యవయవము లంతరించినట్లే కనఁబడినవి. తలవెండ్రుకలు లేడినమలివిడిచిన దర్భదుబ్బులాగున నున్నవి. ఎండుదర్భసుమా! దయ్యములు పెట్టుదానివలె నిటునటు చూచుచుండఁగా శివునికిచ్చుటకు నరబలికై నన్ను వెదకుచున్న దేమోయని భయపడితిని. భయపడి యేమిచేసితినో యెఱుఁగుదువా? ఆపత్సమయమున శాస్త్రకారు లేమిచేసెదరో యదిచేసితిని. ఆయపాయస్థలమునుండి గిఱుక్కునమళ్లి యొక్కపరుగున నిక్కడఁబడితిని, 64

కృ—(సుబలునితో) ఈమూర్ఖుఁ డెవ్వరినిజూచి యిట్లనుకొనెనో? 65

సు—సఖీపరివృతయై రాధ యిటువచ్చుచున్న దేమో! 66

మధు—(పెద్దనవ్వునవ్వుచు) ఆలాగుననోయి. శ్రీమద్రాధాదేవి యిక్కడకు వచ్చుచున్నయెడల మనచెలికాఁడైన కృష్ణునివలలోఁ బడకమానదు. 67

(చెలికత్తెలతో శ్రీరాధాదేవి ప్రవేశించును.)

సీ. బృందావనస్థుఁడౌ ♦ శ్రీకృష్ణుఁడొక్కఁడే
వెలసెఁ బ్రేమానంద ♦ విగ్రహుఁడుగ
నావల మధురాపు ♦ రీవాసి కృష్ణుఁడ

త్యుపకారి ప్రజలకు ♦ నృపతిమౌళి
యవ్వల ద్వారక ♦ యందున్న కృష్ణుండు
సంసారికర్మ సం ♦ చయఫలదుఁడు
పదునారువేల స ♦ ద్భార్యలు, సజ్జన
తతికృతానంత స ♦ త్కర్మవితతి
ఆ. నిత్యమంజుసూక్ష్మ ♦ నిర్మలతత్వంబు
ధరణి ప్రజల తార ♦ తమ్యమెఱిఁగి
యందఱకునుగూడ ♦ నానందమిడుటకై
దయఁ గ్రమముగ స్థూల ♦ తత్వమయ్యె. 68

వ. ఈభార్యాసంఘంబులో శ్రీరుక్మిణీదేవి ప్రియతమ. వాసుదేవాచా
ర్యుండు నిమికి రాధావేషంబు వేసి సింగారించుచుండఁ దాను రుక్మి
ణియనిభావించి తాదాత్మ్యమునుబొంది గౌరాంగుఁడుకొనగోళ్లతో
నేలపై భాగవతప్రసిద్ధంబైన సందేశం బీక్రిందిపద్యంబులుగ వ్రాసి
కన్నీళ్లచే నవి చెఱపంబడ మఱలమఱల వ్రాయుచుండె. 69

ఉ. ఈగతివ్రాయుచున్న దిది ♦ హ్రీరహితాత్మికయంచు నెంచ; కేఁ
గాఁగుచునున్న దానఁ దమ ♦ కంబున నిప్పడయంగఁ గోరుచున్
రాగమునొంద దెవ్వతె ధ ♦ రాతలమందున నిన్నుఁ జూచి? వే
వేగనినుస్పృతీ! యనుచుఁ ♦ బిల్చుట కాజ్ఞను నాకొసంగవే! 70

క. నీపదములపైనిడి, యో
పాపాంతక! నాదుశిరముఁ, ♦ బడయుఁదలఁచితిఁ
దాపసులుం బొరయంగా
నోపని జీవితఫలంబు ♦ నొసఁగుముకృష్ణా! 71

వ. ఈపగిది వ్రాసివ్రాసి స్వమనఃకల్పితుం డగునొకవిప్రునింబిలిచి న
మస్కరించి యిట్లనియె. 72

మ. చని ధాత్రీసుర! నాయవస్థ హరికి ♦ స్పష్టంబుగాఁ దెల్పుమా!
కని నావంతయునీవు: వెండియది వ ♦ క్కాణింపఁగా నేల? నా

మనమందున్న సమస్తమేను లిఖియిం ♦ పంజాల నీజాబునన్
జనదయ్యయ్యో! మనంబునుండి వనితా ♦ స్వాభావికవ్రీడయున్. 73

క. ప్రాణములు నిలువవనుమి; పు
రాణంబులువల్కు నార్త ♦ రక్షకుఁడవటం;
చానుడువు నిల్పుకొనుమను;
తానన్దీసికొనిపోక ♦ తప్పదనుసుమీ! 74

వ. అంత నద్వైతాచార్యుండు శ్రీకృష్ణవేషంబుతోఁ జేసిన వేణుగానంబు వినఁబడెఁ దత్క్షణంబ నిమి రుక్మిణీభావంబువదలి కేవల రాధాతన్వంగియయి చెలికత్తెలతో నిట్లనియె. 75

చ. వినుఁడి! వినుండి! మాధవుని ♦ వేణునినాదములవ్వె! నన్నుర
మ్మని నెఱజాణ సేసెడు నొ ♦ యారపుసైగలు, నేనుబోవలెన్
దనువును నిల్పలేనతని ♦ దర్శనముంబొనరించికాని, వెం
టనెచనుడెందు కృష్ణుచర ♦ ణంబులు గొల్వఁగఁగోరు నెచ్చెలుల్. 76

చ. పతిసుతముఖ్యసంసరణ ♦ బంధములన్దెగఁగోసి, యైహికో
ద్ధతి నపవాదభీతిని మ ♦ దంబునుమానముఁ జంపుకొన్నయా
గత కలుషాంతరంగలకుఁ ♦ గాకలభించునె చేడెలార! య
చ్యుతపదచింతనామృతము ♦ జూక్తైసుభాగ్యము, మోక్షసౌఖ్యముల్? 77

ఆ. కూడవత్తురేని ♦ గొబ్బున రండిఁక
నేను నిలువఁజాల ♦ నేగకుండ
నెట్లుదొరకు మనకుఁ ♦ గృష్ణునికౌఁగిలుల్
కొంతబాధకోర్చ ♦ కొన్నఁగాక? 78

వ. అని. 79

సీ. కుడిప్రక్క 'వర' యును ♦ నెడమప్రక్కను, లలి
తాంగనారత్నంబు ♦ నంటిరాఁగ
నలరులు వెదచల్లి ♦ నట్లుపిఱుందఁ జ
క్కనిగోపికల్గాన ♦ కట్టిరాఁగ
స్త్రీవేషధారియై ♦ శ్రీమానుఁడొకదివ్వె
దాల్చి ముందఱఁజని ♦ దారిచూప

నవమనోహరరూప ♦ యువతీత్వగరిమముల్
దాల్చి, సన్నాయి నా ♦ దంబుఁబోలు

గీ. పల్కులను జిల్కుచును నిమి, ♦ పసిఁడిమేని
రాధయయి యభిసారికా ♦ రాగమొలయ
దివ్యలావణ్యమోహినీ ♦ దేవతవలె
రాజిలుచువచ్చె నాటక ♦ రంగమునకు. 80

గీ. మునలియద్వైతుఁడు, హరియై ♦ మ్రోలనిలువ
నొడలెఱుంగక కేళల ♦ నిడినవార
లిప్పు నిమివచ్చి రాధయై ♦ యెదుటనిలువ
నెట్టులలరిరో వర్ణింప ♦ నెవరితరము ? 81

క. చూపులు కేళలఁబెట్టుట
కోపక నిశ్చేష్టితులయి ♦ యుద్భ్రాంతాత్ముల్
చూపులఁ గ్రమ్మఁగనరయుచు
నేపారు సుఖంబు నెనసి ♦ యొసఁగిరి లోలోన్. 82

మధు—మిత్రమా! యీసుందరాంగు లేమి చేయుదురో చాటుననుండి చూతము. మన మందఱ మీపూఁబొదలమాటుఁగున దాఁగుదమురండు. (అట్లు కావింతురు.)

రా—చెలీ! లలితా! సదాశివార్చనకై యున్నియుఁ దెచ్చితిమి కాని, తీసికొనివచ్చిన వాడిపోవునని పూవులుమాత్రము తేలేదే! 84

ల—అయిన నేమి? బృందావనములోఁ బువ్వులకుఁ గొదవటమ్మా? 85

రా—కొఱఁతలేదు కాని, వానిఁగోయుట కాలస్యమవును. ఇక్కడఁదిరుగు నడవిగాడిద లన్న నాకెంతో భయము. 86

మధు—(కృష్ణునితో) మిత్రుఁడా! చూచితివా యీమగువల పొగరుఁబోతుఁదనము!

కృ—నీమాటలు నాకు దురవగాహములుగ నున్నవి. 88

మధు—గ్రహింపలేవా? గ్రహింపకుండుట యొకవింతకాదు. ఈసృష్టిలోపల నీయంత కుంఠులేఁడు. అట్లుకానిచో నఖిలప్రపంచ పరిపాలనకాలమందలను గాచుకొని బ్రతుకు ప్రారబ్ధమేలపట్టును? మహాత్ములగు గొల్లపల్లెలు పూజ్యులగు నీస్త్రీ

హితులను “వనగర్దభము” లనియనలేదా? ఆమాటలు నాకేమియు బాగులేవు.
ఈ “యాదవిగాడిదలు” నీసహచరులమగు మేముగాక మఱియెవరు? ఆయప్ర
శస్తనామముతోఁ బిలువఁబడుటకు మే మొల్లము. 89

రా—(లలితతో) మనము పోయి యీలవంగలతాంతములను గోయుదమురమ్ము. 90

వ—(రాధతో) బిడ్డా! అట్లుచేయకు! చేసితేని శ్రీకృష్ణునిచేతిలోఁ జిక్కెదవు. ఆ
చపలచిత్తున కీపుష్పములన్నఁ బ్రాణమని యెఱుఁగవా? 91

ల—(వరతో) రాధ, కృష్ణునిచేతిలోఁ బడినయెడల నిన్నామెసుమాలు, పూఁటపెట్టి
యామెను విముక్తురాలిని జేసెదము. 92

(ఇట్లువారు నవ్వులాటలాడుకొనుచుండ నొకతుమ్మెదవచ్చి
ఝుమ్మనుచు రాధాముఖపద్మముచుట్టుఁ దిరుగును. ఆమె
కుడిచేతితో దానిఁబాఱఁద్రోల యత్నించుచుండును.)

రా—లలితా! లలితా! ఈపాడుభృంగము నన్ను బాధించుచున్నది. నాకుఁ గొంచె
ము సాహాయ్యముచేయవా? 93

ల—నీకు సాహాయ్యముగావలసిన నన్నుఁ గోరెదవేమి? శ్రీకృష్ణునిబిలువుము. అతఁడు
కదా! యార్తత్రాణైకదక్షుఁడు. 94

(రాధ సిగ్గుపడి మొగమువంచుకొనును.)

మధు—(కృష్ణునితో) చెలికాఁడా! నీవు వారియెదుటకుఁబోయి కనిపించుటకిది మం
చిసమయము. అట్లుచేయుము. అన్యాపదేశముగాఁ బిలువఁబడితివి. ప్రత్యక్ష
ముగా నిన్నుఁబిలుచుట కెవరు సాహసింపఁగలరు? 95

కృ—ఛీ! ఛీ! నీయాలోచన వట్టితెలివితక్కువయాలోచన! ఈరహస్యస్థలమునను ం
డి రాధాసౌందర్యామృతమును నాకన్నులతోఁ దృప్తిగాఁ బానముచేయుచుం
డుట నీవు చూచుటలేదా? వారి నిప్పుడు కలవరపెట్టి యాయానందమును గో
ల్పోవుటకు నామనసొప్పకున్నది. 96

సీ. బొమ్మముడులను బుత్తడి ♦ బొమ్మవడెడు
నీభ్రమరబాధమైఁగ్రమ్మి ♦ యినుమడించు
నామె యసమానసౌందర్య ♦ మౌర! యిట్టి
సొగసుగలవారి యీధరా ♦ స్థలినిలేదు.

(ఆలోచించి) పోనీ! మిత్రమా! నీవుచెప్పినట్లే చేసెదను. 97

తే. ఏఁటిబాలువఁజని వారి ♦ యెదుటనిలువఁ

గలుగు కళవళమును భీతి ♦ కాంతమోము
నకును వీక్షణములకొక ♦ నవ్యమైన
సొగసుఁదెచ్చినఁదెచ్చు నా ♦ చూడ్కు లలర. 98

(పైకివచ్చి లలితతో) మీరెవరు? స్త్రీలని మీరుచెప్పకయె మాకుఁదెలియును. మీకు లలనాసహజములైన లజ్జాభీతులులేవు. పురుషులకుఁగూడ లేనిసాహసము గలదు. ఇద్ది చాలవింతయే!

గీ. మోములనుజూడఁ గేవల ♦ ముగ్ధకన్య
లట్లుకాన్పింత్రు; కాని చ ♦ ర్యలనుజూడ
నాకుఁ గోపమువొడమెడు; ♦ నంగనాచు
లిట్టిపనులనుజేసెద ♦ రేలయిచట? 99

ఇక్కడఁ బూలుగోయుటకు మీకేమిస్వాతంత్ర్యము? అట్లుచేయుటకు సెలవెవరిచ్చిరి? ఈతోఁటయంతయు మీసొత్తైనట్లే యథేచ్ఛముగఁ బూలుగోసి మొక్కలుపడఁద్రొక్కి పాడుచేయుచున్నారే? నిలువుఁడు! మీధౌష్ట్యమునకును జోరత్వమునకును దగినశిక్ష చేసెదను.

వ—అట్లైన మేము నీప్రతిబింబములము. కృష్ణా! నీవెప్పుడును జపలుఁడవేకదా! నీన్యాయమర్యాదలు మాయట్టిమానవులకు దుర్గ్రాహ్యములు. నీమాయ నీకే తెలియవలయుఁ; గాని నిన్నుమాత్ర మీబృందావనమునకుఁ బ్రభువుగా నెవరుచేసిరి? దానిపై నీకున్న యధికారము మాకుమాత్రములేదా? 100

మధు—ఓవృద్ధబకమా! ఇటు మాను! నీకు ముదిమిచే మతిచెడినది. ఈపడుచుబిత్తరులకు బుద్ధిచెప్పుటకుమాలి వారిని మఱింత పురికొల్పుచున్నావు. ఇది నీకుఁగూడదు. 101

వ—ఔను నేను వృద్ధురాలను, నీవు చంటిపాపవు. నీవు బ్రాహ్మణుఁడవేకాని బుద్ధిమాత్రము ఖరజాతిది. 102

ల—(మధుమంగళునితో) ఓవృద్ధవానరమా! నిన్నెవరుపిలిచిరి? ఈవిషయములలో మాకు నీమాధ్యస్థ్య మెందులకు? 103

మధు—ఓమాటలమారిమిటారీ! నే నున్నతపదవియందున్న బ్రాహ్మణోత్తముఁడనని యెఱుఁగవా? బృందావనాధినాథుఁడు శ్రీకృష్ణుఁడు. నేనాతని సచివుఁడను, మీఁదుమిక్కిలి పురోహితుఁడను. 104

వ—కృష్ణా! ఈబృందావనము గోపికలది. నీకు నిజముగాఁ బుష్పములే కావలయు నెడ

ల వారిఁగూర్చి వారితోఁగలహించిన లాభములేదు. నేను జెప్పినట్లువినుము. విశ్రముఁడవై రాధను బూవులిమ్మని వేఁడుకొనుము. ఆమెయనుగ్రహించి నీ న్ని నీకిచ్చును. 105

(అని బలవంతముగఁ గొన్ని పూవులు రాధచేఁ గృష్ణునిమీఁదవేయించును.)

రా—(రక్తకపోలయై ముసిముసినగవులతో) వరా! ఎంతపనిచేసితివి? శివునిబూజిం చుకొనుటకై యీపూవులు గోసికొంటినే! వాని నెట్లు దుర్వినియోగపఱచితి వో చూడు! 106

వ—మన మింటికిఁబోదమురమ్మ! ఎదుటివారు బలవత్తరులు; న్యాయయుద్ధము జరు గునట్లు కనఁబడదు. 107

రా—శివునిబూజించుటకై వచ్చితిమి. ఆపావనకృత్యము నెఱవేర్చుకొనక యెట్లు పోఁ గలము? 108

మధు—వచ్చుటకుఁ బోవుటకు మీయిష్టమే సా? ఊరకపోవుటకు వీలుపడదు. మీరు బృందావనముంజొచ్చి నేరముచేసితిరి. దండనధనము చెల్లించినఁగాని పోనీయము.

వ—దండనధనమేల? దండనము విధించెడువారెవరు? 110

(ఒకగోపకుమారుఁడు) బృందావనపాలకుఁడు శ్రీకృష్ణుఁడనియు నిందుఁగాలు పెట్టినవా రెల్ల నతనికిఁ బన్ను చెల్లింపవలెనని యతనిశాసనమనియు నీ వెఱుఁగవాయేమి?

(ఇట్లుకొంతసేపు వాక్కలహము జరిగినపిదప సిగ్గుచే నెఱ్ఱవాఱిన మొగముతోఁ దలవం చుకొనియున్న రాధకెదురుగా నిలువఁబడి) కృష్ణుఁడు—రాధా! రాధా! మొగమెత్తిచూడవేమి? కరగ్రహణమునకై వేచియుంటిని జాలముచేయక నా కీయవలయుకరము నాకిమ్మ. 111

రా—అయ్యో! నాథా! నేను నిఱుపేదరాలనుగదా! ఏమర్పింపఁగలను? 112

కృ—అట్లైన స్వార్పణముచేసికొనుము. 113

(రాధారక్షణార్థము వరవచ్చి యామెకును శ్రీకృష్ణునకును నడుమనిలు చును. ఆమె నావలకుగెంటి కృష్ణుఁడు రాధను స్పృశింపఁబోవును.)

శా. రాధాకృష్ణుల సంగమున్గనుట కో ♦ ర్వన్నేరు పాపాత్ములా
నీధాత్రీజనులంచు నెంచియొ మఱొం ♦ డేదైన నూహించియో
వేధంగాంచినతండ్రి, మిశ్రిజుఁడు కా ♦ వించెన్విచిత్రంబొకం
డాధామాంతరమందు దృష్టహారిలీ ♦ లాంతంబున న్బ్రీడయై. 114

వ. అదెద్దియన. 115

సీ. అచ్యుతుండంతలో ♦ నద్వైతుఁడై పోయె;
'వర' మాఱినితియయ్యె ♦ నరయుచుండ,
లలితాలతాంగి, మ ♦ ఱల గదాధరుఁడయ్యె;
నారదసంయమి ♦ మాఱి తొంటి
శ్రీవాసుఁడై తోఁచెఁ; ♦ బావనగోలోక
పోషకభటుఁడు శై ♦ లూషవిభుఁడు
హరిదాసుఁడయ్యెను ♦ మఱల; నిట్లుండఱుఁ
బూర్వపురూపము ♦ ల్బొరసి; రింక

గీ. రాధమాత్రము నిమిగ మా ♦ ఱఁగలేదు;
కాని పరమాత్మశక్తి చి ♦ త్కళలఁబోవు,
దుర్గ, భగవతి, యానంద ♦ దుగ్ధవార్ధి,
సర్వరక్షిక, త్రైలోక్య ♦ జననియయ్యె. 116

గీ. రాధికకుఁ గృష్ణుపైఁగల్గు ♦ రాగభక్తి
లేమహాభక్తులోఁ గాని ♦ యెనయులేమి
నన్యతారణబుద్ధి గా ♦ రాంగుఁడిట్టు
లందఱికిఁ దల్లియైతోఁచె ♦ నద్భుతముగ. 117

వ. అట్లుమాఱి యాజగజ్జనని చివ్వన నాటకరంగంబువిడిచి. 118

సీ. కోటులకొలఁదిగాఁ ♦ గూఁతులఁ గొడుకులఁ
గనుతల్లివత్సలా ♦ ననముతోడ
శతసహస్రార్బుద ♦ సంతానమునుజూడఁ
దగినట్టి దీర్ఘనే ♦ త్రములతోడ
సర్వప్రపంచ సం ♦ సారంబుసవరింప
దక్షంబులైన హ ♦ స్తములతోడ

బహుజీవతతులకుఁ ♦ బాలిచ్చి పెంచుట
కిష్టులౌ వలుఁద పా ♦ లిండ్లతోడ
గీ. రమ్యతమమైన దివ్యవి ♦ గ్రహముతోడఁ
జంద్రశేఖరు దేవతా ♦ ర్చవపుగదికి
నేగి దేవతాపీఠము ♦ నెక్కి యచటి
చిఱుతపానుపుపై సుఖా ♦ సీనయయ్యె. 119

వ. అంతఁ గట్టకట్టలుగ నాటకముం గట్టినవారును జూచినవారును వయోభేదంబులేక. 120

క. పాలకునై యేడ్చుచు గృహ
పాలిక, తల్లికడ కేగు ♦ పాపలపగిదిన్
వాలాయంబుగ నేగిరి
స్త్రీలుం బూరుషులు నంబ ♦ చెంతకు వెంటన్. 121

సీ. ఆఁకొంటి నాఁకొంటి ♦ నమ్మ! పాలీయవే!
యని పోరుపెట్టుచు ♦ నరిగె నొకఁడు
పరువెత్తుచుండఁగాఁ ♦ బడి దెబ్బఁదింటి నే
నూఁదవే! యని యేడ్చు ♦ చుండె నొకఁడు
దుమ్ము నాపైఁబోసె ♦ నమ్మ! నా చిన్నన్న!
పోయవే! నీళ్లని ♦ పోయె నొకఁడు
లాఁగుచినిఁగిపోయె ♦ బాగైన దొక్కటి
కుట్టింపవే! యని ♦ కోరె నొక్కఁ
గీ. డప్పుదిట్టెను గొట్టవే! ♦ యని యొకర్తె
యాట కేమైనఁ బెట్టవే! ♦ యని యొకర్తె
యమ్మ! వేవేగ తలదువ్వ ♦ మని యొకర్తె
యావులించుచు, జోకొట్టు ♦ మని యొకర్తె. 122

క. ఎందేనొక్కఁడుపుట్టినఁ
గొందలపడిపోదురింట్లఁ ♦ గోమలులిఁకనీ
యిందీవరాక్షి బహుసుత
సందోహము నెట్లు తాను ♦ సవరించెనొకో! 123

ఉ. పంకరుహాక్షి 'దాసుఁ' గని ♦ బాలక! రమ్మనిపిల్చి ప్రేమతో
సంకమునందుఁ జేర్చికొని ♦ యాతనిచెక్కులదువ్వి బాహుప
ర్యంకమునందు మూర్ధమిడి ♦ యట్టిటులూఁచెను; భక్తుఁడున్నిరా
తంకముగాఁ బ్రశాంతిసుఖ ♦ తన్మయతన్గనె నెట్టిధన్యుఁడో? 124

ఆ. అంతమేనుగల్గు ♦ హరిదాసుఁ, డంబయు
త్సంగమందునిలిచెఁ ♦ దల్లిపాలు
కూర్కుచుండి త్రావు ♦ కుఱుపాపవలె; జగ
జ్జనని మహిమఁబొగడఁ ♦ జాలునెవఁడు? 125

గీ. నేను నీప్రియురాలను ♦ నిర్మలాత్మ!
యనుచు రాధికపగిది నీ ♦ శునిభజించు
టెంతొకష్టము; వానిఁ ద ♦ ల్లీ! యటంచుఁ
గొలువవచ్చును భక్తులు ♦ సులభముగను. 126

వ. అను సత్యంబుపదేశించుటకై గౌరాంగుండిట్లు వెలసె. 127

ఉ. కొంగునుబట్టియూఁగి యొక ♦ కొందఱు, వ్రేళులలాఁగికొంద, ఱు
త్తుంగశుభాంగమున్గదిసి ♦ త్రుళ్లునఁ బ్రాకఁగఁ దొట్టికొంద, ఱి
బ్బంగి, శిశూత్కారంబులు కృ ♦ పాపరిపూర్ణమనస్కయైన త
ల్లింగని పొంగినట్లు, వెడ ♦ లించిరి మోదమునంబచెంగటన్. 128

గీ. చాలమందిని హరిదాసు ♦ సరణి, జనని
పొంతకుందీసికొని కూర్మి ♦ బుజ్జగింప
వారు నాట్యముసేసిరి ♦ పరవశులయి

యాంబచుట్టును సందిత ♦ హాస్తులగుచు. 129

వ. అంత. 130

గీ. పూర్ణమోదంబులోనుండఁ ♦ బ్రొద్దువోడిచె ;
నెంతపాపాత్ముఁడమ్మ! యీ ♦ యినుఁడు! వచ్చి
యెట్టియానందమును జెడఁ ♦ గొట్టెనంచుఁ
దిట్టసాగిరి కినిసి యా ♦ దిత్యునపుడు. 131

గీ. మాయమైపోయె లీలల ♦ మహిమ మెల్ల
నర్కుఁడుదయింప ; నొకస్వప్న ♦ మందిలేచి
నట్టులైరంత నందఱు ; ♦ నందుఁగొంద
ఱేడ్చి రెంతమోదము నశి ♦ యించెననుచు. 132

గీ. చంద్రశేఖరు నిలువీడి ♦ చనియె నిమియుఁ ;
గాని యాయింట మిఱుమిట్లు ♦ గలుగఁజేయు
నొక్కశతచంద్రచంచలా ♦ ద్యుతి యనిశము
ప్రబలికాన్పించెనఁట యేడు ♦ వాసరములు. 133

వ. దీనిసత్యం బీక్రింద లిఖింపంబడినవానివలనఁ దెలియనగు ; నందు మొదటిది యీలీలఁ దానుగను లారఁగాంచి మురారిగుప్తుండు తన చైతన్యచారిత్రమను సంస్కృతగ్రంథమునందు వ్రాసినది. రెండవది శ్రీగౌరాంగు నిత్యసహచరులైన శ్రీవాసనిత్యానందుల ప్రోత్సాహంబున నారాయణీసుతుం డగుబృందావనదాసుచే ‘వంగ’ భాషలో వ్రాయఁబడిన శ్రీచైతన్యభాగవతమునందలిది. 134

(1) శ్రీచంద్రశేఖరాచార్య రత్నవాట్యాం మహాప్రభుః
ననర్త యత్ర తత్రాసీత్తేజస్తు మహదద్భుతం
సప్తాహంశీతలం చంద్రతేజసాసదృశం హరిం
చంచలేవ సుదుష్ప్రేక్ష్యం చిత్తహ్లాదకరం శుచిం

యేయేతత్రా గతాలోకా ఊచుస్త్రత్రకథంద్వశో॥
ఊనిర్మలనేన శక్త్యాస్సన్నిద్యుత్త్వత్పేవ్రిత్యభూతలే.

(2) సప్తదిన శ్రీ ఆచార్యరత్నేరమందిరే
పరమఅద్భుత తేజచ్ఛిలనిరంతరే
చంద్రసూర్యవిద్యుత్ ఏకత్రయేనజ్వలే
దేఖియేసుకృతిసబ మహాకుతూహలే
యుతేకఆఇసేలోక ఆచార్యేరఘురే
నత్రుమేలివారే శక్తికేహనాహిధరే
లోకే బలేకికారణే ఆచార్య రఘురే
దు ఇచత్రుమేలితే ఫుటియాయేనపడే.

క. గౌరాంగుఁడు నీలసదవ
తారంబఁట! యతనినుచరి ♦ తంబును వ్రాయన్
గోరితి సంపూర్ణంబుగ ;
శ్రీరామ! యభీష్టసిద్ధిఁ ♦ జేయుము నాకున్. 135

మాలి. ధరణిభరణశీలా ♦ ధఃకృతక్ష్మాతలేంద్రా!
యరిగజమదభంగ ♦ వ్యాపృతాంచన్మృగేంద్రా!
దరదదురితభూభృ ♦ ద్దారణైకామరేంద్రా!
సురుచిరగుణసాంద్రా! ♦ జోత! శ్రీరామచంద్రా! 136

క. వందన మానందాత్మక
వందనమో చిత్స్వరూప ♦ వందనము భవా!
వందనము భక్తకల్పక!
వందన మఖిలప్రపంచ ♦ పాలక! రామా! 137

శ్రీ శ్రీ శ్రీ.

గీ. పండితులగు నెట్టి శాస్త్ర ♦ పండితులును, రామకృష్ణుండు మెలఁగు తె ♦ ఱంగుఁ జూచి
గర్వములుడించి యోగిని ♦ కడకుఁ జేరి, కోరుచుండ్రు జ్ఞానభిక్షను ♦ గురుఁడవంచు.

చెన్నపురి.
తా. 18-10-1904.

ఇట్లు,
శశిలేఖపత్రిక.

IV. శ్రీరామకృష్ణపరమహంసచరిత్రము — ఈపుస్తకము గోదావరిజిల్లా పిఠాపురమునందలి హైస్కూలులో హెడ్మాస్టరుగానున్న కూచి నరసింహము బి. ఏ. గారిచే తెనుఁగున పద్యకావ్యముగా రచింపబడినది. ఇందు లోకప్రసిద్ధిగాంచిన శ్రీరామకృష్ణ పరమహంసగారి చరిత్రమును, వారుబోధించిన నీతివాక్యములును, విపులముగ దెలుపఁబడియున్నవి. పద్యములు సులభశైలిని వ్రాయఁబడియున్నవి. చదువఁదగిన విషయములు పెక్కులిందుగలవు. వెల 8 అణాలు. వెలస్వల్పము. ఫలమధికము. మతాభిమానమును దైవభక్తిగలవారెల్లరును ఈగ్రంథమును జదివి యానందింపవచ్చును.

చెన్నపట్టణము.
తా 29-10-1904

ఇట్లు,
ఆంధ్రప్రకాశిక.

V. శ్రీరామకృష్ణపరమహంసచారిత్రమును, ఆతఁడొనర్చిన బోధయును బద్యకావ్యముగా నొనరింపఁబడి యేతద్గ్రంథకర్తలగు బ్రహ్మశ్రీ కూచి నరసింహము బి. ఏ. గారిచే నొకప్రతి మాకార్యస్థానమున కనుపఁబడినది. తొల్లి రాముఁడు పూతచారిత్రముచేతను గృష్ణుఁడు బోధచేతను లోకమున కమితమగు మహోపకారంబొనర్చిరి. కాని శ్రీరామకృష్ణపరమహంసయను నీయవతారపురుషుఁడు రామునివలెఁ బూతచారిత్రమును గృష్ణునివలె పెక్కునిబోధనుగూడఁజేసి లోకమునకు దారిచూపుటకై యవతరించినట్లు భక్తులెంచెప్పుకొందురు. ఈపరమహంసుని పావనచారిత్రమును ఖండాంతరులగు మోక్షమూలరు మొదలగువారు మున్నగువారు వ్రాయుటచేతనే యాతఁడెంత ఘనుఁడో బోధపడఁగలదు. ఈతనిబోధలు మధురములు సర్వజన సమాదరణీయములునై యున్నవి. ఇట్టివాని చారిత్రమును నీతులను బద్యరూపముగా నొనర్చుట చాల లోకోపకారమయిన పని. ఈతనిచారిత్రమును, బోధలను, నిదివఱకుఁ గొందరు తెలుఁగున వచనరూపముగాఁ జేసియే యున్నారు కాని పద్యరూపముగానున్నయెడల వల్లించుకొనుటకు నెక్కుడు వీలుగానుండును గాన నీపద్ధతి యెక్కువ స్తవనీయముగానున్నది. ఇందుండికొన్ని పద్యముల నిందు క్రిందనిచ్చుచున్నాము.

క. జనకునిగా సర్వేశ్వరు మనమున ధ్యానించుకంటె మాతగభావిం
చినవాఁడు శీఘ్రముగఁ దా నెనయును మోక్షంబటంచు నెంచఁగవలయున్.

తే.గీ. అతివలందఱు భగవతి యంశమునను, జన్మమొందినవారను సత్యమెఱిఁగి
భక్తుఁడై మోక్షమునుగోరువాఁడు వారి మాతృసదృశలుగా గణింపంగవలయు.

తే.గీ. మతముగాదని మతియొక♦ మతముఁబూని, కొంచము చదివి యన్నివ♦ర్జించుకంటె.
నేదియో యొక్కటి యొయంటి♦ కృషి విజేయు. మంచిగల్గును ముక్తిప్రా♦ప్తిం మేఁదుదను

తే.గీ. హిందువులలోన మతము లె♦న్నేని గలవు, వానిలో నెద్ది గైకొన♦వలయు నదక
యవ్వి యెట్లున్న నీకేమి?♦ యంటి నీదు, మతవినుల శ్రద్ధ కోఁజల్పు♦ మానసుండ.

కాకినాడ.
నవంబరు 1904 సం॥

ఇట్లు,
శ్రీ సావిత్రిపత్రిక.

VI. ... ...

You have put into beautiful Telugu verse the teachings of an Indian sage whose sublime religious philosophy has won the admiration of distinguished men like the late Prof. Max Muller. We have in Sanscrit a large number of books on religion, but most of them do not suit people who wish to study Hindu religion from a non-sectarian point of view. As your book gives the lofty religious philosophy of a man who was a typical Hindu *Yogee*, it deserves to be read by those who would have an idea of religion as understood and practised by one of the greatest of Indians in modern times

... ...

VIJIANAGARAM.
25-11-1904.

K. Ramanujachari Garu,
M. A. B. L.

VII. ... ...

I congratulate you on the simple and sweet way in which you have written the verses. Let me hope this will be the first of a series of useful books from your pen. For such a long time you have been rather silent. Silence on the part of a gentleman of your abilities is not at all excusable.

... ...

VIZIANAGARAM, }
15-10-1904. }

R. Venkatasivudu Garu,
B. A. L. T.

VIII. ... ...

Your Life and Teachings of Rama Krishna Paramahamsa to hand. I have gone through a great portion of the book carefully and I must say that I could not help admiring the simplicity and chastity of its diction. Your book has been purposely written in the "New style" inaugurated by Rao Bahadur K. Veerasalingam garu than whom no one has done more in recent times for the improvement of Telugu literature ... ...

I am glad to observe that your refined taste has enabled you to steer clear of all tiresome conventionalities and to present a handy book to the public in a lucid and intelligible language. ... ...

SOMPETA. }
1-11-1904. }

G. Gangadhara Somayajulu Garu,
M. A. B. L.

IX. ... ...

Krishna Row garu gave me the other day the copy that you sent me through him, of the "Life and Teachings of Srimat Paramahamsa Rama Krishna" which

you had so excellently done into Telugu poetry. It has given me no small pleasure to read the life of the true Mahatman of Dakshineswar, the greatest saint of modern times which India and India alone as mother of religion, had the privilege of bearing even in these days of rank materialism, in such sweet and flowing verse as yours; and you have laid the Telugu reading public under a deep debt of gratitude by enabling them to read such an ennobling and soul-lifting life in their own vernacular. ... ...

NUZVID. }
9-10-1904. }

K. Sudarsana Row garu,
B. A. L. T.

X. ... ...

I have gone through the book carefully and I am much pleased with the simple and elegant style you adopted all through. You have done good service to the religious public; and I trust your labours will meet with commensurate compensation. Trusting that the booklet will command a rapid sale, and you will be incited to do further good in the field you have chosen ... ...

NUZVID, }
26-10-1904. }

S. Venkoba Row garu,
B. A. B. L.

XI. ... ...

Please excuse me for the delay in acknowledging receipt of your excellent work. I went through portions of it, and I find it written in good, clear style. I hope it will be largely read by the Telugu public, who are sure to find it very useful. The life of such a great saint must of course have very good effect ... ...

RAJAHMUNDRY, }
18-2-1905. }

N. Durgayya garu,
B. A.

XII. ... ...

I thank you for the copy you have kindly sent me, which so far as I have perused is very delightful reading. I congratulate you both on the happy choice of your subject and the very excellent manner in which you have executed the task. ... ...

MASULA. }
20–10–1904. }

C. Bhanumurti garu,
B. A. L. T.

XIII. ... ...

ఉత్పలమాలాపంచకము.

1 ధాత్రి సురాన్వయాంబుధి సు ♦ ధాకర కూచి నృసింహరాయ తా
పత్రయమోచనుండు ఘన ♦ పాతక తూలదవానలుండు వా
క్యత్రయవేదియై పరమ ♦ హంసయనంబడు రామకృష్ణుచా
రిత్రము పద్యకావ్యముగ ♦ రీతిని మీరొనరింప; దాని నా
2 మిత్రుని యొద్దఁ గైకొని త ♦ మిఁ జదువం జదువంగ నద్దిరా!
శ్రోత్రములందు వాక్యసుధఁ ♦ జొన్పుచు హాళిని గూర్చు పద్యముల్
గాత్రమునందు నిండఁ బుల ♦ కల్! జనియింపఁగఁ జేయు నర్థముల్
నేత్రపథంబునందెదుట ♦ నిల్పినయట్టుల తోఁచు భావముల్
3 పాత్రములైనరీతులు సె ♦ బాసు! బలా! యనఁ జేయు శైలియున్
పుత్రుల మిత్రుల న్సతుల ♦ భూముల గీముల నేమఱించి కా
లత్రయి దేవుపై మనసు ♦ లగ్నముగా నొనరించు బోధముల్
సూత్రమునందు ముత్యములఁ ♦ జొన్పినపోలికనుండు కూరుపుల్
4 చిత్రముగాఁ గనంబడియె; ♦ నే నొకసారియె చూచి యంతలో
నాత్రముతోడ వ్రాసినది ♦ యౌ! యిది; నిశ్చలమానసుండనై
ద్విత్రి చతుష్కవారములు ♦ వేదసమంబగు దీనిఁ జూచితిన్
గాత్రము సౌఖ్యవృత్తిఁ బుల ♦ కల్ చిలుకన్; బళిరయ్య! వర్ణనా
5 మాత్రము గాదు. దీనిఁ బలు ♦ మారులు చూడఁగఁ జూడ నెన్ని యో
చిత్రములైన యూహలను ♦ జేయఁగఁ జాలుదునంచు నెంచితిన్
మిత్రమ! దీని నీమదికి ♦ మెప్పునకుం బొనరించు నాముఖ

స్తోత్రముగాఁగ నెంచవలెఁడి! ♦ శుద్ధముగ స్ఫుటముగ వ్రాయించితిరి.

... ...

పిఠాపురము. 6-2-1905 } ఓలేటి పార్వతీశముగారు.

XIV. ... ...

మొదట ఆపరమహంసచరిత్రమునందును ఆమహానీయుని యుపదేశములం దును జనులకు మిక్కిలిప్రీతి. అందుపయి మీపుస్తకముశైలి మృదువుగాను సులభముగాను యింపుగానున్నది. ఈరెండిటికిని తోడు అచ్చును స్ఫుటముగ నున్నది. మీపుస్తకమును అనేకులు చదివి ఆనందింతురని మిక్కిలి నమ్మకము. సందే హములేదు.

... ...

అనకాపల్లి. 8-10-1904. } బులుసు పాపయ్యశాస్త్రి గారు.

XV. ... ...

సగమువఱకుఁ జదివినాను. Introduction బాగున్నది. కవి కావ్యకన్యకు మంచివరుని సంపాదించినారు. కథానాయకుఁడును జగద్విఖ్యాతుఁడే చిక్కినాఁడు. తమకవిత్వశైలి నింత విపులముగా ముందెన్నఁడును నేను వినియుండలే దు. 56, 59, 75 నంబరులపద్యములు కంఠపాఠము చేయుటకై గుర్తు పెట్టుకొనియున్నాను. ఇట్టిపద్యము లింకఁ జాలనుండవచ్చును. ఇట్టి మృదుమధురశైలియగు కవిత మీ సహృదయు నాదరణీయమై యున్నది. కొందఱు స్నేహితులవలనఁగూడ నిట్టి remarks విన గలిగితిని.

... ...

నూజవీడు. 10-11-1904. } చేతపూడి భగవంతరావు గారు.

సీ. సత్యంబునను హరి ♦ శ్చంద్రుండు, గుప్తదా
నరతుఁడు, పీఠికా ♦ పురవరుండు,
తరుణవయోరాజ్య ♦ ధనసమృద్ధుండయ్యు
శమదమసంపన్న ♦ సత్వగుణుఁడు
పరులబాధలు కర్ణ ♦ పథమునఁబడినంత
మాత్రాన మదినెంతొ ♦ మరగువాఁడు
మితభాషణమున న ♦ న్యతరుణీవిముఖతఁ
బరికింప సరిగ నీ ♦ వంటివాఁడు

ఆ. శ్రితసురాగ, మార్య ♦ నుత సౌమ్యశీలుండు
రావుసూర్యరావు ; ♦ రామచంద్ర !
వాని, వాసిరాణి, ♦ వారిసంతును,జిరా
యుష్యసుఖములొసఁగి ♦ యోము ! తండ్రి ! 1

గీ. అంచితరసజ్ఞుఁ డాంధ్రభా ♦ షాభిమాని
నీతిమంతుఁడు మా సూర్య ♦ నృపతి, రామ !
యీఁగి నాతనిచేతికి ♦ నెముక లేదు !
పుష్కలానందమతని కా ♦ పొల్కనిమ్ము ! 2

గీ. నాకొసఁగి చిత్తశాంతి గ్రం ♦ థరచనమునఁ
జాలఁదోడ్పడె సూర్యభూ ♦ పాలవతాళి ;
రాజులకు రాజవీవు శ్రీ ♦ రామచంద్ర !
పతతమతనికి నురుమన ♦ శ్శాంతినిమ్ము ! 3

శ్రీ శ్రీ శ్రీ

ఈ గ్రంథకర్త చేతనే రచింపఁబడిన

శ్రీ రామకృష్ణపరమహంస జీవితమును బోధములును.

వెల రు 0-8-0.

దానిఁగూర్చి వ్రాయఁబడిన బుధజనాభిప్రాయములు.

I. శ్రీ రామకృష్ణపరమహంస చరిత్రము—హిందూమతధర్మములను, ముఖ్యముగ భక్తిమార్గమును, చక్కనివాక్యములతోను, మంచియుపమానములతోను, జనులకు బోధఁజేసిన మహనీయులలో శ్రీ రామకృష్ణపరమహంసగారు ముఖ్యులని చెప్పవచ్చును. వీరు క్రీ.శ. 1833 సం॥ మున వంగదేశమున జనించిరి. వీరు సాధారణపుమతస్వాముల వలెను, సన్యాసులవలెను, జనసామాన్యమును హేయముగఁజూచువారు గాక, సదా వారికి మంచిత్రోవఁజూపుటయందే పాటుపడుచుండువారు. ఇట్లు పరోపకారార్థమై తన శక్తియుక్తులన్నిటిని ధారవోసి యీపుణ్యపురుషుఁడు 1886 వ సం॥మున పరమపదము నొందెను. ఈసత్పురుషుని చరిత్రమును, వీరిబోధనలను తెలుఁగుదేశీయుల యుపకారార్థమై, గోదావరిమండలములోని పిఠాపురము పాఠశాలా ప్రధమోపాధ్యాయు లగు శ్రీ గరాది నరసింహము బి.యే. గారు, ఆంధ్రమునఁ బద్యరూపముగ రచించిరి. మంచికాగితములమీఁద బాగుగ ముద్రింపఁబడి, 164 పుటలుగల యీగ్రంథము వెల 8 అణాలు మాత్రమే. సులభమును మనోహరమును నగు శైలితో రచింపఁబడిన యీపద్యకావ్యము, అప్పశోపమానములుగా శ్రీ పరమహంసగారి వాక్యములసొంపును, ఆమహనీయుని చరిత్రనైర్మల్యమును, వర్ణించుట కెంతో యనువుపడియున్నదని చెప్పవచ్చును. కృతికర్తయగు శ్రీ నరసింహముగారు, ఆంధ్రాంగ్లేయభాషలలో మంచియభిరుచియును ప్రజ్ఞయునుగలవారు. మంచిప్రవీణత, సుస్వభావము, దైవభక్తి మొదలగుసుగుణములచేఁ జెన్నొందు వీరిట్టిసద్గ్రంథరచనచేఁ దొడఁగుట మిక్కిలి చక్కగనున్నది. వీరింక నిట్టి గ్రంథముల నాంధ్రమునరచించి జనులకృతజ్ఞతకుఁ బాత్రులగుదురని నమ్మెదము.

కవిత్వధోరణిఁ జూపించుటకై పుస్తకములోని కొన్ని పద్యముల నిచటఁ జేర్చుచున్నాము:—

ఆ. అప్పుడు నిన్నుఁ బెండ్లియాడిన రామకృ, ష్ణుండు మృతినిఁ జెందె సుదతి యిప్పుడు
కాంతలందు నాకుఁ గాళియే చూపట్టు, నుర్విలేమలందు నొకతె వీవు.

చ. సుగుణగణప్రశస్త యగు సుందరి గావున శారదాంబ నె
వ్వగ నిసుమంతఁ జిత్తమును బట్టఁగనీయక ప్రాణనాథ! భా
ర్యగ ననుఁ జేకొనంగఁ దమ కంకిలియైనను శిష్యురాలఁగా
నగుదు ననుగ్రహించి తమయంతికమందున నుండనిండనెన్.

ఉ. కమ్మనితావులన్గొలుపు కల్వను బెట్టిన పేఁడపుర్వు పు
ష్పమ్మున నిల్వలేక తనపట్టునకుం బరువెత్తు భంగి దై
వమ్మను గూర్చి మూర్ఖులను బల్కెడు తావుల నుండలేక శీ
ఘ్రమ్ముగఁ బాఱిపోవు నిహకాంతులఁ జిక్కని రాధముండిలన్.

విజయనగరము.
డిశంబరు 1904 సం॥రం } **171, 172, 173** పుటలు.

ఇట్లు
జనానాపత్రిక.

II. శ్రీరామకృష్ణపరమహంసచారిత్రము—ఈ పేరుగల పొత్తమొకటి పిఠాపురము ఆర్. సి. ఎచ్. హైస్కూలు హెడ్మాష్టరుగారగు కూచి నరసింహము బి. ఏ గారిచే రచియింపఁబడి గ్రంథకర్తలచే మాకొకప్రతి దయాపూర్వకముగఁ బంపఁబడినందున నాదరణముగ గైకొని సంతసమందినారము. ఇందు మొదటిభాగమున రామకృష్ణపరమహంసచరిత్రమును, రెండవభాగములో పరమహంసగారి యుపదేశములును వ్రాయఁబడియున్నవి. పొత్తమునఁగల **164** పుటలలో మొదటిభాగము **48** పుటలలోనుఁ దక్కినది తక్కిన పుటలలోనున్నది. గ్రంథారంభమునఁ బరమహంసగారి పటమొకటి చేర్చఁబడియున్నది. గ్రంథమానంద ముద్రాక్షరశాలయందు మంచి నునుపుకాగితముల మీఁదఁ బెద్దయక్కరములతో మనోహరముగా నుండునట్లు ముద్రింపఁబడియున్నది. ఇందు రెండవభాగమున నుపదేశపద్యముల కొకవైపున నుపదేశవాక్యసంఖ్యయు నొకవైపునఁ బద్యసంఖ్యయు వేయఁబడియున్నవి.

ఇందు మొదటిభాగమున **244** పద్యములును రెండవభాగమునఁగల **387** బోధనలకు **575** పద్యములును గలసి **819** పద్యములున్నవి. ఇంతవఱకు వ్రాసినవానినిఁ బట్టియే గ్రంథ మెంతోయుపయుక్తమయినదని తేలుచున్నను మేము ముఖ్యముగాఁ దెలుపవలసిన శైలి విశేషమును గూర్చి వ్రాయుచున్నాము. ఈ గ్రంథము మృదుమధురమైన ద్రాక్షాపాకమున వినువారివీనులకు విందుగొలుపునట్లుగను జదువువారి హృదయమునకు నా

న్న రాని సంతసమిచ్చునట్లును వ్రాయఁబడియున్నది. గ్రంథము జగద్విఖ్యాతులగు పరమహంసగారిచరిత్రమగుటచేతను శైలి యమృతమొలుకుపలుకులచే నలరియుండుటచేతను జదివి తీరవలసినదియేకాని వ్రాయఁదగముకాదు. ఈగ్రంథము శ్రీరామాంకితము చేయబడియున్నది. అవతారికయు మనోహరముగనున్నది. పెంచి యెంతవ్రాసినను గ్రంథశ్రేష్ఠతఁ దెలుపఁజాలము గాన గ్రంథస్థములగు రెండుమూడుపద్యము లిందుదాహరించి వివరించెదము.

ఉ. ఎక్కడవీఁడు రాతరచియించిన విగ్రహమేడ దానికిన్
మ్రొక్కనఁగాళిదేవి తనమ్రోలను నిల్చుటయేడవీఁడు బ
ల్లక్కరియంచుఁ గొందఱు వెడంగనికొందఱు వ్యాధిపట్టి నెం
పెక్కెనటంచుఁగొందఱు వచింపఁగ సాగిరి పెక్కుభంగులన్. 1 భా

మ. నిరహంకారుఁడు యోగివర్యుఁడు సదా నిర్లిప్తచిత్తుండు
దుర్భరసంసారలతాలవిత్ర విమలప్రజ్ఞాసంపన్నుఁ డీ
శ్వరచింతా పరతంత్రుఁ డింద్రియములన్ బంధించి లోఁగొన్న నే
ర్పరి శాంతాత్ముఁడు రామకృష్ణునకు వారల్వీరలున్సాటియే. 1

ఉ. కంబము బాలుఁడూఁతగను గైకొని పాతభయంబులేక చు
ట్టుంబరువెత్తుమాడ్కి నెపుడుం బరమాత్మయెయూఁతగాఁగ డెం
దంబున భక్తినమ్మకముఁ దాల్చి మెలంగెడు మానవుండు లో
కంబున స్వేచ్ఛగాఁదిరుగఁ గల్గెడు వీత విషాద చిత్తుఁడై. 2 భా

ఉ. వంతెనక్రింద నీరమొకవంకను జొచ్చుచు దానిక్రింద నా
వంతయునిల్వ కవ్వలకు నంతయుబాఱెడురీతి మంచి వే
దాంతవచస్సు నీచుచెవులందున నెక్కటిఁబట్టియూరి యొ
క్కింతయు నిల్వకుండఁ బరువెత్తును రెండవవీను త్రోవనే. 2 భా

ఉ. ఓలుసుగ నెత్తినుండు మెలివెండ్రిక నెంతగఁ దిన్నఁజేసినం
గఱుగనుండురీతి నిమాకాంతులఁ జిక్కెడువాని కెంతగాఁ
గఱపిన నీతివాక్యములు జ్ఞానము నొందక వాడునీచుఁడై
మరగుచుఁ బాపవృత్తి ఋజుమార్గము నంటిచరింపలేఁడుగా. 2 భా

కంతేరు.
ది 16 అక్టోబరు 1904.

ఇట్లు,
దేశోపకారి.

III శ్రీరామకృష్ణపరమహంసచరిత్రము — ఈపరమహంసదేవగారి చరిత్రమును తెలిసికొనుటకు నాగరికముగలదేశములలో నుండు ప్రజలందరు గోరుచున్నారు. ఇంగ్లాండులో ప్రొఫెసర్ మాక్సు ముల్లరుగారు ఆంగ్లేయభాషలో నీదివ్యచరిత్రమును వ్రాసియున్నారు. అమెరికాలో ననేకులు యీపరమహంసగారిశిష్యులకు శిష్యులై వీరియాత్మబోధనమున చరితార్థులగుచున్నారు. ఉత్తర ఇండియాలో బెంగాలి హిందీభాషల్లలోను వీరిపుణ్యచరిత్రము వ్రాయఁబడినది. ఇఁక మనరాజధానిలో అరవభాషలో ముగ్గురీచరిత్రము వ్రాసిరి. ఈపరమహంసగారి శిష్యులొకరు నొకపత్రికలో నీవిషయమును వ్రాయుచున్నారుకదా ఇటులుండఁగా గోదావరిజిల్లా పిఠాపురములో శ్రీ రాజా చెల్లాయమ్మారావు బహద్దరుగారి హైస్కూలు హెడ్మాస్టరగు మ. రా రా. శ్రీ సోమది నరసింహం బి.ఎ. గారీచరిత్రమును పద్యములుగ రచించిరి. మె॥ నరసింహంగారు మంచి పండితులని మంచికవియని యీగ్రంథమే చెప్పుచున్నది. ఈగ్రంథము 164 పుటలుగలది. ఇది ఆనందముద్రాక్షరశాలలో ముచ్చటగ ముద్రింపఁబడినది. దీనిధర 8 అణాలు దీనిలో శ్రీపరమహంసగారి మంచిపటముగలదు. గ్రంథకర్తగారికవన మిట్టిదని విశదపరచుటకై కొన్ని పద్యములను నిందువ్రాయుచున్నాము.

శా. పూతంబౌ నలరామకృష్ణసువచః ♦ పుంజంబువర్ణింప నా
చేతంగాదని చెప్ప మానుమనె నా ♦ చేత న్మహాయోగివా
గ్జాతంబు ల్గొణఁ జెందునే? సరసత ♦ న్గల్పించు మద్వాణికి న్
బ్జీతామోదదమైన కప్పురము దా ♦ వి న్గొల్పదే? పేటికి న్.

ఈగ్రంథమును శ్రీరామునికి అంకితమిచ్చుచు కవిగారిటుల వ్రాసిరి.

క. వాకృతి కన్యారత్నము, నీకుం బరిణయ మొనర్తు ♦ నిశ్చయమింక
న్నాకులము పావనంబగు, నీకృప భవదంఘ్రిపద్మ ♦ నీరావాప్తి న్.

శ్రీపరమహంసగారి తలిదండ్రులిటుల వర్ణింపఁబడిరి.

క. చందనకర్పూరంబుల, చందంబున సతియుఁబతియు ♦ సౌఖ్యోన్నతులై
యుండుదు నిర్మలచేత, స్పందిత దైహానురక్తి ♦ సాంద్రముగాఁ గ న్.

చిన్నవాడే పరమహంసగారికి సకలవిద్యలు లభించినవని కవిగారు చెప్పుట.

సీ. బుద్ధికుశలతఁ జూచి త ♦ న్మూర్తిఁ జూచి, యుక్తిఁ జూచి విలక్షణ ♦ వ్యక్తిఁ జూచి
యీతఁడు మహానుభావుఁ డీ ♦ యిలను బుట్టె, ననుచుఁ బ్రస్తుతి సేయుచు ♦ గండితాలి

పండితులు శ్రీపరమహంసగారిని గారవించుట యిటుల వర్ణింపఁబడినది.

లుండుచోట్ల గవాక్షము ♦ లుండుచోట్ల. 75

క. గదినుండి గదికిఁ బోవెడు
నదనున గౌరాంగుదేహ ♦ మంతయు విద్యు
చ్ఛదమై నిర్మాంసంబై
ప్రిదిలినస్థూలతనుగాని ♦ పించె జనులకున్. 76

గీ. గద్దెఁ గూర్చున్న గగనసం ♦ కాశమూర్తి
దీప్తికిని ఘర్మసూర్యప్ర ♦ దీప్తికున్న
తారతమ్యము సౌమ్యశ్రీ ♦ తలమొకండు
భీకరోష్ణంబొకండును ♦ వేఱు లేదు. 77

గీ. మెడను జేతుల సిగచుట్టు ♦ నిడెను బూవు
దండ లెంతయు భక్తిగ ♦ దాధరుండు
కప్పురంబును బుప్పొడి ♦ గలిపి మంచి
యగరుసేర్చిన చందనం ♦ బలఁదె నొకఁడు. 78

క. చామరము వేసె నరహరి
చామీకరవిగ్రహునకు; ♦ సర్వాధారుం
డౌ మాన్యుఁడిట్లు వఱలెను
ప్రేమంబునఁ దనదుభక్త ♦ బృందము నెదుటన్. 79

ఉ. అందముఁ, జిత్ప్రకాశము, మ ♦ హాబలసంపద, భూతిఁ దాల్చి పెం
పొందెడు వేల్పె కట్టెదుట ♦ నున్న యతండని ప్రార్థనంబు సే
యం దలపోసి భక్తులు మ ♦ హాత్ములు, నాలుకలాడకుంట చే
దందడి బాష్పవృష్టి కనుఁ ♦ దమ్ములనుండి వెడల్చిరచ్చటన్. 80

ఆ. స్వామి కొంత సేపు ♦ సననిచ్చి యీరీతిఁ
బల్కె నిట్లు భక్త ♦ వరుల యెదుట
శ్రోత్రపేయమైన ♦ సుమధురస్వరాన